వరుసగా 4వ ఏడాది..
వాలంటీర్లకు అభినందన..

ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు
సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర
అవార్డుల ప్రదానం.. రాష్ట్రవ్యాప్తంగా
7 రోజులపాటు జరిగే ఈ పురస్కారాల
ప్రదాన కార్యక్రమాన్ని
నేడు గుంటూరు జిల్లా, ఫిరంగిపురంలో
లాంఛనంగా ప్రారంభించనున్న
గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha



వరుసగా 4వ ఏడాది..
వాలంటీర్లకు అభినందన..

రాష్ట్రవ్యాప్తంగా
2,55,464
మందికి మొత్తంగా
రూ.392.05 కోట్ల
నగదు పురస్కారాలు..



Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

15-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 15 పేజీలు: 16 వెల: 6.50



కరోనా కలవరపెట్టినా.. వరదలు వణికించినా.. ఎక్కడా తలొగ్గక.. ఆదివారమైనా, పండగైనా, సెలవైనా తొలి కోడి కూయకముందే, తూర్పు తెలవారకముందే, చిక్కటి చిరునవ్వుతో అవ్వా తాతలను, అక్క చెల్లెమ్మలను, అన్నదమ్ములను ఆప్యాయంగా పలకరించి, ఠంఛన్‌గా పెన్షన్లు అందించడంతో పాటు.. జగనన్న ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలబడి లంచాలు, వివక్షకు తావులేకుండా ప్రభుత్వ సేవలందిస్తున్న నిస్వార్థ సేవా సైనికులైన వాలంటీర్లను అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో నిరంతరం వారు సేవలు కొనసాగించేలా ప్రోత్సహిస్తూ అందిస్తున్న చిరు సత్కారం..

## వరుసగా 4వ ఏడాది..

# వాలంటీర్లకు అభినందన..

ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు **సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర** అవార్డుల ప్రదానం.. రాష్ట్రవ్యాప్తంగా 7 రోజులపాటు జరిగే ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమాన్ని **నేడు** గుంటూరు జిల్లా, ఫిరంగిపురం లో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

పేదలకు మంచి చేసే యజ్ఞంలో వాలంటీర్ల సేవలు చిరకాలం కొనసాగేలా వారిని మరింతగా ప్రోత్సహిస్తూ, ఇప్పటివరకు ఇస్తున్న నగదు పురస్కారాల మొత్తాన్ని మరింత పెంచి అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

| కేటగిరీ | ఇప్పటివరకు మనం అందించింది (రూ.లలో) | ఇప్పుడు పెంచి ఇస్తున్నది (రూ.లలో) |
|---|---|---|
| సేవా వజ్ర | 30,000 | 45,000 |
| సేవా రత్న | 20,000 | 30,000 |
| సేవా మిత్ర | 10,000 | 15,000 |



రాష్ట్రవ్యాప్తంగా **2,55,464** మందికి మొత్తంగా రూ.**392.05** కోట్ల నగదు పురస్కారాలు..

దీంతో పాటు.. వైఎస్సార్ పెన్షన్ కానుక, ఆసరా తదితర పథకాల లబ్ధిదారుల మనోభావాల సేకరణలో ప్రతిభ కనబర్చిన 997 మంది వాలంటీర్లను జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీల ద్వారా పారదర్శకంగా ఎంపిక చేసి ప్రత్యేకంగా నగదు బహుమతులు.. మండల/పట్టణ/మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో ఒక్కొక్కరికి రూ.15వేలు, నియోజకవర్గ స్థాయిలో రూ.20వేలు, జిల్లా స్థాయిలో రూ.25వేలు చొ॥న మొత్తంగా రూ.1.61 కోట్ల ప్రత్యేక నగదు పురస్కారాలు అందజేత..








## శభాష్ వాలంటీర్

### పేదల పక్షాన నిలబడి వారి ముఖాల్లో చిరునవ్వులు కలకాలం నిలిచేలా పునరంకితమవుతూ..

- లంచాలకు, వివక్షకు తావు లేకుండా డెలివరీ మెకానిజంలో భాగమైనందుకు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు పారదర్శకంగా ఎంపికైన లబ్ధిదారులకు తోడుగా ఉంటూ, సహాయకారిగా వ్యవహరిస్తున్నందుకు..
- తమ పరిధిలోని 50/100 కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నందుకు.. గ్రామ/వార్డు సచివాలయాలకు, ప్రజలకు మధ్య మంచి సంధానకర్తలుగా వ్యవహరిస్తున్నందుకు..
- కోడి కూయకముందే ఇంటి తలుపు తట్టి, చిరునవ్వుతో గుడ్ మార్నింగ్ చెప్పి మరీ ఠంఛన్ గా పింఛన్లు ప్రతి నెల ఒకటో తారీఖునే అందిస్తున్నందుకు..
- పెన్షన్లతో పాటు రేషన్ డెలివరీ, రైస్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఇళ్ళ పట్టాలతో సహా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ గ్రామ, వార్డు సచివాలయాల సహకారంతో నిర్దిష్ట కాల పరిమితిలో అందేందుకు సహాయపడుతున్నందుకు..
- వరదలు, విపత్తులు, ప్రమాదాల సమయంలో సహాయ కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను ఆదుకోవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరియు 'దిశ' వంటి ముఖ్యమైన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించినందుకు..
- జగనన్న సంక్షేమ క్యాలెండర్ ను అనుసరించి ఎప్పుడు ఏ పథకం అమలవుతుందో ప్రజల దగ్గరకు వెళ్లి వివరించి అవసరమైతే దగ్గరుండి మరీ దరఖాస్తు చేయించే సేవా సైనికులైనందుకు..

## సేవా సైన్యానికి సలాం..

### కనీసం సంవత్సర కాలంగా నిరంతరాయంగా సేవలందిస్తున్న వాలంటీర్లకు, వారు అందించిన సేవల ఆధారంగా 3 కేటగిరీల్లో పురస్కారాలు..

అవినీతికి తావులేకపోవడం, సచ్ఛీలత, ఇంటింటి సర్వే, హాజరు ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్నామని తెలియజేయడం, యాప్‌ల వినియోగం, నవరత్నాల అమల్లో భాగస్వామ్యం, రేషన్ డెలివరీ, పెన్షన్ / రైస్ / ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయించడం, ప్రజలకు అన్ని రకాలుగా సహాయం అందించడం తదితర అంశాల్లో పనితీరు ప్రామాణికంగా అవార్డులకు ఎంపిక..



### 'సేవా వజ్ర'

సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్‌తో పాటు
రూ. **45,000** నగదు బహుమతి..

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యుత్తమ ర్యాంకు సాధించిన మొదటి ఐదుగురు వాలంటీర్లకు..
175 నియోజకవర్గాలలో 875 మంది వాలంటీర్లకు "సేవా వజ్ర" పురస్కారాల ప్రదానం..



### 'సేవా రత్న'

సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్‌తో పాటు
రూ. **30,000** నగదు బహుమతి..

ప్రతి మండలం/మున్సిపాలిటీ పరిధిలో 5 మంది చొప్పున, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో 10 మంది చొప్పున టాప్1 ర్యాంకు సాధించిన వాలంటీర్లకు..
మొత్తంగా 4,150 మందికి "సేవా రత్న" పురస్కారాల ప్రదానం..




### 'సేవా మిత్ర'

సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్ తో పాటు
రూ.**15,000** నగదు బహుమతి..

రాష్ట్రవ్యాప్తంగా ఏడాది పాటు ఎటువంటి ఫిర్యాదులు, వివాదాలు లేకుండా పని చేసిన 2,50,439 మంది వాలంటీర్లకు.. "సేవామిత్ర" పురస్కారాల ప్రదానం..

శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి

శ్రీ. బూడి ముత్యాల నాయుడు, ఉప ముఖ్య మంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి

గమనిక : గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "వాలంటీర్లకు అభినందన" కార్యక్రమాన్ని 15 ఫిబ్రవరి, 2024 సాయంత్రం 3 గంటలకు గుంటూరు జిల్లా, ఫిరంగిపురంలో లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

15-2pg2exHMNWJQE.qxdo/p:15-2pg2exHMNWJQE.qxd 1/1/02 7:40 AM Page 1





బుధవారం రాజ్యసభకు నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్న సోనియాగాంధీ

# సినిమా పిచ్చి జగన్‌కి బాగా ఎక్కువైంది..

>> పరిస్థితి లేదని, కలుషిత నీరు తాగి ఇద్దరు మృతి చెందడంతో పాటు వందలాది ఆస్పత్రుల పాలయ్యారని వ్యాఖ్యానించారు. అయినా దున్నపోతు లాంటి జగన్ ప్రభుత్వం స్పందించలేదని, ఇప్పటి వరకూ దీనిపై సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. చంద్రబాబు నాటిన తులసి మొక్క అని సాక్షాత్తూ గతంలో జరిగిన మహా నాడులో ప్రకటించిన ఇప్పటి ఆరోగ్యశాఖా మంత్రి సుచరిత జగన్ పెంచిన గంజాయి మొక్కగా ఎలా మారారో చెప్పాలని లోకేష్ డిమాండ్ చేశారు. ఐపీఎల్ టీమ్ పెడతామని జగన్ అంటున్నారని, దాని పేరు కోడికత్తి వారియర్స్ అని సెటైర్ వేశారు. ఈ టీమ్‌లో ప్లేయర్లుగా ఆల్ రౌండర్ అవినాష్ రెడ్డి, బెట్టింగ్ స్టార్ అనిల్ యాదవ్, అర గంట స్టార్ అంబటి రాంబాబు, గంట స్టార్ అవంతి శ్రీనివాస్, సీనియర్ బ్యాట్స్‌మెన్ గోరంట్ల మాధవ్, రీల్ స్టార్ మార్గాని భరత్, బూతుల స్టార్ కొడాలి నాని, కమెడియన్ బియ్యపు మధుసూధన్ రెడ్డి ఉంటారని ఈ సందర్భంగా లోకేష్ అపహాస్యం చేశారు. 31 మంది ఎంపీలున్నప్పటికీ ప్రత్యేక హోదా గురించి జగన్ అండ్ కో వత్తిడి తీసుకు రాలేదు సరికదా కేంద్రం వద్ద రాష్ట్రం పరువు తీసేశారని విమర్శించారు. సాధికార యాత్ర చేస్తున్న వైసీపీలోనే సామాజిక న్యాయం లేదని ఆక్షేపించారు. ఇప్పటి వరకూ 63 మంది ఎమ్మెల్యేలను మార్చారని 16 మంది ఎంపీలను ట్రాన్స్‌ఫర్ చేశారని వ్యాఖ్యానిస్తూ వీరిలో 90 శాతం మంది ఎస్సీలు, బీసీలే ఉన్నారని లోకేష్ ఉదహరించారు. ఈ నేపథ్యంలో జయహో నినాదంతో బీసీలంతా ఏకమై జగన్‌ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ప్రజల కష్టాలను తీర్చే బాధ్యత టీడీపీ-జనసేన కూటమి తీసుకుంటుందని, కాబట్టే చంద్రబాబు-పవన్ ఉమ్మడిగా సూపర్ సిక్స్ ప్రకటించారని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, అప్పటి వరకూ మూడు వేల రూపాయలు భృతిగా ఇస్తామని లోకేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జగన్‌ని ఉత్తరాంధ్రాకి పట్టిన దరిద్రంగా లోకేష్ అభివర్ణించారు. విశాఖలో ఐదు వందల కోట్లతో ప్యాలెస్ కట్టుకున్న జగన్ విశాఖ రైల్వే జోన్‌కి కావాల్సిన భూములు కేటాయించలేడా అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కును ప్రైవేట్‌పరం చేస్తు ంటే జగన్ సర్కార్ చోద్యం చూస్తోందని ఆక్షేపిస్తూ అధికారంలోకి రాగానే తమ ప్రభుత్వం విశాఖ ఉక్కును కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్ పోర్ట్, రామతీర్థ సాగర్ ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చిన జగన్ వాటిని ఎందుకు పూర్తి చెయ్యలేకపోయారని ప్రశ్నించారు. జిల్లాలోని ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా పూర్తి చెయ్యలేదు సరికదా నదుల అనుసంధానం కూడా చెయ్యలేకపోయారని విమర్శించారు. పార్వతీపురాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా చేర్చారని వ్యాఖ్యానిస్తూ ఎమ్మెల్యే అలజంగి జోగారావుకి అవినీతి జోగారావు అనే పేరు పెట్టాలేమోనని సెటైర్ వేశారు. జోగారావు ఎక్కడ భూమి కనిపించినా కబ్జా చేయడమే కాకుండా ఎక్కడ చెరువు కనిపిస్తే దానికి పత్రాలు సృష్టిస్తున్నారని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను కూడా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. అలజంగి జోగారావుని చిన్న సైకో అని అభివర్ణించారు. ఏకంగా ఎమ్మార్వో సంతకాన్నే జోగారావు ఫోర్జరీ చేస్తున్నారని ఆరోపిస్తూ ఇలాంటి ఎమ్మెల్యేని తానెక్కడా చూడలేదని, అధికారంలోకి రాగానే విచారణ జరిపించి ఆ యా భూములను స్వాధీనం చేసుకోవడంతో పాటు పేద ప్రజలకు ఇస్తామని పేర్కొన్నారు. చట్టాన్ని అతిక్రమించిన వారి పేర్లు రెడ్ బుక్‌లో రాసుకున్నానని, వారిని జైలుకి పంపడం ఖాయమని లోకేష్ ఈ సందర్భంగా హెచ్చరించారు. టీడీపీ నాయకులు ద్వారపురెడ్డి జగదీష్, బోనెల విజయచంద్ర, జనసేన సమన్వయకర్త మోహన్‌రావు, గుమ్మిడి సంధ్యా రాణి, జనసేన నాయకురాలు లోకం మాధవితో పాటు పలువురు టీడీపీ-జనసేన నాయకులు, కార్యక ర్తలు కూడా ఈ సభల్లో పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థ పటిష్టం

>> బ్యాంకుల పోటీని తట్టుకునే స్థితిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, సహకార సంఘాలుండాలన్నారు. నాణ్యమైన రుణ సదుపాయం ఉంటే బ్యాంకులు బాగా వృద్ధి చెందుతాయన్నారు. మంచి ఎస్ఓపీలను పాటించే విధంగా చూడాలన్నారు. డీసీసీబీలు ఆర్థిక పరిపుష్టంగా ఉండటంతో పాటుగా తగిన రీతిలో అడ్వాన్సులు ఇచ్చి, రాబట్టుకునే దిశలో చర్యలు ఉండాలన్నారు. డీసీసీబీలు పటిష్టంగా ఉంటే, రైతులు మేలు పొందుతున్నారన్నారు. రుణాలపై కచ్చితమైన భద్రత ఉన్నందున మంచి మేలు జరుగుతుందన్నారు. డీసీసీబీలు లాభాల బాట పట్టేలా చూడాలన్నారు. బంగారంపై రుణాలపై కచ్చితంగా సహకార బ్యాంకులో భద్రత ఉంటుందనే నమ్మకం రైతుల్లో ఉండాలన్నారు. రైతులు, సహకార బ్యాంకులు పరస్పరం సమన్వయంతో వ్యవహరించాలన్నారు. రైతులు సహకార బ్యాంకులను ఓన్‌చేసుకుంటే అవి లాభాలు సాధిస్తాయన్నారు, రైతులకు మంచి అండగా ఉంటాయన్నారు. బంగారం రుణాలకు కీలకంగా వ్యవసాయ అవసరాలకు తీసుకునే లోన్లకు సహకార బ్యాంకులు ఇవ్వాలన్నారు. తక్కువ వడ్డీకి బంగారు రుణాలు, గ్యారంటీ ఇస్తే రైతులు తమ ఇళ్ళకు అందుబాటులో ఉండే సహకార బ్యాంకులనే వినియోగించుకుంటారన్నారు. వ్యవసాయ రంగంలో మనం విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. వీటి ద్వారా రైతులకు గతంలో ఎన్నడులేనిరీతిలో ప్రయోజనం జరుగుతుందన్నారు. ఈ కేంద్రాలతో సహకార వాణిజ్యం, అనుసంధానం కావాలన్నారు. అవినీతికి, సిఫార్సులకు ఆస్కారం లేకుండా కేంద్ర సహకార బ్యాంకుల కార్యకలపాలు జరగాలన్నారు. ఈ బ్యాంకులు నిబంధనలు పాటిస్తున్నారా ?, లేదా? అన్నది చాలా ముఖ్యమన్నారు. గత ప్రభుత్వాలు సహకార బ్యాంకింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేసారన్నారు. మన ప్రభుత్వం ఆ పరిస్థితుల్లో మార్పులు తీసుకుని వచ్చిందన్నారు. పీఏసీఎస్‌లను మ్యాపింగ్ చేసి ఆ పపరిధిలోకి వచ్చే రైతు భరోసా కేంద్రాలను నిర్ణయించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో బ్యాంకింగ్ కార్యకలాపాలను ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలతో నిర్వహించాలన్నారు. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలో బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఉన్నారన్నారు. వారు రైతులకు బ్యాంకులకు, రైతులకు మధ్య అనుసంధానకర్తలుగా ఉండాలన్నారు. అంతిమంగా ఆర్బీకెలు, రైతు భరోసా కేంద్రాల్లోని బ్యాంకింగ్ కరస్పాండెంట్లు రైతులకు మధ్య కీలక ప్రతినిధులుగా వ్యవహ రిస్తారన్నారు. ఈ వ్యవస్థ ఎలా ఉండాలనే దానిపై అధికారులు బ్యాంకింగ్ నిపుణులతో మాట్లాడి ఒక విధానాన్ని రూపొందించాలన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలకు దన్నుగా నిలిచే విధంగా పలుమార్గదర్శకాలను అధికారుల సమాచారాన్ని అనుసరించి ఈ సమావేశంలో సీఎం జగన్ సూచించారు. రైతు భరోసా కేంద్రాల కార్యక్రమాలకు ఆర్థికంగా అండగా నిలిచేలా డీసీసీబీల రుణప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ చేసే ఎంఎస్ఎంఈలకు దన్నుగా ఉండేలా రుణ కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. వాణిజ్య బ్యాంకుల దీటుగా సహకార బ్యాంకులుండాలన్నారు. అడ్వాన్సులపై వడ్డీ రైతులకు అనుకూలరీతిలో ఉండే రీతిలో చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే సందర్భంలో డిపాజిట్లుపై వాణిజ్యబ్యాంకులకన్నా అధిక వడ్డీ ఇస్తున్న అంశాన్ని బ్యాంకు ఖాతాదారులకు తెలియాలన్నారు.

# ఆటో, కారు ఢీ: ముగ్గురు మృతి

>> కూలి పనులకు పోయి సాయంత్ర తిరిగి ఇంటికి వస్తుండగా వెనుక నుండి వస్తున్న కారు ఢీకొట్టడంతో రోడ్డు మార్జిన్‌లోకి ఫల్టీలు కొట్టుకుంటూ కాలువపై ఆటో పడిపోగా అందులో ప్రయాణిస్తున ఆటో డ్రైవర్‌తో సహా ముగ్గరు మృతి చెందగా మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిలో బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం ఏల్చూరు సమీపంలో బుధవారం సాయంత్రం ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ అబ్దుల్ (50), గండుమల్లి వెంకాయమ్మ(62), షేక్ మౌలమ్మ(70) మృత్యువాత బడ్డారు. వివరాలలోకి వెళితే ఏల్చూరు గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్లా తన ఆటోలో 8 మంది మహిళలను మిర్చికోతలకు ఉదయం కొమ్మాలపాడు తీసుకుని పోయి సాయంత్రం 5.30 గంటల వరకు పనులు చేసి తిరిగి కూలీలను ఇంటికి తీసుకు వస్తుండగా చెన్నై నుండి పిడుగురాళ్ల వస్తున్న వాహనం ఏల్చూరు సమీపంలో ఆటోను వెనుకనుండి బలంగా ఢీకొట్టడంతో ఆటో సినీ పక్కీలో ఫల్టీలు కొట్టి ప్రమాదానికి గురైంది. ఆటోలోని కూలీలు రోడ్డు మార్జిన్ లో చెల్లా చెదురుగా పడిపోయారు. ఆటోలో ఏల్చూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అబ్దుల్, కూలీలు గండుమల్లి వెంకాయమ్మ, మౌలమ్మ, సన్నెగంటి అంజమ్మ, తిరుపతమ్మ, నాదెండ్ల సీతారత్నం, పరిటాల సాంబులు, మార్టూరు లక్ష్మి ప్రమాదానికి గురికాగా క్షతగాత్రులను నరసరావుపేట వైద్యశాలకు తరలిస్తుండగా ఆటో డ్రైవర్ షేక్ అబ్దుల్, కూలీలు వెంకాయమ్మ, మౌలమ్మ కన్నుమూశారు. బాదిత కుటుంభ సభ్యుల పిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి కారణమైన కారును అదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ నరసింహా రావు తెలిపారు.

గ్రామ, వార్డు సచివాలయ

సిబ్బంది ఎన్నికల విధులకు

# సిఇసి ఓకే

>> ఇందుకు సంబంధించి ఈసీ లేఖ రాసింది. బీఎల్‌వోలుగా పనిచేసిన సిబ్బందిని మాత్రం పోలింగ్ విధుల్లోకి తీసుకోవద్దని తెలిపింది. వారికి పోలింగ్‌రోజున ఇతర పనులు అప్పగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని పేర్కొంది. వాలం టీర్లకు ఎట్టి పరిస్థితులో అభ్యర్థులకు పోలింగ్ ఏజెంట్లుగాను అనుమతించవద్దని తెలిపింది. ఈసీ ఆదేశాలను ఉటంకిస్తూ సీఈవో జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులకు లేఖ రాసారు.

# రెబల్ ఎమ్మెల్యేలకు మళ్లీ స్పీకర్ నోటీసులు

>> రావాలని టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ మోహన్ కరణం బలరాం. వాసుపల్లి గణేష్ మద్దాలి గిరికి నోటీసులు ఇచ్చారు. విచారణకు పిలిచినట్లు పిటిషనర్ టీడీఎల్పీవిప్ స్వామికి ఇంటిమేట్ చేసింది. స్పీకర్ పేషీ విచారణ సమయంలో హాజరు కావాలని స్వామికి సూచించారు. మరో వైపు టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలను మూడోసారి విచారణకు పిలిచారు స్పీకర్ తమ్మినేని ఇక వైసీపీ రెబల్ ఎమ్మెల్యేల అనర్హతపై ఇప్పటికే మూడు సార్లు విచారణ కొనసాగింది. మరోవైపు ఇప్పటికే రెండు సార్లు స్పీకర్ ఎదుట హాజరయ్యారు వైసీపీ రెబల్ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఒక్కసారి హాజరయ్యారు. రెబల్ ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్, ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అసలు ఇప్పటి వరకు విచారణకు హాజరుకాలేదు. వల్లభనేని వంశీ మోహన్ కరణం బలరాం, మద్దాలి గిరి కాగా, ఈ నెల 12న విచారణకు రావాలని ఇంతకు ముందు స్పీకర్ నోటీసులు జారీ చేయగా వ్యక్తిగత కారణాలతో హాజరు కాలేకపోతున్నామని స్పీకర్‌కు వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు లేఖ పంపిన విషయం విదితమే కాగా రేపు స్పీకర్ ఎదుట హాజరు కావాలని ఫిరాయింపు ఎమ్మెల్యేలకు అసెంబ్లీ అధికారులు లేఖలు పంపారు.

## వారం - వర్జ్యం

తేది : 15-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
షష్ఠి ఉ.10.13, అశ్వని ఉ.9.25
వ.సా.6.45-8.19, దు.ఉ.10.34-11.20
2) మ.3.11-3.57, ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.5.00-6.10
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వారఫలం

**మేషం :** ఉద్యోగులకు అనుకూలంగా వుండును. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మిథునం :** ఉద్యోగులకు మంచి గుర్తింపు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కర్కాటకం :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం :** బంధువులలో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**కన్య :** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును. ఉద్యోగాలలో ఏర్పడిన చికాకులు తొలుగును.

**తుల :** కొత్త పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

**వృశ్చికం :** పాత బాకీలు వసూలవుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**ధనుస్సు :** ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**మకరం :** ఇంటా బయటా అనుకూలంగా వుండును. శ్రమ పెరుగుతుంది. వాహనయోగం.

**కుంభం :** సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మీనం :** సంతానం నుండి సహాయ సహకారాలు అందుతాయి. ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:14/02/24

| DAY - SINGAM SERIES Dr No:226 | DAY - KUIL SERIES Dr No:226 |
|---|---|
| 1st Prize Rs.100000/- 254349 | 1st Prize Rs.100000/- 533608 |
| 2nd Prize Rs.7000/- 02324 | 2nd Prize Rs.7000/- 98610 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03121 11070 34354 41346 68928 | 02590 21101 26440 44375 45190 |
| 72857 76839 78371 91086 98251 | 52932 62789 63091 71265 80795 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0875 1329 2150 2600 4025 5687 8029 | 0122 0613 0938 4276 4488 4632 5245 |
| 9016 9101 9342 | 5880 7142 7198 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2159 2644 3364 3836 4442 4598 5021 | 1732 1786 2843 5080 5125 5660 7971 |
| 5796 6053 9020 | 8105 8186 9367 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0127 1646 2925 4172 5849 7018 8740 | 0172 2078 4268 5481 6693 8117 9316 |
| 0142 1683 2927 4181 5885 7077 8850 | 0336 2101 4269 5497 6971 8245 9471 |
| 0233 1849 3098 4221 5993 7352 9329 | 0356 2158 4419 5616 7057 8317 9486 |
| 0373 1886 3433 4288 6106 7400 9334 | 0451 2220 4438 5728 7149 8350 9499 |
| 0792 1933 3498 4472 6198 7446 9588 | 0458 2251 4552 5776 7155 8384 9535 |
| 1037 2005 3589 4500 6350 7483 9781 | 0579 2372 4669 5782 7258 8528 9550 |
| 1247 2058 3599 4505 6397 7618 9810 | 0793 2452 4752 6210 7328 8573 9666 |
| 1250 2097 3640 4808 6567 7677 9859 | 1056 2681 5048 6227 7435 8621 9753 |
| 1275 2101 3900 4943 6759 7715 9863 | 1212 3016 5069 6340 7529 8694 9899 |
| 1276 2119 3947 5480 6774 7731 9971 | 1426 3174 5115 6378 7617 8772 9910 |
| 1372 2214 3959 5513 6795 7810 | 1533 3345 5139 6406 7692 8822 |
| 1421 2416 3969 5516 6869 7821 | 1576 3459 5191 6470 7717 8825 |
| 1446 2573 3970 5827 6935 8072 | 1700 3706 5357 6530 7776 8917 |
| 1531 2607 3979 5834 6980 8201 | 1710 3724 5453 6642 7876 9070 |
| 1607 2706 4101 5836 6986 8438 | 1730 4213 5469 6652 8098 9111 |

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:14/02/24

| DAY - ROSA SERIES Dr No:226 | DAY - DEAR SERIES Dr No:226 |
|---|---|
| 1st Prize Rs.100000/- 898885 | 1st Prize Rs.100000/- 986519 |
| 2nd Prize Rs.7000/- 07410 | 2nd Prize Rs.7000/- 08079 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03257 10803 23228 31329 36043 | 21266 31350 41999 64579 72587 |
| 50723 55144 69577 84856 98243 | 75705 78699 87264 94993 98056 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0579 1012 3638 4491 4650 4988 5453 | 0392 1484 2604 3290 4041 4551 7086 |
| 7675 7823 8006 | 7479 7914 9025 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1341 1526 2540 3037 3377 3963 4834 | 1469 2423 3991 4152 4870 5924 6466 |
| 6471 7519 8749 | 8200 8560 9683 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0100 1844 3495 4509 6713 7751 8972 | 0045 1304 3284 4737 6394 7774 8888 |
| 0179 2260 3589 4772 6729 7977 9250 | 0056 1381 3425 4739 6461 7822 9029 |
| 0338 2302 3665 4839 6793 8008 9261 | 0246 1705 3550 4751 6491 7830 9187 |
| 0429 2413 3693 5108 6795 8077 9378 | 0359 1836 3621 4856 6522 8050 9194 |
| 0606 2421 3779 5181 6811 8146 9500 | 0362 1915 3693 4883 6788 8143 9200 |
| 0776 2470 3808 5325 6834 8237 9605 | 0387 2072 3708 5202 6799 8246 9627 |
| 0816 2691 3879 5392 6905 8517 9606 | 0450 2079 3861 5518 6946 8263 9743 |
| 1094 2742 3942 5575 7006 8562 9696 | 0509 2227 4024 5530 7033 8273 9744 |
| 1117 2964 4024 5940 7097 8671 9762 | 0628 2237 4093 5535 7177 8282 9865 |
| 1121 3002 4025 6118 7168 8708 9772 | 0768 2277 4132 5853 7262 8493 9903 |
| 1505 3023 4044 6393 7180 8781 | 0814 2342 4138 5866 7308 8547 |
| 1589 3053 4059 6399 7215 8934 | 1026 2351 4409 6160 7519 8700 |
| 1616 3110 4236 6407 7339 8937 | 1032 2453 4471 6185 7559 8714 |
| 1671 3221 4446 6512 7669 8963 | 1055 2813 4587 6210 7635 8753 |
| 1722 3344 4498 6553 7703 8971 | 1133 2840 4727 6377 7710 8848 |

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:14/02/24

| DAY - THANGAM SERIES Dr No:226 | DAY - VAIRAM SERIES Dr No:85 |
|---|---|
| 1st Prize Rs.100000/- 367172 | 1st Prize Rs.50000/- 725465 |
| 2nd Prize Rs.7000/- 61386 | 2nd Prize Rs.7000/- 65449 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07487 27235 31231 39866 47632 | 13352 18544 24991 28284 35168 |
| 48751 50059 51517 54926 72501 | 36295 47023 51864 65063 96859 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0551 0572 1515 1870 4091 4179 5293 | 0478 1762 2879 2983 5752 6256 6643 |
| 6358 7130 9220 | 6907 8523 8651 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0050 0078 1272 2712 4119 4884 6840 | 0668 0712 0926 4508 4693 5623 7052 |
| 8740 9675 9708 | 7621 8150 9649 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0036 1325 3029 5071 6343 7772 9027 | 0084 1841 3665 4771 6160 7754 8788 |
| 0220 1339 3144 5097 6499 7858 9152 | 0102 2001 3727 4844 6219 7798 9012 |
| 0222 1605 3155 5111 6540 7884 9205 | 0227 2354 3744 5098 6242 7847 9182 |
| 0279 1681 3365 5284 6644 7965 9537 | 0325 2701 3941 5138 6465 7907 9280 |
| 0296 1794 3745 5323 6660 8001 9538 | 0690 2711 4016 5205 6692 7953 9367 |
| 0304 1893 3803 5329 6981 8033 9655 | 0785 2731 4086 5369 6804 8035 9651 |
| 0386 1953 3823 5436 7075 8150 9706 | 0834 2799 4234 5549 6816 8070 9747 |
| 0443 2177 3917 5471 7129 8169 9842 | 0845 2839 4263 5588 7015 8165 9783 |
| 0468 2201 3925 5675 7163 8276 9847 | 0856 2850 4429 5707 7267 8280 9864 |
| 0587 2255 4110 5685 7167 8391 9950 | 1254 2874 4489 5741 7320 8296 9875 |
| 0713 2479 4426 5990 7187 8707 | 1329 3196 4496 5833 7385 8303 |
| 0745 2552 4449 6145 7340 8747 | 1391 3276 4558 5884 7449 8322 |
| 0969 2781 4620 6208 7361 8753 | 1653 3529 4627 5990 7727 8363 |
| 1253 2823 4657 6306 7422 8769 | 1709 3549 4688 6012 7743 8368 |
| 1292 3024 4903 6318 7434 8806 | 1719 3651 4737 6066 7752 8485 |

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:14/02/24

| DAY - NALLANERAM SERIES Dr No:226 | DAY - MANI SERIES Dr No:85 |
|---|---|
| 1st Prize Rs.50000/- 417415 | 1st Prize Rs.50000/- 169872 |
| 2nd Prize Rs.7000/- 18688 | 2nd Prize Rs.7000/- 08199 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17542 20613 31598 48917 56838 | 19074 25279 31313 55242 57484 |
| 72194 76640 80615 85816 98692 | 58909 71159 86534 96197 98870 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0147 1942 2052 2587 2898 3011 5776 | 0266 1876 4965 5609 7334 7644 7940 |
| 7631 8338 8891 | 8694 9342 9463 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0188 0309 1766 1946 3042 3274 3435 | 0386 1631 1926 4014 4936 5750 6124 |
| 5300 7334 8429 | 6315 7460 7766 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0075 1859 3427 4699 6313 7503 8943 | 0025 1415 3263 4664 6047 7975 9114 |
| 0587 1892 3488 4737 6562 7522 8950 | 0053 1518 3418 4915 6144 8089 9258 |
| 0739 1915 3579 4776 6675 7945 9015 | 0058 1660 3432 5057 6247 8147 9286 |
| 0749 2133 3783 4781 6690 8015 9055 | 0070 1767 3443 5112 6363 8286 9294 |
| 0799 2193 3884 4945 6693 8119 9071 | 0115 1814 3460 5129 6365 8296 9321 |
| 1382 2232 3896 4989 7027 8191 9312 | 0145 1855 3550 5131 6468 8401 9349 |
| 1395 2303 3900 4995 7032 8228 9345 | 0348 2241 3586 5250 6527 8543 9611 |
| 1430 2312 3912 5255 7163 8445 9380 | 0610 2279 3733 5296 6933 8672 9712 |
| 1436 2450 3968 5312 7210 8447 9673 | 0681 2403 3795 5403 7001 8712 9754 |
| 1440 2574 4150 5324 7314 8613 9684 | 0774 2495 4135 5502 7490 8749 9937 |
| 1532 2947 4241 5370 7356 8672 | 0800 2942 4151 5518 7646 8751 |
| 1576 3077 4313 5471 7440 8685 | 0998 3049 4331 5626 7656 8854 |
| 1629 3099 4342 5949 7456 8734 | 1015 3066 4425 5687 7694 8948 |
| 1805 3204 4373 6250 7463 8747 | 1032 3197 4455 5709 7758 9034 |
| 1854 3339 4608 6300 7484 8865 | 1215 3239 4486 5951 7829 9059 |

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:14/02/24

| DAY - KUMARAN SERIES Dr No:226 | DAY - VISHNU SERIES Dr No:226 |
|---|---|
| 1st Prize Rs.50000/- 624993 | 1st Prize Rs.50000/- 236132 |
| 2nd Prize Rs.7000/- 74701 | 2nd Prize Rs.7000/- 63984 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22117 25110 53113 56573 78400 | 01531 16528 23903 26929 54462 |
| 83093 84221 87204 98576 98750 | 62115 70954 77437 86281 97009 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0248 0622 0750 3986 4042 5063 6109 | 0615 2283 3711 4784 5461 5766 6065 |
| 6340 6890 9996 | 6263 6935 9017 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0028 1924 1938 2701 4949 7189 7632 | 0057 0994 1940 3315 4109 4778 6060 |
| 7921 9455 9933 | 7083 7696 7701 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1336 3193 4348 5602 7006 8890 | 0192 1998 3427 4924 6412 8061 9112 |
| 0121 1539 3381 4362 5610 7129 9088 | 0222 2089 3580 4930 6536 8149 9219 |
| 0149 1658 3393 4462 5832 7137 9106 | 0246 2297 3625 5168 6659 8185 9292 |
| 0160 1674 3458 4469 5863 7209 9256 | 0347 2340 3634 5202 6701 8296 9386 |
| 0183 1820 3622 4473 5962 7211 9454 | 0454 2355 3642 5238 6732 8396 9469 |
| 0296 1902 3713 4523 5965 7264 9538 | 0507 2558 3700 5254 6743 8561 9539 |
| 0300 1978 3789 4574 6079 7299 9771 | 0640 2643 4030 5559 6830 8578 9621 |
| 0444 2089 3825 4632 6132 7383 9874 | 0870 2720 4076 5744 6843 8618 9772 |
| 0507 2233 3874 4671 6317 7769 9917 | 0872 2722 4241 5885 7555 8664 9788 |
| 0576 2243 3961 4708 6385 8113 9940 | 0898 2731 4314 5889 7560 8767 9821 |
| 0594 2284 4041 4859 6496 8270 | 1249 2756 4328 5941 7585 8776 |
| 0665 2537 4057 4944 6641 8288 | 1378 3013 4658 6178 7591 8779 |
| 0751 2678 4111 4950 6680 8458 | 1487 3330 4745 6216 7867 8800 |
| 1062 2877 4264 5096 6703 8767 | 1621 3376 4750 6308 7982 8965 |
| 1089 3041 4289 5507 6985 8814 | 1874 3420 4906 6349 8038 9096 |

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:14/02/24

| SWARNALAXMI SERIES Dr No:226 | DAY - LION SERIES Dr No:85 |
|---|---|
| 1st Prize Rs.50000/- 948641 | 1st Prize Rs.50000/- 725814 |
| 2nd Prize Rs.7000/- 61322 | 2nd Prize Rs.7000/- 58766 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15284 15740 26771 48159 48368 | 14856 25104 36162 47758 58231 |
| 59120 71871 72848 83695 94255 | 69687 71787 82462 93114 93836 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0158 0258 1276 1935 2719 2986 3646 | 0024 4011 4290 4519 6702 6924 8021 |
| 4666 6291 6901 | 8277 9488 9918 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0234 0301 1143 1391 3107 4513 5222 | 0751 0926 1077 2063 2219 3006 3226 |
| 7132 7452 8071 | 3498 5791 7935 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0151 1661 3443 4256 6128 7304 9136 | 0193 2259 3304 4644 5539 7144 8719 |
| 0330 1719 3464 4275 6331 7485 9393 | 0493 2269 3434 4750 5562 7185 8729 |
| 0626 1748 3487 4442 6517 7682 9412 | 0527 2357 3448 4807 5647 7369 8822 |
| 0749 1757 3554 4448 6571 7692 9640 | 0545 2412 3536 4894 5751 7541 8863 |
| 0895 1844 3570 4656 6601 7798 9659 | 0816 2523 3736 4992 5796 7612 8878 |
| 1018 1868 3623 4772 6616 7925 9661 | 0919 2623 3808 5054 5808 7672 9247 |
| 1024 1912 3699 4805 6641 8168 9732 | 1061 2692 3899 5112 5908 7722 9557 |
| 1072 2106 3718 4944 6684 8308 9840 | 1289 2763 3917 5145 6040 7789 9625 |
| 1187 2182 3763 5062 6708 8501 9931 | 1512 2890 4066 5206 6271 7954 9858 |
| 1257 2207 3768 5374 6712 8524 9938 | 1806 2939 4124 5266 6344 8325 9883 |
| 1386 2522 3885 5553 6832 8581 | 1950 2993 4183 5351 6452 8378 |
| 1408 3054 3921 5595 6949 8666 | 2084 3021 4211 5359 6531 8519 |
| 1463 3102 4166 5833 7020 8838 | 2137 3057 4230 5442 6827 8645 |
| 1474 3127 4193 6101 7106 8978 | 2156 3094 4537 5529 6886 8699 |
| 1576 3432 4238 6110 7258 9048 | 2169 3159 4609 5538 7065 8705 |

# మహా' మందిరం

**అబూదాబి, ఫిబ్రవరి 14:** ఎమిరేట్స్ రాజధాని అబూదాబిలో 27 ఎకరాల విస్తీర్ణంలో 700 కోట్ల వ్యయంతో నిర్మించిన బిఏపిఎస్ హిందూ మందిర్‌ను ప్రధానిమోడీ బుధవారం ప్రారంభించారు. బోచాసన్వాసి అక్షర్‌పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ (బిఏపిఎస్) మందిరం పరంగా ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా నిలిచింది. మందిరంలో మొట్టమొదటి గ్లోబల్ హారతిని ఇవ్వడంద్వారా ప్రధానమంత్రి ఈప్రాంతంలోని హిందూ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నామన్న సంకేతాలిచ్చారు. 2017లో భూమిపూజ నిర్వహించిన ఈ మందిరనిర్మాణానికి యుఎఇ అధ్యక్షుడు షేక్ మహ్మద్‌బిన్ జాయేద్ అల్‌నహ్యాన్ కూడా పూర్తి సహకారం అందించారని ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోడీ పాల్గొన్న గ్లోబల్ హారతి సమయం లోనే ప్రపంచంలో ఉన్న మొత్తం 1200 బిఏపిఎస్ హిందూమందిరాల్లో ఏకకాలంలో హారతినిచ్చారు. ఆలయ మందిరం ప్రారంభోత్సవంలో బిఏపిఎస్ సంస్థాన్ మతగురువులు పీఠాధిపతులు పాల్గొన్నారు. గులాబిరంగు సిల్క్‌ధోతి కుర్తాతోపాటు జాకెట్‌రంగుకూడా పింక్‌శాండ్ కలర్ లోనే ధరించినప్రధానిమోడీ దేవాలయ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు ప్రధానిమోడీ వివిధ ఆధ్యాత్మికమతగురువులను కలుసుకుని మందిర నిర్మాణంలో వారు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. మందిరం ప్రారంభోత్సవానికి ముందు పవిత్ర గంగా, యమునా నదీ జలాలను తెచ్చి మందిరంలో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగానే సంస్థాన్ ప్రధాన అధిపతి ప్రధానికి తిలకం దిద్ది చేతికి కంకణం ధరింప చేసారు. అనంతరం జరిగిన గ్లోబల్ హారితో సంస్థాన్ అధిపతులతోకలిసి ప్రధానిమోడీ పాల్గొన్నారు. ఈసందర్భంగా మందిర అధిపతులు నిర్మాణ వివరాలనుఅందచేసారు. 700 కోట్లవ్యయంతో 27 ఎకరాల విస్తీర్ణంలో ఈ దేవాలయ నిర్మాణంచేసారు. మందిర నిర్మాణమేనేజర్ మధుసూధన్ పటేల్‌మాట్లాడుతూ శాస్త్రీయపరిజ్ఞానాన్ని జోడించి నానో టైల్స్, హెవీగ్లాస్ ప్యానెళ్లను వినియోగించామన్నారు. 18 లక్షల ఇటుకలు, ఏడు లక్షల పనిగంటలతో 1.8 లక్షల క్యూబిక్ మీటర్ల శాండ్‌స్టోన్‌వినియోగించామన్నారు. నగారా శైలిలో దేవాలయాలు నిర్మించామన్నారు. దేవాలయంలోని వలంటీర్ ఉమేష్‌రాజా మాట్లాడుతూ 20 వేల టన్నుల శాండ్‌స్టోన్ రాజస్థాన్‌నుంచి వచ్చాయని, 700 కంటైనర్లలో రప్పించామన్నారు. అలాగే ఇటలీనుంచి తెచ్చిన తెల్ల నాపరాయిని నేరుగా రాజస్థాన్‌కు పంపించి అక్కడ చెక్కించిన తర్వాత నేరుగా యుఎఇకి రప్పించినట్లు తెలిపాడు.

# అన్ని స్కూళ్లలో టోఫెల్' క్లాసులు

>> రమైన ఆడియో విజువల్ మెటీరియల్‌ను ఎస్ సీఈఆర్ టీ అందిస్తుందని తెలిపారు. ఇటీవలి కాలంలో తాను జిల్లాల పర్యటనలకు వెళ్లినప్పుడు కొన్ని పాఠశా లల్లో రోజువారి టోఫెల్ తరగతులు నిర్వహించడం లేదన్న అంశాన్ని గమనించానని ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. సదరు పాఠశాలల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశానని తెలిపారు. ప్రతి పాఠశాలలో, ప్రతి తరగతిలో తప్పనిసరిగా టోఫెల్ తరగతులు నిర్వహించేలా డీఈవోలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో టోఫెల్ తరగతులు సక్రమంగా నిర్వహించేలా డీఈవోలు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. అవసరమైతే భాగస్వామ్యుల (స్టేక్ హోల్డర్స్) నుండి అభిప్రాయాలు సేకరించాలన్నారు. టోఫెల్ తరగతులు నిర్వహించడంలో విఫలమైతే డీఈవోలే జవాబుదారీగా వ్యవహరించాలన్నారు.

# పెట్టుబడుల వెల్లువ

>> గస్వామ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా రూ.118 కోట్లుతో నిర్వ హించనున్న క్యాంపు కార్యక్రమాన్ని ప్రారంభిం చుకోవడం జరుగుతుందన్నారు. వీటికి వర్చువల్‌గా శ్రీకారం చుట్టే అవకాశం తనకు కల్పించిన సీఎం జగన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, కమీషనర్ సిహెచ్ రాజేశ్వరరెడ్డి, ఏపీఐఐసి ఎండి ప్రవీణ కుమార్, ఏపీ ఎంఎస్ఎంఈ అభివృద్ధి సంస్థ సీఈవో సేధుమాధవన్, ఆదిత్యా బిర్లా సంస్థ హెడ్ రాచిట్, రిలయన్ బయో ఎనర్జీకి చెందిన వివేక్ తనేజా. హెల్లా ఇన్ఫ్రా కెండి హెడ్ కెఆర్ రఘు నాథ్, వెసువిస్‌కు చెందిన రోహిత్ బహేటి, జగ్గయ్యపేట గోల్డు క్లస్టర్ ఎండి రామకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పలువురు ఐఏఎస్ అధికారులు బదలీ

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సుమిత్‌కుమార్‌ను పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేసారు. అక్కడి కలెక్టర్ పి.ప్రశాంతిని ఏపీ మార్కెటింగ్ డైరెక్టర్‌గా బదిలీ చేసారు. అక్కడ పనిచేస్తున్న రాహుల్‌పాండే(ఐఎఫ్ఎస్) ఏపీ సాధారణపరిపాలన విభాగంలో రిపోర్టు చేయమన్నారు. పౌరసరఫరాల శాఖ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎం.విజయసునీతను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేసారు. ఏపీ పౌరసరఫరాల శాఖ వి.సి, ఎండీ వీరపాండియన్ సివిల్ సప్లయిస్ డైరెక్టర్ తిరిగి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు అదనపుబాధ్యతలపై నియమించారు. రాష్ట్ర ప్రభుత్వ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ఆదేశాలకు అనుగుణంగా ఈ అధికారుల బదిలీ ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జారీ చేసారు. ఉత్తర్వులు తక్షణం అమలులోకి వస్తాయి.

# మేడారం మహాజాతరకు అంకురార్పణ !

**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతరకు అంకురార్పణ చేశారు. మేడారంలోని సమ్మక్క పూజార్లు మండమెలిగే పండుగను బుధవారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే భక్తులెవ్వరూ గద్దెలకు రాకముందే గద్దెలను మంచినీటితో శుద్ధి చేశారు. ఆ తరువాత గద్దెలకు గేట్లను మూసి వేశారు. సమ్మక్క ప్రధాన పూజారి ఇంటి నుండి ధూప దీప నైవేద్యాన్ని సిద్ధం చేసి సమ్మక్క పూజార్లంతా ఈ పండుగ తరువాత జరగబోయే మహాఘట్టాన్ని ఎలా చేద్దామని నిర్ణయించుకున్నారు. ఆ తరువాత మామిడి తోరణాలతో అలంకరించిన తోరణాన్ని డోలు వాయిద్యాలతో గ్రామ పొలిమేరలోకి తీసుకుని వెళ్ళి బూరకచెట్లను ధ్వజస్థంభాలుగా ప్రతిష్ట చేశారు. బురకచెట్లకు పసుపు, కుంకుమలు పెట్టి సారాను ఆరబోశారు. ఆ తరువాత గ్రామదేవతలకు మొక్కులు సమర్పించారు. గ్రామదేవతల్లో భాగంగా పోతురాజు, మహాలక్ష్మి, ముత్యాలమ్మ దేవతలకు నూతన వస్త్రాలను అలంకరించి వేడుకున్నారు. గ్రామస్తులంతా రెండు సంవత్సరాల కాలం పాటు చల్లగా ఉండాలని దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారులుమునేందర్, ముక్కెర కృష్ణ, మట్టం సమ్మయ్య, సిద్ధబోయిన సమ్మయ్య, సిద్దబోయిన బోజారావు, వసంతరావు, దశరథం, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# దేవతలకు ఆడపడుచుల మంగళహారతులు

దేవతలకు పూజార్ల ఇండ్లలోని మహిళలంతా ముత్తైదువులు సమ్మక్క ప్రధాన పూజారి మునేందర్ ఇంటి నుండి పూజార్ల ఇండ్లలోని మహిళలంతా మంగళ హారతులతో పయనం అయ్యారు. డోలు వాయిద్యాలతో కదిలి సమ్మక్క గుడికి చేరుకున్నారు. ఊరిలోని సమ్మక్క గుడిలో పసుపుకుంకుమలు పెట్టి దేవత ప్రతిమకు మంగళహారుతులు, దీపాలు అలంకరించి మొక్కులు సమర్పించారు. ఇంటిల్లిపాదిని చల్లంగా చూడాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క పూజారులు, ఎండోమెంట్ అధికారులు, గ్రామపెద్దలు, అభ్యుదయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం
బడికాయలపల్లె (గ్రా), బి.కొత్తకోట (మం), అన్నమయ్య జిల్లా.
e-Procurement Tender
NIT NO. P/COE/58/2024, Dt: 17-01-2024
దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : ధర్మకర్త

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
NOTICE INVITNG TENDER (NIT)
REQUEST FOR PROPOSAL (RFP)
Tender Notice No:03/2023-24/CE(GVMC)/SE(P-I)/EE(PD-II)/Dt: 13-02-2024 (Item No.2)
GVMC desires to invite RFP for "Selection of The Vendor for Procurement of Horses and Development of Amenity Building with Changing Rooms, Toilets, Waiting, Café and Fitness Room at Mudasarlova Park, Visakhapatnam, Andhra Pradesh.".The details can be downloaded from website of www.apeprocurement.gov.in.
1. Download starting date : 15/02/2024 @ 5:00 PM
2. Download ending date : 22/02/2024 @ 3:00 PM
3. Last date of submission of bids : 22/02/2024 @ 4:00 PM
email : eepd2_gvmc@yahoo.co.in
Mobile No : 85019 49467
Sd/- Commissioner, GVMC


15-2Pg3FBV.qxd:15-2Pg3FBV.qxd 1/1/02 7:15 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
15-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 15 పేజీలు: 16 వెల: 6.50

కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన మాజీ ప్రధాని మనవడు

ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఆరోసారి ఇడి సమన్లు 5లో






# అబుదాబిలో అద్భుతమైన 'మహా' మందిరం

## ప్రారంభించిన ప్రధాని మోడీ 2లో

1200 ఆలయాల్లో ఏకకాలంలో నిర్వహించిన 'ప్రపంచ హారతి'లో పాల్గొన్న ప్రధాని, 27 ఎకరాల్లో రూ.700 కోట్లతో నిర్మించిన స్వామినారాయణ్ మందిర్

# సహకార వ్యవస్థ పటిష్టం

## జాతీయ బ్యాంకుల కన్నా డిపాజిట్లపై అధిక వడ్డీలు

## మల్టీపర్పస్ కేంద్రాలకు రూ.12వేల కోట్లు

## పిఎసిఎస్‌లో నాన్ క్రెడిట్ సేవలు అందుబాటులోకి: సిఎం జగన్



**విజయవాడ.ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం చేసేందుకు సహకార వ్యవస్థ పటిష్టం చేసే దిశలో పలు సంస్కరణలను తీసుకుని వచ్చినట్లు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఈ వ్యవస్థలో ఇంచుమించు గత అయిదేళ్ళకాలంలో తీసుకుని వచ్చిన సంస్కరణలు రైతాంగానికి అత్యంత ప్రయోజనకరంగా మారాయని సీఎం జగన్ పేర్కొన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్ రంగాల్లో సహకార వ్యవస్థ ద్వారా అనుసరించిన విధానాలపై సీఎం జగన్ అధికారులతో గుణాత్మకంగా చర్చించి,అప్డేట్ సమాచారం తీసుకున్నారు.ఈ సందర్భంలో సహకార బ్యాంకింగ్ వ్యవస్థలో వచ్చి మార్పులు, కం ప్యూటీకరణ,రైతులకు గతంలో కన్నా మెరుగైన సేవలు తది తరంశాలపై వారి మార్గనిర్దేశం చేసారు.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుంచి కోఆపరేటివ్ బ్యాంకింగ్ వ్యవస్థ వరకు కంప్యూటీకరణ,డిజిటలైజేషన్ అందుబాటులోకి తీసుకుని వస్తోంది. ఆప్కాబ్,డీసీసీబీలనుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూ టీకరణ చేయడం వలన రైతులు పరపతి,ముదుపు తదితరం శాల్లోసేవలు సులభతరం అవుతాయి.ఆ దిశలో సహకార వ్యవస్థ బలోపేతం కావాలని సీఎం జగన్ అధికారిక ఆదేశాలు జారీ చేసారు. సహకార గ్రామీణ సహకార సంఘాల్లో అత్యాధునిక మార్పులు ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోంది.ఇదే సందర్భంలో నష్టాల్లో ఉన్న సహకార బ్యాంకులకు ప్రభుత్వం ఊతం అందిస్తుంది. రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ ద్వారా లభించిన సమా చారాని ్న అనసరించి సీఎం అధికారులకు జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి పంట రుణాలకు మాత్రమే పరిమితయ్యే స్థితి నుంచి అన్ని రకాల అడ్వాన్సులు ఇచ్చే దిశకు తీసుకుని రావాలనా ్నరు.సహకార వ్యవస్థ పటిష్టంగా ఉంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం ఉంటుందన్నారు.ఆ దిశలో ఆయన అధికారులకు కీలకాదేశాలు ఇచ్చారు. కోపరేటివ్ వ్యవస్థలో చోటు చేసుకున్న అవినీతి, అలసత్వం వంటి పరిస్థితుల్లో పూర్తి మార్పును తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.గత ప్రభుత్వాలు తమ ప్రయోజనాల కోసం సహకార వ్యవస్థను బలహీన పర్చిందన్నారు.మన ప్రభుత్వం ఈ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తోంది.ఆప్కాబ్‌ను రైతులకు అత్యంత ప్రయోజనం కలిగించే దిశలో పటిష్టం చేయాలన్నారు.లాభాలల్లో ఉన్న జిల్లా సహకార బ్యాంకులు అనుసరిస్తున్న విధానాలపై నష్టాల్లోవున్న డీసీసీబీలకు అవగాహన కలిగించాలన్నారు.రాష్ట్రంలోడీసీసీబీ (జిల్లా కేంద్ర సహకారబ్యాంకుల) సమర్థత పెరగాలన్నారు.మంచి యాజమాన్య పద్దతులు రావాలన్నారు.పీఏసీఎస్‌లలో నిర్దిష్ట సమయంలోగా కంప్యూటరీకరణ చేయాలనా ్నరు.ఇందుకు వీలుగాదాకంప్యూటీకరణ కు ప్రణాళికను రూపొందించాలన్నారు, వచ్చే ఆర్థిక సంవత్స రంలోగా స్థిరీకరణ చేయాలనా ్నరు.చక్కెరకర్మగారాల్లో ఇథనాల్ ఉత్ప త్తిపై దృష్టిసారించాలన్నారు. బ్యాంకింగ్ రంగంలో వాణిజ్య >>2

## రెబల్ ఎమ్మెల్యేలకు మళ్లీ స్పీకర్ నోటీసులు

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యసభ ఎన్నికల వేళ ఆంధ్రప్రదేశ్‌లో రెబల్ ఎమ్మెల్యేల వ్యవహారంపై ఉత్కంఠ కొనసాగుతోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎమ్మెల్యేలతో పాటు టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలపై స్పీకర్ తమ్మినేని సీతారాం ఎలాంటి చర్యలు తీసుకుంటారు. అనేది ఆసక్తికరంగా మారింది. రేపు విచారణకు హాజరు కావాల్సిందిగా మరోసారి రెబల్ ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. రేపు ఉదయం విచారణకు రావాలని టీడీపీ రెబెల్ ఎమ్మె ల్యేలకు నోటీసులు పంపారు స్పీకర్, ఇక రేపు మధ్యాహ్నం విచారణకు >>2

## గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఎన్నికల విధులకు సిఇసి ఓకే

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల విధుల్లో గ్రామ,వార్డు సచివాలయ పాత్రపై అందిన పలు ఫిర్యాదులపై కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) స్పందించింది. వారిని ఎన్నికల విధుల్లోకి తీసుకోవడానికి అభ్యంతరంలేదని స్పష్టం చేసింది.వారికి ఓటర్ల వేలుకు ఇంకు పూసే విధులు మాత్రమే వారికి అప్పగించాలని స్పష్టం చేసింది. ముఖ్యమైన ఎన్నికల పనులేవీ వారికి ఇవ్వొద్దని స్పష్టం చేసింది. ఎన్నికల విధుల్లో గ్రామ,వార్డు సచివాలయ సిబ్బందిని తీసుకునేందుకు అభ్యంతరం లేదంటూ వారు నిర్వహించాల్సినపాత్రను ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.రాష్ట్ర సీఈవోకు >>2

# పెట్టుబడుల వెల్లువ

## రూ.4178 కోట్లతో నిర్మిస్తున్న 8 పరిశ్రమలకు శంకుస్థాపన చేసిన మంత్రి అమర్నాథ్




బుధవారం 8 పరిశ్రమలను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న మంత్రి గుడివాడ అమర్నాథ్

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పారిశ్రామికంగా అనువ్యాంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేసారు.రాష్ట్రంలో రూ.4178కోట్లుతో ఏర్పాటయ్యే పరిశ్రమల శంకుస్థాపన సందర్భంగా ఆయన ప్రజలను ప్రకటనా పూర్వకంగా ప్రత్యేక సందేశం ఇచ్చారు.ఈ రోజు భారీ స్థాయిలో పరిశ్రమల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చూడుతుందన్నారు.గ్రీన్ ఎనర్జీ,పర్యాటక, ఆహ రశుద్ధి, ఇతర రంగాల్లో రూ.లక్షలకోట్లు పెట్టు బడులు మన రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనువ్యాంగా పారిశ్రామిక రంగంలో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. బుధవారం సీఎం జగన్ మజిలీ కార్యాలయం నుంచి పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమ ర్నాథ్ పరిశ్రమలకు వర్చువల్ భూమిపూజలు (శంకుస్థాపనలు), కొన్ని పరిశ్రమలను ప్రారంభించారు. మొత్తంగా రాష్ట్రంలో రూ.4,178కోట్లు పెట్టుబడితో ఏర్పాటు చేసే పరిశ్రమలకు ఆయన భూమి పూజ చేసారు.ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లును రూ.655కోట్లుతో ఏర్పాటు చేయగా వాటిని పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ వర్చువల్‌గా ప్రారంభించారు. మొత్తం 10కంపెనీ లకు రూ 4,883 కోట్లు పెట్టుబడులు వస్తు న్నాయి.వీటిలో 4,046కు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. రిలయన్స్ బయో ఎనర్జీ రాష్ట్రంలోని 8చోట్ల వ్యవసాయ వ్యర్థాల నుంచి బయో గ్యాస్ ప్లాంట్లును ఏర్పాటు చేస్తోంది.ఇందు కోసం రూ.1,024 కోట్లు పెట్టుబడిని రిలయన్స్‌పెడు తుంది.మొత్తం 8 ప్లాంట్లులో తొలి దశలో కాకినాడ,రాజమండ్రి, విజయవాడ, కర్నూలు, నెల్లూరులో రిలయన్స్ ఏర్పాటు చేస్తుంది.తిరుపతి జిల్లా నాయుడు పేటలో ఆదిత్యా బిర్లా మాన్యు ఫాక్చరింగ్ ఆఫ్ కార్బన్ బ్లాక్‌ను రూ.1700కోట్లు పెట్టుబడితో ఏర్పాటు చేస్తుంది..హెల్లా ఇన్‌ఫ్రా, వెసువియస్ ఇండియా లిమిటెడ్,ఏపిఐఐసీ,ఏసీ ఎంఎస్ఎం కార్పోరేషన్. అనోలియో ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన కంపెనీలకు గుడివాడ అమర్నాథ్ వర్చువల్‌గా శంకుస్థాపనతో పాటు ప్రారంభోత్సవాలు చేసారు.ఏపీ ఎంఎస్ఎఇ ఒన్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 11 పారిశ్రామిక కారిడార్లు ఏర్పాటు అవుతున్నాయన్నారు.అందులో మూడు మనవేనన్నారు. తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి స్టార్ట్ ఏరియాలో రూ.423కోట్లు అనకాపల్లి నక్కపల్లి స్టార్టప్ ఏరియాలో రూ.395కోట్లుతో యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఎన్టీఆర్ జిల్లా ఎపి ఎంఎస్ఎంఇ కార్పోరేషన్ ఆధ్వర్యంలో రూ.8కోట్లుతో ఏర్పాటు చేసిన గోల్డు క్లస్టర్ కామన్ ఫెసిలిటీ కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం,ఎపీఎంఎస్ఎంఇ సంయుక్త భా >>2

# రాజ్యసభకు పోటీ చేయం

## అధికార పార్టీ నేతలు చాలామంది మాతో టచ్‌లో ఉన్నారు: చంద్రబాబు



**విజయువాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యసభ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేసేది లేదని ఆ పార్టీ అధినేత చంద్రబాబు స్పష్టం చేసారు.మరో రెండు నెలల్లోపే రాష్ట్రంలో ఎన్నికలు జరిగే అవసరం ఉన్నందున ఆ దిశలో పార్టీ కేడర్ సన్నద్ధం కావాలని ఆదేశించారు.వచ్చే ఎన్నికల్లో మనం జనసేనతో కలిసి పొత్తులో ముందుకు వెళ్తున్నందున వైకాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుని పోయే అవకాశాలున్నాయని స్పష్టం చేసారు..ఈ విషయంలో అన్ని అవకాశాలను వినియోగించుకుందామన్నారు.అధికార వైకాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రులతో సహా అనేకమంది మన టచ్‌లో ఉన్నారన్నారు.అయితే అందరిని పార్టీలో చేర్చుకునే పరిస్థితుల్లో మనం ఉన్నామన్నారు.పార్టీలో శక్తివంతమైన నాయకులు ఆయా నియోజకవర్గాల్లో ఉన్నారన్నారు.వారికి ఎవ్వరిని ప్రత్యామ్నయం చేయమన్నారు.పొత్తులో సైతం మన మిత్ర పార్టీలకు కేటాయించే సీట్లు విషయంలో కార్యకర్తల అభిప్రాయాలను గౌరవిస్తామని తెలిపారు.విజయవాడ సమీపంలోని ఉండవల్లిలోని తన నివాసగృహాంలో చంద్రబాబు పార్టీ ముఖ్య నేతలు,ఇతర క్యాడర్‌తో సుదీర్ఘంగా చర్చించారు."రా కదిలిరా", లోకేష్ శంఖారావంతో సహా పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంలో చంద్రబాబు రాజ్యసభ ఎన్నిక లకు మనం దూరంగా ఉం దామని వ్యాఖ్యానించారు. మనం పూర్తి ఎలక్షన్ మూడ్‌లోకి రావాలని చంద్రబాబు ఈ సమావేశంలో ఆదేశించారు.వైకాంగ్రెస్ నుంచి ముఖ్య నేతలు మన టచ్‌లోకి వస్తున్న మాటలో వాస్తవం ఉందని నిర్ధారించారు.వైకాంగ్రెస్ నుంచి మన పార్టీలోకి వచ్చే వారిని అందరిని తీసుకోలేమన్నారు.వారిని తీసుకోవడం వల్ల పార్టీ ప్రతిష్టకు భంగం కలిగే అంశంపై ఆలోచన చేస్తున్నామన్నారు.మళ్ళీ,మళ్ళీ చెబుతున్నానన్నారు. వైకాంగ్రెస్ నుంచి వచ్చిన ఎంఎల్ఏలకు సైతం టిక్కెట్లు ఇస్తానని అనుకోవద్దు.పొత్తుల విషయంలోను పార్టీలో బలీయంగా ఉన్న నేతలను వదులుకోనన్నారు.కొత్త చేరికల వల్ల పార్టీలో ఎప్పటి నుంచో కష్టపడిన నేతల రాజకీయ భవిష్యత్తు దెబ్బతీయనన్నారు.



కారు ఢీకొనడంతో కాలువలోకి పల్టీ కొట్టిన ఆటో

## ఆటో, కారు ఢీ ముగ్గురు మృతి

### బాపట్ల జిల్లాలో దుర్ఘటన

**సంతమాగులూరు (అద్దంకి రూరల్) జనవరి 14 ప్రభాతవార్త:** పొట్ట కూటికోసం పొలంపనులకు ప్రమాదమని తెలిసి కూడావిధిలేని పరిస్థితుల్లో ఆటోలో >>2

# జగన్‌కి సినిమా పిచ్చి బాగా ఎక్కువైంది..

## 'శంఖారావం' సభల్లో నారా లోకేష్



**పార్వతీపురం, సాలూరు (మన్యం జిల్లా) ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** జగన్‌కి సినిమా పిచ్చి బాగా ఎక్కువైందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవా చేశారు.ఒక వైపు వ్యూహం, మరో వైపు యాత్ర అంటూ సినిమాలు తీస్తున్నారని, ఈ సినిమాలు తీసేందుకు రెండెకరాల భూమిని కూడా అన్యులకు అప్పనంగా కట్టబెట్టారని విమర్శించారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురం, సాలూరు నియోజకవర్గాల్లో బుధవారం జరిగిన శంఖారావం సభల్లో నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసే సినిమాల్లో జగన్ నటించి ఉంటే కాస్తో, కూస్తో హిట్ అయ్యేవని ఆక్షేపించారు. ఫ్రీగా టిక్కెట్లు ఇచ్చినా స్వంత పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలే జగన్ తీయించే సినిమాలు చూడడడం లేదని, పైగా ఈ సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అంటున్నారని లోకేష్ అపహాస్యం చేశారు. గుంటూరులో సురక్షితమైన నీరు ఇచ్చే >>2

# అన్ని స్కూళ్లలో టోఫెల్' క్లాసులు

## 3-9 విద్యార్థులకు నైపుణ్యాలపై దృష్టి పెట్టాలి

## ప్రపంచస్థాయి పౌరులుగా వారిని తీర్చిదిద్దాలి: ప్రవీణ్ ప్రకాష్

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రపంచ స్థాయి పౌరులుగా రాష్ట్ర విద్యార్థులను తీర్చిదిద్దేందుకు, ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థుల్లో స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టోఫెల్ తరగతులను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా నిర్వహించాలని డీఈవోలు ఆర్జేడీలను పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆదేశించారు. ఈ మేరకు అంతర్జాతీయ ప్రమాణాలకనుగుణంగా టోఫెల్ సర్టిఫికేషన్ కోసం ఈటీఎస్, ప్రిన్స్‌టన్ యుఎస్ఎ మరియు ఎస్‌సిఈఆర్‌టి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మధ్య జరిగే సంయుక్త మూల్యాంకన (రెడీనెస్ సర్టిఫికేషన్) అంశాలను వివరిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా మొట్టమొదటి సారిగా ఎడ్యుకేషన్ టెస్టింగ్ సర్వీసెస్(ఈటీయస్) ప్రిన్స్‌టన్ యూనిర్సిటీ(యుఎస్ఎ) మరియు ఒక రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా విద్యార్థుల ప్రధాన పరీక్షకు సన్నద్ధతను (స్టూడెంట్స్ ప్రిపేర్డ్ నెస్) అంచనా వేస్తుండటం గమనార్హమని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు రోజువారీ టోఫెల్ తరగతులను నిర్వహించడం, ఆ విద్యార్థులకు రోజువారీ టోఫెల్ తరగతులను నిర్వహించడం, ఆ విద్యార్థులకు వినే, మాట్లాడే నైపుణ్యాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని డీఈవోలకు సూచించారు. ఇప్పటికే నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 3వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు ఏప్రిల్ 10(బుధవారం)న 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 12 (శుక్రవారం)న మూల్యాంకనం జరుగుతుందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటికే ఎస్ సీఈఆర్ టీ ఆడియో విజువల్ కంటెంట్‌ను అందించిందని, తద్వారా విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు ఆ కంటెంట్ తోడ్పడుతుందన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థులకు అవసరమైన ఆడియో విజువల్ ఎప్పటికప్పుడు విద్యార్థులకు అవసర >>2



వార్త

ఒక మంచి పని చేసి ఊరుకో! దాని బాగోగుల గురించి, చర్చించుకోవలసింది ఇతరులు. నీవు కాదు.

-పైథాగరస్

# ప్రమాదాలకు అంతం లేదా?

ఒకరు కాదు, ఇద్దరు కాదు, పదులు, వందల్లో కాదు. వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని ప్రభుత్వం ఎంత చెబుతున్నా ఎన్ని సమీక్షా సమావేశాలు జరుపుతున్నా ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ఏమాత్రం తగ్గడం లేదు. రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగివస్తాడన్న భరోసా లేదు. అభివృద్ధికి సోపానాలుగా వర్ధిల్లాల్సిన రహదారులు, వికలాంగమో, వీరస్వర్గమో అన్నట్లుగా దాపురిస్తున్నాయి. దేశవ్యాప్తంగా చూసినా ప్రమాదాలు భారీగానే జరుగుతున్నాయి. కేంద్ర రోడ్డురవాణా రహదారుల మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022లో దేశవ్యాప్తంగా నాలుగు లక్షల అరవైఒక్కవేల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఆ ప్రమాదాల్లో లక్షా అరవైఎనిమిదివేల మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నాలుగు లక్షల నలభైమూడువేల మంది గాయపడ్డారు. అంతకుముందు యేడాది 2021తో పోలిస్తే 2022లో రోడ్డు ప్రమాదాలు దాదాపు పన్నెండు శాతం,మరణాలు తొమ్మిదిన్నర శాతం మేర పెరిగాయి. క్షతగాత్రుల సంఖ్య పదిహేను శాతం అధికమైంది. కేంద్రప్రభుత్వ లెక్కల ప్రకారం సగటున రోజూ పన్నెండు వందలకుపైగా రహదారి ప్రమాదాలు చోటుచేసుకుంటుంటే వాటిలో రోజూ నాలుగువందల అరవై రెండుమంది ప్రాణాలు వదులుతున్నారు. 2022లో 33శాతం రహదారి ప్రమాదాలు జాతీయ రహదారులపైనే జరుగుతున్నాయి. వాటిలో 36 శాతం మరణాలు ఆ రహదారులపైనే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. 2022లో 72శాతం రహదారి దుర్ఘటనలు జరగ్గా వాటిలో 75శాతం వ్యక్తుల మరణాలకు అతివేగమే కారణమని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో అరవైశాతం వరకు 35ఏళ్లలోపు వయసు వారే. ఇక ప్రమాదాలకు గురవుతున్న వాటిలో మూడోవంతు ద్విచక్రవాహనాలే కారణం కావడం, హెల్మెట్లు ధరించకపోవడం వల్ల మరణించేవారే ఎక్కువ మందిఉంటున్నారు.ఆటోరిక్షాల కారణంగా కూడా సంభవిస్తున్న ప్రమాదాల్లో పాతికశాతంపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక తెలుగు రాష్ట్రాలకు సంబంధించి యేటా పదిహేనువేల మందికిపైగా మరణిస్తుండగా అరవై వేల మంది గాయపడుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. గత పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో యాభైవేల మందికి పైగా ప్రాణాలు కోల్పోగా మూడు లక్షల మంది క్షతగాత్రులయ్యారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఐదేళ్లలో ఆసంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉంది. భర్తలను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లోనే లక్షకుపైగా కుటుంబాలు పడిన, పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతం. ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆ అభ్యాగులకు ఏమిచ్చినా, మాటలతో ఎంత ఊరట కల్పించినా ఆ లోటును తీర్చలేం, పూడ్చలేం. ప్రమాదాలకు గురై అసువులు బాసిన వారి శవాలను స్వగ్రామాలకు తీసుకువెళ్లే ఆర్థిక స్తోమత లేక బంధువులు అక్కడికక్కడే ఖననం చేసిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి. తమ ఆప్తులను కడసారి చూడడానికి కూడా నోచుకోనివారు ఎందరో ఉన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే బయటకు వెళ్లిన మనిషి తిరిగి వచ్చేవరకు నమ్మకంలేని పరిస్థితులు దాపురించాయి. పెరుగుతున్న ఈ ప్రమాదాల్లో బలైపోతున్న అమాయకుల విషయం పాలకులకు తెలియంది కాదు. వేలాది మందిని పొట్టన పెట్టుకుంటున్న ఈ ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగడం లేదనిపిస్తున్నది. సమీక్షలు,సమావేశాలకు కొరతలేదు. అధ్యయన కమిటీలు, నివేదికలు పరిశీలించి నిర్దిష్టమైన చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేసినా కానీ అవి అమలుకు నోచుకోవడం లేదు. ఇలా ఎన్నో ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నో ఏళ్ల నుంచి అటు రాష్ట్ర ప్రభుత్వాలు, ఇటు కేంద్ర ప్రభుత్వం ఈ ప్రమాదాల నివారణకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్తున్నాయి. దేశస్థాయిలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నిర్వహణపై ఉపరితల రవాణామంత్రిత్వ శాఖ కార్యదర్శి అధ్యక్షతన 2005లో కమిటీని ఏర్పాటు చేశారు. జాతీయ రోడ్డు భద్రతా ట్రాఫిక్ నియంత్రణ బోర్డును, జాతీయ రోడ్డు భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని సిఫారసు చేస్తూ 2007 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఆ మేరకు కేంద్ర కేబినెట్ 2010 జాతీయ రోడ్డు భద్రతా విధానాన్ని ఆమోదించింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఇటీవల కేంద్రం నిర్ణయించింది. రోడ్ల డిజైన్, నిర్మాణ ప్రణాళికలో భద్రతను అంతర్భాగం చేయాలని నిబంధనలను అతిక్రమించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. వాస్తవంగా 2024 నాటికే రోడ్డు ప్రమాదాల మరణాలను సగానికి తగ్గించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నా అది సాధ్యంకాదనే వాస్తవాన్ని గ్రహించి లక్ష్యాన్ని 2030 నాటికి పొడిగించింది.అప్పటికీ లక్ష్యాన్ని చేరుకునే పరిస్థితులు కన్పించడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే మృతుల సంఖ్య ఊహించని రీతిలో పెరిగే అవకాశాలున్నాయి. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్సు ఇచ్చే విధానంలో సమగ్ర మార్పులు తేవాలి.మద్యం సేవించి మరణాలకు కారకులైన వాహన చోదకులను జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం లాంటి చర్యలు చేపట్టాలి.

ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.



ఎలెన్ గ్లాస్గో

మనకు ఉన్న సంపదతో సంతృప్తి పడటం ఉత్తమం. మనకి ఉన్న జ్ఞానం సరిపోతుందనుకోవడం అజ్ఞానం.



సర్వేపల్లి రాధాకృష్ణన్

# ప్రజావాక్కు



## కేన్సర్ మందుల్లో కూడా కల్తీలేనా!

అనేక రకాల రోగాలతో కార్పొరేట్ వైద్యం చేయించుకునే స్తోమత లేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండగా, కొంత మంది మాత్రమే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ఉపయోగించుకొని ఒడ్డున పడుతున్నారు. మనిషికి ప్రాణం కన్నా విలువైనది మరేదీ ఉండదు. పేషెంట్ ప్రాణాలు కాపాడుకోవడానికి ఆ కుటుంబ సభ్యులు పడే బాధ వర్ణనాతీతం. ముఖ్యంగా కేన్సర్ బారినపడిన వ్యక్తులు కేన్సర్ వ్యాధి వచ్చిందని తెలియగానే మృత్యు ముఖంలోనికి వెళ్లినట్లే ఆందోళన చెందుతున్నారు. ట్రీట్‌మెంట్ భరించలేక కృంగిపోయేవారు ట్రీట్‌మెంట్ చేయించవద్దని బతిమిలాడుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా ధనార్జకోసం మానవత్వాన్ని మరుగు పరచి రాక్షసుల్లా నకిలీ మందులు తయారు చేయడం. వాటిని దళారుల ద్వారా మార్కెట్‌లోకి ప్రవేశపెట్టడం దారుణం.

-ఎన్.రాజేష్‌కుమార్, నల్గొండ

## ట్రాఫిక్ స్నిగల్ ఏర్పాటు చేయాలి

హన్మకొండ జిల్లా గోపాల్‌పూర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్‌లో నాలుగు బాటల మధ్య ట్రాఫిక్ స్నిగల్ లేకపోవడం చేత నిత్యం అనేక ప్రమాదాలు జరిగి అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈరోడ్డుగుండా వేలాది స్కూల్ బస్సులు నడుస్తాయి. ఎవరు ఎలా వస్తారో తెలియదు. ఎటు పోతారో తెలియదు. విపరీతమైన వేగంతో రావడం అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి అనేక మంది క్షతగాత్రులు అవుతూ ఉన్నారు. పోలీసు ట్రాఫిక్ శాఖ స్పందించి తక్షణమే ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి.

-కె.సతీష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా

## గెలుపోటములు

పాలకులు ఎంత మంచివారయినా ప్రజలకు ఉపయోగపడే పనులు ఎన్ని చేసినా ఓడటం అనేది సహజం. ఓడిన వారు మరోసారి గెలవటమూ సహజమే. కొన్ని రాష్ట్రాల్లో ప్రతి ఐదు సంవత్సరాలకి ఇలా జరుగుతూ ఉంది. అధికారమార్పిడి అనివార్యమవుతుంది. 2018లో ఐదు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో కనీసం ఒక్క రాష్ట్రంలోనైనా గెలవలేకపోయిన బిజెపి 2023లో అవే ఐదు రాష్ట్రాల్లో మూడింట్లో గెలిచి అధికారంలోకి రాగలిగింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## పథకం అమలులో జాప్యమెందుకు?

కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన పిఎం మిత్ర పథకం ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్,గుజరాత్ తెలంగాణ,మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడుల్లో ఏడుపార్కుల ఏర్పాటుచేస్తున్నట్టు ప్రకటించినా అవేవీ కార్యరూపం దాల్చలేదు. దేశంలో 35 లక్షల చేనేత కార్మికులు జీడీపీలో నాలుగు శాతం వాటా కలిగి ఉన్న ఈ రంగంపైన మరింత శ్రద్ధతో పని చేయవలసి ఉంది. అంతేకాదు ఈ పార్కుల ఏర్పాటు ప్రారంభం అయితే దేశం ప్రపంచ టెక్స్‌టైల్ హబ్‌గా మారే అవకాశం ఉన్నది. అంతేకాదు ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే 70వేల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

## 'మహాలక్ష్మి'తో ఇబ్బందులు

తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 'మహాలక్ష్మి' పేరిట ఆర్టీసీ బస్సులలో మహిళలకు వయస్సుతో నిమిత్తం లేకుండా ఉచిత ప్రయాణం కల్పించడంలో మహిళలు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. నగరాల్లో పనిచేసే మహిళలు, విద్యార్థులు ఈసౌకర్యాన్ని విరివిగా ఉపయోగించుకుంటున్నారు. గ్రామాలలో గత ప్రభుత్వం నుంచి రోడ్లు నిర్మించినను, ఆదాయంరావడం లేదని ఆర్టీసీ బస్సులను రద్దు చేయడం జరిగింది. దీనివలన గ్రామీణ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతూ మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే అధిక రేట్లు చెల్లించి ప్రయాణం కొనసాగించారు. కావున నూతన రాష్ట్ర ప్రభుత్వం రద్దు కాబడిన బస్సులను నడిపితే గ్రామీణ మహిళలు, విద్యార్థినిలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయడం వలన మహాలక్ష్మి పథకానికి పరిపూర్ణత ఏర్పడుతుంది.

–అనుపమా, హైదరాబాద్

## నాణ్యమైన మందులు ఇవ్వండి

గంపెడు ఆశతో పేదలు అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రికిపోతే మరణపు కోరల్లో చిక్కుకుంటున్నారు. నాణ్యమైన మందులు లేకపోవడం, అరకొర సౌకర్యాలు, సమయానికి డాక్టర్లు అందుబాటులో లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొనే ప్రభుత్వంనాణ్యమైన మందులు సరఫరా చేసి పేదల ప్రాణాలు కాపాడగలరు. నాణ్యమైన మందులను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

-రంగు శశిగౌడ్, సిద్దిపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నాణ్యమైన విద్య అందని ద్రాక్షేనా?

**ప్రపంచంలోనే అత్యధిక జనాభా, యువ జనాభా కలిగిన దేశంగా భారత్ వర్ధిల్లుతుంది. కావున విద్యార్థులకు సరైన భవిష్యత్తు నిర్మించడంలో అవసరమైన నాణ్యమైన విద్యానైపుణ్యాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ భారతదేశాన్ని పురోగమింప చేయడానికి నాణ్యమైన విద్యను అందించడం ఒక్కటే సరైన మార్గం. యువత సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడం, యువతలో నాయకత్వ లక్షణాలు, అభివృద్ధి, ఆరోగ్యం, సామాజికంగా అభివృద్ధి చెందేవిధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వాలపై ఉంది.**



మేకిరి దామోదర్

భారతదేశంలో అందరికీ నాణ్యమైన ఉచిత విద్యను అందించడం ప్రభుత్వాల బాధ్యత. దశాబ్దాలు గడిచిపోయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికై ఎన్నోనిధులు వెచ్చించినా ఆశించిన స్థాయిలో నాణ్యమైన విద్యను అందించడంలో విఫలమవుతున్నాయి. విద్యనుండి ప్రభుత్వం తప్పుకుంటూ ప్రైవేట్‌పరం చేయడంతో విద్య అంగడిలో సరుకై అందరికీ నాణ్యమైన విద్య అందని ద్రాక్షలా మారుతుంది! మనదేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయనే ఉద్దేశంతో భారత రాజ్యాంగంలో ఉచిత నాణ్యమైన విద్యను ప్రభుత్వాలే అందించాలని చెప్పడం జరిగింది. దానిని విస్మరించి విద్యావ్యాపారం చేయడం ఎంత మాత్రం క్షేమంకాదు. పాలకుల విధానాలతో అందరికీ నాణ్యమైన ఉచిత విద్యాహక్కును కోల్పోతున్నది సమాజం. విద్యాహక్కు పరిరక్షణకై సమాజం సామాజిక బాధ్యతతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై పోరాడాల్సి ఉంది. ఇదిలా ఉంటే పాఠశాల విద్యపై జాతీయ పరిశోధన శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) ప్రథమ్ సంస్థలు సర్వేలు నిర్వహిస్తూ ఉంటాయి. ఈ నివేదికలు పాఠశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుసుకోవడంలో విధానకర్తలను, విద్యావేత్తలకు తోడ్పడుతాయి. ప్రథమ్ సంస్థ నిర్వహించే వార్షిక విద్యాస్థితి సర్వే ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో చదివే విద్యార్థుల పఠనాసక్తి, గణిత శాస్త్ర నైపుణ్యాలపై దృష్టి సారిస్తుంది. ఈ సంస్థ ఇటీవల వెలువరించిన నివేదిక దేశంలో పాఠశాల విద్యపై ఆందోళన కరమైన విషయాలను వెల్లడించింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల్లో 28 జిల్లాల్లో ప్రథమ్ సర్వే నిర్వహించారు. మన రాష్ట్రంలో 17-18యేళ్ల వయసున్న గ్రామీణప్రాంత యువతీ యువకుల్లో 40.10శాతం మంది చదువు మానేస్తున్నారు. అంటే ఇంటర్ తర్వాత వారు డిగ్రీ ఇతర ఉన్నత విద్యకు వెళ్లడం లేదు. ఇక 14-16 సం. వయసు వారిలో 22.10 శాతం మంది అటుపాఠశాలలో గాని, ఇటు కళాశాలలో గాని చేరడం లేదు. చదువుకుంటున్న వారిలోనూ అభ్యసనా సామర్థ్యాలు దారుణంగా ఉన్నాయి. 14-16సం. వయస్సు వారిలో సైతం రెండో తరగతి పాఠం తప్పులు లేకుండా చదవలేని దుస్థితి ఉన్నట్లు 'అసర్ సర్వే 2023' వెల్లడించింది. మన రాష్ట్రంలో అత్యధికంగా 9.8శాతం మంది అబ్బాయిలు పోలీసు, 20శాతం మంది అమ్మాయిలు నర్సులు అవుతామని చెప్పారు. దాదాపు 75శాతం మంది స్మార్ట్ ఫోన్ ఉంది. 91.40 శాతం మంది ఏదో ఒక సామాజిక మాధ్యమాన్ని వినియోగిస్తున్నారు. 14-16 యేళ్ల వయస్సు వారిలో 42.20 శాతం, 17-18ఏళ్ల వయసునవారిలో 50.30 శాతం మందే రెండవ తరగతి పాఠం సరిగ్గా చదవగలుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, తెలంగాణలోని ఖమ్మం జిల్లాలనుసర్వేకు ఎంపికచేశారు. ఈ గ్రామీణ ప్రాంతాల్లో చదివే 14 నుంచి 18 యేళ్ల వయస్సు గల 35 వేలమంది విద్యార్థులతో సర్వేనిర్వహించారు. వీరిలో దాదాపు 20శాతం ప్రాంతీయ భాషల్లో ఉన్న రెండవతరగతి పాఠ్య పుస్తకాల్లోని పదాలు వాక్యాలను చదవలేకపోయారు. ఎన్‌సీఈఆర్‌టి-2017లో నిర్వహించిన సర్వేసైతం ఇదే విషయాన్ని తెలియచేసింది. అంటే దీనినిబట్టి ఆరేళ్లలో విద్యానాణ్యత మెరుగుపడలేదని అర్థమవుతుంది. విద్యార్థుల్లో సగం మంది చిన్నచిన్న భాగాహారాలను చేయలేకపోయారు. దాదాపు ఏడుశాతం విద్యార్థులు పాఠశాలకు, కళాశాలకు వెళ్లకుండా పనులబాట పడుతున్నట్లు నివేదిక వెల్లడించింది. ప్రాంతీయ భాషల్లో చదవడంలో బాలికలు, గణిత శాస్త్ర పరిజ్ఞానంలో



బాలురు మెరుగ్గా ఉన్నారు. తర్వాత కళలు, మానవీయ శాస్త్రాలకు సంబంధించిన కోర్సులను ఎంచుకోవడానికి విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణితం, సైన్స్‌కోర్సులలో అమ్మాయిల నమోదుశాతం తక్కువగా ఉంది. విద్యావిషయాల్లో వెనుకబడి ఉన్నా స్మార్ట్‌ఫోన్ వినియోగంలో పిల్లలు చురుగ్గా ఉన్నారు. సర్వేలో పాల్గొన్న విద్యార్థుల్లో సగానికిపైగా స్మార్ట్‌ఫోన్లు కలిగి ఉన్నారు. విద్యా సంబంధ అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి, బిల్లులు చేయడానికి, బస్సు, రైల్వే టికెట్ బుక్ చేసుకోవడానికి, ఆన్‌లైన్ వీడియోలు చూడటానికి స్మార్ట్‌ఫోన్లను వినియోగిస్తున్నట్లు వారువెల్లడించారు. కొవిడ్ తర్వాత పాఠశాలల్లో స్మార్ట్ ఫోన్ల వినియోగంపెరిగింది. గ్రామీణ, పట్టణప్రాంతాల మధ్య డిజిటల్‌విద్యలో అంతరాయం తగ్గడమే కాకుండా, పల్లె జీవితాలపై సాంకేతికత గణనీయమైన ప్రభావం చూపుతుంది. కావున గ్రామీణ యువతనూతన సాంకేతికతను నేర్చుకుని వినియోగించడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ పరిస్థితులను బట్టి పల్లె, పట్టణాల్లో నాణ్యమైన డిజిటల్ పాఠశాల విద్యను అందించడానికి ప్రభుత్వాలు పాటుపడాలి. అలాగే ప్రపంచంలో అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన చైనా, సింగపూర్, అమెరికా, ఫిన్లాండ్ తదితర దేశాల ప్రయోగాత్మకత, పరిశీలన వంటి బోధన పద్ధతులను అమలుచేయాలి. విద్యార్థుల సమగ్ర వికాసానికి, నిర్భయంగా తమ కాళ్ల మీద నిలబడేలా తీర్చిదిద్దాల్సి ఉంది. పరీక్షల్లో ప్రతిభను ప్రదర్శించి ఉద్యోగాన్ని పొందాలనే ఏకైక లక్ష్యంతోనే భారత్‌లో పిల్లలు చదువులు కొనసాగిస్తున్నారు. కానీ తమజీవిత లక్ష్యాల సాధనకు అవసరమైన అసలైన జ్ఞానం వారికి అందడం లేదు. విద్యార్థులలో చదువుపట్ల భయం, ఆందోళన తొలగించేలా పాఠశాల విద్యలో సరైన సంస్కరణలు తేవడం తప్పనిసరి. విద్యార్థులు తమ మేధస్సును పూర్తిస్థాయిలో వినియోగించే విధంగా బోధన, అభ్యసన పద్ధతులు తీర్చిదిద్దాలి. బట్టీ విధానాన్ని తొలగించాలి. కార్పొరేట్ విద్యాసంస్థలు మార్కులే లక్ష్యంగా చేసుకొని బట్టీవిధానాన్ని ప్రోత్సహిస్తూ విద్యార్థులలోని వినూత్నతకు, సృజనాత్మకతకు మంగళం పాడుతున్నారు. ప్రచార పటాటోపమే తప్ప, విద్యార్థి సమగ్ర వికాసానికి విఘాతం కలుగుతుందనే వాస్తవాన్ని ప్రభుత్వాలు, సమాజం గ్రహించడం లేదు. దీనికితోడు ప్రభుత్వ విద్యలో మౌలిక వసతుల కొరత, పర్యవేక్షణ లోపం, అధికసంఖ్యలో ఖాళీలు ఉన్నాయి. ప్రభుత్వ విద్యలో గత మూడు దశాబ్దాలుగా క్యు.ఐ.పి, సి.ఎల్.ఎ.పి.ఎస్, ఎల్.ఇ.పి, సి.సి.ఇ., 3ఆర్, తొలిమెట్టు, ఉన్నతి లాంటి నిష్ప్రయోజన ప్రయోగాలను ప్రవేశపెట్టి ఉపాధ్యాయులను బోధనేతర పనులకు తోడు, బోధనలో స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు. జనవరి 2018 సంవత్సరం నుండి నీతి (ఎన్ఐటిఐ) ఆయోగ్ ఆధ్వర్యంలో సస్టెయిన బుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్-ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్ (ఎస్ఏటిహెచ్) ప్రారభించబడింది. దీనిద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేత విద్య, ఆరోగ్యరంగాలను మార్చాలనేది లక్ష్యం. 2023లో వీరుసర్వే ద్వారా గుర్తించిన అంశాలు. అవి దేశంలో 10లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పనిచేస్తున్న టీచర్ల పంపిణీ కూడా సమ పద్ధతిలో లేదు. అన్నిరాష్ట్రాలకు ఆర్థికభారం భరించే శక్తిలేదు. కాబట్టి కేంద్ర సహకారం అందించాలి. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో రెండు నుండి ఐదు లక్షల మంది ఉపాధ్యాయులకు సరైన శిక్షణ లేదు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలకు ప్రోత్సహం అవసరం. విద్యారంగానికి భారీ బడ్జెట్‌తో, మేధావులు, విద్యాభిమానులు సూచనలతో నిర్మాణాత్మకమైన చర్యలు అత్యంత అవసరమని వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా, యువ జనాభా కలిగిన దేశంగా భారత్ వర్ధిల్లుతుంది. కావున విద్యార్థులకు సరైన భవిష్యత్తు నిర్మించడంలో అవసరమైన నాణ్యమైన విద్యానైపుణ్యాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ భారతదేశాన్ని పురోగమింప చేయడానికి నాణ్యమైన విద్యను అందించడం ఒక్కటే సరైన మార్గం. యువత సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడం, యువత లో నాయకత్వ లక్షణాలు, అభివృద్ధి, ఆరోగ్యం, సామాజి కంగా అభివృద్ధి చెందే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వాలపై ఉంది. ●

# తొలి అడుగు బడ్జెట్‌లో సానుకూల ఆశావాదం

డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌లో రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ తన ఎన్నికల హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం ప్రభుత్వం చేసిందనే చెప్పాలి. 2024-25 ఆర్థికసంవత్సరానికి 275891 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో కొత్త ప్రభుత్వం తన ప్రాధాన్యతలను స్పష్టం చేసిందనే చెప్పాలి. గత సంవత్సరం సవరించిన బడ్జెట్ అంచనాల కంటే 51వేల కోట్ల రూపాయల అదనపు బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగా లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ అంచనాలను పెంచి ఖర్చుచేయకుండా ప్రజలను మభ్యపెట్టడం అనే హామీ ఇస్తూ బడ్జెట్ కేటాయింపులను పూర్తిస్థాయిలో ఖర్చు చేస్తూ లక్ష్యాలను చేరుకోవడానికి తెలంగాణ ప్రజల కోసం ఏ సాహసం, ఏ త్యాగం చేయడానికైనా ఎంతటి కష్టమైనా పడటానికి సిద్ధంగా ఉన్నామని బడ్జెట్ ప్రసంగంలో చెప్పటం ప్రజలలో ప్రభుత్వంపై విశ్వాసం కల్పించే ప్రయత్నం చేశారనే చెప్పాలి. వాస్తవిక బడ్జెట్ ప్రతిపాదన చేస్తున్నామనే మాట చెబుతూ గ్రామీణ అభివృద్ధికి నీటిపారుదల రంగాల అభివృద్ధికి కేటాయింపులను పెంచడమే కాకుండా సంక్షేమానికి సంక్షేమ రంగానికి పెద్దపీట వేశారనే చెప్పాలి. ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి ప్రభుత్వంగా 53196 కోట్ల రూపాయలను కేటాయించి మాట నిలబెట్టుకునే ప్రయత్నంలో తొలి అడుగు



వేసింది అని చెప్పాలి. మొత్తం బడ్జెట్‌లో ఆరు గ్యారంటీల అమలుకి సింహభాగం కేటాయించారంటే అది ఒక విధంగా సాహసం అనేచెప్పాలి. రైతు భరోసా చేయూత, గృహజ్యోతి, మహాలక్ష్మి ఇందిరమ్మ ఇల్లు లాంటి గ్యారంటీలను పూర్తిస్థాయిలో సంతృప్తిస్థాయిలో అమలు చేయాలంటే మరొక 20 వేల కోట్ల రూపాయలు కేటాయించాల్సిన అవసరం ఉంటుంది. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకానికి 12వేల కోట్ల రూపాయలను కేటాయించి ఖర్చు చేయలేదు కానీ ఈ బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకానికి 7740 కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం ఈ కేటాయింపులతోపాటు కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధానమంత్రి రోజ్‌గారి యోజన పథకంతో అనుసంధానం చేసుకోగలిగితే పేదల సొంత ఇంటి కల లక్ష్యాన్ని చేరుకోవచ్చునే నమ్మకాన్ని ఈ ప్రభుత్వమైనా ప్రజలకు కల్పించాలి. విద్యారంగానికి వ్యవసాయ రంగానికి మరింత ఎక్కువ నిధులు బడ్జెట్‌లో కేటాయిస్తే బాగుండేది. బడ్జెట్‌లో అభివృద్ధికి సహకరించే మూలధన వ్యయం 24వేల కోట్ల రూపాయల నుండి 29వేల కోట్లరూపాయలకు పెంచటం ఆహ్వానించదగిన పరిణామమే. బడ్జెట్ నిధులు పన్నుల ద్వారా లక్షాముప్పై ఎనిమిదివేల కోట్ల రూపాయలు అప్పుల ద్వారా 59వేల కోట్ల రూపాయలను సమకూర్చుకోవాలనే నిర్ణయం భవిష్యత్తులో ప్రజలపై భారంపడే అవకాశం లేకపోలేదు. గత ప్రభుత్వం రెండు లక్షల 90వేల కోట్ల రూపాయలతో బడ్జెట్ ప్రవేశపెట్టినా, ఆ బడ్జెట్ ప్రతిపాదనలు పూర్తిగా ఖర్చు చేయలేకపోయింది. గత సంవత్సరమేకాదు బిఆర్ఎస్ ప్రభుత్వంప్రవేశపెట్టిన 10బడ్జెట్‌లలోని ఏ బడ్జెట్‌లోనూ ప్రతిపాదనలు కేటాయింపులు పూర్తిస్థాయిలో ఖర్చుచేయలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలిబడ్జెట్ ప్రతిపాదనలు కేటాయింపులు పూర్తిస్థాయిలో ఖర్చుచేయగలిగితే అది ప్రజలకోసం ప్రభుత్వం వేసినతొలిఅడుగులో విజయంసాధించినట్లుగానే భావించాలి. ●

# యాంటి బయాటిక్స్ వాడకం లాభమా!నష్టమా?

మోటె చిరంజీవి

దేశంలో యాంటీబయాటిక్స్ వాడకం రోజురోజుకు పెరుగుతుంది. తరచుగా యాంటీబయాటిక్స్ గురించి ప్రజలు భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధులవరకు ఆందోళన చెందుతున్నారు. చాలా మందికి చిన్నచిన్న వ్యాధులు వచ్చినప్పుడు యాంటీ బయాటిక్స్‌ను వాడుతారు. యాంటీబయాటిక్స్ అనేది యాంటీ మైక్రోబాల్ పదార్థాలు. ఇవి బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా చురుకుగా ఉంటాయి. బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్‌లకు చికిత్స చేయడానికి ఉపయోగించే అత్యంత సాధారణ యాంటి బాక్టీరియల్ ఏజెంట్‌గా పనిచేస్తాయి. అవి బ్యాక్టీరియాను చంపడం లేదా బ్యాక్టీరియాను పెరగకుండా చేయడం ద్వారా మానవులలో బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు చికిత్స చేసే మందులు అయిప్పటికీ, సాధారణంగా సూచించబడినప్పటికీ, వాటి వినియోగానికి సంబంధించి చాలా ప్రశ్నలు, చాలా గందరగోళం కలిగిస్తున్నాయి. సాధారణంగా దగ్గు, తక్కువస్థాయి జ్వరం లేదా అతిసారం వంటివి వచ్చినప్పుడు మితిమీరిన యాంటీబయాటిక్స్ వాడుతారు. ఇది ఆరోగ్యానికి ప్రమాదకరం. అంటు వ్యాధులను ఎదుర్కొవడంలో యాంటీబయాటిక్స్ కీలకపాత్ర పోషిస్తుండగా, అవి దుష్ప్రభావాలను కలిగిస్తాయని అర్థం చేసుకోవడం కూడా చాలా అవసరం. ఇవి వికారం, వాంతులు, విరోచనాలు వంటి తేలికపాటి ఉపద్రవాలనుండి అలెర్జీ ప్రతి చర్యలు, యాంటీ బయోటిక్ నిరోధక వంటి మరింత తీవ్రమైన వాటి వరకు ఉంటాయి. కొన్ని యాంటీబయాటిక్స్ అసాధారణ అలసట, మైకములేదా తలనొప్పికి కూడా కారణంకావచ్చు. యాంటీ బయాటిక్స్ తీసుకున్న తర్వాత వాటితో ఏమైనా ఇబ్బంది ఉన్నట్లయితే, ఏవైనా దుష్ప్రభావాలు కలిగితే తక్షణమే వైద్యుల దృష్టికితీసుకెళ్లడం చాలాముఖ్యం. యాంటీబయాటిక్స్ అనేవి బ్యాక్టీరియాను చంపడానికి ఉపయోగించే మందులు. బ్యాక్టీరియాలు అనేవి చాలా చిన్న జీవులు. ఇందులో కొన్ని హానికరంచేస్తే మరికొన్ని సహాయకరంగా పనిచేస్తాయి. ఈ యాంటీబయాటిక్స్‌ను ఏదైనా జీవిలో ప్రవేశపెట్టడానికి ముందు ప్రజలు తరచుగా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుండి అనారోగ్యానికి గురవుతారు. ఇప్పుడు అనేక అంటు వ్యాధులను అరికట్టడానికి ఎంతగానో తోడ్పడుతాయి. దేశంలో యాంటీబయాటిక్స్ దుర్వినియోగంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సంసిద్ధమయింది. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇకపై ఎవరికి యాంటీబయాటిక్స్ ఇవ్వవద్దని ఫార్మసిస్ట్ అసోసియేషన్‌లకు పెట్టిన నిబంధనలను జారీ చేసింది. పరిమితికి మించి దేశంలో యాంటీబయాటిక్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. కాబట్టి ఏ చిన్నరోగానికైనా యాంటీబయాటిక్స్ వాడకం సర్వసాధారణమైపోయింది.



చిన్న పిల్లలకు కూడా ఇష్టరీతిగా వీటిని అందిస్తున్నారు. దీనివల్ల రోగకారక క్రిములు యాంటీ బయాటిక్స్‌ను తట్టుకునే శక్తిని పెంపొందించుకుంటున్న సందర్భాలు ఎదురవుతున్నాయి. రాబోయే కాలంలో యాంటీబయాటిక్స్ పనిచేయకుండాపోతాయి. ఇప్పటికే చాలామందికి యాంటీబయాటిక్స్ పనిచేయడం లేదు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైనటువంటి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ఇటీవల కాలంలో ఫార్మసిస్టులకు లేఖలురాసి యాంటీబయాటిక్స్ వాడకంపై కఠిన నిబంధనలు జారీచేసింది. స్టేట్ ఆఫ్ దివరల్డ్‌యాంటీ బయాటిక్స్ 2021 అధ్యయనం ప్రకారం భారతదేశంలో యాంటీబయాటిక్స్ వాడకం అనూహ్యంగా పెరిగింది. గత దశాబ్దంలో తలసరి వినియోగంలో 30శాతం పెరిగింది. యాంటీబయాటిక్స్ కొన్ని వ్యాధులకు సంబంధించినటువంటి బ్యాక్టిరియాలను చంపడానికి ఉపయోగించే మందులు పని చేసినప్పటికీ, వీటి జెర్మ్స్ కొన్ని వ్యాధులకు సంబంధించినటువంటి బ్యాక్టీరియాలను చంపడానికి ఉపయోగించే మందులుగా పనిచేసినప్పటికీ, వీటి జెర్మ్స్ యొక్క కొన్ని సమూహాలు ఈ మందులకు అనుగుణంగా కూడా మారవచ్చు, యాంటీబయాటిక్స్ వాటిని చంపలేని విధంగా మారవచ్చు. దీన్నే యాంటీబయాటిక్ రెసిస్టేన్స్ అంటారు. యాంటీబోటిక్ నిరోధకత ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకర స్థాయిలో పెరుగుతుంది. కొత్త నిరోధక యంత్రాంగాలు ప్రపంచవ్యాప్తంగా పుట్టుకొస్తున్నాయి. వ్యాప్తి చెందుతున్నాయి. ఈ యాంటీ బయాటిక్స్‌లో ముఖ్యంగా యాంటీ బయాటిక్స్ రెసిస్టెన్స్ గురించి తెలుసుకోవాలి. యాంటీ బయాటిక్స్ దుర్వినియోగం, మితిమీరినటువంటి వినియోగం వలన నిరోధకత, ప్రక్రియ వేగవంతం అవుతుంది. ఈయాంటీ బయాటిక్స్‌ను ఉపయోగించాలి అన్నప్పుడు ఆరోగ్య నిపుణులను గాని, డాక్టర్లను గాని సంప్రదించాలి. వైరల్ ఇన్ఫెక్షన్ల కోసం వీటిని ఉపయోగించవద్దు. డాక్టర్ మీకు యాంటీబయాటిక్స్ అవసరం లేదనిచెప్తే వాటిని ఎప్పుడూ కూడా డిమాండ్ చేయవద్దు. మిగిలిపోయిన యాంటీబయాటిక్‌లను ఎప్పుడు ఉపయోగించవద్దు. ఆహారాన్ని పరిశుభ్రంగా తయారు చేసుకుని నిల్వ చేయనటువంటి ఆహారాన్ని తీసుకోవాలి. ఆరోగ్యకరమైన జంతువులలో పెరుగుదలను ప్రోత్సహించడానికి లేదా వ్యాధి నివారణకు యాంటీబయాటిక్స్‌ను ఉపయోగించకుండా ఉత్పత్తి చేయబడిన ఆహారాన్ని తీసుకుంటే వాటి వాడకం అవసరం ఉండదు. యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ అనేది ప్రపంచ ఆరోగ్యానికి ఆహార భద్రతకు, నేటి అభివృద్ధికి అతిపెద్ద సవాల్‌లో ఒకటి. ఎవరైనా, ఏ వయస్సు వారైనా, ఏదేశంలోనైనా ప్రభావితం కావచ్చు. యాంటీ బయాటిక్స్ నిరోధక సహజంగా సంభవిస్తుంది. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి, శుభ్రమైన ఆహారం తీసుకుంటూ, వ్యాధిగ్రస్తులకు దూరంగా ఉంటూ, వారు వాడినటువంటి రేజర్లు, తువ్వాళ్లు, బ్రష్‌ల వంటివి వ్యక్తిగత వస్తువులను వాడకుండా, ఆహారం లేదా పానీయాలను ఇతరులతో పంచుకోకుండా ఉన్నప్పుడే ఈ యాంటీ బయాటిక్స్‌ను వాడే అవసరం ఉండదు. వీటి వాడకంవల్ల అనేక ఆపదలు కలిగినప్పటికీ, అనివార్యమైనటువంటి పరిస్థితుల్లో వీటిని వినియోగిస్తారు. అందుకే అతి తీవ్రమైన బ్యాక్టీరియాల్ ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శక్తివంతమైన సాధనాలుగా వీటిని వినియోగించాలే తప్ప, చిన్న అనారోగ్యాలకు వెళ్లే నివారణగా ఉండకూడదు. అందుకే వీటిని ఎంత పొదుపుగా వాడితే అంత మంచిది. వైద్యుల సలహా మేరకు వీటిని వినియోగించాలి. వీటి అతి వినియోగం ఆరోగ్యానికి హానికరం అవుతుంది. దీనిని ప్రతి ఒక్కరూ గమనించుకోవాలి. ●

# సందేశ్‌కాళిలో పరిస్థితులు ఉద్రిక్తం

## పోలీస్ వర్సెస్ బిజెపి

### రాష్ట్ర బిజెపి చీఫ్‌కు తీవ్రగాయాలు

### ఆసుపత్రికి తరలింపు

**కోల్‌కత్తా, ఫిబ్రవరి 14:** బెంగాల్‌లోని సందేశ్‌ఖాళీలో బుధవారం మళ్లీ ఉద్రిక్తతలు చెలరేగాయి. బిజెపి కార్యకర్తలు పోలీసులతో ఘర్షణకు దిగారు. టిఎంసి నేతలు లైంగిక దాడికి పాల్పడ్డారన్న మహిళలు, ఆమె కుటుంబాలని పరామర్శించేందుకు వెళ్లేందుకు చేసిన ప్రయత్నంలో బిజెపి కార్యకర్తలకు, పోలీసులకు తీవ్రస్థాయిలో ఘర్షణ రేగింది. ఎస్పీ కార్యాలయం ఎదుట నిరసనప్రదర్శనకు దిగిన బిజెపి కార్యకర్తలు మధ్య జరిగిన ఘర్షణలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సుకాంత మజుందార్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. పోలీసులతో జరిగిన ఘర్షణలో ఆయన తలకు తీవ్ర గాయాలుకాగా ఆసుపత్రిలో చేర్పించారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని సందేశ్‌ఖాలి గ్రామంలో ఈ సంఘటన జరిగినప్పటినుంచి కూడా బిజెపి చీఫ్ మజుందార్ అక్కడే మకాం వేసారు. టిఎంసి నాయకుడు షేక్ షాజహాన్ ఆతడి అనుయాయులు ఇప్పటికే ఈడీ అధికారులపై దాడులకు సంబంధించిన కేసులో పోలీసులకు, ఈడీకి చిక్కకుండా పరారీలో ఉన్నారు. బిజెపిచీఫ్ తన కార్యకర్తలతో కలిసి సందేశ్‌ఖాలి వెళ్లేందుకు పోలీసులు అనుమతించాలంటే పెద్ద ఎత్తున ఎస్‌పి కార్యాలయం ఎదుట ఘర్షణకు దిగారు. తనను గృహనిర్బంధంలో ఉంచారని, టాకీలో తాను ఒక లాడ్జిలో ఉండాలని నిర్బంధం




చుకున్నట్లుతెలిపారు. దీనితో తాను సందేశ్‌ఖాలిని సులువుగా సందర్శించగలనని భావించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సందేశ్‌ఖాలిలో టిఎంసి కార్యకర్తలు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, వారిని అరెస్టుచేయాలనే తాము ఎస్పీ వద్దకు వచ్చామని, వారిని అరెస్టుచేయని పక్షంలో సం దేశ్‌ఖాలీలో మహిళలకు ఇక రక్షణ ఎక్కడుం టుందని ఆయన ప్రశ్నించారు. అంతకుముందు కేంద్ర మంత్రి స్మృతి ఇరాని కూడా మమతా బెనర్జీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. తమ పార్టీ నాయకుడిని రక్షిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై టిఎంసి కూడా తీవ్రస్థాయిలో స్పం దించింది. ఆప్రాంతంలో ఉద్రిక్తతలను రెచ్చ గొట్టేందకు బిజెపి కుట్రలుచేస్తోందని పార్టీ ప్రతినిధి కునాల్‌ఘోష్ అన్నారు. ఆరోపణలు నిరాధారమని, ఆప్రాంతంలో బిజెపి శాంతికి భగ్నం కలిగిస్తోందన్నారు. కేంద్ర మంత్రి ఇరాని రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేయడంతోపాటు, ఆప్రాం తంలో బిజెపి కార్యకర్తలు రాళ్లురువ్వి మరింత ఉద్రిక్తతలు రెచ్చగొట్టారని కునాల్‌ఘోష్ ఆరో పించారు.

ఘర్షణలు, ఉద్రిక్తతలపై సీనియర్ పోలీస్ అధికారి సుమీత్‌కుమార్ మాట్లాడుతూ ఆప్రాంతంలోప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, 144వ సెక్షన్ నిషేధాంక్షలు విధిం చామని, 19 ప్రాంతాల్లో ఈ ఉత్తర్వులు కొనసాగు తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా తమకు సహకరిస్తున్నారని తెలిపారు. అదనపు బలగాలను కూడా ఈప్రాంతంలో మోహరిం చామని పోలీస్ అధికారి తెలిపారు.



## ఒడిశా నుంచి అశ్వినీ వైష్ణవ్..

### ఐదుగురితో బిజెపి రాజ్యసభ అభ్యర్థుల రెండో జాబితా..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** రాజ్యసభ ఎన్నికల కోసం బిజెపి ఐదుగురు అభ్యర్థులతో 'రెండో' జాబి తాలను బుధవారం విడుదల చేసింది. ఒడిశా నుంచి కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, మధ్యప్రదేశ్ నుంచి మరో మంత్రి ఎల్.మురుగన్ బరిలో ఉంటారని తెలిపింది. ఈ దఫా ఎన్నికైతే వీరి వురు రెండోసారి రాజ్యసభలో అడుగుపెట్ట నున్నారు. ఒడిశాలో అశ్వినీ వైష్ణవ్‌కి అధికార బిజూ జనతాదళ్ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటిం చింది. మధ్యప్రదేశ్ మొత్తం 5 రాజ్యసభ స్థానాలకు పోటీ జరగనుంది. వీటిలో నాలుగు బిజెపి, ఒకటి కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉంది. ఇక్కడి నుంచి మురుగన్‌తో పాటు ఉమేశ్ నాథ్ మహరాజ్, మాయ మరోలియా, బన్సీలాల్ గుర్జార్‌లను బిజెపి అభ్యర్థులుగా ప్రకటించింది. రాజస్థాన్‌లో ఖాళీ అవుతున్న రెండు స్థానాలకు మాజీ మంత్రి చున్నీలాల్ గరాసియా, మాజీ ఎమ్మెల్యే మదన్ రాథోడ్‌లు పోటీ చేస్తారని బిజెపి తెలిపింది. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ల పదవీ కాలం ఏప్రిల్ 3తో ముగియనుంది. గత ఆది వారం రాజ్యసభకు 14 మంది అభ్యర్థులతో బిజెపి మొదటి విడత జాబితా విడుదల చేసింది. ఉత్తరప్రదేశ్ (7), బీహార్ (2), ఛత్తీస్‌గఢ్ (1), కర్ణాటక (1), ఉత్తరాఖండ్ (1), పశ్చిమబెంగాల్ (1) రాష్ట్రాలకు సంబంధించిన అభ్యర్థిత్వాలు ఇందులో ఉన్నారు. ప్రస్తుతం పదవీ విరమణ చేస్తున్న రాజ్యసభ సభ్యుల్లో సుధాంశు త్రివేదికి మాత్రమే తిరిగి అవకాశం దక్కింది. కేంద్ర మాజీ మంత్రి ఆర్.పి.ఎన్.సింగ్ పేరు కూడా జాబితాలో ఉంది. కొత్తవారికి పార్టీ ప్రాధాన్యం ఇచ్చింది. జాబితాలో లేని పలువురు కేంద్ర మంత్రులు, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయవచ్చని తెలుస్తోంది. 15 రాష్ట్రాల నుంచి ఏప్రిల్‌లో ఖాళీ అయ్యే 56 రాజ్యసభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం జనవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విదితమే.



## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఆరోసారి ఇడి సమన్లు..!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆరోసారి ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లు పంపించారు. ఈనెల 19వ తేదీ ప్రశ్నించేందుకు తమ ముందుకురావాలని ఆయనకు నోటీసుల్లో స్పష్టంచేసారు. గతంలో ఇచ్చిన ఐదుసార్లు సమన్లకు కూడా కేజ్రీవాల్ స్పందించలేదు. ఈడీపై సుప్రీంకోర్టులోనే పిటిషన్లు దాఖలు చేసారు. దీనితో ఒకదశలో అరవింద్‌కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టుచేస్తుందని కూడా తెరపైకి వచ్చింది. ఇపుడు కూడా ఆరోసారి సమన్లకు స్పందించని పక్షంలో ఈడీ తమవిచారణకు సీఎం సహకరిం చడంలేదన్న వాదనతో అరెస్టుచేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఢిల్లీలోని మద్యంపాలసీ నిర్ణయాలపై కుంభకోణం భారీ ఎత్తున జరి గిందని పేర్కొన్న సిబిఐ ఈడీ అధికారులు వేరువేరు కేసులు దాఖలుచేసిన సంగతి తెలి సిందే. ఈకేసులో ఇప్పటికే డిప్యూటిసిఎం మనీశ్‌సిసోడియాను అరెస్టుచేసి ప్రస్తుతం తాత్కాలిక బెయిల్ ఇచ్చిన కోర్టుమరికొందరిని కూడా విచారిస్తోంది. అలాగే ఈడీ అధికారులు కూడా ఈకేసులో కీలక సాక్షులుగా ఉన్న వారినిసైతం విచారణ చేసారు. మరికొందరిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

## ఆస్తుల సంపాదనపరంగా నేనేమీ తప్పుచేయలేదు..

### కావాలనే యెడియూరప్ప ప్రభుత్వం సిబిఐకి ఇచ్చింది

### కర్ణాటక డిప్యూటీ సీఎం డికెశివకుమార్

**బెంగళూరు, ఫిబ్రవరి 14:** ఆస్తుల సంపాదనప రంగా తానేమీ తప్పుచేయలేదని అడ్వకేట్‌జనరల్ నాకేసును సీబీఐకి అప్పగించలేమని చెప్పినా కూడా నాటి యెడియూరప్ప ప్రభుత్వం కావాలనే తనపై సీబీఐ విచారణకు ఆదేశించిందని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్ ఆరోపించారు. సమాచార హక్కు చట్టం ద్వారా తాను మొత్తం రికార్డును రప్పించి పరిశీలించానని ఆయన తెలిపారు. అందుకే నేటిప్రభుత్వం సిబిఐకి ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకని లోకాయుక్తకు ఇచ్చిందని అన్నారు. డికెఎస్ అనక్రమాస్తులకేసులో లోకాయుక్తపోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసారని, న్యాయపోరాటం కొనసాగిస్తామని అన్నారు. ప్రభుత్వం నాపై విచారణకు అనుమతి ఉపసంహరించుకున్న తర్వాత కూడా నాసంస్థలకు నాతో వ్యాపారం చేసినవారికి సిబిఐ వందలసంఖ్యలో నోటీసులు జారీచేస్తోందని డికెశివకుమార్ ఆరోపించారు. ఇలా ఎందుకు ఇస్తున్నారో తెలియడంలేదన్నారు.



శిరతాలూకాలోని 200 చెరువులకు నీరం దించాలని ఎమ్మెల్యే టిబి జయచంద్ర సభలో సూచించారని, కొరటగెరె, చిక్కనాయకహళ్లి, జశిర, మధుగిరి తాలూకాల అంతర్‌నీటి అభి వృద్ధికి ఇప్పటికే 4.5టిఎంసిల నీటినికేటా యించారని, శిరా తాలూకాలోని సరస్సుల్లో వర్షపునీటిని నిల్వచేయడం కష్టమని ఈభాగం భూగర్భజలాలు పడిపోయాయయన్నారు.

## మోడీ ధరించే సూట్లకు ఆయన జీతానికి పొంతనలేదు!

### మరోసారి ధ్వజమెత్తిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధరించే సూట్లపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధానిమోడీ జీతం నెలకు రూ.1.6 లక్షలు అయితే ఆయన నెలకు ధరించే సూట్‌లధరనే రూ.2కోట్లకుపైగా ఉంటుందని, సంపాదించేంది 1.6 లక్షలయితే రూ.3 కోట్ల సూట్ ఎలా కొంటున్నారని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. ఆయన సంపాదించే,జీతానికి ఆయన ధరించే దుస్తులకు పెట్టే ఖర్చుకు సంబంధం లేదని ఆరోపించారు. ప్రధాని మోడీనిచూస్తే ఉదయం ఒక సూట్ ధరించి ఉంటారని, ఆయన ధరించే ఒక్కోసూట్‌ధర రూ.2 లక్షలనుంచి రూ.3 లక్షలవరకూ ఉం టుందని మళ్లీ సాయంత్రం వరకూ మరో సూట్‌లో శాలువాతో కనిపిస్తారని, ఇక సూట్,శాలువాలు కలిపి నాలుగు లక్షలనుంచి ఐదులక్షల వరకూ ఉంటుందని, జీతానికి మించి



బట్టలకేప్రధాని ఖర్చు ఉందని, అన్ని డబ్బులు ప్రధానికి ఎక్కడినుంచి వస్తున్నాయని రాహుల్ ప్రశ్నలు సంధించారు. ప్రధాని ధరించే దుస్తులను అప్పుడప్పుడూ వేలం కూడా వేస్తారు. అవి భారీ ధరకు అమ్ముడుపోవడం కూడా బయటపడింది. విదేశీపర్యటనల్లో మోడీ ప్రత్యేక దుస్తులు ధరిస్తారు. సూట్‌లు ధరిస్తారని ఈ సూట్‌లకు పెట్టేఖర్చు, ఆయన నెలసరి జీతానికి ఎంతమాత్రం పొంతన ఉండదని అన్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ భారత్‌జోడో న్యాయ్ యాత్ర చేస్తున్నారని, ఈ యాత్రను తాతానకలికంగా నిలిపివేసిన రాహుల్‌గాంధీ ఢిల్లీకి పయనం అయ్యారు. కాంగ్రెస్ మాజీ అధ్య క్షురాలు సోనియా గాంధీ రాజస్థాన్‌నుంచి రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు హస్తం పార్టీ వర్గాలుచెపుతున్నాయి. ఈ క్రమంలోనే రాహుల్ ఢిల్లీకి వెళ్లారు. ఇక మణిపూర్‌లోప్రారంభం అయిన జోడో న్యాయ్ యాత్ర 14 రాష్ట్రాల మీదుగా 6200 కిలోమీటర్లు సాగి ముంబైలో మార్చి 21న ముగు స్తుంది. ఈనెల 16వ తేదీ భారత్‌జోడో న్యాయ్ యాత్ర ఉత్తరప్రదేశ్‌లోకి

## కాలిఫోర్నియాలో అనుమానాస్పద స్థితిలో భారతీయ కుటుంబం మృతి

**కాలిఫోర్నియా, ఫిబ్రవరి 14:** అమెరికాలోని కాలి ఫోర్నియా శాన్ మాటెయోలో ఓ భారతీయ కుటుంబం అనుమానాస్పద స్థితిలో మృతి చెం దింది. అలమెడ లాస్ పులగాస్ అనే ప్రాం తంలోని బ్లాక్ నంబర్ 4,100లో ఈ ఘటన చోటు చేసుకొంది. కేరళకు చెందిన ఆనంద్ సుజాత్ హెన్రీ (42), భార్య అలిస్ బెంజిగర్ (40), నాలుగేల్ల వయసున్న ఇద్దరు పిల్లల మృతదేహాలను గుర్తించారు. కుటుంబ కలహాలే ఈ మరణాలకు కారణం కావచ్చని అను మానిస్తున్నారు. వెల్ఫేర్ చెక్ సమయంలో ఈ ఇంటి నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో స్థానికులు అధికారులకు సమాచారం అందిం చారు. ఆ ఇంటిలోకి వెళ్లే అన్ని తలుపులు మూసే ఉన్నాయి. కానీ ఒక కిటికీ తెరిచి ఉం డడంతో అధికారులు అందులో నుంచి లోపలకు ప్రవేశించారు. వారికి బాత్‌రూమ్‌లో దంపతుల మృతదేహాలు కనిపించాయి. వీరి శరీరంపై తుపాకీతో కాల్చిన గాయాలున్నాయి. సమీపంలో ఒక 9 ఎంఎం తుపాకీ, తూటాలను స్వాధీనం చేసుకొన్నారు. ఇంటి పడకగదిలో ఇద్దరు బాలుర మృతదేహాలు కనిపించాయి. వారి శరీరాలపై ఎటువంటి గాయాలు లేవు. దీంతో ఆ చిన్నా రులపై విషప్రయోగం వంటివి చేసి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. కోర్టు రికార్డుల ప్రకారం ఆనంద్ సుజాత్ 2016లో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశాడు. కానీ ప్రొసీడింగ్స్ పూర్తికాలేదు. గతంతలో ఇదే ఇంటి నుంచి పోలీసులకు ఫోన్‌కాల్ వెళ్లింది. దానికి కారణం ఏమిటో మాత్రం అధికారులు వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో వీరి మరణాలకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఆనంద్ సుజాత్ హెన్రీ తొమ్మిదేళ్ల నుంచి అమెరికాలో ఉం టున్నాడు. మెటా, గూగుల్ వంటి ప్రముఖ



సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేశాడు. మెటాలో రాజీనామా చేశాక, లాగిట్స్ అనే కృత్రిమ మేధ కంపెనీని సొంతంగా ప్రారంభించాడు. కొన్నాళ్ల క్రితమే ఇతడు 2.1 మిలియన్ డాలర్ల విలువైన ఇంటిని కొనుగోలు చేశాడు.

## భారతీయురాలి పట్ల జాతి వివక్ష..

### బాధితురాలికి యూనివర్సిటీ పరిహారం

**లండన్, ఫిబ్రవరి 14:** భారతీయురాలి పట్ల లండన్‌లోని ఓ విశ్వవిద్యాలయం జాతి వివక్ష చూపింది. దీంతో బాధితురాలికి పరిహారం చెల్లించాలని యూనివర్సిటీని ఎంప్లాయిమెంట్ ట్రిబ్యునల్ ఆదేశించింది. అసలేం జరిగిందంటే.. భారత్‌కు చెందిన కాజల్ శర్మ పోర్ట్‌మౌత్ యూని వర్సిటీలో పనిచేస్తున్నారు. అయితే ఇది ఐదేళ్ల కాంట్రాక్టు కావడం విశేషం. 2020 డిసెం బరుతో లైన్ మేనేజర్ ప్రొఫెసర్ గారీ రీస్ ఆమె పట్ల జాతి వివక్ష చూపించాడు. నియామక ప్రక్రియలో ఎలాంటికారణం చూపకుండా కాజల్ దరఖాస్తును తిరస్కరించాడు. అంతేకా కుండా అనుభవం లేని వారిని ఆ ఉద్యోగంలో భరీ చేశాడు. దీనిపై బాధితురాలు ప్రశ్నించగా అతడు స్పందించలేదు. ఆమె ఫిర్యాదుతో సౌతాంప్టన్



ఎంప్లాయిమెంట్ ట్రిబ్యునల్ విచారణ చేపట్టింది. కాజల్ నైపుణ్యాలు, ఉద్యోగ అనుభవాన్ని గుర్తించడంలో రీస్ విఫలమయ్యాడని పేర్కొంది. అతడే ఈ నియామక ప్రక్రియ పట్ల పారద ర్శకంగా లేదని, ఆమె దరఖాస్తును తిరస్కరిం చడానికి గల సరైన కారణాలను చూపించలేకపో యాడని గుర్తించింది. దీంతో బాధితురాలికి 4,50,000 పౌండ్ల చెల్లించాలని యూని వర్సిటీని ఆదేశించింది.




## అధ్యక్షుడిగా బైడెన్‌ను తొలగించండి: కమలా హారిస్‌కి అభ్యర్థన

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** జ్ఞాపకశక్తి, వయసుపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన దేశ పాలకుడిగా వ్యవహరించడం ఇబ్బంది కరమని పశ్చిమ వర్జీనియా అటార్నీ జనరల్ పాట్రిక్ మోరిసే అభిప్రాయపడ్డారు. పదవి నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు లేఖ రాశారు. ఇటీవల జరిగిన సమావేశాల్లో దేశాల పేర్ల విషయంలో గందరగోళానికి గురికావడాన్ని మోరిసే ఎత్తి చూపారు. 'బైడెన్ జ్ఞాపకశక్తిలో మార్పును అమెరికన్లు చాలా కాలంగా గమనిస్తున్నారు. బహిరంగ సభల్లో, విదేశీ నేతలతో సమావేశాల సమయంలోనూ స్పష్టంగా కనిపించింది. అధ్యక్షుడిగా కొనసాగడానికి ఆయన అర్హులుకారని అర్థం అవుతోంది. సీని యర్ నేతలు కూడా బైడెన్ వయసుపై విమర్శలు గుప్పిస్తున్నారు. 25వ సవరణను అమలు చేసి, ఆయనను అధ్యక్ష పదవి నుంచి తొలగించాలి. అమెరికాకు మానసికంగా దృ ఢంగా ఉన్న అధ్యక్షుడు అవసరం' అని లేఖలో పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు కెనడీ హత్య తర్వాత 1965లో కాంగ్రెస్ 25వ సవరణకు ఆమోదం తెలిపింది. దీని ప్రకారం అధ్యక్షుడు శారీరకంగా, మానసికంగా ఫిట్‌గా లేరని వైస్ ప్రెసిడెంట్, కేబినెట్ సభ్యులు భావిస్తే, ఆయనను పదవి నుంచి తొలగించే అధికారం ఉంటుందని మోరిసే గుర్తుచేశారు. వయసు రీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల బైడెన్ జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు ఇటీవల ఓ నివేదిక వెల్లడించిన విషయం విదితమే.

## అమెరికాను తాకిన మంచు తుపాను

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికా ఈశాన్య ప్రాంతాన్ని తీవ్ర మంచు తుపాను మంగళవారం తాకింది. దీంతో చాలా చోట్ల భారీగా హిమ పాతం నమోదైంది. కొన్ని పట్టణాల్లో దాదాపు అడుగు మందాన మంచు కురిసింది. ఫలితంగా ప్రయాణాలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. పాఠశాలలు మూతపడ్డాయి. న్యూయార్క్, మస్సాచుసెట్స్, పెన్సిల్వేనియా ప్రాంతాల్లో కేవలం ఆన్‌లైన్ క్లాస్‌లు మాత్రమే నిర్వహి స్తున్నారు. గత రెండేళ్లలో ఇలాంటి మంచు తుఫాన్‌ను చూడలేదని స్థానికులు చెబుతు న్నారు. ఈ తుపాను కారణంగా పెన్సిల్వే నియాలో ఒక స్నోమొబైలర్ ప్రాణాలు కోల్పో యాడు. ఈ రాష్ట్రంలో 1,50,000 కుటుం బాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. పెన్సిల్వేనియా నుంచి మస్సాచుసెట్స్ వరకు ఉన్న పట్టణాల్లో మంగళవారం ఉదయం నుంచే మంచు భారీగా పడడం మొదలైంది. దాదాపు ఐదు కోట్ల మంది ఇబ్బందిపడుతున్నట్లు



అధికారులు వెల్లడించారు. కనెక్టికట్‌లోని ఫర్మింగ్టన్ పట్టణంలో దాదాపు 15.5 అంగుళాల మేర మంచు కురిసింది. ఈశాన్య అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లో భారీ వాహనాలు రోడ్లపై ప్రయాణించడాన్ని నిషేధించారు. న్యూయార్క్, బోస్టన్‌లలో దాదాపు 1,200 విమానాలు రద్దయ్యాయి. మరో 2,700 విమాన సర్వీసుల్లో జాప్యం ఏర్పడింది. న్యూయార్క్ నగరంలో 744 రోజుల తర్వాత మంచుపడింది. ఇక్కడ 2.5 అంగుళాల మేర హిమపాతం నమోదైంది.

## బిజెపిలో చేరిన రెండోరోజే రాజ్యసభ సీటు

### మాజీ సిఎం అశోక్‌చవాన్‌కు బంపర్ ఆఫర్

**ముంబై, ఫిబ్రవరి 14:** మహారాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి అశోక్ చవాన్‌కు బంపరాఫర్ తగిలింది. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీతో ఉన్న అశోక్ చవాన్.. ఇటీవలే బిజెపిలో చేరారు. ఈ క్రమం లోనే రెండు రోజులకే అశోక్‌చవాన్‌కు రాజ్యసభ సీటు దక్కింది. తాజాగా రాజ్యసభకు అభ్య ర్థులను ఎంపిక చేసే క్రమంలో మహారాష్ట్ర నుంచి అశోక్ చవాన్ పోటీ చేయనున్నట్లు కమలం పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన అశోక్ చవాన్.. ఆ తర్వాత కాషాయ గూటికి చేరారు. తాజాగా ఆయనకు రాజ్యసభ సీటు కూడా దక్కడం మహారాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీ యాంశంగా మారింది. మహారాష్ట్ర నుంచి ఆయ నను రాజ్యసభ సభ్యుడిగా బిజెపి ప్రకటించింది. ఇక బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా కూడా మరోసారి రాజ్యసభ సీటును దక్కించుకున్నారు. ఈసారి జెపి నడ్డాను గుజరాత్ నుంచి బిజెపి ఎంపిక చేసింది. తాజాగా బిజెపి విడుదల చేసిన జాబితాలో మహారాష్ట్ర నుంచి అశోక్‌చవాన్, గుజరాత్ నుంచి జెపి నడ్డా పేర్లను ప్రకటిం చింది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే వారికి నామినేషన్ల గడువు గురువారంతో ముగియ నుంది. ఈ క్రమంలోనే అన్ని పార్టీలు తమ పార్టీ తరఫున రాజ్యసభకు బరిలో ఉండే అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి డాక్టర్ ఎల్.మురుగన్,, ఉమేష్‌నాథ్ మహారాజ్, మాయా నరోలియా, బన్సీలాల్ గుర్జర్‌ల పేర్లను అభ్య ర్థులుగా బిజెపి ప్రకటించింది. ఒడిశా



నుంచి కేంద్రమంత్రి అశ్వినీవైష్ణవ్‌ను రంగంలోకి దించింది. ఇక రాజస్థాన్ నుంచి చున్నిలాల్ గరాసియా, మదన్ రాథోడ్‌లను రాజ్యసభ సభ్యులుగా సోమవారం బిజెపి రంగంలోకి దింపింది. రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు రాజ్యసభ సభ్యుల పదవీకాలం త్వరలో ముగియనున్నది. కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ప్రధాని మన్మోహ న్‌సింగ్, బిజెపి నుంచి భూపిందర్‌సింగ్ యాదవ్ రాజ్యసభ సభ్యులుగా ఉండగా.. వారి పదవీ కాలం ఏప్రిల్ 3తో ముగియనున్నది. 15 రాష్ట్రాల్లో 56 రాజ్యసభ స్థానాలకు ఈ నెల 27న ఎన్నికలు జరుగనుండగా అదేరోజు ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు.

ఇక కాంగ్రెస్‌లో 38 యేళ్లపాటు పనిచేసిన అశోక్ చవాన్.. బిజెపిలో చేరిన సందర్భంగా నిర్వ హించిన మీడియా సమావేశంలో పొరబడ్డారు. ముంబై బిజెపి చీఫ్ అశిష్ షెలార్‌ను.. ముంబై కాంగ్రెస్ అధ్యక్షుడు అని పొరపాటుగా అశోక్ చవాన్ పిలిచారు.దీంతో ఆ సమయంలో అక్కడే ఉన్న మహారాష్ట్ర డిప్యూటీసిఎం దేవేంద్ర ఫడ్న వీస్‌తోపాటు అంతాఒక్కసారిగా నవ్వు కున్నారు.

## దక్షిణకొరియా అధ్యక్షుడి సిబ్బంది ఇ-మెయిల్ ఖాతా హ్యాక్ చేసిన ఉత్తరకొరియా

**ప్యాంగ్‌యాంగ్, ఫిబ్రవరి 14:** దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్ సన్నిహిత సిబ్బందిలో ఒకరి ఈ మెయిల్ ఖాతాను ఉత్తర కొరియా హ్యాక్ చేసింది. గతేడాది నవంబరులో యోల్ యుకె పర్యటన నాటి వరకు దీని నుంచి సమాచారం చౌర్యం కొనసాగుతూనే ఉంది. ఈ విషయాన్ని సియోల్ అధికారులు కూడా ధ్రువీకరించారు. సదరు సిబ్బంది వ్యక్తిగత ఈ మెయిల్‌ను అధికారిక కార్యక్రమాల కోసం వినియోగించాడని వెల్లడించారు. అధ్యక్షుడి పర్యటన వివరాలు మొత్తం ముందుగానే హ్యాకర్లకు చేరినట్లు వెల్లడించారు.

స్థానిక పత్రికలు మాత్రం అధ్యక్షుడు యోల్ పంపించిన రహస్య సందేశాల వివరాలు కూడా హ్యాకర్లు తస్కరించినట్లు చెబుతున్నాయి. కానీ, ఈ విషయాన్ని అధ్యక్ష కార్యాలయం ధ్రువీ కరించలేదు. ఉత్తరకొరియా సైబర్ బృందాలు తొలిసారి ద.కొరియా అధ్యక్ష బృందంలోని కీలక వ్యక్తి వివరాలను దక్కించుకోగలిగాయి. మరోవైపు దీనిపై యోల్ కార్యాలయం స్పం దించింది. అధ్యక్ష కార్యాలయ భద్రతా వ్యవస్థ బాగానే పనిచేస్తోందని పేర్కొంది. 'నియమాలను పాటించడంలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఈ ఘటన చోటుచేసుకుంది. సదరు వ్యక్తి అధికారిక కార్యకలాపాలకు కమర్షియల్ ఈ మెయిల్‌ను వాడాడు' అని ఒక ప్రకటనలో పేర్కొంది. ఉత్తర




కొరియా వద్ద శక్తిమంతమైన సైబర్ బృందాలు న్నాయి. ఆంక్షల కారణంగా ఆ దేశానికి విదేశీ మారకద్రవ్యం రాక చాలా కష్టం. ఈ నేపథ్యంలో ఇక్కడి హ్యాకర్లు ప్రపంచ వ్యా ప్తంగా సంస్థలు, వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని హ్యాకింగ్‌కు పాల్పడుతుంటారు. ఈ బృందాలు 2016లో ఏకంగా 3 బిలియన్ డాలర్లను చోరీ చేశాయి. ఈ హ్యాకర్లను వాడి ఆయుధ రహ స్యాలను కూడా ఉత్తరకొరియా చోరీ చేస్తుంది. తాజాగా హ్యాక్ కారణంగా తమ దేశాధ్యక్షుడి ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ద.కొరియా అధికా రులు చెబుతున్నారు.

## రష్యా వాంటెడ్ లిస్టులో ఎస్టోనియా ప్రధాని


**మాస్కో, ఫిబ్రవరి 14:** ఎస్టోనియా ప్రధానమంత్రి కాజా కల్లాస్‌ను రష్యావాంటెడ్ లిస్టులో చేర్చింది. నేరారోపణలకు సంబంధించి అంతర్గత మంత్రి త్వశాఖ కోరిన వ్యక్తుల రిజిస్టర్‌లో కల్లాస్ పేరు కనిపించింది. సోవియట్ కాలం నాటి రెండో ప్రపంచ యుద్ధ స్మారకాలను తొలగించేందుకు కల్లాస్ ప్రయత్నాల నేపథ్యంలో రష్యా ఈ నిర్ణయం తీసుకున్నది. అంతర్గత మంత్రిత్వశాఖ ఒక విదేశీ నాయకుడి పేరు వాంటెడ్ లిస్టులో పెట్టడం ఇదే తొలిసారి. కల్లాస్ ఉక్రెయిన్‌కు బల



మైన మద్దతుదారుగా ఉన్నారు. కాగా, ఉక్రె యిన్, రష్యా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో కల్లాస్ పేరును వాంటెడ్ లిస్టు పెట్టడం ప్రాధా న్యం సంతరిం చుకు న్నది. ఎస్టోనియా నాటో సభ్యదేశంగా ఉన్న సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన మాజీ ప్రధాని మనవడు

**లక్నో, ఫిబ్రవరి 14:** సార్వత్రిక ఎన్నికలు సమీ పిస్తున్న తరుణంలో కాంగ్రెస్ నేతలు ఒక్కొ క్కరిగా పార్టీని వీడుతున్నారు. తాజాగా మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి మనవడు విభాకర్ శాస్త్రి కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు. తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. ఈ విషయాన్ని ఆయనే ఎక్స్ వేదికగా తెలిపారు. ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సిఎం బ్రజేష్ పాఠక్ సమక్షంలో కాషాయ కండువా స్వీకరించారు. నా ప్రాథమిక సభ్యత్వానికి రాజీ నామా చేసి బిజెపిలో చేరాను. లాల్‌బహదూర్ నినాదమైన జైజవాన్, జైకిసాన్‌ను మరింత బలోపేతం చేసేందుకు కాషాయ పార్టీలో భాగ



మయ్యా. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశానికి నా వంతు కృషి చేస్తా అని విభాకర్ పేర్కొ న్నారు. కొద్దికాలంగా కాంగ్రెస్ సీనియర్ నేతలు కాంగ్రెస్ వీడుతున్నారు. కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవరా ఇటీవల కాంగ్రెస్‌కు వీడ్కోలు పలికి ఏక్‌నాథ్ శిండే శివసేనలో చేరారు. 48 యేళ్లుగా పార్టీలో ఉన్న బాబా సిద్దిఖ్ అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి గూటికి చేరారు. సీనియర్ నాయకుడు అశోక్‌చవాన్ కూడా బిజెపి తీర్థంపుచుకున్న విషయం తెలిసిందే.

15-2pg6exHMNWJQE.qxd:15-2pg6exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1



## రాజ్యసభ సభ్యత్వానికి నామినేషన్లు దాఖలు చేసిన వైఎస్సార్సీఅభ్యర్థులు



**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి :** త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున వైసిపి సభ్యులు గొల్ల బాబూరావు వైవి సుబ్బారెడ్డి మేడా రఘునాథరెడ్డిలు ఇప్పటికే నామినేషన్లు దాఖలు చేయగా బుధవారం అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారైన సంయకనత కార్యదర్శి యం విజయరాజు వద్ద మరోక సెట్ వంతున పై తెలిపిన ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పి వి సుబ్బారెడ్డి ఉప కార్యదర్శి వనితా రాణి తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని ఫైల్స్‌పై హైకోర్టులో వైఎస్సార్సీ పిటిషన్

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి :** రాజధాని ఫైల్స్ సినిమా విడుదలను నిలువరించాలంటూ వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. మధ్యంతర ఉత్తర్వులిచ్చే విషయమై నిర్ణయాన్ని వాయిదా వేసింది. న్యాయమూరినత జస్టిస్ ఎన్ జయసనూర్య ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు ఈ సినిమా తీశారని, సెన్సార్ బోర్డు జారీ చేసిన ధ్రువపత్రాన్ని రద్దు చేయాలని అప్పిరెడినడ కోరారు. పిటిషనర్ తరపు న్యాయవాది వీఆర్ఎస్ ప్రశాంత్ వాదనలు వినిపించారు. చిత్రంలోని పాత్రలు ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే కొడాలి నాని, తదితరులను పోలి ఉన్నాయన్నారు. వైకాపాను చులకన చేయాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని నిర్మించారని ఆరోపించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని దీన్ని నిర్మించారన్నారు. ఈనెల 15న విడుదల కాబోతుందని. ప్రదర్శనను నిలువరిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వాలని కోరారు. చిత్ర నిర్మాతల తరపున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధరరావు వాదనలు వినిపించారు. చిత్రాన్ని పరిశీలించిన కమిటీ కొన్ని సన్నివేశాల తొలగింపునకు సూచించగా తాము రివిజన్ కమిటీని ఆశ్రయించా మన్నారు. ఆ కమిటీ సూచించిన మేరకు కొన్ని సన్నివేశాలను తొలగించామని తెలిపారు. గతేడాది డిసెంబర్లో సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేసేనత వైకాపా ఇప్పుడు పిటిషన్ ధాఖలు చేయడంపై అభ్యంతరం తెలిపారు. వ్యూహం సినిమాలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సోనియాగాంధీ రోశయ్య తదితర నేతల ప్రతిష్ట దెబ్బతినేలా సన్నివేశాలున్నాయని సీబీఎఫ్‌సీ పేర్కొందన్నారు.

రాజధాని ఫైల్స్ సినిమాలో ఎవరి ప్రతిష్టను దెబ్బతీసేలా. కించపరిచేలా సన్నివేశాలు లేవన్నారు. చిత్ర విడుదలపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాల్సి న అవసరం లేదని వివరించారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ తరపున న్యాయవాది జూపూడి యజ్ఞదత్ వాదనలు వినిపిస్తూ. నిబంధనల మేరకు ధ్రువపత్రం జారీ చేశారని. 13 సన్నివేశాలను తొలగించారని తెలిపారు.

## ప్రజాచైతన్యానికి అక్షరమే ఆయుధం - 'అక్షరాస్త్రం' ఆవిష్కరణలో చంద్రబాబు



పుస్తకాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు, చిత్రంలో యనమల తదితరులు

**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాచైతన్యానికి అక్షరమే ఆయుధంగా నిలవాలని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. ప్రజాసమస్యలను వ్యాసాల రూపంలో వెలుగులోకి తీసుకొస్తూ సీనియర్ జర్నలిస్టు నీరుకొండ ప్రసాద్ రాసిన 'అక్షరాస్త్ర' పుస్తకాన్ని బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు ఆవిష్కరించారు.. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, దేశచరిత్రలో ఎక్కడా లేనివిధంగా ఎపిలోమీడియాపై ఆంక్షలు విధిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న మీడియా సంస్థలు, జర్నలిస్టులపై అక్రమ కేసులతో వేధిస్తున్నారని అన్నారు.. నీరుకొండ ప్రసాద్ రాసిన అక్షరాస్త్రం పుస్తకం ప్రజలను ఆలోచింపజేసేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు, టిడిపి జాతీయ అధికార ప్రతినిది గురజాల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## వైవి నోట జగన్‌రెడ్డి మాట - బినామీ ఆస్తులు కాపాడుకోవటానికి హైదరాబాద్ పాట

### -టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖల్లో జగన్‌రెడ్డి కుటుంబం రూ.40వేల కోట్ల విలువైన బినామీ ఆస్తుల్ని కూడగట్టుకున్నారని, అందుకే ఇప్పటి వరకు విశాఖే రాజధాని అన్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. రాష్ట్ర ప్రజలు, కోర్టులు చట్టవ్యతిరేక చర్యలకు బ్రేక్ వేశాయన్నారు. ఇపుడు హైదరాబాద్‌లో జగన్‌రెడ్డి, వైవి సుబ్బారెడ్డి ముఠాకు చెందిన వేల కోట్ల బినామీ ఆస్తుల కోసం మళ్లీ హైదరాబాద్ రాజధాని అంటూ కొత్తనాటానికి తెరతీశారన్నారు.. గతంలో అమరావతికి 30వేల ఎకరాలుండాలని అన్నారని, ఇక్కడే ఇల్లు కట్టుకున్నానని చెప్పారని పేర్కొన్నారు.. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతానని ప్రజల్ని నమ్మించారన్నారు.. అధికారంలోకి వచ్చాక అమరావతిని నాశనం చేశారని అచ్చెన్నాయడు దుయ్యబట్టారు. యువతకు ఉద్యోగ, ఉపాధిని దూరం చేశారని పేర్కొన్నారు. రైతుల త్యాగాన్ని హేళన చేశారని అన్నారు.. బూటుకాళ్లతో హింసించారన్నారు. కర్నూలు న్యాయ రాజధాని అని చెప్పి కర్నూలుకు వచ్చే హైకోర్టు బెంచి రాకుండా చేశారన్నారు.. మూడు రాజధానుల పేరిట మూడు ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టారనానన్నరు.. రాజధానులని చెప్పి మూడు ప్రాంతాల్లో బినామీ ఆస్తులు పోగేసుకున్నారని విమర్శించారు.. ఇపుడు హైదరాబాద్ పేరుతో నాలుగో ముక్క తెరపైకి తీసుకొచ్చారని, ఉమ్మడి ఆస్తుల్ని ధారాదత్తం చేసిన రోజున ఉమ్మడి రాజధాని అనే విషయం గుర్తులేదా? బినామీ ఆస్తుల్ని కాపాడుకోవటం కోసం ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య చిచ్చు రేపటం జగన్‌రెడ్డి అరాచకానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. కుట్రలు, కుతంత్రాలతో రాజధాని విధ్వంసం, రైతులు, మహిళల్ని, బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలను హింసించిన జగన్‌రెడ్డి అరాచకం స్థాయి రాజధాని ఫైల్స్ సినిమాచూస్తే అర్థమవుతుందన్నారు.

రాజధానులపేరుతో డ్రామా తప్ప, ఏ ప్రాంతాన్ని అభివృద్ధి చేయని దుర్మార్గపు సిఎంగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయారన్నారు.. మరో 60 రోజుల తర్వాత అధికారంలోకి వస్తామని, అమరావతిని పూర్తిచేస్తామని అన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసి చూపుతామని, రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## తిరుమల సమాచారం

## భారతీయ కళలకు పునరుజ్జీవం

### - దక్షిణ భారత సంగీత నృత్యోత్సవంలో మాతా రమ్యానందభారతి



**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మప్రచారంలో భాగంగా బారతీయ సంప్రదాయ కళలైన సంగీతం, నృత్యం, వాద్యకళలను ప్రోత్సహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఎంతో కృషి చేస్తోందని శక్తిపీఠాధీశ్వరి మాతా రమ్యానంద భారతి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. సాక్షాత్తు సరస్వతిదేవి జన్మించిన వసంతపంచమిరోజు కళల ద్వారా భారతీయ వైభవాన్ని చాటిచెప్పే కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. సరస్వతి అమ్మవారి ద్వారా సంగీతం, నాటరాజు ద్వారా నృత్యం ఆవిర్భవించాయని చెప్పారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో టిటిడి ఎస్వీ సంగీత నృత్యకళాశాల ఆధ్వర్యంలో మూడురోజుల దక్షిణ భారత సంగీత నృత్యోత్సవం ప్రారంభమైంది. తొలిరోజు బుధవారం ఉదయం విశిష్ట అతిథిగా హాజరైన మాతా రమ్యానందభారతి అనుగ్రహభాషణం చేస్తూ టిటిడి ఎస్వీ సంగీత నృత్యకళాశాల ఎంతోమంది విద్వాంసులను సమాజానికి అందించిందన్నారు. సమాజంలోని రుగ్మతలను తొలగించి చైతన్యపరచగల శక్తి సంగీత కళకు ఉందని తెలిపారు. సంగీత నృత్యకళలు భారతీయను ప్రతిబింబిస్తాయన్నారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ సంగీతం సాహిత్యకళలతోనే మానవ నాగరికత వికసించిందన్నారు.ఇప్పుడున్న ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడి నివారణకు సంగీతం ఎంతగానో దోహదపడుతుందన్నారు. సంగీత నృత్యకళలను నేర్చుకున్న వారికి ఉపాధి అవకాశాలు తగ్గడంతో ఎక్కువ మంది ఈ కళలను నేర్చుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. పురాతనమైన ఈ కళలను ప్రోత్సహించేందుకు, పునరుజ్జీవం చేసేందుకు టిటిడి కోట్ల రూపాయలు ఖర్చుచేస్తూ సంగీత నృత్యకళాశాల, నాదస్వర,డోలు పాఠశాలను నిర్వహిస్తోందని చెప్పారు. ఘంటసాలకే రాగాలు నేర్పిన బాలాంత్రపు రజనీకాంతరావుతోబాటు నేదునూరి కృష్ణమూర్తి, నూకల చినసత్యానారాయణ వంటి ఎందరో మహానుభావులు ఈ కళాశాలలో సేవలందించారని కొనియాడారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, పద్మశ్రీ అవార్డుగ్రహీత ,వయొలిన్ విద్వాంసురాలు కుమారి కన్యాకుమారి, ఎస్వీ వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, ముఖ్యగణాంకాధికారి శేషశైలేంద్ర, టిటిడి డిఇఒ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, ఎస్వీసంగీతనృత్యకళాశాల ప్రిన్సిపాల్ ఉమాముద్దుబాల తదితరులు పాల్గొన్నారు. దక్షిణభారతదేశంలోనలు పలు రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు, విద్యార్థినీ కళాకారులు తమతమ ప్రతిభను ప్రదర్శించారు.

.....

## నడకదారిలో 'కంచె' ప్రతిపాదన కంచికేనా?



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలం అటవీప్రాంతంలో కలియుగవైకుంఠం ఏడు కొండలకు ఎంతో పవిత్రంగా...భక్తితో కాలి నడకన వచ్చే భక్తులకు నడకమార్గాల్లో క్రూర మృగాల నుంచి పూర్తి రక్షణ కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం వ్యూహాత్మకంగా చర్యలు తీసుకుంది. అలిపిరి నడకమార్గంలో సుమారు 8కిలోమీటర్లు దూరం దట్టమైన కొండల మధ్య ఉన్న మార్గం మెట్లదారి కిరువైపులా అటవీప్రాంతమే. మెట్లమార్గానికి రెండువైపులా ఎత్తయిన రక్షణ గోడలు లేక పోవడం, అడవికి ఆనుకునే ఉండటంతో ఎటు వైపు నుండి ఎప్పుడు,ఎక్కడ ఎలా చిరుతలు, ఎలుగుబంట్లు భక్తులపై దాడిచేస్తాయో తెలియని భయం. ఈ నేపధ్యంలో భక్తుల రక్షణకు మెట్లమార్గంలో బలమైన ఇనుప"కంచే" ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనలు ఏళ్ళతరబడి భక్తుల నుంచి వస్తున్నా ఆ దిశగా ఇప్పటి వరకు అటు అటవీశాఖఅధికారులు ఇటు టిటిడి అధికారులు కార్యరూపం దాల్చలేదు. గత ఏడాది ఆరేళ్ళచిన్నారి లక్షిత చిరుతపులి దాడిలో దారుణంగా ప్రాణాలు కోల్పోవడంతో అందరి లోనూ ఆందోళనకలిగించే విషయం. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి భక్తుల భద్రతే ధ్యేయంగా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నారు. తిరుమలకొండలు రిజర్వుఫారెస్టు ప్రాంతంలో ఉన్న కాలినడక మార్గాల్లో వన్యప్రాణుల సంచారం యధేచ్ఛగా ఉండేలా చూడటం అటవీశాఖ చట్టంలోని అంశం. అయితే అందుకు భిన్నంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకొండకు దారులు పూర్తిగా దట్టమైన అడవిని చీల్చి మధ్యలో ఏర్పాటుచేసినవేకావడం విశేషం. ఇప్పుడు అడవుల్లోని చిరుతపులులు, ఎలుగుబంట్లు, ఏనుగులు ఏకంగా ఆహారం, నీటికోసం ఏకంగా జనసంచారం ఉండే నడకమార్గాలు, ఘాట్‌రోడ్లపైకి వచ్చేస్తున్నాయి. భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఏడుకొండలవాడా గోవిందా...వేంకరమణా గోవింద అంటూ ఎంతో భక్తితో వేలాదిమెట్లెక్కి దేవునిపై విశ్వాసంతో వస్తున్న 20వేలమంది వరకు భక్తులకు పూర్తిరక్షణ కల్పించేందుకు నడకమార్గాల్లో కంచే గానీ, ఫ్లై ఓవర్ తరహాలో బ్రిడ్జిలు నిర్మాణం అవశ్యమని గుర్తించారు. అయితే ఆ దిశగా చర్యలు ఇప్పటి వరకు అమలుకాలేదు.

## విలేకరిపై వైఎస్సార్సీ ఇసుక మాఫియా దాడి దుర్మార్గం

### - దోపిడీలు చేస్తుంటే ప్రశ్నించకూడదా? : అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** పత్రికా విలేకరిపై వైకాపా నేతల దాడి దుర్మార్గమని వైకాపా నేతల ఇసుకదోపిడీని వెలుగులోకి తెచ్చినందుకే అతనిపై దాడిచేశారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం ముఠా దోపిడీలు, దుర్మార్గాలు చేస్తుంటే ప్రశ్నించ కూడదా? అంటూ నిలదీశారు.. జగన్‌రెడ్డి పాలనలో విలేకరులపై దాడులు, దౌర్జన్యాలకు తెగబ డుతున్నారన్నారు. రాష్ట్రంలోవైకాపా నేతల ఇసుక దోపిడీకి అడ్డు అదుపులేకుండా పోతోందన్నారు. ఎన్జీటీ ఆదేశాలు సైతం లెక్కచేయడంలేదన్నారు.

## న్యాయమూర్తులపై అభ్యంతరకర పోస్టులను తొలగించండి : హైకోర్టు

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి :** హైకోర్టు న్యాయమూర్తులు ట్రయల్ కోర్టు న్యాయాధికారిపై యూట్యూబ్‌లో ఉంచిన అభ్యంతరకర పోస్టులను తొలగించాలని గూగుల్ ఎల్ఎల్‌సీని హైకోర్టు ఆదేశించింది. తాము వాటిని తొలగించామని సామాజిక మాధ్యమ సంస్థలు ఫేస్‌బుక్ ఎక్స్ చెప్పిన వివరాలను నమోదు చేసింది. అడ్వకేట్ జనరల్ (ఏజీ) శ్రీరామ్ అభ్యర్థన మేరకు బ్రాడ్‌కాస్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (టీవీ 5) మహాన్యూస్, మైరా మీడియా సంస్థలను ప్రతివాదులుగా చేర్చి నోటీసులు జారీచేసింది. ప్రతివాదులు మరికొందరికి నోటీసులు అందజేయాల్సి ఉందని, కొంత సమయం ఇవ్వాలని ఏజీ అభ్యర్థించడంతో విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ యు దుర్గాప్రసాదరావు జస్టిస్ ఎం కిరణ్మయిలతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. స్కిల్ స్కామ్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడి విషయమై న్యాయస్థానాలు ఉత్త ర్వుల వెల్లడి అనంతరం న్యాయమూర్తులు న్యాయాధికారిని అవమానవపరిచేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఏజీ శ్రీరామ్ దాఖలు చేసిన క్రిమినల్ కోర్టుధిక్కరణపై హైకోర్టు విచారణ జరుపుతోంది. గతంలో 26 మంది ప్రతివాదులకు నోటీసులిచ్చింది. మంగళవారం జరిగిన విచారణలో ఏజీ వాదనలు వినిపిస్తూ అభ్యంతరకర యూఆర్ఎల్‌లను యూట్యూబ్ తొలగించలేదన్నారు. తాము దాఖలు చేసిన కోర్టుధిక్కరణ కేసును హైకోర్టు విచారణ నిమిత్తం పరిగణనలోకి తీసుకున్నాక సామాజిక మాధ్యమ సంస్థలు వాటంతటవే అభ్యంతరకర పోస్టులను తొలగించాల్సి ఉందన్నారు. గూగుల్ ఎల్ఎల్‌సీ( యూట్యూబ్) తరపున సీనియర్ న్యాయవాది సజన్ పువయ్య స్పందిస్తూ కోర్టు ఆదేశాలు లేదా కేంద్ర ప్రభుత్వం నియమించిన డిజిగ్నేటెడ్ అధికారి ఉత్తర్వులు జారీ చేస్తే తొలగిస్తామన్నారు. కోర్టు ఆదేశిస్తే ఆరు అభ్యంతరకర యూఆర్ఎల్‌లను తొలగించేందుకు సిద్ధమన్నారు. ఇరువైపుల వాదనలు పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం. యూట్యూబ్‌లో ఉన్న అభ్యంతరకర పోస్టులను తొలగించాలని మధ్యంతర ఉత్తర్వులిసూనత విచారణను వాయిదా వేసింది.

**నారా లోకేష్ కేసును ఈ నెల 21కి వాయిదా వేసిన ఏసీబీకోర్టు**

రెడ్‌బుక్ పేరుతో అధికారులను నారాలోకేష్ బెదిరించారంటూ సీఐడీ అధికారులు దాఖలు చేసిన పిటిషన్ విజయవాడ ఏసీబీ కోర్టు విచారించింది. సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ నిబంధనలను ఉల్లంఘించి దర్యాప్తు అధికారులను బెదిరించేలా వ్యాఖ్యలు చేశారనే ఆరోపణతో తెదేపా ప్రధాన కార్యదర్శి లోకేశ్ అరెస్టుకు ఉత్తర్వులివ్వాలంటూ విజయవాడ ఏసీబీ కోర్టులో సీఐడీ వేసిన పిటిషన్‌పై విచారణ ఈ నెల 21కి వాయిదా పడింది.

మంగళవారం జరిగిన విచారణలో లోకేశ్ తరపున న్యాయవాది కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కోరారు. అంగీకరించిన కోర్టు విచారణను వాయిదా వేసింది.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైఎస్సార్సీకి షాక్

### -చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన జడ్పిటిసీలు, వైఎస్సార్సీనేతలు

**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైకాపా నేతలు ఆ పార్టీకి గట్టిషాక్ ఇచ్చారు.. వైకాపాకు చెందిన ముగ్గురు జడ్పీటీసీలు, కౌన్సిలర్ సహా పలువురు నేతలు బుధవారం టిడిపిలో చేరారు. ఉండవల్లిలోని నివాసంలో చంద్రబాబు సమక్షంలో శ్రీకాళహస్తి జడ్పీటిసి కె.వెంకటసుబ్బారెడ్డి, ఏర్పేడు జడ్పీటిసీ కె.తిరుమలయ్య, తొట్టెంటేడు జడ్పీటిసి పి.అర్చనాదేవి, శ్రీకాళహస్తి 32వ వార్డు కౌన్సిలర్ వి.హరి నాయుడు, తొట్టెంటేడు మాజీ జడ్పీటీసీ పి.వెంకటాచలం టిడిపిలో చేరారు.. వీరికి చంద్రబాబునాయుడు కండువాలు కప్పి సాదరంగా పాఆర్టీలోకి ఆహ్వానించారు.. ఈసందర్భంగా పార్టీలో చేరిన జడ్పీటిసీలు మాట్లాడుతూ, జడ్పీటిసీలుగా తాము గెలిచామే తప్ప ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేకపోయామన్నారు. స్థానిక సంస్థలను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యంచేసిందన్నారు.. వైకాపాలో తమను బానిసలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలో అవినీతి తప్ప, అభివృద్ధి జరగటంలేదని వాపోయారు. టిడిపి హయాంలో నియోజకవర్గంలో పెద్దఎత్తు పరిశ్రమల ఏర్పాటు జరిగిందని, తద్వారా వేల సంఖ్యలో ఉద్యోగాలొచ్చాయని గుర్తుచేశారు. శ్రీకాళహస్తి అభివృద్ధి జరగాలంటే మళ్లీ టిడిపినే రావాలని వారు ఆకాంక్షించారు. పార్టీలో చేరిన వారికి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డితోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.



## జనసేనకు గాజు గ్లాస్ గుర్తు ఇవ్వాలన్న పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనకు గాజు(టీ)గ్లాస్ గుర్తు చేయాలన్న పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ జనసేనకు గాజు గ్లాస్ గుర్తును కేటాయించడాన్ని సవాల్ చేస్తూ ఇటీవల ఏపీ హైకోర్టులో రిట్‌పిటిషన్‌ను దాఖలు చేసారు.

జనసేనకు గతంలో ఎన్నికల గుర్తుగా ఉన్న గాజు గ్లాస్‌ను భారత కేంద్ర ఎన్నికల కమిషన్(ఈసీఐ) ఫ్రీ సింబల్‌గా ప్రకటించింది.ఈ గుర్తుపైనే జనసేన 2019లో సార్వత్రిక ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్ని కల్లో పోటీ చేసింది.గత ఏడాది జరిగిన తెలంగాణా ఎన్నికల్లోను పోటీ చేసింది.అయితే ఎందుకో ఈసీఐ ఈ గుర్తును ఫ్రీసింబల్‌గా ప్రకటించింది. అలా ప్రకటించిన వెంటనే ఈసీకి తాము గాజుగ్లాసు గుర్తు కేటాయించాలని ముందుగా లేఖ రాసామని పిటిషనర్ రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఫిర్యాదులో పేర్కొన్నారు.వాదనను ఈసీఐ ఖండించింది. ఫ్రీ సింబల్‌గా ఉన్న గాజు గ్లాసు కోసం తొలుత జనసేన దరఖాస్తు చేసిందని కోర్టుకు వివరించారు.

## తెలుగు రాష్ట్రాల్లో పలు రైళ్ల రద్దు - ఇంకొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే భద్రత పనుల కారణంగా సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతో పాటు మరికొన్ని రైళ్లను కూడా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అలాగే ఇంకొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాల సమాచారం.

**రద్దు చేసిన రైళ్లు :** గుంటూరు నుంచి విశాఖపట్నం వె ళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26 నుంచి మార్చి 31 వరకు అలాగే విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే న ఎ ంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 01 వరకు రద్దు చేశారు. మచిలీపట్నం నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17219 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26 నుంచి మార్చి 31 వరకు విశాఖపట్నం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17220 ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 27 నుంచి ఏప్రిల్ 01 వరకు, కాకినాడ-విశాఖపట్నం-కాకినాడల మధ్య తిరిగే నెంబర్ 17267/68 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 26 నుంచి మార్చి 31 వరకు రద్దు చేశారు. గుంటూరు నుంచి రాయగాడ వెళ్లే న ఎంబర్ 17243 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26 నుంచి మార్చి 31 వరకు, రాయగాడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17244 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 01 వరకు రద్దు చేశారు.

**దారిమళ్లించిన రైళ్లు :** ఈ నెల 26 మార్చి 04, 11, 18, 25 తేదీల్లో ప్రతి సోమవారం ఎర్నాకులం నుంచి పాట్నాకు బయల్దేరే నెంబర్ 22643 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 28 మార్చి 01, 06, 08, 13, 15, 20, 22, 27, 29 తేదీల్లో బెంగుళూరు నుంచి గౌహాతికు బయల్దేరే నెంబర్ 12509 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను,

ఈ నెల 26, 28, మార్చి 01, 02, 04, 06, 08, 09, 11, 13, 15, 16, 18, 20, 22, 23, 25, 28, 29, 30 తేదీల్లో ముంబై నుంచి భువనేశ్వర్‌కు బయల్దేరే నెంబర్ 11019 కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26, 28, మార్చి 01, 04, 06, 08, 09, 11, 13, 15, 16, 18, 20, 22, 23, 25, 27, 29, 30 తేదీల్లో విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు స్టేషన్‌ల మీదుగా మళ్లించారు. ధాన్‌బాద్ నుంచి అల్లిప్పీకు బయల్దేరే నెంబర్ 13351 బొకారోస్టీల్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26 నుంచి 31 వరకు, టాటానగర్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 18111 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29, మార్చి 07, 14, 21, 28 తేదీల్లో,

టాటానగర్ నుంచి బెంగుళూరుకు వెళ్లే నెంబర్ 12889 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 01, 08, 15, 23, 29 తేదీల్లో, హాఠియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 12835 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 మార్చి 03, 05, 10, 12, 17, 19, 24, 31 తేదీల్లో జసిధి నుంచి తాంబరం వెళ్లే నెంబర్ 12376 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 మార్చి 06, 13, 20, 27 తేదీల్లో హాఠియ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 18637 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 02, 09, 16, 23, 30 తేదీల్లో హాఠియ నుంచి ఎర్నాకులం వెళ్లే నెంబర్ 22837 ఎసి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26 మార ఇచ 04, 11, 18, 25 తేదీల్లో నిడదవోలు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడల మీదుగా మళ్లించామన్నారు.

## కొనసాగుతున్న భువనేశ్వరి 'నిజం గెలవాలి'

**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి దర్శి, ధర్మవరం, ఉమ్మడి అనంతపురం నియోజకవర్గాల్లో పర్యటించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను ఆమె పరామర్శించారు.. ఆయా కుటుంబ సభ్యులను ఓదార్చి వారి యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం కార్య కర్తలు మృతిచెందిన ఒక్కొక్క కుటుంబానికి రూ.3లక్షల చెక్కును ఆర్థికసాయంగా భువనేశ్వరి అందించారు. స్థానిక తెదేపా నాయకులు, తెలుగుమహిళలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. కదిరి నియోజకవర్గం, ముష్టిపల్లి గ్రామంలో పార్టీకార్యకర్త బంగి చంద్ర కుటుంబాన్ని పరామర్శించారు. తలపులగ్రామంలో కార్యకర్త చిన్నకొట్ల మహేశ్వర కుటుంబాన్ని భువనేశ్వరి ఓదార్చారు. కాగా బుధవారం కదిరి ఎర్రదొడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం, రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాల్లో భువనేశ్వరి 'నిజం గెలవాలి' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయిదు కుటుంబాలను పరామర్శించారు. కదిరి ఎర్రదొడ్డి హారీష్ రెసిడెన్షియల్ విద్యార్థులతో భువనేశ్వరి మాటామంతి జరిపారు. పాఠశాలలో సరస్వతి ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామంలో పార్టీ కార్యకర్తలు మూళ్లగురి వెంకటరాముడు, చక్కిరయ్య కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.



సంజీవపురంలో చక్కిరయ్య కుటుంబానికి 3లక్షల ఆర్థికసాయం చెక్కు అందజేస్తున్న భువనేశ్వరి

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
# వార్త





## శ్రీసంపత్ వినాయగర్ దేవాలయంలో సామూహిక అక్షరాభ్యాసాలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

వసంత పంచమి సందర్భంగా బుధవారం ఆశీలమెట్టదరి వేంచేసిన శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయంలో పంచమి రోజున చిన్నారులకు అక్షరాభ్యాం చేయుంచుటకు విశేషమైన రోజా అయినందున ఈకార్యక్రమం దేవాలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో పలు అంశాలపై సమీక్షించిన కెకె రాజు



8లో

మీ వెన్నుముఖలు ఒక్కొక్కటిగా రాలిపోతున్నాయి అనడానికి..

## ఇంతకన్నా పెద్ద ఉదహారణ ఏమి కావాలి జగన్మోహన్ రెడ్డి గారు..!



8లో

దేశ రాజధాని ఢిల్లీ వేదికగా పార్లమెంట్‌లో ఉన్న మీ 22 ప్లస్ 8 మంది ఎంపీలు
-ఎందుకు మొహం చాటేశారు -ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

## ప్రజలు పడుతున్న కష్టాలు నేరుగా చూశాం



ప్రజాధనాన్ని ఇష్టమొచ్చినట్లుగా లూటీ చేశారు -విద్యుత్ ఛార్జీలు 9 సార్లు, ఆర్‌టీసీ ఛార్జీలు 3 సార్లు పెంచారు
-చంద్రబాబు హయాంలో తులసిమొక్క ఇప్పుడు గంజాయి మొక్క -కలుషిత నీరు త్రాగి ఇద్దరు మృతి, మరికొందరు ఆసుపత్రిపాలు

విశాఖసిటీ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ప్రజల ఆరోగ్యానికి పట్టించుకోని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని గుంటూరులో సురక్షితమైన తాగు నీరు ఇచ్చే పరిస్థితి లేక కలుషిత నీరు తాగి ఇద్దరు మృతిచెందారని వందలాది మంది ఆసుపత్రి పాల య్యారని టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. బుధవారం పార్వతీపురం టీడీపీ ఇన్‌చార్జ్ బోనెల విజయ్‌చంద్ర ఆధ్వర్యంలో సభాప్రాంగణా నికి టీడీపీ- జనసేన కార్యర్తలు అభిమానులు భారీ గా చేరుకున్నారు. పార్వతీపురం సభ అనంతరం మధ్యాహ్నం సాలూరు, సాయంత్రం బొబ్బిలిలో జరిగన సభలకు నారా లోకేష్ హాజయ్యారు. బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ లోకేష్ శంఖా రావం కార్యక్రమానికి ప్రభంజనంలా తరలివచ్చిన కార్యకర్త లకు అభినందనలు మిగతా 8లో

## పేటలో అసమ్మతి రాగాలు



వైకాపా అభ్యర్థి కంబాలపై అసమ్మతి సెగలు -స్థానికులకు సీటు కేటాయించాలని ధర్నాలు
-స్థానికేతరులతో నియోజకవర్గ అభివృద్ధి శూన్యం అంటూ ప్రచారాలు
-లోకల్ ముద్దు -నాన్ లోకల్ వద్దు అంటున్న వైకాపా అసమ్మతి వర్గం
-వర్గ పోరుతో నాయకుల ఇక్కట్లు
-హాట్ టాపిక్‌గా పేట రాజకీయాలు

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం. స్థానికుల్లో రాజకీయ నాయ కుల్లో ఇప్పుడు ఇదొక హాట్ టాపిక్. ఎస్సీ రిజర్వుడు స్థానం గల పాయకరావుపేట చరిత్రలో చూసుకుంటే స్థానికులకన్నా, స్థానికేతరులు ఇక్కడ పదవులు అనుభవించడంప పరిపాటి అయ్యింది. ఒకప్పుడు మద్రాసు రాష్ట్రంగా ఉన్నప్పుడు 1952లో ఇండిపెం డెంట్‌గా బరిలో నిలిచి విజయం సాధించిన రాజా సాగి సూర్యనారాయణరాజు తో మొద లుకొని, కాలక్రమంలో ఆంధ్రప్రదేశ్ అవతరించాక కమ్యూనిస్టులు, కాంగ్రెస్, తెలుగుదేశం ఇప్పుడు వైకాపా అభ్యర్థులు ఇక్కడ జెండా ఎగురవేశారు. 1952 నుంచి 2019 వరకు జరిగిన ఎన్నికల్లో ఒక ముగ్గురు, నలుగురు అభ్యర్థులు తప్పితే మిగిలిన వారు స్థానికే తరులు కావడం గమనార్హం. గత ఎన్నికల్లో వైకాపా అభ్యర్థిగా గెలిచిన గొల్ల బాబూరావు రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ కావడంతో వైకాపా అధిష్టానం రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులను పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించింది. కంబాల గత 45 రోజులుగా పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుసుకుంటూ తన రాజకీయ ఎత్తుగడలను మొదలుపెట్టగా, సోమవారం ఎస్.రాయవరం మిగతా 8లో

## జివిఎంసిలో పలు జోనల్ కమిషనర్లకు బదిలీలు

జగదాంబ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

జివిఎంసి కమిషనర్ సి.ఎం.శ్రీకాంత్‌వర్మ పలు అధికారులను వివిధ విభాగాలకు బదిలీ ఉత్తర్వులిచ్చారు. దీనిలో భాగంగా ఈ కార్యాలయ పరిపాలనా కారణాల వల్ల జోనల్ కమిషనర్లు ప్రస్తుతం ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా ఉన్న కె.కనకమహాలక్ష్మిని జోనల్‌కమిషనర్ జోన్-ఐ (భీమిలి)గా బదిలీ చేయబడి, జె.శైలజావల్లి, జోనల్ కమిషనర్ జోన్‌ఐ,జివిఎంసి,డి.లక్ష్మిస్థానంలో జోన్ రెండో (భీమిలి)గా బదిలీచేయబడి జోనల్‌కమిషనర్, జోన్ రెండవ ఇంకా, డి.లక్ష్మిప్రాజెక్టుగా కొనసాగుతున్నా రు.ఆఫీసర్ యుసిడి జివిఎంసి., జె.విజయలక్ష్మి డిపిఒ ప్రస్తుతం జోనల్‌కమిషనర్, జోన్-ఐఐఐగా పనిచేస్తున్నారు. అదేజోన్-మూడో జోన్‌లో కొనసాగాలని ఆదేశించారు.పివివిడి ప్రసాదరావు ప్రస్తుతం జోనల్‌కమిషనర్‌గా పనిచేస్తున్నారు.ఈ విధంగా జోనల్‌కమిషనర్‌జోన్ ఐవి జివిఎంసి గా బదిలీచేయబిడి బి.సన్యాసినాయుడు జోనల్‌కమిషనర్, ఒజోన్-4 జివిఎంసి.ఆర్‌జివి కృష్ణప్రస్తుతం జోనల్‌కమిషనర్, జోన్-విగా పనిచేస్తున్నారు. అదేజోన్లో కొనసాగాలని ఆదేశించారు. బి.సన్యాస నాయుడు ప్రస్తుతం జోన్4 కమిషనర్‌గా పనిచేస్తు పనిచేస్తున్నారు. ఈవిధంగా జోనల్‌కమి షనర్‌జోన్, విఐ, జివిఎంసిగా బదిలీ చేయబడి, పివివిడి స్థలం ప్రసాదరావు జోనల్‌కమిషనర్, జోన్‌వి.జివిఎంసి, ఐపిఐ నాయుడు ప్రస్తుతం జోన్ ఏడో కమిషనర్గా పనిచేస్తున్నారు. అదేజోన్లో కొనసాగాలని ఆదేశించారు. కె.హేమావతి ప్రస్తుతం జోన్ ఎనిమిదవ జోనల్‌కమిషనర్గాపనిచేస్తుండా అదేజోన్ ఎనిమిదోస్థానంలో కొనసాగాలని ఆదేశించారు. అంతేకాకుండా పైన పేర్కొన్న వ్యక్తులను భాధ్యతలు స్వీకరించడానికి /అప్పగించడానికి ఈవిధంగా ఆదేశించారు.

అప్పలరాజుపేటలో కుక్కలు దాడిలో

## చుక్కల దుప్పికి గాయాలు

అక్కున చేర్చుకుని సపర్యలు చేసిన అటవీ సిబ్బంది



8లో

## పుల్వామా దాడిలో అమరులైన వీర జవానులకు నివాళి

పాల్గొన్న బీజేపీ నాయకులు



8లో

## మన రాజధాని హైదరాబాద్ అని ఎందుకీ ఈ ప్రకటన



8లో

నాలుగో రాజధానిగా హైదరాబాద్ అనడం వెనుక కుట్ర
-రేవంతరెడ్డికి వ్యతిరేకంగా ప్రజల్ని రెచ్చగొట్టడమే -మ్యాప్‌లో అమరావతి రాజధాని అని ఈ ప్రభుత్వం కౌంటర్ ఇచ్చింది
-విశాఖలో మధ్య తరగతి బ్రతుకుల్ని అంతలాకుతలం చేశారు -మాజీమంత్రి దాడి వీరభద్రరావు కామెంట్స్

# నక్కపల్లి క్లస్టర్లో పారిశ్రామిక అభివృద్ధి



జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి



10లో

## ప్రజల సంక్షేమానికి ఆరోగ్యానికి పెద్దపీట వేయాలి




8లో

అర్హులు అందరికీ సంక్షేమం

## అందరికీ సమన్యాయం -జగనన్న పాలనా విధానం


మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి



8లో

## మిలాన్-2024 భద్రతా ఏర్పాట్లపై సమావేశం

పోలీసు ఉన్నతాధికారులతో చర్చించిన సీపీ రవిశంకర్



11లో

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో పలు అంశాలపై సమీక్షించిన కె కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో పలు అంశాలపై బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో రహదారి విస్తరణ పనులు కమ్యూనిటీ హాల్స్, కొండవాలు ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్స్ మెట్లు, డ్రైన్లు, ఓటర్ వెరిఫికేషన్ ,నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు గురించి చర్చించారు. ఈసమీక్ష సమావేశంలో డిప్యూటీ మేయర్ మండల అధ్యక్షులు కటూమరి సతీష్, ఫ్లోర్ లీడర్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మండల అధ్యక్షులు అల్లు శంకర్ రావు స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి, చల్ల రజని ఈశ్వరరావు కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి, ఆళ్ళ లీలావతి శ్రీనివాస్ ఉషశ్రీ వి ప్రసాద్,రేయ్యి వెంకటరమణ, భర్కత్ అలీ, కె వి యన్ శశికళ, వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మి, నీలిరవి, మండల అధ్యక్షులు జి వి రమణి, కృష్ణారావు మాస్టర్ జెసిఎస్ ఇంచార్జి బులుసు జగదీష: అమర్‌రెడ్డి, వసంతల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మీ వెన్నుముఖలు ఒక్కక్కటిగా రాలిపోతున్నాయి అనడానికి..

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

రాష్ట్ర చరిత్రలో చివరి అసెంబ్లీ సమావేశంల్లో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు గ్రూప్ ఫోటో కూడా దిగకుండా వెళ్లిపోయిన దారుణమైన సందర్భంగా ఇది తొలి నుంచి మీమీద ఈగ వాలిన ఊవ్వేత్తిన ఎగిసిపడే నేతలకు మిగిలింది. అనుమానపు చూపులు అవమానపు మాటల మూటలే అని వారికి అర్థమైంది. నమ్ముకున్న వారితోనే పట్టేట మునిగామని ప్రతి వైకాపా నాయుడు అంతర మ్మధనంలో పడిపోయాడు...అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ట్విట్టర్ వేదికగా స్పందించారు. సొంత పార్టీ నాయకులే మీ టికెట్ వద్దు ... మీరు వద్దు అని చీకొట్టి పోతున్న సందర్భం ఇది అని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా పార్లమెంట్‌లో ఉన్న మీ 22ప్లస్ 8 ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎందుకు మీకు మొహం చాటేశారు అని, ఇక్కడ చివరి అసంబ్లీ సమావేశాల్లో మీ 151ప్లస్ 43 ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలలో 1మందికి జర్వం వచ్చిందని, 8మందికి బస్సు మిస్సయ్యింది 28మందికి కోర్టు వాయిదా ఉందని ఇంకొంత మంది ఇంకో రీజన్‌తో ఇలా అదు భ్రుత వ్యూహంతో మీ ఎమ్మెల్యేలు దాదాపుగా తిరుగుబాటు బావుటా ఎగరేసారు. సరైన కోరం లేక అసెంబ్లీ వాయిదా పడిన దుస్థితి ఏర్పడింది రాష్ట్ర చరిత్రలో చివరి అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు గ్రూప్ ఫోటో కూడా దిగకుండా వెళ్లిపోయిన దారుణమైన సందర్భంగా ఇది తొలినుంచి మీ మీద ఆగ వాలిన ఊవ్వేత్తిన ఎగిసిపడే నేతలకు మిగిలింది అనుమానపు చూపులు అవమానపు మాటల మూటలే అని వారికి ఆర్థమైంది నమ్ముకున్న వారితోనే నట్టేట మునిగామని ప్రతి వైకాపా నాయకులు అంతర్మధనంలో పడిపోయాడు. ప్రతి వైకాపా నేతకి తత్వం బోధపడిన సందర్భం ఇది... మునిగిపోతున్న వైకాపా పడవ నుంచి ఒక్కొక్కరూ దూకేస్తున్నారు. సొంత పార్టీ నాయకులే మీ టిక్కెట్ వద్దు మీరు వద్దు అని చీ కొట్టి పోతున్న సందర్భం ఇది అని, మీరు అంటున్న 175/175అనే మాట నుంచి ఇప్పుడు 1 లేదా 7లేదా 5కు పడిపోయినా క్షణం ఇదే అని గుర్తుంచుకోవాలని తెలిపారు.

## మన రాజధాని హైదరాబాద్ అని ఎందుకీ ఈ ప్రకటన

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మన రాజధాని హైదరాబాద్ అని ఎందుకీ ఈ ప్రకటన నాలుగో రాజధానిగా హైదరాబాద్ అనడం వెనుక కుట్ర అని, రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా ప్రజల్ని రెచ్చగొట్టడమే అని మతి భ్రమించి మాట్లాడుతున్నారు. హైకోర్టులో అమరావతి రాజధాని అని ఈ ప్రభుత్వం కౌంటర్ ఇచ్చిందని టీడీపీ నాయకుడు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. మ్యాప్‌లో అమరావతి రాజధాని అని ధృవీకరించారు. విశాఖలో మధ్య తరగతి బ్రతుకుల్ని అతలాకుతలం చేశారు. స్వంత ఇళ్లు కొనుక్కొని పరిస్థితిలో వున్నారు. అమరావతిని ఎందుకు అభివృద్ధి కార్యక్రమం చెయ్యలేదు అని అన్నారు. జగన్ ప్రకటించిన ప్రాంతాల్లో కూడా ఎటువంటి అభివృద్ధి లేదు ప్రభుత్వానికి జగన్ ప్రొప్రయిటర్‌గా భావిస్తున్నారు. మిగతా అందర్నీ బానిసలుగా చూస్తున్నారు. వైస్సార్ మీద నమ్మకంతో ఎవరికి ఇవ్వని మెజార్టీ ప్రజలు ఇచ్చారు అని తెలిపారు. ఈనేపధ్యంలో ఆయన మాట్లాడుతూ జగన్ బటన్ నొక్కడానికి జగన్ ఎందుకు ఓ అటెండర్ చాలదా అని ఎద్దేవా చేశారు. పైన హెలికాప్టర్‌లో వెళ్తే క్రింద ట్రాఫిక్ ఆపేస్తారు. జగన్ అంత నియంత ఎవరూ లేరుఅని అన్నారు. సచివాలయంకు ఎందుకు వెళ్లలేదు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఒక్క పోరాటం చెయ్యలేదు.విశాఖలో కొండల్ని నమిలి మ్రింగేశారు.రాష్ట్రంలో ఇసుక దోచేశారు. ఆఖరికి సముద్ర సాండ్ ని కొట్టేసే స్కెచ్ వేశారు. ఋషికొండను కుల్చేసిన జగన్‌కి వెంకటేశ్వరుని దర్శనం లేదు. జగన్‌కు డబ్బు డబ్బు యావ పెరిగిపోయింది. హ్యూమాన్ టచ్ లేని వ్యక్తి జగన్ అన్నారు.అద్వితీయమైన విజయం ఇస్తే ఇంకా ఎంపీ సీట్లు కావాలనడం తప్పు నాజీవితంలో నేను చేసిన ఏకైక తప్పు వైసీపీ లో చేరడమే అని అవినీతి పాలన వుండదంటే పార్టీలో చేరాను. ప్రజలు నరకం చూస్తున్నారని జగన్‌కే స్వయంగా చెప్పాను. ఏంటన్నా అని ఇంచార్జి సుబ్బారెడ్డిని అడిగారు.ఇంకోసారి జగన్ వస్తే రాష్ట్రంలో ఉన్నోళ్లు ప్రక్క రాష్ట్రానికి వలస వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

## ప్రజల సంక్షేమానికి ఆరోగ్యానికి పెద్దపీట వేయాలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

జిల్లాలోని ప్రజలు సంక్షేమానికి ఆరోగ్యానికి పెద్దపీట వేయాలని సులభతర రీతిలో సేవ లందించాలని అధికారులనుద్దేశించి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అన్ని రకాల సేవలను సకాలంలో మర్యాదపూర్వకంగా అందించాలని ఆదేశించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు అనువత్రులకు వచ్చే సామాన్య ప్రజలను గౌరవిస్తూ వారికి సేవలందించాలని ఉద్బొటించారు. ప్రజా పనులకు సంబంధించి నిర్ణీత కాలంలో మంజూరు ఇతర సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేయాలని హితవు పలికారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో ఆమె అధ్యక్షతన బుధవారం ఉమ్మడి విశాఖ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. సభ్యులు పలు అంశాలపై ప్రశ్నలు లేవనెత్తారు. గతంలో సభ దృష్టికి తీసుకొచ్చిన అంశాల తాజా పరిస్థితి ఏంటన్న వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కార్యాలయాలకు వచ్చే ప్రజలు ప్రజాప్రతినిధుల పట్ల సానుకూలంగా స్పందించాలని విన్నవించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రజలకు నిష్పక్షపాతంగా సులభతర రీతిలో సకాలంలో సేవలందించాలని సూచించారు జలజీవన్ మిషన్లో భాగంగా చేపట్టిన పనులు సజావుగా నిర్వహించాలని సత్పలితాలు వచ్చేలా చర్యలు తీసికోవాలని దీనిపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రంధాలయాలకు చెల్లించాల్సిన సెస్ చార్జీలు త్వరితగతిన చెల్లించాలని ఆయా శాఖల అధికారులకు జెడ్పీ చైర్పర్సన్ సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం గొల్ల బాబూరావు సేవలను గుర్తించి రాజ్యసభకు నామినేట్ చేయటంపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ సర్వసభ్య సమావేశం ధన్యవాద తీర్మాణం చేసింది. కరతాల ధ్వనులతో సభ్యులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, జిల్లా పరిషత్ సీఈవో ఎం పోలినాయుడు, అనకాపల్లి జిల్లా డీఆర్వో దయానిధి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు జడ్పిటీసీ సభ్యులు ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు అందరికీ సంక్షేమం

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

చేపలుప్పాడ సచివాలయం పరిధిలోగల యస్సి కోలనీ కొత్తూరులలో సిసి రోడ్లు, సీసీ కాలువలు నిర్మాణం చేయుటకు కే నగరప్పాలెం, న్యూ యస్సి కోలనీ సిసి రోడ్లు నిర్మాణం చేయుటకు నరిసింహనగర్‌లో సామాజిక భవనం నిర్మాణం చేయుటకు కాపులుప్పాడ లో సామాజిక భవనం నిర్మాణం చేయుటకు మొత్తంగా అంచనా విలువ రూ. 127.90 లక్షలు జీవీఎంసీ సాధారణ నిధులు తో ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా వైసీపీ ప్రభుత్వ పాలనపై మీ అభిప్రాయం తెలుపమని మహిళలు అడిగారు. వైసీపీ ప్రభుత్వం పాలనలో ప్రతీ పదకం పైసా లంచం లేకుండా సచివాలయం వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మాకు అందుతున్నాయి మేమంతా సంతోషంగా ఉన్నామని ప్రజలు ముక్తకంఠంతో సంతోషం తో హర్షం వ్యక్తం చేయడం జరిగింది. కార్యక్రమంను ఉద్దేశించి ముత్తంశెట్టి మాట్లాడుతూ భీమిలి మీ వార్డులో ఈ నాలుగున్నర ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం జగనన్న పాలనలో సంక్షేమం అభివృద్ధి క్రింద 150కోట్లు ఖర్చు చేయడం జరిగిందని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యలు అభివృద్ధి పనులు చేయుటకు ఈరోజు 127.90లక్షలు రూపాలు నిధులతో పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని గత ప్రభుత్వాలు పాలనలో మత్స్య కారులును కేవలం ఓటు బ్యాంకు గానే చూసాయి తప్పా ఆర్థికంగా గాని పదవులు పరంగా కాని చేసింది ఏమీ లేదు జగనన్న పాలనలో పదవుల్లో వీరికి పెద్దపీట వేసారని మత్స్యకారులు అంటే తరాలుగా వస్తున్న చేపలు వేటనే వృత్తిగా చేసుకుని విద ఉపాది లో వెనుకబడి ఉన్న వారికి అన్ని వర్గాలు తోపాటు అన్నింటా ఉన్నత స్థాయికి ఎదగేలా చేసారని, నేను కూడా ఎలాంటి శుభకార్యమైన అన్నవరం గంగమ్మ తల్లి దీవెనలు తోనే మొదలు పెడతానని, మహిళా అక్కచెల్లెళ్ళు విషయం చూసుకుంటే గత ప్రభుత్వాలు వలన వీరికి ఒరిగింది ఏమీ లేదని నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం లో పొందుపరిచిన మహిళా రిజర్వేషన్ హక్కు కూడా జగనన్న పాలనలో ఆయన పొందుపరచిన మహిళా రిజర్వేషన్ లు ను తూచ తప్పకుండా అమలు చేసి ప్రజాప్రతినిధులు గా అలాగే నామినేటెడ్ పదవుల్లో 55శాతం రిజర్వేషన్లు పెట్టి మహిళలకు పెద్దపీట వేయడం జరిగింది.మహిళలకు తమ కాళ్ళు మీద వారు నిలబడేలా వాళ్ళు చిరువ్యాపారులు గా ఎదిగాలని జగనన్న ఆసరా చేయూత ఇలా పలు పథకాలు అమలు చేయడంతో పాటు మహిళా సాధికారకతకు నాంది పలికారని గత ప్రభుత్వాలు రుణ మాఫీ చేస్తామని చెప్పి చేయలేదని జగనన్న అయితే మహిళా పక్షపాతి కనుక మన మహిళలు అంతా కలిసి ఆయన అందించే మంచి పాలనను అందరికీ చెప్పి ఆయనకు మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో భీమిలి లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి గెలిపించాలని ఇక్కడ నేను గెలిస్తే నే అక్కడ జగన్ ముఖ్యమంత్రి అవుతారని ఎలక్షన్ ఒక్క రోజు ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి చేసినా వాటి వైపు తావివ్వకుండా మీకు మంచి చేసే వైసీపీ ప్రభుత్వం వైపు మీ ఆలోచన అడుగులు ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, 4వ వార్డు వైసీపీ శ్రేణులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుల్వామా దాడిలో అమరులైన వీర జవానులకు నివాళి

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

అమరవీరుల స్థూపం వద్ద బీజేపీ విశాఖ పార్లమెంట్ ఆధ్వర్యంలోపుల్వామా దాడిలో అమరులైన వార జవానులకు నివాళులర్పించే కార్యక్రమం జరిగింది.బుధవారం సాయంత్రం బీచ్ రోడ్డులో ఉన్న అమరవీరుల స్థూపంవద్ద నివాళులు అర్పించారు. ఈకార్యక్రమం రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ సరిగ్గా ఐదు సంవత్సరాల క్రితం 2019 ఫిబ్రవరి 14న జమ్మూకాశ్మీర్ లోని పుల్వామా జిల్లాలో జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న సీఆర్పిఎఫ్ కాన్వాయ్‌పై పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ జైషే మొహమ్మద్ ఆత్మాహుతి దాడికి పాల్పడిందని ఈ దాడిలో 40మంది సైనికులు ప్రాణాలు విడిచారని అన్నారు. పుల్వామా దాడి తర్వాత భారత్ పాకిస్తాన్ ల మధ్య ఉద్రిక్తతల తారాస్థాయికి చేరాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై సర్జికల్ దాడులు చేయించి పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో తిష్టవేసిన ఉగ్రవాద స్థావరాలపై భారత వైమానిక దళం మెరుపు దాడులు చేసిందని ఆ దాడుల్లో బాలకోట్‌లోని జైష్ మహ్మద్ స్థావరం కూడా నామరూపాల్లేకుండా పోయిందని ఈ వైమానికి దాడుల్లో దాదాపు 300మంది ఉగ్రవాదులు హతమయ్యారని అన్నారు. భారత్ పై ముద్ధం చేస్తామని ప్రకటించిన పాకిస్తాన్ ఆ తర్వాత ఏమీ చేయ్యలేక సైలెంటయ్యిందని అన్నారు. ఈ విషయంలో ఆమెరికా సహా ప్రపంచ దేశాలు భారత్‌కి అండగా నిలిచాయని దాంతో పాకిస్తాన్ ఆటలు సాగలేదని అన్నారు. ఈసందర్భంగా పుల్వామా ఉగ్రవాద దాడిలో అమరులైన వీర జవానల్లకు రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు బీజేపీ సీనియర్ నాయకులు ఎస్‌వీఎస్ ప్రకాష్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగం ధనేశ్వరరావు బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు ఉమ్మిడి సుజాత రాజ్, వల్లూరి మోహన్‌రావు బీజేపీ మైనారిటీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతాడ మోహన్‌రావు పాల్గొన్నారు.

## ప్రజలు పడుతున్నా.. కష్టాలు నేరుగా చూశాం

7వ పేజీ తరువాయి..

అన్ని తలిపారు. 4.10 ఏళ్లలో రాష్ట్రం మొత్తం అతలాకుతలం చేశారని 53రోజులు చంద్రబాబు అక్రమంగా అరెస్టు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలు గుండెల్లో పెట్టుకొని చూసుకునే నాయకుడు యువనేత లోకేష్ అని తెలిపారు. జనసేన సమన్వయకర్త మోహన్‌రావు మాట్లాడుతూ ప్రకృతి అందాలను ప్రపంచానికి చూపిన నేల ఉత్తరాంధ్ర, వంగపండు పాట ఈ నాటికీ పాటమాదిరిగానేఉందని తెలిపారు. 3 పండ్లు పండే భూములు నాయకులు అలసత్వం వలన భూములు పాడైపోయ్యాని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలను ఉద్దేశించి యువతనే నారా లోకేష్‌మాట్లాడుతూ శంఖారావం సభకు వైకాపా దిష్టి తగిలిందని మొదటిసారి సభలో జనరేటర్ కాలిపోయిందని ఈ సమావేశానికి వచ్చిన పెద్దలు, తమ కుటుంబ సభ్యుల సమానులైన పార్టీ కార్యర్తలకు దన్యావాదములు తెలిపారు. ఉత్తరాంధ్ర దద్దరిల్లిందని ఉత్తరాంధ్ర యూత్ పవర్ అదిరిపోయిందని ఉద్యమాల, పోరాటాల గడ్డ ఉత్తరాంధ్ర గడ్డ ఫ్యాన్ కు పాకిచ్చేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. విజయనగరం జిల్లా పేరు చెప్పగానే గుర్తోచే రాజసం ఉత్తరాంధ్ర అంటే పైడితల్లి అమ్మవారు గుర్తుకువస్తాయని అల్లూరి సీతారామరాజు నడిచిన నడిచిన నేల ఈ విజయగరం నేల ఇలాంటి పవిత్ర నేతపై అడుగుపెట్టడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఒక జబ్బు వచ్చిందని జబ్బుపేరు డయేరియాఅని ఆయన ఎద్దేవాచేశారు. ఇదో చెత్త ప్రభుత్వం అని ఈ మధ్య గుంటూరులో సురక్షితమైన తాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని కలుషిత నీరు తాగి ఇద్దరు మృతి చెందారని వందలాది మంది ఆసుపత్రి పాలైపోయారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఇంత జరిగితే పరిస్థితి ఇంత సీరియస్‌గా ఉన్నా సమీక్ష చేసే తిరిగే లేదని చెప్పారు. అనతరం పార్వతీపురం నాయకులు,కార్యకర్తల వద్దనుండి వినతులు స్వీకరించారు. అనతరం సాలూరు శంఖారావం సభకుచేరుకున్నారు అక్కడ నియోజకవర్గం ఇన్‌చార్జీ గుమ్మడి సంధ్యారాణి మట్లాడుతూ చంద్రబాబు అక్రమఅరెస్టు కారణంగా ఈ ప్రాంతానికి యువగళం రాలేదని అందుకోసం నారాలోకేష్ శంఖారావం పేరుతో మన ముందుకు వచ్చారని తెలిపారు. జనసేనాయకురాలు లోకం మాధవి మాట్లాడుతూ పరిశ్రమలను తరిమికొట్టడం మూసేయడమే పనిగా పెట్టుకొన్నారని విధ్వంస పాలకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆర్‌పి భాంజుదేవ్ మాట్లాడుతూ ప్రజావేదిక కూల్చి విధ్వంసక పాలనకు తెరలేపారని ఆయన తెలిపారు. రివర్స్ పాలన కుంభకోణాలతో రాష్ట్ర భవిష్యత్తు నాశనం చేశారని తెలియజేశారు. లోకేష్ సభ అనంతరం బొబ్బిలి బయలుదేరి వెళ్ళారు. బొబ్బిలి టీడీపీ ఇన్చార్జి బేబినాయక నేతృత్వంలో బాడంగి సభా ప్రాంగణానికి భారీగా చేరుకున్నారు. బొబ్బిలి ఇన్‌చార్జీ బేబీనాయన మాట్లాడుతూ లోకేష్ కలిశాక జీవితాంతం టీడీపీతోనే రాజకీయ ప్రయాణం చేయాలని నిర్ణయించామని తెలిపారు. నారాలోకేష్‌మాట్లాడుతూ తాడేపల్లి కొంపలో మియామ్ అనే పిల్లి ఉందని ఎద్దేవాచేశారు.

## పేటలో అసమ్మతి రాగాలు

7వ పేజీ తరువాయి..

మండలంలోని ముఖ్య వ్యాపార కేంద్రమైన అడ్డురోడ్డులో ఒక్కసారిగా అసమ్మతి గళం వినిపించింది. స్థానికురాలు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ అయిన పెదపాటి అమ్మాజీ వర్గీయులు సుమారు 200 మంది లోకల్ ముద్దు నాన్ లోకల్ వద్దు అంటూ అసమ్మతి రాగాలు వినిపించారు. ఎక్కడెక్కడినుంచో వచ్చి ఇక్కడ పదవులు అనుభవించి వెళ్తున్నారే తప్ప అభివృద్ధి లేదంటూ ఆరోపిస్తున్నారు. ఒక్కసారిగా ఈ అసమ్మతి సెగలు రావడంతో నియోజకవర్గ ప్రజలు, వైకాపా నాయకులు త్రుళ్లి పడ్డారు. మరికొంత మంది నాయకుల అభిప్రాయం ప్రకారం స్థానిక వైకాపా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు నియోజకవర్గానికి చేసింది శూన్యమని, భజనపరులను వెంట వేసుకుని, గ్రూపు రాజకీయాలు చేస్తూ పబ్బం గడపడం తప్ప, మొదటినుంచి పార్టీ కోసం కష్టపడిన నాయకులను, కార్యకర్తలను విస్మరించాలని, తనదైన గ్రూపు రాజకీయాలతో పార్టీలో చీలికలు ఏర్పడ్డాయన్నది అసమ్మతి నాయకుల వాదన. మూడు దఫాలుగా శాసనసభ్యుడిగా ఎన్నికైన గొల్ల బాబూరావు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా తన అభివృద్ధి తన వర్గీయుల అభివృద్ధే చూసుకున్నారని సొంత పార్టీలోని వ్యక్తులే వాపోతున్నారు. గొల్లబాబూరావు గ్రాఫ్ పూర్తిగా పడిపోవడంతో ఈ సారి అసెంబ్లీ సీటు ఇవ్వకుండా, రాజ్యసభకు నామినేట్ చేయడంతో వైకాపాలో సీటు కోసం ప్రయత్నాలు మొదలుపెట్టిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజీ, మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు, 2019 ఎన్నికల్లో తెదేపా తరపున పోటీ చేసి ఓడిపోయిన డా.బం గారయ్య తదితరులు, తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఎవరి ప్రయత్నాల్లో వారు ఉండగా పార్టీ అధిష్టానం విజయనగరం జిల్లా రాజాం ఎమ్మెల్యే కంబాలజోగులను పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించి షాక్ ఇచ్చింది. వలస వచ్చిన కంబాల జోగులు అయినా పరిస్థితి చక్కదిద్దుతాడు అనుకుంటే ఈయన కూడా గ్రూపు రాయజకీయాలు నడుపుతూ గొల్ల బాబూరావును మరిపిస్తున్నాడు. ఇటువంటి ఘటనలు చూసిన పార్టీలోని కొంతమంది అసమ్మతి వర్గం వారు లోకల్ ముద్దు నాన్ లోకల్ వద్దు అంటూ కొత్త చర్చకు దారి తీశారు. వలస పక్షుల్లాగా వచ్చి పదవులు పొంది, అధికారం చెలాయించి వెళ్లిపోతున్నారు తప్ప, నియోజకవర్గ అభివృద్ధిని పట్టించు కోకుండా, ప్రజల కనీస అవసరాలు తీర్చకుండా పబ్బం గడుపుతున్నారని, వలసవాదులకు ఇక్కడి సమస్యలపై అవగాహన లేదని కాబట్టి ఇప్పటికైనా స్థానికులకు టికెట్ కేటాయించాలని పలువురు వాదిస్తున్నారు. ఒక పక్క జనసేన, టీడీపీలో విభేదాలు ఉన్నప్పటికీ అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటూ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవడానికి వారి ప్రయత్నాలు మొదలుపెట్టగా, గ్రూపు రాజకీయాలతో వైకాపాలో రాజకీయ రచ్చ లేపుతున్నారు. ఇప్పటికైనా వ్యతిరేక వర్గాలను, అసమ్మతి నేతలను కలుపుకుని ముందుకు వెళ్లకుంటే సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకోవడం కష్టమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

## ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థుల మరణాలకు కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే!

### ఈ మరణాలకు బాధ్యత వహిస్తూ రంపచోడవరం ఐటిడిఏ పిఓ సూరజ్ -గనోరేనూ, పాడేరు పీఓ వీ.అభిషేక్‌లను తక్షణమే సస్పెండ్ చేయాలి!! : మావోయిస్టు నేత అరుణ డిమాండ్

పాడేరు,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల మరణాలపై విచారణ జరిపి బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని మావోయిస్టు పార్టీ విశాఖ -అల్లూరి -అనకాపల్లి జిల్లాల డివిజన్ కమిటీ కార్యదర్శిఅరుణ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక విలేకరులకు బుధవారం ఒక ప్రకటన అందింది. వాటి సారాంశం ఇలా ఉంది. ఫిబ్రవరి 13న విశాఖ జిల్లా మారికవలస గురుకుల పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న 12ఏళ్ళ జర్సింగి ప్రదీప్ అనే విద్యార్థి 3 రోజులుగా జ్వరంతో బాధపడుతూ వైద్యం అందక చనిపోయాడు. ఇదేమీ కొత్త విషయం కాదు. ఎందుకంటే ఈఒక్క నెలలోనే వివిధ ఆశ్రమ పాఠశాలలో పది, పన్నెండేళ్ళ చిన్నారులు వరుసగా నలుగురు మరణించారు. గత ఆరు నెలల్లో ఈమరణాలు పదుల సంఖ్యలోనే వున్నాయి. అయినా ప్రభుత్వం గానీ, అధికారులు గానీ ఏమాత్రం స్పందించడం లేదు. పైగా ఐటిడిఏల పీఓలు సూరజ్ గనోరే, వి.అభిషేక్, గిరిజన విద్యాశాఖ డిడి కొండలరావులు హాస్టల్ల నుండి పిల్లలు చెప్పకుండావెళ్ళిపోతున్నారనీ, తల్లితండ్రులు నిరక్ష్యరాసులు కావడం వలన, నాటువైద్యం అందించడం వలనే పిల్లలు మరణిస్తున్నారనీ తప్పంతా వాళ్ళదేనన్నట్టు అత్యంత నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారు. విచారణ జరిపిస్తామని ఓ ప్రకటన పడేస్తున్నారు. చిన్నారులను కోల్పోయిన తల్లిదండ్రుల ఆవేదన, వివిధ ప్రజాసంగాలు చేస్తున్న ఆందోళనలు, రిలే నిరాహార దీక్షలుఇవేవీ వీరికి చీమ కుట్టినట్టుగా కూడా లేదంటే ఆదివాసీ పిల్లల ప్రాణాల పట్ల వీరికెంత నిర్లక్ష్యం వుందో అర్థం అవుతుంది. అంతేకాకుండా ఇలాంటి వ్యవహారాలు బయటకు రానీయకుండా వుండేందుకు ఐటిడిఏ పిఓలు ప్రభుత్వ స్కూళ్ళకు, హాస్టల్లకు ఎటువంటి విద్యార్థి సంగాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు రావడానికి వీలులేదని నిబంధనలను పెట్టి అత్యంత నిరంకుశంగా వ్యవహరిస్తున్నాడు. అసలు వీరి మరణాలకు కారణాలు ఏమిటి? బాధ్యత ఎవరిది? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బేటీబచావో, బేటీ పడావో అంటూ విద్యార్థుల కోసం ఎన్నో పథకాలు, సంస్కరణలు ప్రవేశ పెడుతున్నామని ఊదరగొడుతున్నారు. కానీ హాస్టళ్ళలో పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించడం లేదు. ప్రభుత్వమే ప్రకటించిన మెనూను పాటించడం లేదు. పౌష్టికాహార లోపం వలనే పిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ముఖ్యంగా ఆడ పిల్లలు ఎక్కువగా రక్తహీనతతో చనిపోతున్నారు. అనారోగ్యాలకు గురైతే కనీసం వైద్యం కూడా అందించకుండా అత్యంత బాధ్యతారాహిత్యంగా ఆ పిల్లలను తమగ్రామాలకు పంపించివేసి చేతులు దులిపేసుకుంటున్నారు. వీరు ఆదివాసీ పిల్లలు కావడం వలన వీరి ప్రాణాలకు ఏ మాత్రంవిలువ లేదని పేర్కొన్నారు. ఈ మరణాలకు కారణం ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే. దీనికి ప్రభుత్వం, సంబంధిత ప్రభుత్వ అధికారులలే బాధ్యత వహించాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఐటిడిఏ పిఓలను తక్షణమే సస్పెండ్ చేయాలి. హాస్టళ్ళలో విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందించే విధంగా మెనూని ప్రకటించి తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనారోగ్యంతో వున్న పిల్లలకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి సరైన వైద్యాన్ని, వారికి అదనంగా మెడికల్ ఫుడ్ ను అందించాలని, ప్రతి నెలా విద్యార్థులకు వారు విధిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అందుకోసం ప్రతి స్కూల్‌కి ప్రతే కంగా వైద్యులను, పారామెడికల్ సిబ్బందిని తక్షణమే నియమించాలని, ప్రతి మండలానికి ఒక ప్రత్యేక స్టూడెంట్స్ అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని, ఇప్పటి వరకూ జరిగిన మరణాలపై తక్షణమే న్యాయ విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించాలిని, చిన్నారులను కోల్పోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారాన్ని ప్రకటించాలని, ఈ డిమాండ్స్‌ను సాధించేవరకూ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆదివాసీ సంగాలు ఆందోళనలు చేపట్టాలని, ఈ ఆందోళనలలో అన్ని సెక్షన్ల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ ఆందోళనలకు మా పార్టీ వి ఏఏ కమిటీ తరపున సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని సీపీఐ(మావోయిస్టు) విశాఖ-అల్లూరి-అనకాపల్లి డివిజన్ కమిటీ, కార్యదర్శి అరుణ ఆ లేఖలో పేర్కొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై మహిళలు దృష్టి సారించాలి

### అడ్డతీగల డివిజనల్ మాస్టర్ ట్రైనర్ వై.వెంకటపద్మజ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయంపై మహిళా రైతు ఉత్పాదక సంఘ సభ్యులు దృష్టి సారించాలని అల్లూరి జిల్లా అడ్డతీగల డివిజనల్ మాస్టర్ ట్రైనర్ యానాపువెంకటపద్మజ అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో మండల సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మిఅధ్యక్షతన మండల సమైఖ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా పద్మజ మాట్లాడుతూ రసాయిన ఎరువులు అధికంగా వాడటం వలన పొలాల్లో భూసారం తగ్గి చౌడు భూములుగా మారే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రకృతి వ్యవసాయంలో నవదాన్యాలు సాగుపై వివరించారు.అనంతరం ఏపియం ఆదినారాయణ మాట్లాడుతూ మహిళా రైతు ఉత్పాదక గ్రూపులు ఏర్పాటు వేగంగా పూర్తి కావాలన్నారు. జలజీవన్ మిషన్ పనులకు బ్యాంక్ ఖాతాలను ప్రారంబించాలన్నారు. సంఘాలు గ్రేడింగ్, అప్పులుపై చర్చించారు. ఈకార్యక్రమంలో ఏపియం ఆదినారాయణ, మండల మహిళా సమైఖ్య లీడర్లు కొనకం వరలక్ష్మి, పూసం లింగమ్మ, చిర్లం దేవి, జోగారత్నం,తిర్రి వరలక్ష్మి,పల్లాల సత్యవతి, సిసిలు సూర్యనారాయణ,నిర్మల,పూర్ణిమ ,గౌరమ్మ ,సింహాచలం,నానిబాబు,సిబ్బంది రాజశేఖర్, విజయ్‌రాజు, 59 సంఘాలు విఓ లీడర్లు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత, దుర్గానగర్ గ్రామాల్లో బుధవారం ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. జెడ్డంగి ఎ హెచ్‌సి వైద్యాధికారిణి డా.యామిని ప్రియ 40 మంది రోగులకు వైద్యపరీక్షలను చేసారు. గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై డా.యామినిప్రియఅవగాహన కల్పించారు. 35 మంది బిపి, సుగర్ రోగులకు నిర్వహించా ఈకార్యక్రమంలో డా.యామినిప్రియ, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, యం.యల్.హెచ్.పి మురళి ,ఎఎన్ఎమ్ సింహాచలం,హెల్త్‌అసిస్టెంట్ కోన్ల రాజబాబు,104 డిఇఓ శ్రీనివాస్,పైలెట్ శివకనకరాజు ఆశవర్కర్లు సత్యవేణి, కాంతం పాల్గొని వైద్యసేవా సహాకారాలను అందించారు.

## నేడు ఎర్రంపాడులో ప్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం ఎర్రంపాడు గ్రామంలో గురువారం ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.సుష్మ తెలిపారు. అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న వారి వైద్యసేవలను పొందాలన్నారు.

## ఆన్‌లైన్‌లో అప్పులు చేసి మోసపోవద్దు : జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ సంజీవనగరంలో పోలీసు జనమైత్రి కార్యక్రమం బుధవారం జరిగింది. ఈసందర్భంగా జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు మాట్లాడుతూ ఆన్‌లైన్ అప్పులు చేసి మోసపోవద్ధని ప్రజలకు ఎస్ఐ సూచించారు.అసాంఘిక కార్యక్రమాలకు జోలికి వెళ్ళరాదన్నారు. సారా, గంజాయిని అమ్మినా,రవాణా,తయారు చేస్తూ పట్టుబడినా చట్టపరంగా చర్యలను తీసుకుంటామన్నారు. యువకులు చెడు వ్యసనాలకు బానిసై ఉజ్వలమైన భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్ధని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రపతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ టి.రఘునాధరావు,కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, హోంగార్డు అప్పారావు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో కోతుల నిర్మూలనకు సమావేశం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో కోతులు నివారణపై సమావేశం బుధవారం ఆర్‌అండ్‌డి గెస్ట్‌హౌస్ ఆవరణలో రాజవొమ్మంగి పంచాయతీ సర్పంచ్ గొల్లపూడి రమణి అధ్యక్షతన వ్యాపారులు, సంఘాల నాయకులు, వ్యవసాచదారులు, ప్రజలుతో సమావేశం జరిగింది. ఈందర్భంగా లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ ఇప్పటికే ఒక్కో కోతి రూ.350లు వంతున నాలుగు వందల కోతులను పట్టించి సుదూర అటవీప్రాంతాల్లో వదిలి వేయడం జరిగిందన్నారు. ఇంకా 1500లకు పైగా కోతులు ఉన్నాయని, వాటి వల్ల జరిగే నష్టాలు ప్రతీ ఒక్కరికీ తెలిసిందన్నారు. రూ.9లక్షలుకు పైగా ఖర్చు అవుతుందని పెద్దిరాజు వివరించారు. ప్రతీ ఒక్కరూ విరాళాలను అందించి పెద్దిరాజు అన్నారు. ఈకార్యక్రమాలకు ముప్పన మోహన్ రూ.10 వేలు, జనసేన నాయకులు బొదిరెడ్డి త్రిమూర్తులు రూ.5వేలు నగదుని ఇచ్చారని పెద్దిరాజు తెలిపారు. ఈకార్యక్రమంలో బివి.ఎస్.ఎన్, గుప్త,జెట్టి మధుశేఖర్,మరిచర్ల శ్రీనివాస్,చెక్కా లోవరాజు,రాజు,గండేపల్లి రమేష్,సత్తిబాబు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భారతి స్కూల్‌లో తల్లిదండ్రుల పూజా దినోత్సవం

ఆరిలోవ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త




తల్లిదండ్రుల పూజా దినోత్సవం పురష్కరించుకొని ఆరిలోవ భారతి స్కూల్‌లో బుధవారం స్కూల్ అధినేత ఎమ్ వి రావు ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా విధానము శ్రీ మెగా వేదాంత సమితి విశాఖ వారు సంతశ్రీ ఆషారం బాపు శిష్యులు శరత్ చంద్రప్రభు, పరమేశ్వర ప్రభు పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా ఎం వీ రావు మాట్లాడుతూ వాలెంటీన్స్ డే ను ఉద్దేశించి నేటి సమాజంలో యువతీ యువకులు చెడు అలవాట్లకు బానిసలు అయిపోతున్నారన్నారు. కనుక విద్యార్థిని విద్యార్థులు ఈ లేత వయస్సు వాళ్ళు అటువంటి దురాలవాట్లకు గురికాకుండా మంచి మార్గంలో నడవాలనే ఉద్దేశంతో మాతృపితృ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తోటగరువులో గుర్తు తెలియని వృద్ధుడు మృతదేహం

ఆరిలోవ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలోగల తోటగరువు ప్రభుత్వ పాఠశాల రోడ్డులో సుమారు 75 ఏళ్ళ ఓ వృద్ధుడు స్పృహతప్పి పడిపోయి ఉండడంతో స్థానికులు పోలీసులకు పిర్యాధి చేశారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకొని కెజిహెచ్ ఆసుపత్రికి తరలించాగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 3 గంటల సమయంలో మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వృద్ధుడు వద్ద బ్యాంక్ ఆకౌంట్ బుక్ ఉందని, అయితే బ్యాంక్ బుక్‌లో ఉన్న సంతపాలెం ఎడ్రాస్ పరిశీలించగా వృద్ధుడుకు సం బంధించిన వారు ఎవ్వరులేకపోవడంతో సచివాలయం విఆర్వో నివేదిక మేరకు సిఐ గోవిందరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భారతదేశంలో తన మొదటి మౌత్ వాష్‌ను విడుదల చేసి ఓరల్ కేర్

### తన ఉనికిని బలోపేతం చేసుకున్న సెన్సోడైన్

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

హాస్ ఆఫ్ హాలెన్ నుంచి ప్రముఖ ఓరల్ కేర్ బ్రాండ్ సెన్సోడైన్ తన తాజా అవిష్కరణ మౌత్‌వాష్‌ను వినియోగదారులకు పరిచయం చేస్తోంది. సెని ్సటివిటీ దంతాలు ఉన్న వ్యక్తుల కోసం రూపొందించిన టూట్‌పేస్ట్ బ్రస్లశ్రేణిలో కొత్త మౌత్‌వాస్ పరిచయం చేయడం సెన్సోడైన్ విశ్వసనీయ సైన్స్‌ను సరికొత్త ఉత్తేజకరమైన ఫార్మాట్‌లో అందిస్తుంది. వారి రోజువారీ నోటి సంరక్షణ దినచర్యకు మౌత్‌వాష్ ను జోడించడం ద్వారా కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సెన్సోడైన్ కోరుకోంటుంది. ఎనామెల్ వేర్, కావిటీస్ నుంచి రక్షణను అందిస్తుందని తెలియజేసేందుకు మేము సంతోషిస్తున్నాము ఈ విస్తరణ మా వినియోగదారులకు టూత్‌పేస్ట్ బ్రస్ ,ఇప్పుడు మౌత్ వాస్‌తో కూడిన సమగ్ర సెన్సోడైన్ ఉత్పత్తుల శ్రేణిని అందిస్తుంది. అని ఆమె విరించారు. ఈనూతన ఉత్పత్తి రెండు పరిమాణాలలో అం దుబాటులో ఉంది 100 మి.లీ గరిష్ట చిల్లర ధర రూ. 230 ,వినియోగదారుల అవసరాలను అర్థవంతంగా పరిష్కరించేందుకు ఉన్నతమైన సైన్స్ ఉత్పత్తులను అందించేందుకు నిరంతరం ప్రయత్నిస్తూ వస్తున్నాము.

## వాలెంటైన్ డే వేడుకలో ఆల్మండ్స్ భాగం చేసుకోండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

వాలెంటైన్స్‌డే సందర్భంగా జరిగే వేడుకలలో ఆరోగ్య పోషాకాహారం జరిగే వేడుకలలో ఆరోగ్య పోషకాహారం కలిగిన స్నాక్స్‌కు ప్రాధాన్యం ఇస్తూ బాదములను వినియోగించాలని పలువురు ఆహార రంగ నిపుణులు నటి సోహా అలీఖాన్ న్యూట్రీషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్ పీలా కృష్ణస్వామి పిలు పునిచ్చారు.ఆరోగ్యకరమైన ప్రత్యేకమైన బహుమతలలో బాదం ఒకటి కావచ్చునన్నారు.బాదంపప్పులు వాటి ఆహ్లాదరకమైన కరకరలాడేరుచి,అనేక ఆరోగ్య ప్రయోజనాలను ప్రసిద్ధి చెందాయన్నారు.ఇది అర్ధవంతమైనపయోగపడుతుందని జింక్, ఫోలేట్ ఐరన్,విటమిన్ ఇ,మె గ్నీషియం, ప్రోటీన్‌లతో సహా 15పోషకాలతో నిండిన బాదం గింజలు అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలకు దోహదం చేస్తాయన్నారు.చర్య ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయన్నారు.బరువు నిర్వహణలో రక్తంలో చక్కెర నియంత్రణను నిర్వహించడంలో సహాయపడతాయన్నారు.

## రథసప్తమి వేడుకలకు సిద్ధమవుతున్న రాజుపాలెం

అనకాపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా రాజుపాలెం లో ఈనెల 16వ తేదీన రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కేఎం నాయుడు తెలిపారు.ఉదయం నుంచి స్వామివారికి పూజలు నిర్వ హించబడునని తెలిపారు.జిల్లా మంత్రి అమర్నాథ్ అనకాపల్లి సమన్వయకర్త మలసాల భరత్,ఎంపీ సత్యవతమ్మ స్థానిక నాయకులు మాజీ ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు స్వామివారి దర్శి ంచు కుంటారన్నారు.ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ

అనకాపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



శ్రీ దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి తొలి దళిత ముఖ్య మంత్రి సంయుక్త మద్రాసు రాష్ట్రంలో ,ఆం ధ్రరాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం లో అనేకసార్లు మంత్రి పదవిని నిర్వ హించారు 38సంవత్సరాల పిన్న వ యసులో ముఖ్యమంత్రి ఆయన ఘనత ఆయనకే దక్కింది భూమిలేని నిరుపేదలకు 6లోల ఎకరాలను పంచి పెట్టిన ఘనత వహించారని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి విజయభాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి సత్యనారాయణరావు డిటిసి డిఎస్పీ డి రామదాస్ ఏ ఓ బి శారద, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ అప్పలనాయుడు, ఎస్సైలు ప్రసాద్ వెంకన్న రామారావు, నాగ కార్తీక్ సావిత్రి దివ్య కార్యాలయం సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

## వినియోగదారులకు మోసం చేస్తున్న వారిపై చర్యలు

ఆరిలోవ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మార్కెట్ ప్లేస్ మీషో, తమ వినియోగదారులను మోసగాళ్ళ నుండి కాపాడేందుకు కట్టుబడి ఉందని, ఐటీవల కాలంలో మీషో బ్రాండ్ పేరును ఉపయోగించుకొని కొందరు తమ వినియోగదారులను మోస గిస్తున్న విషయం మీషో గమనించిందని సంస్థ జనరల్ కౌన్సెల్ లోపాముద్ర రావు ఒక ప్రకటనలో తెలి పారు. మోసాలకు పాల్పడుతున్న వారి క్యాలలాపాలు వెలికితీస్తుందన్నారు. కొందరు మీషో బ్రాండు పేరుతో నకిలీ లాటరీ లెటర్లు సృష్టించి, ఉచితంగా కారుతో సహా ఆకర్షణీయమైన వాటిని ఆఫర్ చే స్తున్నట్లు, వినియోగదారుల కష్టార్జితం దోచుకుంటున్న సంఘటనలు ఐటీవల చోటు చేసుకోవడం జరి గిం దని తెలిపారు. తమ మోసపూరితమైన కార్యకలాపాలు ద్వారా అమాయకులైన మీషో విని యోగదారులను మోసం చేస్తున్న వారిని కనుగొనుటకు సంస్థ పూర్తీ స్థాయిలో విచారణ చేపట్టి ం దన్నారు.అలాటి మోసగాళ్ళపైన రెండు ప్రాథమిక విచారణ నివేదికలు కోల్కతా, రాంచీ నగరాలతో దా ఖలు చేయటం జరిగిందని, ఇతర రాష్ట్రాలలోని ప్రదేశాలలో కూడ మోసగాళ్ళను కనుగొనుటకు సో దాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో విచారణ అనంతరం ముగ్గురు వ్య క్తులను గుర్తించి అరెస్టు చేయటం జరిగిందని తెలిపారు. వినియోగదారుల భద్రతకు నిబద్ధతకు కట్టు బడి, గత సంవత్సరం డిల్లీ హైకోర్టు వారిని కూడ మీషో ఆశ్రయించిందని ఈ సందర్భంగా తెలిపారు. వినియోగదారులను రక్షించడానికి, మీ ప్లాట్ఫారమ్ సమగ్రతను కాపాడు కోవడానికి అవసరమైన అన్ని చర్యలను అమలు చేయడం కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

## నూతన ఆర్వోప్లస్ యువి వాటర్ ప్లాంట్ ప్రారంభం

జగదాంబ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కడప జిల్లాకు చేసిన సేవలను ఉపముఖ్యమం త్రి,మైనార్టీ సం క్షేమ శా ఖామాత్యులు అంజా ద్భాషా ప్ర త్యేకంగా అభి నందించారు.అ నంతరం విశిష్టఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ మైనార్టీ కార్పొరేషన్ చై ర్మన్ జాన్వెస్లీ సిఎం జగన్మోహనరెడ్డి, అంజాద్బాషాలు ఇద్దరు ఒకే జిల్లాకు,ఈ ప్రాంతానికి చెందిన వా రు కావడం ఈ కడపజిల్లా వాసుల అదృ ష్టంగా భావిస్తున్నానన్నారు.ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెం దాలంటే ఆ రాష్ట్రప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా నూతన ఆర్వోప్లస్ యువి ప్లా ంట్ను ప్రారంభించారు. అధే విధంగా ప్రజలందరికి విద్యను అందించాలని ఆ సూత్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాటిస్తు పేదరికాన్ని ఐదుశాతం తగ్గించడం జరిగిందన్నారు.మహాత్మా గాంధీ అందించి నగ్రామస్వరాజ్యం అంబేడ్కర్ అందించిన సామాజిక న్యాయాన్ని ముఖ్యమంత్రి అమ లుచేస్తున్నారన్నారు.ప్రత్యక్షంగా రెండు లక్షల 53 కోట్ల రూపాయలను పరోక్షంగా లక్షా 50 వేల కోట్ల రూపాయలను ప్రజలకు వివిధపథకాల రూపంలో అందించారన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో సంక్షేమం జరిగిందని ఇవన్నీ మనసులో ఉంచుకుని వైఎస్ జగన్మోహనరెడ్డిని రానున్న ఎన్నికల్లో మీ ఓ ట్లు వేసి గెలిపించి తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.దీనికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని డా.జాన్వెస్లీ విజ్ఞప్తిచేసారు.కడప నగర మేయర్ ,జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ సురేష్బాబు, కమ లాపురం శాసనసభ్యులు ఎమ్మెల్యే రవీంద్రనాథ్రెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, కడప డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు టిపి వెంకటసుబ్బమ్మ, కడప నగర క్రిస్టి యన్సెల్ అధ్యక్షులు ఎన్వీఎన్ విజయ్కిషోర్, క్రిస్టియన్స్ జనరల్ సెక్రటరీ సునీల్ పాల్గొన్నారు.

## తెలుగుదండు రాజకీయ అరంగేట్రం

### తెలుగుదండు పొలికేక ఉపవాస దీక్ష...

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



తెలుగు దండు రాజకీయ అరంగేట్రం తెలుగుదండు పొలికేక ఉపవాస దీక్ష గత పదే ళ్ళుగా పరవస్తు పద్యపీఠం తెలుగుదండు ఆధ్వ ర్యంలో తెలుగుభాష రక్షణ కోసం ఉద్యమాలు ని ర్వహిస్తూ పాలకులతో పోరాడుతున్న తె విసిగివేసారి ఈసారి ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొనుటకు ఏర్పాట్లు చేసకొంటోంది. ఈ సంకల్పంలో భాగంగా బుధవారం విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వమించారు. పలువురు కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, మాతృభాషాభిమానులు పెద్దలు చేతుల మీదుగా తెలుగుదండు పొలికేక గోడ పత్రికను అవిష్కరించింది. ఈనెల 16వ తేదీ శుక్రవారం జీవీఎంసీ గాంధీ పార్క్లో 24గంటలకు ఉపవాస దీక్షతో ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని నాటినుంచి 60రోజులపాటు ఎన్నికలు ముగిసేందవరకు ఒంటిపూట భోజనంతో కాళ్ళకు చెప్పులు లేకుండా పర్యటించి ...విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి మాతృభాషను రక్షించుకొంటామని తెలుగుదండు వ్యవస్థపక అధ్యక్షుడు పరవస్తు ఫణిశయనసూరి తెలియజేశారు. ఈసందర్భంగ ఆసూరి మాట్లాడుతూ గత పదేళ్లగా మాతృభాష రక్షణ కోసం ఉద్యమాలు చేస్తూ తిరగామని కానీ మన పాలకులు మూర్ఖపు చర్యలతో అడివి లో ఆయా య అన్నట్లు గా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదండు పొలికేక పాదయాత్రలో తమ హామీలను ప్రమాణ పత్రం లో ముద్రించి ఆయా రంగాలల పెద్దలకు ఆందజేసి వారి మద్దతు అర్థిస్తామని తెలియజేశారు. ఈ ప్రజా ఉద్యమంలో విశాఖ నగర వాసులందరూ పాల్గొని ఆశీష్సులు అందజేయమని కోరారు. ఈకార్యక్రమంలో ఉద్దమ పెద్దలు రాజమన్నార్, గంగరాజు, భానుకుమార్, గిరిబాబు, సాహితీవేత్తలు, డి వి సూర్యారావు, నాగుల శ్రీనివాస్, శేఖరమంత్రి ప్రభాకర్ శంకర్నీలు, కామేశ్వర శర్మ, శివజ్యోతి హేమా, తెలుగుదండు సారధులు శ్రీధర్, తన్మయి చంద్రశేకర్ అరుణకుమార్, నండూరి ప్రభాకర్ ఎన్ఎన్ఆర్ పైలా గీతిక ,గైరీశంకర్, తదిదతరులు పాల్గొన్నారు.

## ఆత్మస్థైర్యంతోనే పది పరీక్షలు ఎదుర్కొందాం.. ఏపిఎస్సిపిసిఆర్ సదస్సులో వక్తలు

ఆరిలోవ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



ఆత్మస్థైర్యంతోనే పదో తరగది పరీక్షలు ఎదుర్కొందామని వక్తలు పేర్కొన్నారు.ఈ మేరకు మంగళ వారం శ్రీకృష్ణాపురం డాక్టర్ బి. ఆర్.అ ంబేద్కర్ గు రుకుల పాఠశాల ప్రా ం గ ణంలో పదో తరగతి పరీక్షలు వ్రాయన్గ ఎన్న వి ద్యార్థులతో 'అందోళన వద్దు ప్రశాంతతో పరీక్షలు ముద్దు' పేరిట సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు గొందు సీతారాం హాజరయ్యారు. ఈ సందర్భంగా సదస్సులో వాళ్ళు మాట్లాడుతూ పరీక్షలు వ్రాసే విద్యార్థుల్లో మార్కులే లక్ష్యం కాకుండా ఉండేలా వారిలో ఆందోళనలు, అభద్రతాభావం లేకుండా ముందస్తుగా రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు, కళాశాలల్లో సంబంధిత నిపుణులతో అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. పరీక్షల ఒత్తిడితో ఏ విద్యార్థి ప్రాణాలు కోల్పోకుండా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అడుగులు వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్టులు డాక్టర్ గంగాధర్, జి. రాజేశ్వరరావు, గురుకులాల జిల్లా కో ఆర్డినేటర్ ఎస్. రూపవతి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ ఎం.ఆర్.ఎల్ రాధ, స్కూల్ ప్రిన్సిపాల్ రత్నవల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవలో అభివృద్ధి పనులకు ఎంవీవీ చేతుల మీదుగా శంకుస్థాపన

ఆరిలోవ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవ లక్ష్మినగర్, ఆపరేషన్ కాలనీలో బుధవారం వా ర్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆ ధ్వర్యంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిది గా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియో జకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం ఆయన చేతులు మీదుగా పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీయంసీ నిధులతో లక్ష్మినగర్లో కోటి 1.47 లక్షలు, ఆపరేషన్ కాలనీలో 98 లక్షలు రూపాయల వ్యయంతో గెడ్డల ఆధునీకరణ పనులు కొరకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి నా యకత్వంలో విశాఖ నగరం ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. విశాఖ ప్రజలకు కనీస మౌలిక వస్తులు కల్పించేందుకు ఎంతో కృషి చేయడం జరుగుతుందని, అందులో భాగంగా 13వ వార్డులో అ భివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమము అమలు చేయడంలో ముఖ్యమంత్రి సఫలీకృతులయ్యారని, విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకటరావు, పార్టీ నాయకులు సత్యాల వెంకట్, బి. వెంకటరెడ్డి, బేతా దుర్గారావు, డాక్టర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హత్యకు గురైన తహశీల్దార్ రమణయ్యకు ఎపిఆర్ఎస్ఎ ఘన నివాళి

### 50లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం, 2లక్షలు తక్షణ సహాయం అందచేసిన అసోసియేషన్, ఉద్యోగ నియామకం ప్రకటించినందుకు కృతజ్ఞతలు

జగదాంబ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



తహశీల్దార్ రమణయ్య పెద్దఖర్మకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన బొ ప్పరాజు, విశాఖ,శ్రీకాకుళం జిల్లానాయకులు, వై జాగ్, శ్రీకాకుళం జిల్లా రెవెన్యూ సంఘాల పక్షాన తక్షణ సహాయం క్రింద రెండు లక్షల చెక్కును తహశీల్దారు రమణయ్య భార్యకు అందచేసిన ఎపి రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుబొప్పరాజువెంకటేశ్వర్లు తహశీల్దార్ రమణయ్య కిరాతక హ త్య రాష్ట్రంలోని ప్రతి ఒక్క రెవెన్యూ ఉద్యోగి హృదయం కలచివేసిందన్నారు. బొప్పరాజు రమణయ్య కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా,ఉద్యోగం ప్రకటించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బొ ప్పరాజు నిందితున్న కఠినంగా శిక్షించాలి..భూ ఆక్రమణలు,దీర్ఘకాలిక భూ తగాదాల కేసుల పరి ష్కారానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా అధిక భూధరలు, భూఆక్రమణలు, భూసమస్యలు ఎకు ్కవగా ఉన్న సమస్యాత్మక మండలాలు తక్షణమే గుర్తించి ప్రత్యేక రక్షణ కల్పించాలని బొప్పరాజు కోరారు.వైజాగ్పోలీస్ కమిషనర్, జిల్లాకలెక్టర్లను కలిసిన రాష్ట్ర, జిల్లా రెవెన్యూ సంఘం నాయకులు.ఈ కిరాతక హత్యరాష్ట్రంలోని ప్రతి ఒక్క రెవెన్యూ ఉద్యోగి హృదయం కలచివేసింది. నిత్యం రకరకాల వ్యక్తులతో, ప్రజలతో మమేకం అయ్యే రెవెన్యూ శాఖలో ఈ సంఘటన ప్రతి రెవెన్యూ ఉద్యోగిని తీవ్ర ఆందోళనకు గురిచేసిందని, ఆపక్షిక న్యాయాధికారాలు కలిగిన ఒక మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్నే ఈ విధంగా హతమారిస్తే, ఇక సామాన్య ఉద్యోగుల పరిస్థితి ఏమిటని అందరిలో ఆందోళన కల్గుతుందని ఎపిరెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి రమేష్కుమార్లు పేర్కొన్నారు.

## ఐబీపీ సెంచరీ క్లబ్పై వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారు సస్పెండ్

విశాఖసిటీ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



క్లబ్కు వ్యతిరేఖం గా పని చేస్తున్నా వ్యక్తులను సస్పెండ్ చేశామని ఐబీపీ సెంచరీ క్లబ్ మేన జింగ్ కమిటీ అధ్యక్షులు వై. దుర్గాప్రసాద్ తెలి పారు. బుధవారం ఐబీపీ సెంచరీ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ కె.శివాజీ, పి.వెంకటరమణ అనే ఇద్దరిని క్లబ్ నుండి సస్పెండ్ చేశామని అన్నారు. వీరు క్లబ్ పై బురదజల్లే కార్యక్రమాలు చేపట్టడంతో పాటు క్లబ్లో సభ్యులను ఇబ్బందులు పెట్టే కార్యక్రమం చేపడుతున్నారని ఆయన తెలిపారు. క్లబ్ పై ప్రస్ మీట్లు మరీ పెట్టి నిరాధార ఆరోపణలు చేయడం ప్రజల ను గంధరగోళంలోకి తీసుకెళ్ళేటందుకు ప్రయత్నిస్తూన్నారని తెలియజేశారు. తమ క్లబ్ భారతదేశం అంతటా 60 కంటే ఎక్కువ క్లబ్ల అనుబంధాన్ని కలిగి ఉందని ఇందులో ఎంతోమంది ఐఎస్ఎస్, ఐపీఎస్ అధికారులు ఉన్నారని ఇటువంటి క్లబ్లను రోడ్డుపై పడేయాలని చూడటం మంచిదికాదని హితవుపలికారు.క్లబ్ కార్యదర్శి డి.జవహాల్లాల్,మాజీ అధ్యక్షులు దంతులూరి దిలీప్కుమార్,అనీల్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార కులస్తులైన బలిజ కులస్తులకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి

### ఉత్తరాంధ్ర మత్స్యకార ఐక్యవేదిక ముఖ్య ప్రతినిధి మాద మహేష్

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



మత్స్యకార వాడ బలిజ కులస్తులుకి 2024లో ఎమ్మెల్యే సీట్స్ ఇవ్వాలని కోరుతూ బుధవారం ఉదయం డాబా గార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ల ఉత్తరాంధ్ర మత్స్యకార ఐక్యవేదిక ఆధ్వర్యంలో విలే కరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఉత్తరాంధ్ర మత్స్యకార ఐక్యవేదిక ముఖ్య ప్రతినిధి మాద మహేష్ మాట్లాడుతూ వాడబలిజ కులస్తులు అధికంగా వున్నా విశాఖ దక్షిణ నియోజకవర్గంలో పలాస నియోజకవర్గం, ఎక్కడ అయితే వాడబలిజ మత్స్యకారులకు ఎమ్మెల్యే సీటు ఇస్తే వాడబలిజ కులస్తులుని గెలిపిస్తామని, మరోక ఉత్తరాంధ్ర మత్స్యకార ప్రతినిధి ఉమ్మడి అప్పారావు మాట్లాడుతూ మత్స్యకారులకు ఆదరించని రాజకీయపార్టీలకే వాడబలిజ కులస్తులు మద్దతు వుండదని చెప్పారు. ఈకార్యక్రమంలో ఉత్తరాంధ్ర మత్స్యకార ముఖ్య ప్రతినిధులు కందుల పైడి రాజు, గరికిన అప్పలరాజు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాల ప్రగతికి మానసిక శాస్త్రం దోహదం

### గీతం సదస్సులో ఐయుసిఎస్ సెక్రటరీ జనరల్

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త




ప్రపంచ దేశాల ప్రగతికి మానసిక శాస్త్రం దోహదం దుతోందని దీని ప్రాధా న్యతను యునెస్కో సహితం గుర్తిం చిందని ఇంట ర్నేషనల్ యూని యన్ ఆఫ్ సైకాలజికల్ సైన్స్ (ఐయుసిఎస్) సెక్రటరీ జనరల్ అవాడి ధామ్సన్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న నేషనల్ అకాడమి ఆఫ్ సైకాలజి (ఎన్ ఎ పి) 33వ వార్షిక సమావేశాలను ఆమె బుధవారం ప్రారంభించారు. మానసిక శాస్త్రంలో నూతన అంశాలను చేర్చడానికి వివిధ దేశాలలోని మానసిక శాస్త్ర పరిశోధకులను ఒకే వేదికపై తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. మానసిక శాస్త్రం 21వ శతాబ్దాపు అత్యంత ఆవశ్యక శాస్త్రంగా గుర్తింపు పొందిందని తెలిపారు. భారత్ సహ ఆసిమా పసిఫిక్ ప్రాంతంలోని మానసిక శాస్త్రవేత్తల కృషిని ఆమె అభినందించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధిలో మానసిక శాస్త్రం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు గీతంలో జరుగుతున్న పరిశోధనలను వివరించారు. నేషనల్ అకాడమి ఆఫ్ సైకాలజీ నూతన అధ్యక్షుడు ఎన్ త్రిపాఠి తదితరులు ప్రసంగించారు. అప్లైడ్ సైకాలజి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, సమావేశాల కన్వీనర్ డాక్టర్ డి రవిశంకర్ సమావేశాల వివరాలను తెలియజేస్తూ సమాజ సుస్థిర అభివృద్దిలో మానసిక అంశాల పాత్రపై పరిశోధకులు ఈ సమావేశాలలో విస్తృత చర్చలు జరుపుతారని అలాగే డవలప్మెంటల్ సైకాలజీ సోషల్ సైకాలజీ,కాగ్నిటివ్ సైకాలజీ ఆర్గనైజేషనల్ బిహేవియర్ ఇండియన్ సైకాలజీ క్లినికల్, హెల్త్ సైకాలజీ మిలటరీ సైకాలజీ జెరోసైకాలజీ సైబర్ సైకాలజీ అంశాలలో ఈనెల 16వ తేదీ వరకు ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయని తెలిపారు.ఈకార్యక్రమంలోయ కో-కన్వీనర్ డాక్టర్ నిధిమిత్రా, ప్రొఫెసర్ నళిని పాల్గొన్నారు. దేశంలోని ఐఐటిలు, ఐఐఎంలు, కేంద్ర పరిశోధన సంస్థల నిపుణులు మాజీ వైస్ ఛాన్సలర్ మానసిక శాస్త్రవేత్తలు 200మందికి పైగా ఈ సమావేశాలకు హాజరయ్యారు.

## ప్రతి విద్యార్థి సరస్వతీ కటాక్షాన్ని పొందాలి

### ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి

జగదాంబ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి సరస్వతీ కటాక్షాన్ని పొందాలని ఆచార్య సార్వభౌమ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి పేర్కొన్నారు. బుధవారం ఉదయం అక్కయ్య పా లెంలో గల వాగ్దేవి పాఠశాలలో శ్రీ పం చమి వే డుకలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. నగరానికిచెంది న గాయత్రి పరివార్ప్రతినిధులు 'జ్ఞాన సరస్వతి' హోమాన్ని నిర్వ హించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సరస్వతీ కటాక్షం ఉండాలని, సరస్వతీ కటాక్షం ద్వారావిద్యలో ఆసక్తికలగడమే కాకుండా సంస్కారం,జ్ఞానం కలుగుతుందన్నారు.ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజ శేఖర్ మాట్లాడుతూ ప్రతి విదార్థి దయతో ఉత్తమ విద్యార్థులుగా రాణించాలన్నారు. కార్యక్రమంలో వాగ్దేవి పాఠశాల ప్రిన్సిపల్ ఎంవివి.సత్యనారాయణ,వైస్ప్రిన్సిపాల్ ఎం.లక్ష్మీశైలజ, ఉపాద్యాయులు,సిబ్బంది,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థి ఆత్మహత్య



ఆరిలోవ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ఋషికొండ గీతం కళా శాలలో బీటెక్ (సిఎస్సి) మొ దటి సంవత్సరం చదువుతు న్న గోనుగుంట ఇస్మాయిల్ (19)అనే విద్యార్థి మంగళ వా రం రాత్రి గీతం దుర్గా బాయ్ దేశ్ముఖ్ హాస్టల్ బ్లాక్లో పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆరిలోవ ఎస్ఐ చిన్నామ్మనాయుడు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఇస్మాయిల్ గత 10 సంవత్సరాలుగా థైరాయిడ్ సమస్యతో బాధపడుతూ ఉండే వాడు. మంగళవారం రాత్రి తన ఉండే హాస్టల్ రూంలో ఎవరులేని సమయంలో తలుపు వేసుకొని పురుగులు మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడు.హాస్టల్ సిబ్బంది తలుపులు బద్దలు కొట్టి గీతం ఆసుపత్రికి తీసుకువెళ్ళారు.అప్పటికే ఇస్మాయిల్ మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారని పోలీసులు తెలిపారు.ఇస్మాయిల్ స్వగ్రామం కడప జిల్లా బద్వేల్.తల్లి గోనుగుంట ఆజారత్బి ఇచ్చిన పిర్యాధి మేరకు ఆరిలోవ సీఐ గోవిం దరావు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

వడ్లపూడి ఎస్ఎస్ 33/11కేవి న్యూ 11కేవి ఫీడర్ విద్యుత్ సరఫరాలో ఈనెల 16న శుక్రవారం ఉదయం 10గంటల నుంచి 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయలు వుంటాయని, వడ్లపూడి ఆర్హెచ్ కోలనీ, తిరుమలానగర్, ఈ బ్లాక్ ఇండస్ట్రీయల్ ఏరియా, ఏపిరియల్ పార్కు ఇండస్ట్రీయల్ ఏరియా, అప్పికొండ, లక్ష్మిపురం ఆర్హెచ్ కోలనీలులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు ఆపరేషన్ జోన్ 2, విశాఖపట్నం వారు ఒక ప్రకటనలో తెలిపారు.

ఇండియన్ బ్యాంక్
సరస్వతీ పార్క్ శాఖ
డి.నెం.30-15-176, సరస్వతీ పార్క్ జంక్షన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం. ఫోన్ : 0891-2567933

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, సరస్వతీ పార్క్ శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.20-03-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, సరస్వతీ పార్క్ శాఖ, విశాఖపట్నంకు బకాయి మొత్తం ది.14-02-2024 నాటికి రూ.18,84,191/- (అక్షరాల పద్దెనిమిది లక్షల ఎనభై నాలుగు వేల నూట తొంభై ఒక్క రూపాయలు మాత్రము) తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత : శ్రీ మొహమ్మద్ షాహిద్ (ఋణగ్రహీత), తండ్రి : శ్రీ మొహమ్మద్ షౌకత్, ఫ్లాట్ నెం.4, 2వ ఫ్లోర్, డి.నెం. 32-1-186/34/44, ప్రగతి కాంప్లెక్స్, బౌదార రోడ్డు, వార్డు నెం.29, విశాఖపట్నం.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| తనఖా ఆస్తులు : విశాఖపట్నం ఎస్ఆర్ఓ మరియు జివిఎమ్సి పరిధి, మార్కెట్ యార్డు టౌన్ ఎస్.నెం.6ఎ, కొత్త వార్డు నెం.29, పాత వార్డు నెం.11, బౌదార రోడ్డు పడమర వైపు వద్ద మొత్తం 3173 చ॥గ॥లు లేదా 2653.040 చ॥మీ॥ల విస్తీర్ణంలో 35 చ॥గ॥లు లేదా 29.264 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో "ప్రగతి కాంప్లెక్స్" రెండవ అంతస్తు నందు 865 చ॥అ॥ల విస్తీర్ణంతో, డి.నెం.32-1-186/34/44, మున్సిపల్ అసెస్మెంట్ నెం.100001/00503, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ నెం.11211-1202250318 మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్తో గల ఫ్లాట్ నెం.4. ఆస్తి హద్దులు : తూర్పు : 80 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : సా మిల్, పడమర: 10 అ॥ల వెడల్పు రోడ్డు మరియు స్లమ్ ఏరియా, ఉత్తరం : నివాస భవనం. రెండవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.4 హద్దులు : తూర్పు: లిఫ్ట్, ప్రవేశం మరియు కామన్ కారిడార్, దక్షిణం: ఫ్లాట్ నెం.3, పడమర: ఓపెన్ స్పేస్, ఉత్తరం : ఓపెన్ స్పేస్. | రూ. 26,00,000/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల రూపాయలు మాత్రమే) | రూ. 2,60,000/- (అక్షరాల రెండు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే) | 20-03-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB10210753575 | | | | |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్డి మొత్తాన్ని చెల్లించదానికి చివరి తేది మరియు సమయం : ది.19.03.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్లైన్ బిడ్లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్లో లభించు ఇతర హెల్ప్లైన్ నెంబర్లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్సైట్లోని ఆస్తికోసం చూస్తునప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 14-02-2024

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

ఇండియన్ బ్యాంక్
సరస్వతీ పార్క్ శాఖ
డి.నెం.30-15-176, సరస్వతీ పార్క్ జంక్షన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం. ఫోన్ : 0891-2567933

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, సరస్వతీ పార్క్ శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.20-03-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, సరస్వతీ పార్క్ శాఖ, విశాఖపట్నంకు బకాయి మొత్తం ది.14-02-2024 నాటికి రూ.11,92,353/- (అక్షరాల పదకొండు లక్షల తొంభై రెండు వేల మూడు వందల యాభై మూడు రూపాయలు మాత్రము) తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత : 1. మెస్సర్స్ ఇండియా క్రాకరీ డిస్ట్రిబ్యూటర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ మొహమ్మద్ బషీరుద్దీన్ (ఋణగ్రహీత), తండ్రి : శ్రీ మొహమ్మద్ రియాజుద్దీన్, షాప్ : డి.నెం.30/10/27/3, 2వ ఫ్లోర్, పిడపర్తివారి వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020. నివాసం : డి.నెం.14-3-3/2, నౌరోజీ రోడ్డు, ప్రేమ హాస్పిటల్ లేన్, మహారాణిపేట, విశాఖపట్నం - 530002. 2. శ్రీ మొహమ్మద్ జియాయుద్దీన్ (హామీదారు -1), తండ్రి : శ్రీ మొహమ్మద్ రియాజుద్దీన్, డి.నెం. 14-3-3/2, నౌరోజీ రోడ్డు, ప్రేమ హాస్పిటల్ లేన్, మహారాణిపేట, విశాఖపట్నం - 530002. 3. శ్రీ మొహమ్మద్ అజీముద్దీన్ (హామీదారు -2), తండ్రి : శ్రీ మొహమ్మద్ రియాజుద్దీన్, డి.నెం. 14-3-3/2, నౌరోజీ రోడ్డు, ప్రేమ హాస్పిటల్ లేన్, మహారాణిపేట, విశాఖపట్నం - 530002.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| తనఖా ఆస్తులు : విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, అల్లిపురం వార్డు, డాబా గార్డెన్స్ ఏరియా మరియు ప్రస్తుతం పిడపర్తి వారి వీధిగా పిలువబడుతున్న పాత సదాశివ రోడ్డు వద్ద ఎస్.నెం.1452 పార్ట్, ఫ్లాట్ నెం.లు 226 & 227 లోని 487.5 చ॥గ॥లు లేదా 407.61 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 40 చ॥గ॥లు లేదా 33.45 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా గల యావత్తు భూమి విస్తీర్ణంలో పిడపర్తి ఎన్క్లేవ్ నివాస కాంప్లెక్స్ యొక్క క్రింది అంతస్తు నందు 1000 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.2. ఆస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.226 లో భాగంగా గల ఇల్లు, దక్షిణం : 33 అ॥ల రోడ్డు, పడమర: ప్లాట్ నెం.227లో భాగంగా గల అపార్ట్మెంట్, ఉత్తరం: ప్లాట్ నెం.228 & 225 పార్ట్ లోని ఇల్లు. ఫ్లాట్ హద్దులు : తూర్పు: ఫ్లాట్ నెం.3, దక్షిణం: మెట్లు & కామన్ కారిడార్, పడమర: ఇతరుల ప్రహరీ గోడ మరియు అపార్ట్మెంట్, ఉత్తరం : ఓపెన్ స్పేస్. | రూ. 49,60,000/- (అక్షరాల నలభై తొమ్మిది లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే) | రూ. 4,96,000/- (అక్షరాల నాలుగు లక్షల తొంభై ఆరు వేల రూపాయలు మాత్రమే) | 20-03-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB30101722043 | | | | |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్డి మొత్తాన్ని చెల్లించదానికి చివరి తేది మరియు సమయం : ది.19.03.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్లైన్ బిడ్లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్లో లభించు ఇతర హెల్ప్లైన్ నెంబర్లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్సైట్లోని ఆస్తికోసం చూస్తునప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 14-02-2024

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

## నక్కపల్లి క్లస్టర్లో పారిశ్రామిక అభివృద్ధి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

నక్కపల్లి క్లస్టర్ స్టార్-అప్ ప్రాంతంలో భారీ మౌళిక వసతులు, యుటిలిటీస్ కల్పనతో పారిశ్రామిక భారీ అభివృద్ధికి అవకాశాలు వస్తాయని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాల్గొనే వర్చువల్ ప్రారంభోత్సవాల కార్యక్రమంలో అనకాపల్లి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నక్కపల్లి క్లస్టర్లో రూ.331 కోట్ల 80 లక్షలతో 1120 ఎకరాలలో స్టాప్ టాప్ ఏరియాను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. దీనిని బివిఎస్ఆర్ గారిసన్ (జెవి) హైదరాబాద్ కంపెనీ ద్వారా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్లస్టర్లో ఈమెల రోడ్లు 44 కిమీల పెద్ద కాలువలు బ్రిడ్జిలు విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరవాడలో రూ.250 కోట్లతో ఏర్పాటు చేస్తున్న విసువియస్ రిఫ్రాక్టరీ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 21.8 ఎకరాలలో ఉండే పరిశ్రమ ద్వారా 500 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. అంతకుముందు తాడేపల్లి నుండి పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలిపారు. నక్కపల్లి ప్రాంతం అటు విశాఖపట్నంకి కాకినాడకు మధ్యలో ఉన్నదని విశాఖ గంగవరం కాకినాడ పోర్టులతో పాటు జాతీయ రహదారి చెంతనే ఉండడం వలన సరే వేగంగా అభివృద్ధికి ఆస్కారం ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి జిఎం శ్రీధర్, ఏపీఐఐసీ జెడ్ ఎం త్రినాధ్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ జడ్పిటిసి కాసులమ్మ ఎంపిపి రత్నం సర్పంచ్ రోహిణి ఎంపీటీసీ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రాజశ్యామల దశమహావిద్య సహిత చండీయాగం

### ఉచితంగా అక్షరాభ్యాసాలు, పుస్తక పూజ



మాధవధార, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ఇక్కడ పంజాబ్ హోటల్ జంక్షన్ శివాలయం ఎదురుగా రాజ మాతంగీశ్వరీ దేవి చతుర్దశి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీ రాజ శ్యామల దశమహావిద్య సహిత చండీయాగం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ శ్యామలానందనాధ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యాగంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్యామలానందనాధ స్వామి పర్యవేక్షణలో రాజశ్యామల దశమహావిద్య సహిత చండీయాగం జరిగింది. వసంత పంచమి సందర్భంగా ఉదయం ఉచితంగానే బాలికలకు అక్షరాభ్యాసాలు, పుస్తక పూజ జరిపించారు. వీటితోపాటు రాజమాతంగి సహిత భగలాముఖి వారాహి హోమంలో వేదిక పూజ, హారతి, ప్రసాద వితరణ, సాయంత్రం గోపూజ, అమ్మవారి ఊరేగింపు, అభిషేకం, విశేష హారతి, నివేదన, వేద దర్బారు సేవ, వేద ఆశీర్వచనములు పూర్తి చేశారు. ఆయా పూజల్లో సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబుతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆయా పూజాది కార్యక్రమాలు సోమవారంతో ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవార్ల అలంకరణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. రామయ్య, ప్రసాద్, వెంకటేశ్వర్లు సేవల్లో పాల్గొన్నారు.

## తోటాడ హైస్కూలులో వసంత పంచమి వేడుకలు

మునగపాక, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



సరస్వతి దేవి జన్మనక్షత్రం, వసంత పంచమి సందర్భంగా మండలంలోని తోటాడ జెడ్పి హైస్కూలులో సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెచ్ఎం బి. కుమార్ నేతృత్వంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలతో అమ్మవారిని అభిషేకించారు. చదువుల తల్లి ఆశీస్సులు అందరిపైన ఉండాలని, ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు సరస్వతి నమస్తుభ్యం అంటూ పద్యాలు, గేయాలు ఆలపించారు.

## విద్యార్థులకు కళ్ళద్దాలు పంపిణీ



మునగపాక, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండలంలోని తోటాడ జెడ్పి హైస్కూలులో సామాజిక సేవలో భాగంగా లూపిన్ ఫౌండేషన్ ఇటీవల కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. నాడు వైద్య పరీక్షలు చేయించుకున్న విద్యార్థులకు బుధవారం కళ్ళద్దాలను పంపిణీ చేశారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు బి.కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లూపిన్ ఫౌండేషన్ డిజిఎం హెచ్ఆర్ ఎన్.శ్రీనివాసరావు, ఎఫ్ఎంఓ ఎస్.సురేష్‌బాబు, సీఎస్ఆర్ మేనేజర్ డి.వెంకట నారాయణలు పిల్లలకు వాటిని అందజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.

## స్పర్శ అవగాహన కార్యక్రమం



పీఎం పాలెం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు, డా.పూర్ణేంద్రబాబు, డిఎల్ఓటిఓ వారి ఆదేశానుసారం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా స్పర్శ అవగాహన కార్యక్రమం ఎంఎజి లెప్రసీ కోలనీ, ఆదవివరం, సింహాచలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో కుష్టు వ్యాధిగ్రస్తులకు డిప్యూటీ పారా మెడికల్ అధికారులు కె.ప్రసాద రావు, పి.రామకృష్ణ వారి ఆధ్వర్యంలో 53 మంది రోగ గ్రస్తులకు బియ్యం, పప్పు, పండ్లు, సెల్ఫ్ కేర్ కిట్స్, మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన ఆరోగ్య సూత్రాలను మందులు వాడుట గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కె.ప్రసాదరావు, పి.రామకృష్ణ, జాతర ద్వారా ఆర్థిక సహాయాన్ని సమకూర్చి ఈ కార్యక్రమం నిర్వహించారు.

## మున్సిపాలిటీలోని టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్యాయం పాటించాలి.. కోరుతున్న పట్టణ ప్రజలు

యలమంచిలి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో భవన నిర్మాణం చేపట్టాలంటే ముందుగా మున్సిపాలిటీ అధికారుల అనుమతి తీసుకోవాలి. ప్రధానంగా టౌన్ ప్లానింగ్ అధికారులకు పూర్తి సమాచారాన్ని అందజేసిన తర్వాత టౌన్ ప్లానింగ్ అధికారులు స్థలాన్ని పరిశీలించి అప్పుడు ప్లాన్ అప్రూవల్ ఇవ్వాలి కానీ యలమంచిలి పట్టణంలో కథ కొన్నాళ్లుగా మున్సిపాలిటీ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. లేదా అన్నది తెలియడం లేదు. బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టేటప్పుడు పూర్తిస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణలో నిర్మాణాలు జరిగేటప్పుడు తూచా తప్పకుండా నిర్మాణం జరిగే ప్రదర్శనాన్ని పరిశీలిస్తూ ఉండాలి. కానీ ఇక్కడ ఇలా జరగడం లేదు ప్లాన్ ఒకలా పెట్టుకుని నిర్మాణాలు ఒకలా జరుగుతున్న చూసి చూడనట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారు. భవన నిర్మాణాలు చేసేవారు రోడ్డుమీద నిర్మాణానికి చెందిన మెటీరియల్‌లను రోడ్డుపైన వేస్తున్న కనీసం తీయించడానికి కూడా టౌన్ ప్లానింగ్ అధికారులకు ఖాళీ లేదు కొన్ని పట్టణంలో భవన నిర్మాణాలు చేపడుతున్న వాటికి పార్కింగ్ ప్రదేశం గ్రౌండ్ ఫ్లోర్‌ని వదలాలి కానీ గ్రౌండ్ ఫ్లోర్‌లో కూడా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నారు గ్రౌండ్ ఫ్లోర్‌లోనే పార్కింగ్ నిర్వహించిన ప్రదేశాన్ని కూడా కొంతమంది షాపులకు అద్దెకి ఇస్తున్నారు. స్వయంగా మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఒక బహుళ అంతస్తుల భవనం పార్కింగ్ ప్రదేశంలో షాపులు నిర్మాణం చేసి అద్దెకిస్తున్న మున్సిపాలిటీ అధికారులు చూసి చూడనట్లు వివరిస్తున్నారు. అదే సాధారణంగా మధ్యతరగతి వారు ఎవరైనా నిర్మాణం చేపడితే మీకు ప్లాన్ ప్రకారం నిర్మాణం చేపడుతున్నారా లేదా రోడ్ నుంచి పది అడుగులు వదిలేరా లేదా అన్నది ప్రశ్నిస్తున్న అధికారులు స్థితివంతులు నిర్మాణం చేసేటప్పుడు అటుగా కనీసం చూడటం లేదు మరి ఎందుకు. మున్సిపాలిటీ నిబంధనలకు ప్రకారం రోడ్డు నుండి పది అడుగులు వదిలి నిర్మాణం చేపట్టాలి కానీ ఈ పది అడుగుల్లోనే భవన నిర్మాణదారులు స్థితి వంతులైతే అందులో కూడా నిర్మాణం చేసుకునే వీలు కల్పిస్తున్నారు. అధికారులు దీనిపై పలువులు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు అందరూ సమానం అనే భావనతో విధులు నిర్వహించాలని ఒకరికి ఒకలా విధులు నిర్వహించరాదని ప్రజలు కోరుకుంటున్నారు.

## వైద్య పరంగా గిరిజనులను, దళితులను గాలికి వదిలేసిన వైసిపి ప్రభుత్వం

పాడేరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త



పాడేరు మండలం కాడేలి పంచాయితీ వర్తనాపల్లి గ్రామంలో శంఖారావాన్ని ఉమ్మడి విశాఖ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు శంఖారావం పూరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మణికుమారి పాల్గొని మాట్లాడుతూ పేరుకే జిల్లా ఆసుపత్రిగా ప్రకటించిన కనీస సౌకర్యములు గాని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో ఉమ్మడి జిల్లా విశాఖపట్నంలోని కెజిహెచ్‌కి రోగిని పంపించిన అక్కడ పట్టించుకునే నాథుడే లేదన్నారు. 104, 108, వ్యవస్థను పూర్తిగా అస్తవ్యస్తంగా తయారు చేశారని ఫీడర్ అంబులెన్స్ వ్యవస్థని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే గిరిజనుల, దళితుల పట్ల ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలపై కొట్టగుల్లి సుబ్బారావు ప్రజలకు, యువతకి అవగాహన కల్పించారు. రానున్న ప్రభుత్వం తెలుగుదేశం, జనసేన కలిపి మన ఆంధ్రప్రదేశ్‌ని బంగారుబాటగా నడిపిస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్య దొర దప్పోడి అప్పలస్వామి సరమండ తిరుపతి రేమల నాగరాజు దప్పోడి భవాని సరమండ లక్ష్మమ్మ లకే తేజవతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డీఐజీ సారూ..న్యాయం చెయ్యండి

### బట్టల దుకాణాన్ని లూటి చేసిన వారిపై చర్యలేవి -కేసు నమోదు చేయడంలో నరసన్నపేట పోలీసుల వెనకడుగు -ఆడ పిల్లలతో రోడ్డున పడ్డ బాధితుడు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పోలీసుల తీరు కారణంగా ఓ కుటుంబం రోడ్డున పడింది.. దాదాపు ఏడు నెలలుగా బాధితులు చెప్పులరిగేలా పోలీస్ స్టేషన్ మెట్లక్కినా ప్రయోజనం లేక పోయింది. ఉన్నతాధికారులకు మొర పెట్టుకున్నా న్యాయం జరగలేదు. దీంతో ఆడపిల్లలతో బాధితుడు రోడ్డున పడ్డాడు.. ఏం చెయ్యాలో తెలియని పరిస్థితుల్లో విశాఖపట్నం డీఐజీగా విశాల్ గున్నీ బాధ్యతలు చెప్పడంతో బాధితుడికి ఆశలు చిగురించాయి. కొత్తగా వచ్చిన డీఐజీ సారైనా తమకు న్యాయం చేస్తారని ఎదురు చూస్తున్నారు. ఇంతకీ బాధితుడికి జరిగిన అన్యాయం ఏంటి..? ఆడ పిల్లలతో సహా రోడ్డున పడడానికి కారకులెవరు..? పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. డాబా గార్డెన్స్, కృష్ణ గార్డెన్‌లో నివాసం ఉంటున్న సప్పిడి సంతోష్ కుమార్ 2017లో శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మెయిన్ రోడ్‌లోని జయలక్ష్మి షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాప్ నెంబర్ 8ని అద్దెకి తీసుకొని, అందులో జిగ్స గార్మెంట్స్ రెడీమేడ్ బట్టల దుకాణాన్ని ప్రారంభించారు. దుకాణం అద్దెకు తీసుకున్నప్పుడు లక్ష రూపాయలు అడ్వాన్సుగా శెటికం శంకరరావుకు ఇచ్చి, అతనిని షాపులో పనిచేయడానికి రూ.10వేలు జీతానికి, రూ.13 వేలు అద్దె చెల్లించడానికి సంతోష్ కుమార్ ఒప్పందం కుదుర్చుకున్నాడు. అయితే బట్టల దుకాణ వ్యాపారం అభివృద్ధి చెందడం షాపులో ఉండి గమనిస్తున్న శంకర్రావు, షాపు ఖాళీ చేయమని సంతోష్ కుమార్‌పై ఒత్తిడి చేయడం ప్రారంభించాడు. అడ్వాన్స్ ఇచ్చి, నెల నెల సక్రమంగా అద్దె చెల్లిస్తున్న కదా అని సంతోష్ చెప్పడంతో, స్థానిక వైసిపి నేత లక్ష్మీ దాస్ అనుచరులను, సర్పంచ్ శంకర్‌ను తీసుకువచ్చి శంకర్రావు బెదిరించడం ప్రారంభించారు. ఈ తరుణంలో రియల్ ఎస్టేట్ వ్యక్తులు కొంతమంది బట్టల దుకాణం వద్దకు వచ్చి షాపును కొలవడానికి కొలతలు తీయడానికి ప్రయత్నించగా గమనించిన సంతోష్ కుమార్ వారిని అడిగాడు. షాప్ యజమాని శంకర్రావు సోదరుడు రామేశ్వరరావు అని చెప్పడంతో సంతోష్ అతనిని వారి సోదరుడు రమేష్ సహాయంతో సంప్రదించాడు. బట్టల దుకాణం పెట్టి ఆరు నెలలు అయిందని, వెంటనే ఖాళీ చేయమంటే ఎలా అని సంతోష్ కుమార్ అసలు యజమాని రామేశ్వరరావును అడిగారు. తమ సోదరుడు శంకర్రావు ఆర్థిక పరిస్థితి బాగోలేదని అద్దె అతనికి చెల్లించమని చెప్పి, దుకాణం నడుపుకోమని రామేశ్వరరావు, సంతోష్ కు చెప్పారు. అయితే అద్దె చెల్లించడం లేదని శంకర్రావు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఓనర్ శంకర్రావు కాదని, రామేశ్వరరావు అని, అతనిని అడిగితే తెలిసిపోతుందని, సక్రమంగా అద్దె చెల్లిస్తున్నానని, సంతోష్ కుమార్ పోలీసులకు చెప్పారు. అయితే పోలీసులు అదేమీ పట్టించుకోకుండా రూ.13వేల అద్దెని, రూ.15వేలకి పెంచేసి ఖాళీ చేయడానికి 11 నెలల గడుపుని స్టేషన్లో రాయించినట్టు సంతోష్ తెలిపారు. ఇంతలో కోవిడ్ లాక్ డౌన్ రావడంతో వ్యాపారం లేకపోయిన అద్దెను చెల్లించగా, ఖాళీ చేయవలసిన అవసరం లేదని శంకర్రావు తనకు చెప్పారన్నారు. కరోనా సమయం ముగిసిన నాటి నుండి దుకాణం ఖాళీ చేయాలని మరల శంకర్రావు, అక్కడ సర్పంచ్ శంకర్, వైసీపీ నాయకులు కృష్ణ దాస్ అనుచరులు బెదిరించడం ప్రారంభించారని వాపోయారు. అంతేకాకుండా పలుమార్లు నరసన్నపేట పోలీస్ స్టేషన్‌కి పిలిపించి అక్కడ ఎస్సై సింహాచలం చేత బెదిరిస్తుండడం చేస్తుండేవారని సంతోష్ తెలిపారు. ఈ నేపథ్యంలో దుకాణంలోని లక్షల రూపాయల విలువగల బట్టలను బయట విసిరేసి, బలవంతంగా దుకాణాన్ని స్వాధీనం చేసుకుని సున్నాలు వేసేశారని అప్పటి డిఐజి హరికృష్ణ ముందు సంతోష్ వాపోయారు. ఇద్దరు ఆడపిల్లలతో తాను, తన భార్య రోడ్డున పడ్డామని న్యాయం చేయాల్సిందిగా సంతోష్ విశాఖలోని ఐజి హరికృష్ణ ముందు బోరుమన్నారు. దీంతో ఐజి హరికృష్ణ ఫిర్యాదును పరిశీలించి బాధితునికి న్యాయం చేయాల్సిందిగా శ్రీకాకుళం ఎస్పీని ఆదేశించారు.

### ఎస్పీ రాధికను కలవనివ్వడం లేదు...

ఐజి హరికృష్ణ సూచన మేరకు సంతోష్ కుటుంబీకులు శ్రీకాకుళం ఎస్పీ కార్యాలయానికి చేరుకుని ఎస్పీ రాధికను కలవడానికి ప్రయత్నించగా పోలీసులు అనుమతి ఇవ్వడం లేదని సంతోష్ వాపోయారు. చివరికి శ్రీకాకుళం ఏ.ఎస్.పిని కలవగా శంకర్రావుతో శత్రుత్వం పెంచుకుంటున్నావని, నీ చావు కోరుకుంటున్నావని, దీని వెనక మంత్రి హస్తం ఉందని, అయిన ఇది సివిల్ మ్యాటర్ అని అన్నారని సంతోష్ ఆరోపించారు. బలవంతంగా దుకాణంలోకి చొరబడి దౌర్జన్యం, దాడి, లూటీ చేసినట్టు సీసీ ఫుటేజ్‌లను ఏఎస్పీకి చూపించగా, వెంటనే అతను స్పందించి వారిపై క్రిమినల్ కేసు పెట్టమని ఆదేశించారన్నారు. దీంతో తాను కుటుంబంతో నరసన్నపేట సిఐ ప్రసాదరావును కలవగా, కేసు కడితే ఏమొస్తుందని, దుకాణం ఇప్పిస్తానని చెప్పారని తెలిపారు. లేదంటే సర్పంచ్ శంకర్, షాప్ యజమాని సోదరుడు శంకర్రావులను బ్రతిమాలి దుకాణం ఇప్పిస్తామని చెప్పారన్నారు. జరిగిన నష్టానికి బాధపడుతున్నానని, ఇది సివిల్ మ్యాటర్ అని సీఐ బదులిచ్చారని తెలిపారు. సివిల్ మ్యాటర్ అయితే ఏ విధంగా ఎస్ఐ సింహాచలం తన షాప్ వద్దకు వచ్చి శంకరరావు, సర్పంచ్ శంకర్‌తో కలిసి తాళాలు వేస్తారని సీఐని అడిగినట్లు సంతోష్ తెలిపారు. దుకాణాన్ని లూటీ చేయడంతో తాను బాగా నష్టపోయానని కేసు కట్టమని సీఐను కోరానని, వారెవరు అందుబాటులో లేరని తర్వాత కేసు కడతానని సిఐ దాటివేశారని వాపోయారు. ఇందులో మొదటి నుండి నరసన్నపేట టౌన్ ఎస్ఐ వై.సింహాచలం, శంకర్రావుకు మద్దతుగా ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా సీఐ ప్రసాద్ రావు, ఎస్సై సింహాచలం అక్కడ నుండి బదిలీ అయిపోయారు. కొత్తగా వచ్చిన డీఐజీ విశాల గున్ని అయిన న్యాయం చేయాల్సిందిగా సంతోష్ కోరుతున్నారు.

## సీతంలో పుల్వామా సంస్మరణ సభ, వసంత పంచమి పూజ

మాధవధార, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో వసంత పంచమిని పురస్కరించుకొని పూజా సభను నిర్వహించడం జరిగింది. ప్రస్తుత నేపథ్యంలో సనాతన భారత విలువలు మరుగున పడిపోతున్నాయని వాటిని పునరిద్ధరించవలసిన అవసరం ఎంతైనా ఉందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చెలపాక వెంకటలక్ష్మి అన్నారు. ఇదే సందర్భంలో భారత జాతి మర్చిపోలేని బాధాకరమైన పుల్వామా దాడి సంఘటనను గుర్చి వివరిస్తూ సీతం కళాశాల చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కోనాడ సత్యనారాయణ భారత సైనికుల సేవా నిరతి నిస్వార్ధ భావన అనన్య సామాన్యమనీ, సైనికుల కుటుంబాలకు సానుభూతిని ఆదరణను అందించడం అందరి గురుతర బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



యలమంచిలి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణం పనులను ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ బోదుపు గోవింద్ పరిశీలించారు. ఈనెల 22న ఆర్ అండ్ బి శాఖ మంత్రి దాడిశెట్టి రాజా ప్రారంభించబోతున్న ఫ్లైఓవర్ పనులను బుధవారం ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని 22 తారీకు సిద్ధం చేయాలని సూచించారు. యలమంచిలి పట్టణ ప్రజలు ఎంతో కాలంగా వేచి చూస్తున్నా ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పూర్తి చేసి 22న ప్రారంభోత్సవం చేస్తున్నట్లు తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులు పట్టణ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పుల్వామా అమరవీరులకు టైక్వాండో క్రీడాకారుల నివాళులు



యలమంచిలి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

పుల్వామా అమరవీరులకు బుధవారం టైక్వాండో క్రీడాకారులు నివాళులర్పించారు. యలమంచిలి సత్య స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో క్రీడాకారులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల అమర జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటించారు. జై జవాన్ జై జై జవాన్, వీర జవాన్ అమర్ రహే, భారత్ మాతాకీ జై అనే నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో అకాడమీ ఫౌండర్ నగిరెడ్డి సత్యనారాయణ, అకాడమీ కోచ్ భవాని, లహరి, టైక్వాండో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతీ దేవి పూజా వేడుకలు



మాధవధార, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

వసంత పంచమి శుభ సందర్భంగా బాలభావన విద్యాలయంలో ఉన్నటువంటి సరస్వతీ దేవి పూజా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు అందరిచే పూలు పళ్ళు సమర్పించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌విఎస్ శుభశ్రీ ఆధ్వర్యంలో జరిగినది. ఉప ప్రధానోపాధ్యాయురాలు టి.మనోరమణి వ్యాయామ సంచాలకులు సిహెచ్ రమణరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.



## రూ.9 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నర్సీపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ బుధవారం మున్సిపాలిటీలోని 9వ వార్డుకు చెందిన రవిచంద్రకు రూ.9లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రవిచంద్ర రోడ్డు ప్రమాదానికి గురై కాలును పోగొట్టుకున్న విషయాన్ని తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లి రూ.9లక్షల మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ చెక్కును స్వయంగా రవిచంద్ర ఇంటికి తీసుకువెళ్లి ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు ఏకా శివ, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థిని మరణం బాధాకరం : గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ప్రభు



పాడేరు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త

అరకువేలి మండలం ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కిల్లో వసంత అనే విద్యార్థిని చనిపోవటం అనేది చాలా బాధాకరమని గిరిజన సంఘం నాయకుడు ప్రభు ఆవేదన వ్యక్తం చేశారు. అల్లూరి జిల్లా 11 మండలాలలో అనేకమంది విద్యార్థి, విద్యార్థినిలు మరణాలకు గురికావడం మన్య ఏజెన్సీ ప్రాంతంలో మనుగడ కోల్పోవడం అన్ని చెప్పారు. అనేకమార్లు గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం, ఆశ్రమ వసతి గృహాలలో మెడికల్ క్యాంపులో నిర్వహించాలని, విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలని హెచ్చించటం జరిగింది. అయినను అధికారులకు దున్నపోతుపై వర్షం పడినట్టే అనిపించే కోణంలో ఉన్నారని వారిపై మండిపడ్డారు. వసంత మరణంపై సమగ్ర విచారణ జరిపి దోషులలో కఠినంగా శిక్షించాలని ప్రభు డిమాండ్ చేశారు. విద్యార్థులపై గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తగ్గిన చర్యలు తీసుకోవాలని లేని పక్షాన విద్యార్థులతో ఆందోళన చేయటానికి సిద్ధమన్నారు.

## పాఠశాలల్లో ఘనంగా అక్షరాభ్యాసం

పాడేరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త



వసంత పంచమి సందర్భంగా పాడేరులో గల శ్రీ అక్షర పబ్లిక్ స్కూల్ మోదమాంబ హైస్కూల్ శ్రీ సత్య సాయి ఫౌండేషన్ స్కూల్ సామూహిక అక్షరాభిషేకం జరిగింది. ఈ కార్యక్రమం వాసవి క్లబ్ పాడేరు హిల్స్ అండ్ వనిత మదమాంబ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటర్నేషనల్ అడిషనల్ కోశాధికారి మల్టిపుల్ క్లబ్ ప్రెసిడెంట్ పుట్టా సంతోష్ సెక్రటరీ పి.రమేష్, వాషింగ్ మిషన్ టుడే, ఇంచార్జ్ శిరీష, క్లబ్ నెంబర్ ఆధ్వర్యంలో జరిగింది. పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## జీపు ప్రమాద బాధితులకు పరామర్శ

### క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు

### -చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికుమార్, డైరెక్టర్ డా.హేమానాయిక్



పాడేరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త

చింతపల్లి మండలం మారుమూల గ్రామాలైన సంపంగిపుట్టు వేమనపల్లి మధ్యలో సోమవారం రాత్రి జీపు అదుపుతప్పి బోల్తాబడ్డ ఘటనలో పాడేరు జిల్లా ఆసుపత్రిలో బుధవారం చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికుమార్ పెనుమాక ఆధ్వర్యంలో ట్రస్ట్ డైరెక్టర్ డా.హేమా నాయిక్ చికిత్స పొందుతున్న ఏడుగురు క్షతగాత్రులను డా.హేమానాయిక్ ట్రస్ట్ చైర్మన్ రవికుమార్ బాధితులకు పళ్ళు రూ.500 చొప్పున ఆర్థిక సహాయం చేశారు. వారి ఆరోగ్యం కోసం ఆరా తీశారు. జిల్లా ఆసుపత్రిలో వైద్యులని చికిత్స పొందుతున్న వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అన్ని విభాగాల్లో వైద్యులను సిబ్బందిని నియమించాలని, చికిత్స పొందుతున్న వారికి సకాలంలో రిపోర్టులు వారికి అందిచాలని కోరారు. జీవు ప్రమాదంలో చికిత్స పొందుతున్న వారికి తాము అందుబాటులో ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు గోపాల పాత్రుడు, అరిమెల రాజు, చంద్రరావు ఆసుపత్రి నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ దీక్ష

పాడేరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త



తమను ఆశా కార్యకర్తలుగా గుర్తించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు పాడేరు ఐటీడీఏ ఎదుట కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందర్ రావు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ సమస్యల పట్ల గతంలో అనేకమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేసినప్పటికీ కనీసం పట్టించుకోని పాపను పోలేదు కావున తమ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ఐటిడిఏ వద్ద సామూహిక నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా కార్యకర్తలుగా గుర్తించి రూ.10వేలు వేతనం చెల్లించాలని ఆశా కార్మికులకు ఇస్తున్నటువంటి రాయితీలు వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. లేని పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కమ్యూనిటీ హెల్త్ వర్కర్ సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆశా కార్యకర్తలుగా గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆశా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మంగమ్మ, అధ్యక్షులు పి.దాసమ్మ జిల్లా కమిటీ సభ్యులు పార్వతమ్మ కాంతమ్మ మోదకొండ బేబీ రాణి అలాగే పాడేరు, జిఎంఎల్, హెచ్‌కెపి, పిబిఎల్ ముంచంగి మండలాలు పాల్గొన్నాయి.

## శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల్లో ఘనంగా వసంతపంచమి వేడుకలు

పాయకరావుపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల యందు వసంత పంచమిని పురస్కరించుకొని భారతీయ సనాతన సాంప్ర దాయంలో భాగంగా జ్ఞాన సముపార్జనను కాంక్షించి, సరస్వతీ దేవిని మాఘ శుద్ధ పంచమి నాడు అనగా వసంత పంచమి రోజున పూజించే ఆచారాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ వేదమాత, జ్ఞాన ప్రదాయిని అయిన సరస్వతీ దేవిని భక్తి శ్రద్ధలతో పూజించి పువ్వులు, టెంకాయలు, అరటిపండ్లు, చక్కెర పొంగలి సమర్పించి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించారు. పదవ తరగతి విద్యార్థుల చేత విఘ్నేశ్వర పూజ అలాగే సరస్వతి పూజ శాస్త్రోక్తంగా జరిపించబడింది. ఈ కార్యక్రమంలో ఎల్.కే.జి నుండి డిగ్రీ విద్యార్థులు పాల్గొని పూజలు చేసి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఓట్ ఫర్ ఓపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ



నర్సీపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

యుటిఎఫ్ ఆధ్వర్యంలో సిపిఎస్ని రద్దు చేయాలని ఓపిఎస్ పునరుద్ధరించాలని రాష్ట్ర కేంద్రంలో తాలూకా కేంద్రాల్లో ధర్నాలు చేయడం, ర్యాలీలు చేయడం, నాయకులకు వినతి పత్రాలు ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేయడంతో పాటు ఓట్ ఫర్ ఓపిఎస్ అనే నినాదంతో అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలలో ఈ అంశాన్ని ప్రాధాన్యతాంశంగా చేర్చాలని నర్సీపట్నం మండల యూటీఎఫ్ కన్వీనర్ ఎ. సాంబమూర్తి ఆధ్వర్యంలో వేములపూడి మెయిన్ స్కూల్, బాలికల హైస్కూల్లలో ఓట్ ఫర్ ఓపిఎస్ పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. సాంబమూర్తి మాట్లాడుతూ సిపిఎస్ని రద్దు చేయాలని ఈ విషయాన్ని అన్ని పార్టీలు మేనిఫెస్టోలో పెట్టాలని, అలాంటి వారికి మాత్రమే ఉద్యోగ ఉపాధ్యాయులు ఓటు వేస్తారని లేని పక్షంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఓట్ ఫర్ ఓపిఎస్ అనే ఉద్యమాన్ని భారీ స్థాయిలో చేపడుతామని తెలిపారు. యుటిఎఫ్ నాయకులు సురేష్, నాయుడు, సిపిఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గణేష్ ను కలిసిన టౌన్ సీఐ కాంతికుమార్

నర్సీపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



ఇటీవల నర్సీపట్నం టౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన కాంతికుమార్ బుధవారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం పట్టణంలోని శాంతి భద్రతలు, ట్రాఫిక్ తదితర అంశాలపై కొద్ది సేపు చర్చించారు.



## సిపిఎస్ రద్దు చేయాలని యూటిఎఫ్ నిరసన

నర్సీపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

సిపిఎస్ రద్దు చేయాలని ఓపిఎస్ పునరుద్ధరిచాలంటూ ఓట్ ఫర్ ఓపిఎస్ అనే నినాదంతో అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలలో ఈ అంశాన్ని ప్రాధాన్యతాంశంగా చేర్చాలని యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు పి.గాయత్రి అన్నారు. ఈ మేరకు బుధవారం నర్సీపట్నం తహశీల్దార్ కార్యాలయం ముందు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాయత్రి మాట్లాడుతూ సిపిఎసిని రద్దు చేయాలని ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని రాష్ట్ర, కేంద్రంలో తాలూకా కేంద్రాల్లో ధర్నాలు చేయడం, ర్యాలీలు చేయడం, నాయకులకు వినతి పత్రాలు ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేయడంతో పాటు ఓట్ ఫర్ ఓపిఎస్ అనే నినాదంతో ముందుకు వెళుతున్నామన్నారు. సిపిఎస్ ను రద్దు చేయాలని ఈ విషయాన్ని అన్ని పార్టీలు మేనిఫెస్టోలో పెట్టాలని అలాంటి వారికి మాత్రమే ఉద్యోగ ఉపాధ్యాయులు ఓటు వేస్తారని, లేని పక్షంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఓట్ ఫర్ ఓపిఎస్ అనే ఉద్యమాన్ని భారీ స్థాయిలో చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చిట్టియ్య, సాంబమూర్తి, శోభన్, సంతోష్ పాల్గొన్నారు.



## జాబ్ మేళా గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నర్సీపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ఈ నెల 16న నర్సీపట్నం ఎంఎల్ఎస్ డిగ్రీ కళాశాలలో జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. బుధవారం ఈ మేళాకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో 15 కంపెనీలతో ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాకు పదవ తరగతి నుండి పీజీ వరకు చదువుకొని 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల వారు పాల్గొనాలని ఆయన సూచించారు.

## కంటైనర్‌లో కబేళాకు తరలిస్తున్న గోవుల పట్టివేత

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా, ఎస్ రాయవరం మండలం, గెడ్డపాలెం రోడ్డు వద్ద జాతీయ రహదారిపై కబేళాకు కంటైనర్‌లో తరలిస్తున్న గోవులను పట్టుకున్నారు. బుధవారం ఉదయం కంటైనర్ వాహనంలో మూగ జీవాలను తరలి స్తున్నారన్న సమాచారం మేరకు పెనుగొల్లుకు చెందిన గోసంరక్షణ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న వాహనాన్ని నిలుపుదల చేశారు. ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన కళ్ళు గప్పి గోవుల రవాణా రోజుకొక రీతిలో సాగిపోతోంది. దేశంలో అతి పవిత్రంగా భావించే ఆవులు అక్రమ రవాణాలో ప్రభుత్వ శాఖల అధికారులు తమ సహకారాన్ని అంది స్తుడంతోనే యధేచ్ఛగా అక్రమ రవాణా నిర్విరామంగా కొనసాగుతుందని ట్రస్ట్ సభ్యులు ఆరోపించారు. గోవుల అక్రమరవాణా వాహనం బయలుదేరిన దగ్గర నుండి గమ్యస్థానం చేరేవరకు జాతీయ రహదారిపై పోలీసు, ప్రెస్ ఇతర అధికారులకు ఎవరికి ఇవ్వాల్సిన మామూళ్ళు వారికి ముందుగానే కట్టేయడంతో ఏటువంటి ఆటంకాలు లేకుండా యధేచ్ఛగా నిర్భయంగా రవాణా జరుగుతుందన్నారు. ట్రస్ట్ సభ్యులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి కంటైనర్‌ను అడ్డురోడ్డులోని సర్కిల్ కార్యాలయానికి తరలించారు. కంటైనర్‌ను తెరచి చూడగా అందులో సుమారు వంద గోవులు ఉన్నట్లు సభ్యులు గుర్తించారు. గోవుల కంటైనర్ పట్టుకోవడంలో గోసంరక్షణ ఛారిటబుల్ సభ్యులు సుంకర శ్రీను, గోరింట్ల ఆషా, జి.దేవుళ్ళు, ఆర్.లోవరాజు, సిహెచ్ నారాయణరావు, సిహెచ్ దేవుళ్ళు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన

పాడేరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త



పాడేరు శ్రీకామనీలకంఠేశ్వరస్వామివారి దేవాలయం ప్రాంగణంలో బుధవారం నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. భక్తుల సహకారంతో దివ్యమందిర నిర్మాణానికి శ్రీకారం జరిగినది. బొజ్జ వీరరాఘవులు, కృష్ణవేణి దంపతులు 50126 అమ్మవారికి తొలికానుక అందించారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచల నాయుడు, రమాదేవి దంపతులు, పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, ఆలయ ప్రధాన అర్చకులు రామం పంతులు, ఉప్పల వెంకటరత్నం, కొట్టగుల్లి రామారావు, పోతురాజు, వండిలి రాజుబాబు, పాలాసిబాలన్న, దాసరి నాగ, కొనే శివ, శ్రీనాథ్ శ్రీను, ప్రభాకర్, కుర్బాడ రామారావు,పెంటను పాటల్ ఈశ్వరమ్మ, పద్మ, వేణి మహిళా ఆధ్యాత్మిక సేవ సభ్యులు పాల్గొన్నారు. విరాళ దాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులపై అమానుష దాడికి ఖండన..

నక్కపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలకు సంబంధించిన రైతాంగం పండించిన పంటలకు మద్దతు ధరలు చట్టం చేసి అమలు చేయాలని, రుణ మాఫీ, పంటల భీమా వంటి విధానాలు అమలుచేసి రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని, 2020 విద్యుత్ సవరణ చట్టం కోరుతూ ఢిల్లీ నగరంలో నిరసన తెలిపేందుకు ఢిల్లీకి చేరుకున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం ప్రయోగించిన నిర్బంధాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు అన్నారు. రైతు సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ఢిల్లీకి వస్తున్న రైతులను అడ్డుకునేందుకు రోడ్ల పైన ఇనుప మేకులు ఏర్పాటు చేయటం, రోడ్లకు కందకాలు తవ్వటం, రోడ్లకు అడ్డంగా సిమెంట్ దిమ్మలు పెట్టి రైతులను అడ్డుకునే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇది ప్రభుత్వాలను ఆదేశించింది ఢిల్లీ చేరుకున్న రైతాంగం పై లాఠీలతో విరుచుకుపడటం, భాష్ప వాయు ప్రయోగించడం వంటి నిర్బంధ చర్యలకు దిగడం కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక స్వభావాన్ని వెల్లడి చేస్తున్నది. రైతులపై నిర్బంధం ప్రయోగించడం మాని రైతు ప్రతినిధులతో చర్చలు జరిపి రైతుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. రైతులపై నిర్బంధం ప్రయోగించినందుకు కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఫిబ్రవరి 16న ఎస్‌కెఎం, కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయమని ఆంధ్ర ప్రదేశ్ రైతాంగానికి కార్మిక వర్గానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. నక్కపల్లి మండలం బుచ్చిరాజుపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, నాయకులు ఎం.రాజేష్, వై.సత్తిబాబు, వై.బాబూరావు, కె.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి డి.సంజీవయ్య చిరస్మరణీయులు : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఘనంగా నివాళులర్పించారు. సంజీవయ్య జయంతి సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంజీవయ్య దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. కర్నూలు జిల్లాలో ఫిబ్రవరి 14, 1921లో జన్మించిన సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా తన 39సం.ల అతి చిన్న వయసులోనే సేవలందించారని చెప్పారు. ఆయన ఏఐసిసి అధ్యక్షులుగా రెండుసార్లు పనిచేయడమే కాకుండా, కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా కూడా విశిష్ట సేవలను అందించారన్నారు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య, నిరాడంబరతకు మారుపేరుగా నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచి, అందరికీ ఆదర్శప్రాయులయ్యారని తెలిపారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిడి అజయ్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణీ, డివిఎ డిఓ ఉదయశ్రీ, సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ వరబాబు, వార్డెన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చూపకుండా మోసం చేసి శంఖుస్థాపన చేశారు...

### ఎంత వరకు న్యాయం : సిపిఎం

నక్కపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో ఏపిఐఐసి వారు కోస్టల్ కారిడార్ ఏర్పాటుకు సేకరించిన భూముల్లో స్టార్టప్ ఏరియా కొరకు అనకాపల్లిలో శంఖుస్థాపన చేయడం అత్యంత దారుణమైన సంఘటన అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు తెలిపారు. ఇక్కడ భూములు కోల్పోయిన రైతులకు, కూలీలకు, దళితులకు, మత్స్యకారులకు, భూములకు, చెట్లకు పూర్తి స్థాయిలో పరిహారం, ప్యాకేజీ ఇవ్వకుండానే బుధవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఏపిఐఐసి అధికారులు శంఖుస్థాపన చేశారంటే వీరు నిర్వాసితులను ఎంత మోసం చేస్తున్నారో అర్థం అవుతుంది. నక్కపల్లి మండలంలో నెలకొల్పే పరిశ్రమలకు అనకాపల్లిలో శంఖుస్థాపన చేయడం చూస్తుంటే నక్కపల్లి ప్రాంతంలో శంఖుస్థాపన చేస్తే కూలీలు, దళితులు, మత్స్యకారులను మోసం చేయడమే అవుతుంది. పరిశ్రమలు నెలకొల్పడం ఎంత ముఖ్యమో ఇక్కడ భూములు కోల్పోయిన రైతులు, దళితులు, మత్స్యకారులకు ప్యాకేజీ ఇవ్వడం కూడా అంతే ముఖ్యం. ఒక వైపు సమస్యలు పరిష్కారం చేస్తామని గ్రామ సభలు జరిపి, సమస్యలపై వినతి పత్రాలు తీసుకుంటూ, అవి పరిష్కారం చూపకుండా శంఖుస్థాపన చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ నిర్వాసితులతో సమావేశం నిర్వహించి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయాలని కోరుతున్నాము. ఈ విధంగా శంఖుస్థాపనలు చేసి నిర్వాసితులను రెచ్చగొట్టే ధోరణి అధికారులు మానుకోవాలని కోరుకుంటున్నామన్నారు.

## గొల్ల బాబురావుకు అభినందనలు వెల్లువ





నక్కపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, ప్రస్తుత రాజ్యసభకు ఏకగ్రీవం కాబోతున్న గొల్ల బాబూరావుకు పార్టీ కార్యకర్తల నుంచి అభినందనలు అందుకుంటున్నారు. ఈ మేరకు అమరావతిలో బుధవారం నామినేషన్ వేసిన బాబూరావుకు కృతజ్ఞతలు చెప్పేందుకు పాయకరావుపేట నియోజక వర్గం నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు. ప్రస్తుత నియోజకవర్గ కంబాల జోగులు ఆధ్వర్యంలో పార్టీ నేతలు తరలి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. మా నియోజకవర్గానికి మీ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అద్భుతమైన పరిపాలనను అందించారని వైఎస్ఆర్సీపీ మండల వ్యవసాయ మండలి చైర్మన్ చిక్కాల రామారావు, శ్రీపతిరాజు దగ్గుపల్లి సాయి, జగతా శ్రీను, జస్సరపు తాతారావు, జనపరెడ్డి శేషారత్నం, సూరకాసులు గోవిందు, ఎలమంచిలి తాతబాబు, గొర్ల బాబూరావు, కొంకుపూడి రామకృష్ణ, మోహన్ అన్నారు. వీరితోపాటు నియోజకవర్గంలోని పలు పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

## ఏడాదిన్నర బాలుడికి నోబెల్ వరల్డ్ రికార్డ్..



నక్కపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

నక్కపల్లికి చెందిన సంవత్సరన్నర వయసు కలిగిన బాలుడికి నోబుల్ వరల్డ్ రికార్డ్‌లో చోటు దక్కింది. కాకినాడ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గ పెద్దపూడి మండలం వాం(డ్రం గ్రామానికి చెందిన కోసూరి దుర్గాప్రసాద్, గౌతమి దంపతులు నక్కపల్లిలో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం కోసం ఇక్కడికి వచ్చారు. మానవ శరీరంలో కొన్ని అవయవాలను వీడియో ద్వారా ఆన్లైన్లో బుక్ ఆఫ్ రికార్డుకు పంపించడంతో వాటిని పరిశీలించిన వారు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు సర్టిఫికెట్స్ మెడల్స్ పంపించారు. ఈ మేరకు దుర్గాప్రసాద్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బిశెట్టి సత్యవతికి పరిచయం చేశారు. ఆమె చేతుల మీదుగా ఈ అవార్డును వారికి అందజేశారు. బాలుడికి ఆశీస్సులు తెలియజేశారు. జడ్పిటిసి గోస్థలకాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, ఎంపిటిసి సభ్యులు గంట తిరుపతిరావు, తల్లా భార్గవ్ తదితరులు ఉన్నారు.

## సీరం నరసింహమూర్తిని పరామర్శించిన రాష్ట్ర టిడిపి మహిళా నాయకురాలు అనిత

నక్కపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తినీ రాష్ట్ర టిడిపి మహిళ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత బుధవారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి అడ్డు రోడ్డులో ఉన్న ఇంటి వద్ద చికిత్స పొందుతున్న నరసింహమూర్తి ఇంటికి వెళ్లి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమెతోపాటు పరామర్శించిన వారిలో టిడిపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, కురుందాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, వంగలపూడి గోవిందు, గుర్రం రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## అనితమ్మ పరామర్శ

నక్కపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



మండలంలోని డొంకాడ గ్రామానికి చెందిన ప్రగాఢ బుజ్జి కుటుంబాన్ని రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత బుధవారం పరామర్శించారు. బుజ్జి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న. ఆమె వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమెతోపాటు పరామర్శించిన వారిలో టిడిపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, కురుందాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, వంగలపూడి గోవిందు, గుర్రం రామకృష్ణ, అయినంపూడి అప్పలరాజు, నానేపల్లి రాఘవులు, వైబోయిన వెంకటరమణ, దార్ల కృష్ణ, ప్రగడ మాణిక్యం, దొరబాబు తదితరులు ఉన్నారు.

## ఓటరు గుర్తింపు కార్డు డౌన్లోడ్ చేసుకోవచ్చు : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

వోటర్ గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) సీఈసీ వెబ్ సైట్ నుండి లోడ్ చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. కార్యాలయంలో నిర్వహించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు తొలగింపులు త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. వివిధ దినపత్రికలలో వచ్చిన ప్రతికూల వార్తలను బట్టి వాస్తవాలను పరిశీలించి సరిదిద్దడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులు దాదాపు పూర్తి కావచ్చాయని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో చెప్పారు. ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ డి.రామ్మూర్తి డిటి రవికుమార్ ఎస్.ఏ. తులసీరామ్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు కే హరినాధ బాబు (ఆమ్ ఆద్మీ) కొల్లి రావు (బిజెపి) పి.నాగేశ్వరరావు (టిడిపి) తదితరులు పాల్గొన్నారు.

## సంజీవయ్యకు ఘన నివాళులు

నక్కపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులని విద్యార్థులు, రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు అంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంజీవయ్య చిత్రపటానికి బుధవారం స్థానిక బిఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ పాఠశాలలో నివాళులు అర్పించే ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సువర్ణ మాట్లాడుతూ సంజీవయ్య దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. కర్నూలు జిల్లాలో ఫిబ్రవరి 14, 1921లో జన్మించిన సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా తన 39సం.ల అతి చిన్న వయసులోనే సేవలందించారని చెప్పారు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య, నిరాడంబరతకు మారుపేరుగా నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచి, అందరికీ ఆదర్శప్రాయులయ్యారని తెలిపారు.

## ఘనంగా ముగిసిన సామవేదం షణ్ముఖ శర్మ హనుమద్వైభవ ప్రవచనములు

మాధవధార, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



ఎంవీపీకాలనీ, ఏబీసీ పార్క్ ప్రాంగణంలో గతవారం రోజులుగా కొనసాగిన బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మచే హనుమాన్ చాలీసా వ్యాఖ్యానంతో హనుమద్వైభవ ప్రవచనమలు బుధవారంతో అత్యంత ఘనంగా ముగిశాయి. రామాయణం, సంహిత గ్రంథాలు, పురాణ ఇతిహాసాల రహస్య ప్రకాశమే హనుమాన్ చాలీసా అని, భక్తి, జ్ఞాన మార్గాల ద్వారా మాత్రమే భగవదనుగ్రహాన్ని పొందవచ్చని, ప్రతి శనివారం, ముఖ్యంగా మార్గశీర్ష మాసంలో హనుమారాధన చేసినవారికి శని ప్రభావం పనిచేయదని, భూత, ప్రేత, పిశాచాదులు ఏమీ చేయలేవని పేర్కొన్నారు. శ్రీ తులసీదాస్ విరచిత రామ చరిత మానసం, హనుమాన్ చాలీసా, హనుమ దష్టకం హనుమాన్ బాహుక్ తదితర రచనల నుండి సరళంగా సామాన్యులకు సైతం అర్థమయ్యేలా సామవేదం వారి ప్రవచనాలు సాగాయి. సభావేదికపై చైతన్య బ్రదర్స్ ఆలపించిన భక్త రామదాసు కీర్తనలు ఆహుతులను అలరించాయి. వేదాంగ జ్యోతిష్య నిపుణులు కె.వి.ఎస్. శ్యామ్,అరుణ గాయత్రి దంపతుల నేతృత్వంలో డి.శ్రీనివాస్, వి.వి.ఆదినారాయణ మూర్తి నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో శ్రీమాన్ ఎక్కిరాల అనంతకృష్ణ, దోర్భల ప్రభాకశర్మ, జీవీఎల్ నరసింహారావు, మాస్టర్ ఇ.కె.జనకులం, శ్రీవారి సేవా బృందం కో-ఆర్డినేటర్ సిహెచ్.శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఉక్కు ఉద్యోగి అండి బోయిన అప్పారావుకు బంగారు పతకం



గాజువాక,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త

సూపర్ మాస్టర్స్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వారు గోవాలో నిర్వహించిన నేషనల్ మాస్టర్ గేమ్స్ ను ఈనెల 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు గోవా జిఎంసి బం బోలియన్ అథ్లెటిక్స్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో విశాఖపట్నం గాజువాక 72 వార్డు ప్రాంతానికి చెందిన స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయ్ బిఎఫ్ డిపార్ట్మెంట్‌లో జనరల్ ఫోర్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఉక్కు ఉద్యోగి అండిబోయిన అప్పారావు బంగారు పతకంసాధించి 2024 ఇండియన్ ఛాంపియన్షిప్ విజేతగా నిలిచారు. ఈ పోటీలకు సుమారు 18 రాష్ట్రాల నుండి పోటీదారులు పాల్గొన్నారు మాస్టర్ టూ క్యాటగిరిలో 93 కేజీల బాడీ వెయిట్‌లో బంగారు పతకం సాధించిన అండి బోయినఅప్పారావును నేషనల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫెడరేషన్ సురేష్ సెల్వాజి చేతుల మీదుగా మెడల్ బహుకరించి సర్టిఫికెట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు ఫెడరేషన్ సభ్యులు ఆర్గనైజర్స్ పాల్గొన్నారు.

## వేడుకగా దుర్గమాంబ ఆలయ వార్షికోత్సవం

మునగపాక, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



మండలంలో తోటాడ గ్రామంలో రాజీవ్ కోలనీలో వేంచేసియున్న శ్రీ దుర్గమాంబ ఆలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, విశ్రాంత తహశీల్దార్ కాండ్రేగుల వెంకట శివ, మాజీ ఎంపీటీసీ కొయిలాడ వెంకట్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి కుంకుమార్చన, సహస్ర అభిషేకాలు నిర్వహించారు. తోటాడ, గవర్ల అనకాపల్లి, రాజీవ్ కోలనీ ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు.

## టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగోతి శివాజీకి తెదేపా జెండా బహూకరణ



పీఎం పాలెం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు చేతుల మీదగా మన టిడిపి యాప్‌లో 30,000 పాయింట్లు, లెవెల్ 3 దాటిన సందర్భంగా తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యాలయం నుంచి తెలుగుదేశం జెండాను బహుమతిగా కోరాడ రాజబాబు చేతుల మీదగా టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగోతి శివాజీకి అందజేశారు. నాగోతి శివాజీ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడుకి, కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ఎంతో సంతోషం పొందారు. తన ప్రాణం ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీలోనే ఉంటానని, నిరంతరం పార్టీకి కార్యకర్తగా సేవలు అందిస్తారని తెలియజేశారు.

## మిలాన్-2024 భద్రతా ఏర్పాట్లపై సమావేశం

### పోలీసు ఉన్నతాధికారులతో చర్చించిన సీపీ రవిశంకర్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో ఈ నెల ఫిబ్రవరి 19 నుండి 27వ తేదీ వరకు రెండు ఫేజ్‌లుగా బీచ్ రోడ్‌లో నిర్వహించనున్న మిలాన్-2024 సందర్భంగా పలువురు నేవీ ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులతో పోలీస్ కమిషనర్ రవిశంకర్ సమావేశం నిర్వహించారు. మిలాన్-2024 నేపథ్యంలో నగరానికి ఇతర దేశాల నుంచి పలువురు ప్రముఖులు, ఉపరాష్ట్రపతి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు పలువురు వివిఐపి, విఐపిలు వచ్చే అవకాశం ఉన్నందున భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. బందోబస్తుకు అవసరమైన అధికారులు, సిబ్బంది, సభ ప్రాంగణం వద్ద భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ ప్రాంతాలు, వి.ఐ.పి కాన్వాయ్‌లు, వాటిని నిలిపే ప్రాంతాలు, అధికారులు, సిబ్బంది వసతి ఏర్పాట్ల వివరాలను పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించు బోవు మిలాన్-2024ను విజయవంతముగా, ప్రశాంతముగా నిర్వహించుటకు అవసరమైన అన్ని అంశాలను చర్చించారు. ఈ సమావేశంలో సిపితో పాటుగా జాయింట్ సీ.పీ కే.ఫక్కీరప్ప కాగినెల్లి, డి.సి.పి-1 వి.ఎన్.మణికంఠ చందోలు, డి.సి.పి(క్రైమ్స్) పి.వెంకటరత్నం, నేవీ ఉన్నతాధికారులు, నగర పోలీసు ఉన్నతాధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర, జాతీయ స్థాయి సామాజిక కార్యక్రమాలకు హాజరైన వారికి అభినందనలు

గాజువాక,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త



రాష్ట్ర ఉన్నత విద్యా మండలిలోని బోర్డు ఆఫ్ కమ్యూనిటీ డెవలప్ మెంట్ త్రూ ఎడ్యుకేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాంపై గుంటూరులోని కె.ఎల్. యూనివర్సిటీలో ఈనెల 12, 13వ తేదీల్లో మాస్టర్ రిసోర్స్ పర్సన్స్‌కు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి సెయింట్ ఆన్స్ కళాశాల నుండి జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయాదేవి పాల్గొన్న సందర్భంగా కళాశాల యాజమాన్యం వీరిని అభినందించింది. వీరితో బాటుగా జాతీయ సేవా పథక వాలంటీర్ జి.హర్షితారాణి పంజాబ్‌లోని రాజపురాలో గల చిత్కార యూనివర్సిటీలో 5వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొంది. అందుకుగాను యాజమాన్యం అధ్యాపకులతో బాటు ఘనంగా హర్షిత రాణిని కూడా సత్కరించింది. వీరికి అధ్యాపకులు, విద్యార్థినులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వచ్చే నెలలో లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామును వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో వాలంటీర్లతో నిర్వహించనున్నట్లు తెలిపారు. సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్ల, సుపీరియల్ సిస్టర్స్ జయశీల, జానిస్ పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా బదిలీ

### అల్లూరి జిల్లా కలెక్టర్‌గా విజయ సునీత నియామకం





పాడేరు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా భాద్యతలు నిర్వర్తిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ పథాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సుమిత్ కుమార్ స్థానంలో సివిల్ సప్లై డైరెక్టర్ ఎం.విజయసునీతను అల్లూరి జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈమె 2014 ఐఎఎస్ కేడర్‌కు సంబంధించిన ఐఎఎస్ అధికారిణి. గతంలో శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా భాద్యతలు నిర్వహిస్తూ సివిల్ సప్లై డైరెక్టర్‌గా బదిలీపై వెళ్లారు.అల్లూరి జిల్లా కలెక్టర్‌గా బదిలీపై పాడేరు రానున్నారు. రెండు మూడు రోజుల్లో అల్లూరి జిల్లా కలెక్టర్‌గా విజయ సునీత బాధ్యతలు చేపట్టనున్నారు.

### మంచిపాలన అందించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్.......

రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పాటుతో నూతనంగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లాకు తొలి జిల్లా కలెక్టర్‌గా సుమిత్ కుమార్ 2022 సంవత్సరం ఏప్రిల్ 2న కలెక్టర్‌గా భాద్యతలు చేపట్టారు. ఈయనతోనే అల్లూరి జిల్లా కొత్త పరిపాలన ప్రారంభం అయింది. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సుమిత్ కుమార్ సుమారు 22 నెలలు పాటు జిల్లాలో అందరితో సఖ్యతగా ఉంటూ ఎక్కడైనా ఏ అధికారైనా ఉద్యోగులైనా, ఉపాధ్యాయులైనా విధుల పట్ల అలసత్యం వహిస్తే కఠినంగానే ఉంటూ పరిపాలన అందిస్తూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ అందరి మన్ననలు కలెక్టర్ సుమిత్ కుమార్ పొందుతూ శభాష్ అనిపించుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగానే కలెక్టర్ బదిలీ జరిగింది. కలెక్టర్ సుమిత్ కుమార్ అల్లూరి జిల్లాలో తుఫాన్ కారణంగా ముంపుకు గురైన గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ అత్యవసర సేవలు అందించి ఆయా ప్రాంతాల ముంపు గ్రామాల ప్రజలకు ఆదుకుంటూ సుమారు నెల రోజుల వరకూ అక్కడే ఉంటూ జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ అందరికీ అత్యవసర సేవలతో పాటు నిత్యావసర సేవలు అందేలా ఎంతో గానో కలెక్టర్ శ్రమించారు. అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ ముంపు ప్రాంతాల్లో పర్యటన కూడా సుమిత్ కుమార్ ఆధ్వర్యంలోనే నిర్వహించి సిఎం పర్యటనను సైతం విజయవంతం చేసి కలెక్టర్ సేవలను జగన్ సైతం ప్రశంసించారు. అయితే కలెక్టర్ బదిలీ ఉండదనుకున్న సమయంలో బదిలీ కావడంతో విశేషం. రాష్ట్రంలో ముగ్గురు ఐఎఎస్, ఒక ఐఎఫ్ఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ బదిలీల్లో అల్లూరి జిల్లా కలెక్టర్ బదిలీ అయ్యారు.

## పరీక్షిత్‌రాజు.. పుష్పశ్రీవాణిను మర్యాదపూర్వకంగా కలిసిన భాగ్యలక్ష్మి



పాడేరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వరుసగా అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న వైఎస్ఆర్సిపి శాసనసభ్యులు, ముఖ్య నాయకులను కలుస్తున్న విషయం తెలిసిందే. తాజాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మన్యం పార్వతీపురం జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజుని, మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుపాం శాసనసభ్యులు పాముల పుష్ప శ్రీవాణిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ దంపతులు ఇరువురికి పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో సన్మానించి ఎంపీ అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని భాగ్యలక్ష్మి కోరారు.

### పాలకొండ ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్ బాబుతో...


పాలకొండ ఎమ్మెల్యే కళావతి ఎమ్మెల్సీ విక్రాంత్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్సార్సీపీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అరకు పార్లమెంటు నియోజకవర్గం పర్యటనలో భాగంగా పాలకొండ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతిని శాసనమండలి సభ్యులు విక్రాంత్ బాబుని పాలకొండలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. పాలకొండ నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి శ్రేణులకు ఎంపీ అభ్యర్థిగా తనను పరిచయం చేసే కార్యక్రమంపై శాసనసభ్యులు, ఎమ్మెల్సీలతో చర్చించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీల బలాబలాలపై ఆరా తీశారు.

### పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావుతో...

పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావుతో... మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్సిపి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టగుల్లి భాగ్యలక్ష్మి బుధవారం కలిశారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా ప్రకటించిన తర్వాత తొలిసారిగా అరకు అసెంబ్లీ నియోజకవర్గంలోని ముంచంగి పుట్టులో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొనడంతో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పర్యటనకు శ్రీకారం చుట్టారు. తాజాగా పార్వతీపురం శాసనసభ్యులు జోగారావు ని కలిసి నియోజకవర్గ పరిధిలో పార్టీ పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. శాసనసభ్యులు అలజంగి జోగారావు సహకారంతో నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తను, ప్రజలను కలుస్తానని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

## ఘనంగా రహదారి భద్రత మాసోత్సవాలు.. డ్రైవర్లకు సత్కారం

పాడేరు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త



రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ఏపిఎ స్సార్‌టిసి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డిపో గ్యారేజీలో ముగింపు సభ బుధవారం నిర్వహించారు. డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్ స్టాఫ్, ఆఫీస్ సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు, సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది సుమారుగా 80 మంది పాల్గొన్నారు. డిపో మేనేజర్ వేదుల శ్రీనివాసు అధ్యక్షతన సభ నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ సిబ్బందికి విలువైన సందేశాలను ఇచ్చారు. ప్రతి డ్రైవర్ రహదారిపై బస్సును సురక్షితంగా నడుపుతూ రోడ్డుపై ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా బస్సులో ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానంకు చేర్చాలని చెప్పియున్నారు. ప్రతి డ్రైవర్ ప్రమాదరహితంగా వాహనాలను నడపాలని, ప్రమాదాల వలన భారతదేశంలో ప్రతి 8 సెకండ్లకు ఒక ప్రమాదం జరుగుతుందని, గత సంవత్సరంలో 1,90,000 మంది ప్రాణాలు కోల్పోయారని, 4 లక్షలపై చిలుకు శాశ్వత అంగవైకల్యం పొందారని, నష్టపరిహారం 8 వేల కోట్లు పైబడి ఉందని, ప్రభుత్వం ప్రమాదాల పట్ల చర్యలు తీవ్రంగా తీసుకుంటుందని, హిట్, రన్ కేసులలో డ్రైవర్ నిర్లక్ష్యం నిరూపించబడితే 8సం.లు జైలు శిక్ష, ఆపైన జరిమానా కూడా ఉంటుందని తెలిపారు. పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్ చేతుల మీదుగా యాక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్లను కె.కొండబాబు, వి.చిన్నారావు, డి.శ్రీనివాసరావును సన్మానించి బహుమతితో పాటు అవార్డులను ప్రధానం చేశారు. ఈ సభలో ఆఫీస్ ఇంచార్జ్ డి.వి.శ్రీనివాసు, ట్రాఫిక్ ఇన్‌చార్జ్ డి.అప్పారావు, గ్యారేజ్ మెకానికల్ ఇంజనీర్ వి.రమణ, ఎస్‌డిఐ ఎస్‌కెఐ వల్లి యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో వసంత పంచమి: అక్షరాభ్యాసం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద సంబరాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం వసంత పంచమి సందర్భంగా బాలలకు అక్షరాభ్యాస కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతి ఏడాది



ఇక్కడ అక్షరాభ్యాసంను నిర్వహించటం ఆనవాయితిగా వస్తుంది. ఈ నేపధ్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు హాజరయ్యారు. మొదట ఇక్కడ అర్చకులు గురువుకు సంబందించి కలశాన్ని ఏర్పాటు చేసారు. హోమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ బిడ్డలకు జన్మనిచ్చిన తల్లి వడి నుంచి చదువుల తల్లి సరస్వతి ఒడిలోకి పయనించే ప్రయాణంలో భాగమే ఈ అక్షరాభ్యాసం అని అన్నారు. అక్షరాభ్యాసం సవ్యంగా జరిగితే ఆ పిల్లలు భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందనేది నమ్మకమన్నారు.

అందుకే కొన్ని సంవత్స రాలుగా దేవాదాయశాఖ ఆధికారికంగా అక్షరాభ్యాసాన్ని నిర్వహించుటకు ఆదేశించారన్నారు. ఈ నేపధ్యంలో దేవస్థానం వసంత పంచమి సందర్భంగా సర్వస్వతి దేవి పూజలను చదువుల గురువు గురుదక్షిణామూర్తి ఆలయం వద్దనే నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ అక్షరాభ్యాసానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది తరలి వచ్చారు. ఈ సందర్భంగా ' చిన్నారుల చేత ఓం నమశ్శివాయ, సిద్దాయనమ:' అనే అక్షరాలను దిద్దించారు. తల్లి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తల్లి 'జ్ఞానాన్ని' ప్రసాదించాలని ప్రార్థించామన్నారు. ఈ కార్యక్రమాలకు ఆలయ ఎఇఒ లు ధనపాల్, సతీష్‌మాలిక్, డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు సుదర్శనం నాయుడు, హరియాదవ్ ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొన్నారు. వేదపండితులు మారుతీశర్మ వేదమంత్రాలను పఠిస్తూ సరస్వతి దేవి ప్రాధాన్యతను వివరించారు.



ఆలయం తరపున శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే, చైర్మన్

# పురాతన ఆలయాలకు రూ.5కోట్లతో మండపాలు

### శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో పురాతన ఆలయాలు, మండపాలకు మహర్థశ కల్పిస్తున్నారు. రెండేళ్ళలో ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు ప్రణాళికా బద్దంగా అభివృద్ధికి చర్చలు తీసుకుంటున్నారు. ఈ నేపధ్యంలో బుధవారం రూ. 5కోట్లతో ఆలయం, మండపం, షాపింగ్ కాంప్లేక్సు లకు శిలాఫలకాలను వేసారు. రెండేళ్ళలో ఆయన 36 పురాతన ఆలయాలకు మహర్థశ కల్పించుటకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ద్వారా అమలుకు చర్యలు తీసుకున్నారు. బుధవారం నాటి కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా హాజరైన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ 30 సంవత్స రాలు నియోజకవర్గాన్ని తిరుగులేని నాయకులుగా పరిపాలించిన ఓ కుటుంబం పవిత్రమైన దేవాలయాల అభివృద్దిని పట్టించుకోక పోగా తాము భక్తి బావంతో అభివృద్దికి ఎపెద్ద పీట వేసామని వివరించారు.

**ప్రశంసించాల్సిన వారు విమర్శించటం బాధాకరం: చైర్మెన్**

శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున రెండేళ్ళలో తాను 36 పురాతన దేవాలయాలకు మహర్థశ కల్పించి వాటికి మళ్ళీ ప్రాణ ప్రతిష్ట కల్పిస్తే ప్రసంశించాల్సి న వారు విమర్శించటం బాధాకరమని బుధవారం పలు సభల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేసారు. సభలకు ఆయన అధ్యక్షత వహించారు. స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సహాకారంతో ఆలయాధికారులు పరిపాలనలో దూసుకు పోతున్నారన్నారు. అభివృద్దికి సంబంధించి ఏ పని చెప్పినా వెంటనే అంచనాలు రూపొందించి అమలు చేస్తున్నామని వివరించారు. 36 పురాతన ఆలయాలకు మహర్థశ కల్పించామన్నారు. మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్వగ్రామమైన ఊరందూరు గ్రామంలో నీలకంఠేశ్వరస్వామి ఆలయాన్ని బాగు చేసి కుంభాభిషేకం చేయటానికి మూహుర్తం ఖరారు చేస్తున్నామన్నారు. అయితే బొజ్జల కుటుంబం కంటికి కనిపిస్తున్న అభివృద్దిని చూసి దేవాలయాల అభివృద్ధికి సహాకరించాలన్నారు.

**వారు నిర్లక్ష్యం చేసారు!మేము బాగు చేస్తున్నాము: ఎంఎల్ఏ**

అనుబంధ ఆలయాలను అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శలుగుప్పించటం శోచనీయం అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ వారికి కొత్త మేడలు కావాలి దేవుళ్ళుకు మాత్రం మంచి ఆలయాలు అవరసం లేదా? అని ప్రశ్నించారు. బుధవారం పట్టణంలోని ఏడుగంగమ్మల ఆలయ ఆధునీకరణను రూ. 38లక్షలతో పునర్నిర్మాణం పనులు చేపట్టామన్నారు. అలాగే కుమారస్వామి ఆలయ ఆధునీకరణ, మహామండపం నిర్మాణానికి రూ. 2.9కోట్లతో, అలాగే ద్రౌపదీసమేత ధర్మరాజుల స్వామి ఆలయ ప్రాంగణంలో రూ. 70లక్షలతో షాపింగ్ కాంప్లేక్సు నిర్మాణానికి భూమి పూజలు జరిపినట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు సమర్ధవంతంగా పని చేసారన్నారు. ఆధ్యాత్మిక భావాలున్న శ్రీనివాసులు హయాంలో జరిగినన్ని జీర్ణోద్దారణలు ప్రతిష్టాత్మకమన్నారు. మంత్రి పదవులు అనుభవించికూడా ఈ నియోజకవర్గ నాయకుడు దేవుళ్ళ గురించి పట్టించుకోలేదని కానీ తాము భక్తిశ్రద్దలతో తమకు దేవుడు అవకాశం కల్పించినందుకు సేవలందించామన్నారు. ఈ సమావేశాల్లో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు బుల్లెట్ శ్యాం, మున్నారాయల్, రమాప్రభ, కొండూరుసునీత, లక్ష్మీ, పసల సుమతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు, ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, వేదపండితులు అర్ధగిరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నవ్వులరాజు రాజబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ప్రముఖ హాస్య నటుడు నవ్వుల రారాజు రాజబాబు 41వ వర్ధంతిని పురస్కరించుకుని గోదావరి గట్టున ఉన్న రాజబాబు విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజబాబు తమ్ముడు బాబి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ 1936 అక్టోబరు 20న రాజబాబు ఉమా మహేశ్వరరావు, రమణమ్మ దంపతులకు మొదటి సంతానంగా నరసాపురంలో జన్మించారని, నటుడిగా 750 చిత్రాల్లో నటించి ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందారన్నారు. ప్రజల మనస్సుల్లో హాస్య నటుడిగా చిరస్థాయిగా నిలిచిపోయిన రాజబాబు 1983 ఫిబ్రవరి 14న దివంగతులయ్యారని పేర్కొన్నారు. భౌతికంగా మననుంచి దూరమై 41 సంవత్స రాలైనా సినిమా అనే పదం ఉన్నవంత వరకు ఆయన ఎప్పటికీ చిరంజీవేనని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాబు స్టూడియో అధినేత ముసిని వెంకటేశ్వరరావు (బాబులు), రాజబాబు మేనల్లుడు బిఎస్ఎన్ఎల్ వాసు, పట్నాయక్, కట్టా చంద్రరావు, కాశీ లక్ష్మీ నారాయణ (బాబి), గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాపులకు అన్నిపార్టీలు సీట్లు కేటాయించాలి

### -ఓటు బ్యాంకుగా మార్చుకునే పద్ధతి మారాలి

### - అఖిల భారత కాపు జాగృతి జిల్లా అధ్యక్షురాలు కమ్మెల రజనీ శ్రీనివాసరావు

**తెనాలి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కాపులకు రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని అఖిల భారత కాపు జాగృతి జిల్లా అధ్యక్షురాలు కమ్మెల రజనీ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం తెనాలిలో ఆమె మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర వ్యాప్తంగా కాపులపై దాడులు, అక్రమ కేసులు బనాయించటం తగదన్నారు. కాపులను ఓటు బ్యాంకుగా గత ప్రభుత్వాలు వాడుకున్నాయని, ఇక నుంచి అయినా ఆ పద్ధతి మారాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఏ కాపు బిడ్డకు కష్టం వచ్చినా కాపు జాగృతి అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను కలుపుకుని వారికి తోడుగా ఉంటామన్నారు.. రాజ్యాధికారం దిశగా కాపులు ముందుకు సాగాలని రజనీ శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 16న విజయవాడలో జరిగే కాపు ప్రతినిధుల సభకు జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో పిరాటి శ్రీలక్ష్మి, చందు కనకమహాలక్ష్మి, ఇక్కుర్తి నీలిమ, దాసరి సరోజ, కమ్మెల నాగదివ్య తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న రజనీ శ్రీనివాసరావు తదితరులు

# ఓటర్ల తుదిజాబితాలో తప్పులున్నాయి

### - రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి లేఖలు

### - శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ వెల్లడి



**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓటర్ల తుది జాబితాలో అవకతవకలు జరిగాయంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి 10లేఖలు రాసినట్టు శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ తెలిపారు. ఈమేరకు లేఖలను విడుదల చేశారు. జనవరి 22న ఓటర్ల తుదిజాబితా ప్రకటించిన తర్వాత ఫామ్-6,7, 8బై8ఏ లకు సంబంధించి అనేక ఫిర్యాదులు చేయటం జరిగిందన్నారు.. ఆ ఫిర్యాదుల తాలుకూ ఎటువంటి సమాచారం ఎన్నికల సంఘం వెబ్‌పోర్టల్‌లో కన్పించటం లేదన్నారు. పేరు సరిదిద్దటం, ఓట్ల తొలగింపు, చేర్పులు లాంటి ఫిర్యాదులకు సంబంధించిన వివరాలు అప్‌డేట్ చేసేలా సంబంధిత నియోజకవర్గాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. రాజానగరం అసెంబ్లీ ఓటర్ల లిస్టులోని డబుల్, ట్రిబుల్ ఎంట్రీలను తొలగించాలని, అక్కడి ఈఆర్ఓ, ఏఈఆర్ఓలను ఆదేశించాలని కోరారు. గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 2,287 మరణించిన వారి ఓట్లు 3,318 డబుల్ ఓటల్లు తొలగించలేదని తెలిపారు.. గన్నవరం టిడిపి ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు ఆ ఓట్లు తొలగించాలని కృష్ణా జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశారని, కానీ నేటికీ వాటిని తొలగించలేదన్నారు. ఈ ఓట్లను తొలగించేందుకు జిల్లా కలెక్టర్‌కు, జిల్లా ఎనినకల సంఘం అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. చిలకలూరిపేట అసెంబ్లీలోని 134,143 పోలింగ్ స్టేషన్లలో 97 మంది చనిపోయినవారి ఓట్లు ఇప్పటికీ తొలగించలేదన్నారు.. నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్ 32లో 39 మంది చనిపోయిన వారి ఓట్లు, రెండు డబుల్ ఎంట్రీలను తొలగించలేదని పేర్కొన్నారు. చిత్తూరుజిల్లా చంద్రగిరి అసెంబ్లీలోని వివిధ పోలింగ్ స్టేషన్లలో వివిధ కారణాలతో 68 ఓట్లు తప్పుగా నమోదు చేయబడ్డాయని తెలిపారు. శృంగవరపుకోట, గంగాధర నెల్లూరు, పలమనేరు, విజయవాడ తూర్పు, విజయనగరం, రాయదుర్గం, సింగనమల అసెంబ్లీ నియోజకవర్గాల్లో చోటుచేసుకున్న అవకతవకలను లేఖల్లో ప్రస్తావించినట్టు షరీఫ్ తెలిపారు.



# అడ్డూ అదుపులేని వైఎస్సార్సీ నేతల ఇసుక దోపిడీ

### - మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు

**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి పాలనలోవిలేకరులపైదాడులు నిత్యకృత్యమయ్యాయని, విలేకరిపై వైకాపా నేతల దాడి దుర్మార్గం అని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు పేర్కొన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలను ఫొటోలు తీస్తుంటే దాడులు చేస్తారా? అని ప్రశ్నించారు..ఎన్జీటీ ఆదేశాలు సైతం లెక్కచేయకుండా వైకాపా నేతలు ఇసుక మాఫియాను నడుపుతున్నారని ధ్వజమెత్తారు.. కానీ కలెక్టర్లు మాత్రం అక్రమ మైనింగ్ జరగటం లేదని ఎన్జీటీకి నివేదిక ఇచ్చేందుకు సిద్ధపడటం సిగ్గుచేటన్నారు. ఏపిలో ఇసుక అక్రమ మైనింగ్ జరుగుతుందని హైకోర్టుకు కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ నివేదిక ఇవ్వటం వాస్తవం కాదా? అని అన్నారు. దీనికి సిఎం ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు.. వైకాపా నేతల కనుసన్నల్లోనే రాష్ట్రంలో 500 కి పైగా రీచ్‌ల్లో ఇసుక రవాణా జరుగుతోందన్నారు. 5ఏళ్లలో పేదల పొట్టకొట్టి 50 కోట్ల టన్నులు తవ్వేశారని, జగన్‌రెడ్డి ఇసుక దోపిడీకి 130 మంది భవన నిర్మాణకార్మికులు బలయ్యారని అన్నారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 48 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇసుక మాఫియాను ప్రశ్నించిన దళిత యువకుడు వరప్రసాద్‌కు శిరోముండనం చేయటం వాస్తవం కాదా? అని అన్నారు. ఇవన్నీ కలెక్టర్లకు కన్పించ లేదా అని ఆనంద్‌బాబు ప్రశ్నించారు.. ఇసుకలో దోచుకున్న డబ్బుతో ఎన్నికల్లో గెలవాలని జగన్‌రెడ్డికలలు చేస్తున్నాడన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే వైకాపా నేతలు బొక్కిన ఇసుకసొమ్మంతా కక్కిస్తామన్నారు. సదరు విలేకరిపై దాడిచేసినవారిని పోలీసులు వెంటనే అరెస్టు చేయాలన్నారు.

# కోనసీమకే కీర్తికిరీటం కానున్న బస్ కాంప్లెక్స్

### - శంకుస్థాపన చేసిన మంత్రి విశ్వరూప్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పడిన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో కోనసీమకే కీర్తి కిరీటమై జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేసేలా నూతన బస్ కాంప్లెక్స్ టెర్మినల్ను విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ మాదిరిగా అత్యాధునిక వసతులతో నిర్మించనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో సుమారు రూ.45 కోట్ల అంచనా వ్యయంతో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న అత్యాధునిక స్టేషన్ బస్సు కాంప్లెక్స్ టెర్మినలకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఏపిఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు, జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.గోపినాథ్ రెడ్డిలు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ జిల్లా స్థాయికి తగిన రీతిలో ప్రజానీకం ప్రయాణానికి సౌకర్యవంతంగా ఉండేందుకై అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు తెలిపారు. ఈ అత్యాధునిక బస్‌స్టేషన్ టెర్మినల్ నిర్మాణం కొరకు తొలి దశలో రూ. 5కోట్ల నిధులు రాష్ట్ర రవాణా శాఖ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న కాంప్లెక్స్ భవనాన్ని తొలగించి దాని స్థానే అత్యాధునిక బస్ స్టేషన్ కాంప్లెక్స్ టెర్మినలను 24ప్లాట్ ఫారాలతో పాటుగా మూడు అంతస్తులు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో టెండర్లు పిలిచి కమర్షియల్ కాంప్లెక్స్ బ్లాకులు నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రౌండ్ ఫ్లోర్ బస్ కాంప్లెక్స్ టెర్మినల్ 9 నెలల కాలంలో పూర్తి చేసి అందుబాటులో తేవడం జరుగుతుందన్నారు. మూడు అంతస్తులను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ప్లానింగ్‌తో నిర్మించి కమర్షియల్‌గా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా ఒకటి రెండు మూడు అంతస్తులను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో టెండర్లు పిలిచి కమర్షియల్ బ్లాకులను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఇళ్ళ వెంకటేశ్వరరావు, బొమ్మి ఇజ్రాయిల్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఆర్వి నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దంగేటి దోలా మణి రుద్ర, పురపాలక సంఘ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, పట్టణ అధ్యక్షులు సంసాని నాని, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, జడ్పిటిసి పందిరి శ్రీహరి రామ్‌గోపాల్, వక్ఫ్‌బోర్డ్ షేక్ అబ్దుల్ ఖాదర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.



# వెంకటాచలంలో గొంతుకోసి ఇద్దరి హత్య

### పెట్రోల్‌పోసి మృతదేహాలు దహనం.. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి

**వెంకటాచలం (నెల్లూరు) పిబ్రవరి 14 ప్రభాతవార్త** సమాజంలో రోజురోజుకు నేర స్వభావం పెరిగిపోతుంది. అందరూ మనవారే అనుకునే రోజులు పోయి ఎవరిని నమ్మాలో, నమ్మకూడదో తెలియని రోజులువాచ్చాయి. గతంతో ఇంటికి తలుపులు గట్టిగా ఉంటే దొంగల నుండి హంతకుల నుండి ప్రాణాలు కాపాడుకోవచ్చని బావించే రోజులు. అయితే మన చుట్టూ ఉండే ఎవరైనా మన ప్రాణాలు, మానాలు, తీసే రోజులు దాపురించాయి. వెంకటాచలం మండల పరిదిలోని చెముడుగుంట పంచాయతీలోని పవన్‌కాలనీలో జంట హత్యలు చోటుచేసుకున్నాయి. పవన్‌కాలనీకి చెందిన మేకల జయమ్మ (70) గంగవరపు రాజేశ్వరి (65) పవన్‌కాలనీలో నివాసం ఉన్నారు. బుజబుజ నెల్లూరు పెట్రోల్ బంకు ఎదురుగా మండల పరిదిలోని కందలపాడు గ్రామానికి చెందిన కపిర గిరీష్ అనే వ్యక్తి గత కోంత కాలంగా కురగాయలు దుకాణం నిర్వహిస్తున్నాడు. ప్రతి రోజు ఇద్దరు వృద్దులు జయమ్మ, రాజేశ్వరి గిరీష్ వద్ద కూరగాయలు కోనుగోలు చేసి తీసుకుని వెళ్లేవారు. సోమవారం సాయంత్రం కూరగాయలు కోసం అదే దుకాణానికి జంటగా వెళ్లారు. అయితే పోద్దుపోయినా ఇద్దరు ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టు ప్రక్కల గాలించిన అచూకి లభ్యం కాలేదు. దీంతో కుటుంబ సభ్యులు వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు. వెంకటాచలం సిఐ అంకమ్మరావు, శిబ్బందితో కలిసి కూరగాయలు దుకాణం వద్ద పరిశీలించగా అంగడికి తాళం వేయడంతో కపిర గిరీష్‌కు పోన్ చేయగా స్విచ్‌అఫ్‌రావడంతో గిరీష్ మీద అనుమానం వచ్చింది. దీంతో కూరగాయలు అంగడి తాళం పగల కోట్టగా పరిశీలించగా లోపల వెనుక గదిలో రక్తపు మరకలు, జయమ్మ, కళ్లజోడును పోలీసులు గుర్తించారు. వెంటనే జరిగిన సంఘటనపై జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి దృష్టికీ తీసుకోని వెళ్లడంతో నాలుగు ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి కేసు దర్యాప్తును వేగవతం చేశారు. సిసి, టీవి ఆదారంగా దర్యాప్తు చేయగా కూరగాయలు గదిలో ఇద్దరు వృద్దులను హత్య చేసి వాళ్ళ వద్ద ఉన్న బంగారం తీసుకోని మృత దేహలను ఆటోల్లో తీసుకోని వెళ్లుతున్నట్లు సిసి, టివి ఆదారంగా దర్యాప్తు చేశారు. ఆటోను ముత్తుకూరు సమీపంలోని వల్లూరు వద్ద గుర్తించారు. ఆటోను పరిశీలించగా ఆటోలో రక్తపు మరకలు ఉండడంతో హత్య జరిగినట్లు పోలీసులు నిర్ధారించుకున్నారు. దీంతో గిరీష్ కోసం పోలీసులు విచారణ చేపట్టగా విజయవాడలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు అతనిని అదుపులోకి తీసుకోని విచారించగా హత్యకు గల కారణాలు వివరించారు గిరిష్‌కు పోలీసులు వెంట పెట్టుకోని దోంతాలి సమీపంలో అటవీ ప్రాంతములో మృతదేహలను కాల్చిన ప్రదేశంకు చేరుకోని హత్యకుకారణాలు రాబట్టేరు. దీంతో తహాశీల్దార్ నెల్లూరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు పర్యవేక్షణలో శవ పంచనామ నిర్వహించారు. గిరిష్ ఒక్కటే హత్య చేశాడ,, ఇంక ఎవరైనా ఉన్నారా,, అనే విషయాలు పోలీసులు దర్యాప్తులో తేలనుంది.



మృతులు జయమ్మ, రాజేశ్వరి

# కేంద్ర మంత్రి గడ్కరితో తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి భేటీ

### తిరుపతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు




**తిరుపతి సిటీ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** నేడు ఢిల్లీలో తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మొదటగా చెన్నై నుండి అరక్కోణం, పుత్తూరు మీదుగా రహదారి విస్తరణ గురించి విన్నవించిన వెంటనే స్పందించి మంజూరు చేసినందుకు ఆయనకి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే గత కొద్ది రోజులుగా పెండింగ్‌లో ఉన్న తిరుపతి ఇంటర్ మోడల్ బస్ స్టేషన్ పనులను మొదలెట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. నాయుడుపేట సమీపంలో విన్నమల గ్రామం మీదుగా 4 లైన్ జాతీయ రహదారి 5 వెళ్తుందని ప్రస్తుతం ఇది 6 లైన్ జాతీయ రహదారిగా అభివృద్ధి చేయబోతున్నారని కిమీ 57 ర్యాంపు 1 వద్ద పరిసర గ్రామ ప్రజలు జాతీయ రహదారికి ఇరువైపులా రాకపోకలు సాగిస్తున్నారని ఇందులో వంద మందికి పైగా విద్యార్థులు పాఠశాల, హైస్కూల్, జూనియర్ కళాశాలలకు ప్రయాణిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ సచివాలయం, ఆరోగ్య క్లినిక్, రేషన్ దుకాణం, దేవాలయాలు, ప్రైవేట్ కంపెనీలు వంటి వివిధ గమ్యస్థానాలకు చేరుకోవడానికి జాతీయ రహదారిని సుమారు రెండు వేల మంది ప్రతి నిత్యం దాటుతున్నారని ప్రతి సంవత్సరం అనేక మంది విద్యార్థులు, గ్రామస్తులు రోడ్డుప్రమాదాలలో తమ ప్రాణాలను కోల్పోతున్నారని, రహదారిపై ప్రమాదాల కారణంగా గాయపడ్డ వారు కూడా గణనీయంగా ఉన్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత నాలుగు లైన్ల జాతీయ రహదారిని 6 లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రమాదాల తీవ్రత మరింత పెరుగుతుందని ఆందోళన సర్వత్రా నెలకొందని అందువలన ర్యాంప్ 1 వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేసేందుకు వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

## నేడు విజయవాడలో 'విధ్వంసం' పుస్తకావిష్కరణ

**అమరావతి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో జరిగిన విధ్వంసంపై రూపొందించిన 'విధ్వంసం' పుస్తక ఆవిష్కరణ ఈనెల 15న విజయవాడలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.. సాయంత్రం 7 గంటలకు ఎ1 కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పుస్తకా విష్కరణ చేస్తారని, తొలి ప్రతి గ్రహీతగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు..మొత్తం 185 అంశాలతో పుస్తకాన్ని రూపొందించినట్లు పుస్తక రచయిత, సీనియర్ జర్నలిస్టు ఆలపాటి సురేష్ కుమార్ తెలిపారు.

# జాతీయస్థాయి ఈతల పోటీల్లో 24 పతకాలు సాధించిన జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్లు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** గోవా పటోర్డా మార్గో స్విమ్మింగ్ పూల్ కాంప్లెక్స్‌లో మాస్టర్స్ గేమ్స్ వారు నిర్వహించిన 6వ జాతీయ ఈతల పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్ అసోసియేషన్ స్విమ్మర్లు 24 పతకాలు సాధించి తమ అద్వితీయ విజయపరంపరను కొనసాగించారు. గోవాలో 12, 13 తేదీల్లో జరిగిన ఈపోటీల్లో పాల్గొన్న జగ్గయ్యపేట స్విమ్మర్లు 11 మంది 2 స్వర్ణ పతకాలు, 11 రజిత పతకాలు, 11 కాంశ్య పతకాలను సాధించారు. ఆరుగురు మహిళలు, ఐదుగురు పురుషులు మొత్తం 11 మందితో కూడిన జట్టు కోచ్ దంపతులు పొట్లూరిత్రిన రంగారావు-లక్ష్మీ ఆధ్వర్యంలో ఎం, ఫ్రీ స్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్‌స్ట్రోక్, బటర్‌ఫ్లై లలో 400, 200, 100, 50 మీటర్ల విభాగాలలో తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. విజేతల వివరాలను కోచ్ పొట్లూరి రంగారావు బుధవారం తెలిపారు. దిడ్డి పాండు రంగారావు (65+) ఒక బంగారం, రెండు కాంశ్య పతకాలు, పొట్లూరిత్రిన లక్ష్మి (50+) రెండు రజిత పతకాలు, రాయపూడి సిహరిక (30+)



రెండు రజితం, ఒక కాంశ్యం, పి రమాదేవి (45+) ఒక బంగారం, ఒక రజితం, ఒక కాంశ్యం, కూరపాటి సరితాదేవి (40+) ఒక రజితం, ఒక కాంశ్యం, ఏనుగుల సీతారామమ్మ (50+) రెండు కాంశ్యం, తుమ్మలపు నాగమణి (40+), తుమ్మడపు నారాయణ (45+) ఒక రజితం, రెండు కాంశ్యం, యంద్రాతి రామారావు (35+) రెండు రజితం, ఒక కాంశ్యం, గంపల సాంబశివరావు (45+) రెండు రజితం, ఒక కాంశ్యం పతకాలు సాధించినట్లు వివరించారు. కాగా కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, ఒంగోలు డిఎస్‌పి మోటుపోతుల కిషోర్‌బాబు, డ్రీమర్స్ స్విమ్మర్ అసోసియేషన్ అధ్యక్షులు మందవల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టీమ్ మేనేజర్ అన్నంగిరి కళ్యాణ్, సీనియర్ జర్నలిస్ట్ యలదండి శ్రీనివాసరావు తదితరులు వీరిని అభినందించారు.

## చింతాడ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం

ఆముదాలవలస, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



శ్రీకాకుళం రూరల్ మండలం చింతాడ గ్రామ సచివాలయం పరిధిలో టి.మన్నయ్యపేట, కె.మన్నయ్యపేట, నందగిరిపేట, తురకపేట, కంచ రాపువానిపేట, సనపలవానిపేట, నాధానపురం గ్రామాల్లో 165వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యువనేత ధర్మాన రాంమనోహర్ నాయడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ప్రజల వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు వస్తున్నాయా, వలంటీర్లు సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది ఇంటింటికి వచ్చి సంక్షేమ పథకాలు యొక్క వివరాలు తెలియజేస్తున్నారా అని గ్రామస్తులకు వివరాలు అడిగి తెలుసుకుంటూ ప్రతి ఇంటికి అమలైన పథకాలను ప్రజలకు వివరిస్తున్న యువనేత ధర్మాన రామ్ మనోహర్‌నాయుడు. ఈ కార్యక్రమంలో ప్రజలతో మమేకంగా కలిసి మాట్లాడి గత ప్రభుత్వంకు మరియు ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించి, ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య దళారీ వ్యవస్థ లేకుండా మధ్యవర్తి లేకుండా, లంచాలు లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఆముదాలవలస, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ఉచిత వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కట్టాచార్యులపేట సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. బుధవారం గ్రామం లో జెమ్స్ ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిబిరాన్నిఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉచితంగా తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసి మెరుగైన వైద్యం కోసం మరికొందరిని జెమ్స్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 50 మందికి తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత, జెమ్స్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను లాభసాటిగా మార్చే ఆధునిక పద్ధతులపై ప్రణాళికలు అమలు చేయాలి

### తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు ఇచ్చే రకాలు ఉత్పత్తి

ఆముదాలవలస, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



వ్యవసాయ సాగులో రైతులను లాభసాటిగా మార్చే ఆధునిక పద్ధతులపై ప్రణాళికలు అమలు చేయాలని ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యా లయం విస్తరణ ఉప సంచాలకులు డాక్టర్ ముకుందరావు అన్నారు. పట్టణంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో 42వ శాస్త్రీయ సలహా మం డలి సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. 2024-25 సంవత్సరానికి శాస్త్రవేత్తలు చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతలకు తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు ఇచ్చే రకాల గురించి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తే తక్కువ సమయంలో పంటను తీసుకోవడమే కాకుండా కూలీల కొరత కూడా అధిగమించవచ్చని తెలిపారు. రైతులకు ఎక్కువ ఉత్పత్తి ఇచ్చే రకాలు ఎంపిక కోసం శాస్త్రవేత్తలు అనునిత్యం పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రసాయనిక ఎరువుల వాడకం వలన భూములు నిస్సారంగా మారుతున్నాయని, సేంద్రీయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని క్షేత్రస్థాయిలో చూపించాలని అన్నారు. జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ సాగుపై ఆధారపడుతున్న తరుణంలో రైతులకు ఉపయోగపడే విధంగా శాస్త్రవేత్తలు అందుబాటులో ఉండాలని సూచించారు. అనకాపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రాంతీయ సంచాలకులు పివికెమాట్లాడుతూ చెరుకు పంట విస్తీర్ణం పెరిగేలా కృషి చేయాలని అన్నారు. నాణ్యమైన బెల్లం తయారు చేసి అధిక లాభాలు పొందేందుకు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మార్కెట్‌లో బెల్లం కొనుగోలుకు మంచి గిరాకీ ఉందని ఈ ఉత్పత్తులను పెంపుదల చేయాలని తెలిపారు. అపరాల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. సమావేశంలో భాగంగా ప్రదర్శన క్షేత్రాలను శాస్త్రవేత్తలకు పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీధర్, ఉద్యాన పరిశోధనా స్థానం శాస్త్రవేత్త భగవాన్, వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి పీవీ సత్యన్నారాయణ, బి.అప్పలస్వామి, ఆత్మ పీడీ రామచంద్రరావు, కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.భాగ్యలక్ష్మి, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా గదర్ 2

గార, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఎమోషనల్ ఎంటర్‌టైనర్ గదర్ 2 ఫిబ్రవరి 18 ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. అనిల్ శర్మ దర్శకత్వంలో 2001లో వచ్చిన బ్లాక్ బస్టర్ గదర్ ఏక్‌ప్రేమ్ కథకు సీక్వెల్‌గా ఈ సినిమా తెరకెక్కిందని బాలివుడ్ యాక్టర్స్ సన్నీడియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్‌శర్మ నటించిన ఈ చిత్రం 1971 ఇండో-పాకిస్థాన్ యుద్ధంలో తారా సింగ్ (సన్నిడియోల్) ప్రయాణమే ప్రధాన ఇతివృత్తంగా తెరకెక్కిందని జైలులో ఉన్న తన కుమారుడు చరణ్‌జీత్ సింగ్ (ఉత్కర్ష్‌శర్మ)ను రక్షించడానికి పాకిస్థాన్ నుంచి తిరిగి వచ్చిన తారా సింగ్ ఎలాంటి పరిస్తితులు ఎదుర్కొన్నాడు అనేది ఈ సినిమా కథని థియేట్రికల్ రిలీజ్ సక్సెస్ తర్వాత ఫిబ్రవరి 18న సాయంత్రం 5.30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్న గదర్ 2 ప్రేక్షకులకు అదిరిపోయే వినోదాన్ని పంచడానికి సిద్ధమైందన్నారు.


## శ్రీపంచమి సందర్భంగా ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలు

నరసన్నపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



శ్రీవసంత పంచమి సందర్భంగా చోడవరం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాజాపు దమయంతి ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. 1వ తరగతి ప్రవేశ కొరకు విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు విద్యార్థులు తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్ అడపా సౌమ్య తదితరులు పాల్గొన్నారు. విజ్ఞాన్ విద్యానికేతన్‌లో..స్థానిక విజ్ఞాన్ విద్యానికేతన్‌లో సుమారు 50 మంది విద్యార్థులకు గాను నూతనంగా అక్షరాభ్యాసంను శాస్త్రోక్తంగా సత్యవర అగ్రహారానికి చెందిన వేద పండితులు వనమాలి రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతనంగా విద్యాభ్యాసం చేసిన విద్యార్థులకు ఇష్టంగా పలక బలపంను అందజేసి వారు విద్యావంతులు కావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యానికేతన్ యాజమాన్యం ఇప్పిలి జగన్నాధం, పంగ సత్యం, కలివరపు రామకృష్ణ, ఇప్పిలి రవికుమార్, బాడాన నారాయణరావు, ఉపాధ్యాయులు, సహ సిబ్బంది పాల్గొన్నారు. శ్రీజ్ఞానజ్యోతి పాఠశాలలో...వసంత పంచమి వేడుకలు మరియు సరస్వతిదేవి ఆవిర్భవించిన రోజు సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు శ్రీజ్ఞానజ్యోతి స్కూల్ మరియు జేమ్స్ ప్లే స్కూల్‌లో సుమారు 110 మంది విద్యార్థులతో తల్లిదండ్రులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. సుబ్రమణ్య స్వామి పంతులు, సర్వేశ్వరశర్మ పంతులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీజ్ఞానజ్యోతి స్కూల్ మేనేజ్‌మెంట్ బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యన్నారాయణ, పాగోటి లక్ష్మి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జగన్నాధస్వామి ఆలయానికి ఎంపీటీసీ రూ.లక్ష విరాళం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ జగన్నాధస్వామి ఆలయానికి సంతబొమ్మాళి ఎంపీటీసీ దూబ వేణు గోపా లరాజు లక్ష్మి దంపతులు బుధవారం లక్ష రూ పాయలు విరాళంగా అందించారు. ఈ ఆలయం నిర్మాణం పూర్తయి ఈ నెల 25న ప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. పెద్ద ఎత్తున జరగనున్న ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, భక్తులు సహాయ సహకారాలు అందించారు. ఇందులో భాగంగా సంతబొమ్మాళి ఎంపీటీసీ వేణు దంపతులు లక్ష రూపాయలు జగన్నాధస్వామి ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి శిమ్మ సోమేశ్వరరావు, గొలివి లక్ష్మణరావు, ధర్మాన జనార్ధనరావు, సాయిరాం ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యాదీక్ష బూనిన డీజీపురం పదో తరగతి విద్యార్థులు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం డీజీపురం జెడ్పీ హైస్కూల్‌లో వసంత పంచమి సందర్భంగా హెచ్ఎం కోత చైతన్య ఆధ్వర్యంలో బుధవారం 81 మంది పదోతరగతి విద్యార్థులు విద్యాదీక్ష చేపట్టారు. సరస్వతి ప్రార్థనతో ప్రారంభించి విద్యార్థులు ఒకరికొకరు దీక్షా కంకణాలు ధరించి పబ్లిక్ పరీక్షలు ముగిసేవరకు టీవీలు, మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉంటామని, ఆటపాటలకి, విందులు, వినోదాలకు దూరంగా ఉండి సమయం వృధా చేయకుండా చదువుపైనే దృష్టి పెడతామని ఆఖరు పరీక్ష వరకు ఈ దీక్ష కంకణం ధరించి ఆ రోజుసరస్వతి మాతకు సమర్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్రెడ్స్-వేదవాహిని ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండలస్థాయి ఇంటర్‌ఫేస్ సమావేశం

హిరమండలం/కొత్తూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన హిరమండలంలో బ్రెడ్స్-వేదవాహిని ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయి ఇంటర్ ఫేస్ సమావేశం జరిగింది. ఈ మేరకు ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.కోదండపాణి మాట్లాడుతూ బ్రెడ్స్-వేదవాహిని ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యాలను, లక్ష్యాలను, ఆవశ్యకతను హాజరైన మండలస్థాయి అధికారులకు వివరించారు. ప్రధానంగా గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను, ప్రభుత్వ పథకాలకు అర్హులై మినహాయించబడిన గిరిజన కుటుంబాలను గ్రామ వాలంటీర్లు సాయంతో ప్రాజెక్టు సిబ్బంది గుర్తించి ఆయా కుటుంబాలను సచివాలయాలతో సమన్వయపర్చి తద్వారా పరిష్కరించడమే ప్రాజెక్ట్ ప్రధాన ధ్యేయమని ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.కోదండపాణి తెలిపారు. కమ్యూనిటీ సమస్యల పరిష్కారంలో సచివాలయ సిబ్బందితో పాటు మండల స్థాయి అధికారుల సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం మండలస్థాయి అధికారులు మాట్లాడుతూ బ్రెడ్స్ వేదవాహిని ప్రాజెక్టు సిబ్బంది అందిస్తున్న సేవలు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ఏరియాలో గుర్తించిన సమస్యలు అర్హులైన లబ్ధిదారులు ఉంటే తక్షణమే మా దృష్టికి తీసుకు వస్తే వెంటనే స్పందించి పరిష్కరిస్తామని పలువురు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో బ్రెడ్స్ వేదవాహిని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జె.వెంకటరమణ, ధర్మాఆవు, సంజీవరావు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసీపీ పని అయిపోయింది

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



తెలుగుదేశం జనసేన పార్టీల కూటమి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తాయని వైసీపీ గుడారం ఖాళీ అయి పోవడం ఖాయమని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో మండలంలోని చిన్నసాన ఎంపీటీసీ నంబాళ్ల రాజశేఖర్, మాజీ సర్పంచ్ ఎండ నాగేశ్వరరావులతో పాటు 50 కుటుంబాలు వైసీపీని వీడి అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని ఎంతో మంది ముఖ్యమంత్రులు పాలించారు కాని ఇలాంటి దరిద్రపు పాలన ఎన్నడూ చూడలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని తన పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు ఆయనను నమ్మడం లేదన్నారు. చివరికి తల్లి, చెల్లెలు కూడా దూరంగా ఉండడం ప్రజలే గమనించారన్నారు. అసలు జగన్మోహన్‌రెడ్డి రాజకీయాలకే అనర్హుడని అన్నారు. మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారన్నారు. ఇప్పటికీ అమరావతే రాజధానిగా చంద్రబాబు తెలుగుదేశం పార్టీ ఏకైక రాజధాని ముక్తకంఠంతో చెబుతున్నారన్నారు. రాజధాని పేరుతో ఉత్తరాంధ్రలో భూములు ఆక్రమించుకుని 40వేల కోట్లు దోచుకున్నారన్నారు. మూడు రాజధానుల ఏర్పాటు అనుకున్నాం గాని అది నెరవేరడం లేదని వైవి సుబ్బారెడ్డి అన్నారన్నారు. ప్రస్తుత తరుణంలో అమరావతి భూములకు ధరలు పెరిగాయన్నారు. చంద్రబాబునాయుడు ఒక్క పిలుపుతో అమరావతి రైతులు 34వేల ఎకరాల భూములు ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. టెక్కలి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామన్నారు. టెక్కలిని ఒకమోడల్ నియోజకవర్గంగా తయారు చేస్తామన్నారు. చిన్నసాన ఎత్తిపోతల పథకం టీడీపీ హయాంలో ఏర్పాటు చేస్తే ఇప్పటి వైసీపీ ప్రభుత్వం సాగునీరు అందించకపోగా చివరికి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కూడా దొంగతనానికి పాల్పడ్డారని అన్నారు. అమరావతి సినిమా చూడాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీలో కలిసిన చిన్నసాన ఎంపీటీసీరాజశేఖర్ మాట్లాడుతూ ప్రగల్భాలు పలకడం రాజకీయ కక్షలతో ప్రజలను హింసించడం అదే నాయకులతో ఉండడం మా వ్యక్తిత్వాన్ని దిగజార్చుకోవడం అవుతుందని ఆ పార్టీలో ఉండలేక టీడీపీలో చేరి అచ్చెన్నాయుడు సారథ్యంలో మా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, మాజీ ఎంపీపీలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, కోటబొమ్మాళి, టెక్కలి మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, బగాది శేషు, సంతబొమ్మాళి మాజీ జెడ్పీటీసీ బాడాన రమణమ్మ, సర్పంచ్ దేవాది సింహాద్రి, కోరాడ పెద్దగోవింద, చిన్నగోవింద, నాళ్ల ఆదినారాయణ (చిన్ని) టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు తదితరులు ఉన్నారు.


## 200 మంది చిన్నారులకు సామూహిక విద్యాభ్యాసం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండలం ఎర్రాగులపేట జంక్షన్ వద్ద ఉన్న ఆదిత్య ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో ఉన్న సరస్వతి మందిరంలో వసంత పంచమి సందర్భంగా కరస్పాండెంట్ చింతు రామారావు, ప్రిన్సిపాల్ సిమ్మ అప్పన్నల ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా 200మంది చిన్నారులకు వేద పండితులు సుసరాపు అరుణ్‌కుమార్ మంత్రోచ్చరణలతో సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు బొడ్డేపల్లి పాపారావు, రాళ్లపాటి నర్సింహమూర్తి, పట్ట మల్లేశ్వరరావులు చేతుల మీదుగా అక్షరాభ్యాసం నిర్వహించారు. ఉపాధ్యాయులంతా కలిసి అక్షరాభ్యాసం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని చిన్నారుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖాధికారి 1 సంపతిరావు అప్పలరాజు ఈ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతటి కార్యక్రమం నిర్వహించిన పాఠశాల యాజమాన్యానికి ఆయన అభినందించారు. అలాగే సత్యసాయి మందిరంలో సాయిభక్తుల ఆధ్వర్యంలో చిన్నారులకు విశ్రాంత ఉపాధ్యాయులు సకలాభక్తుల విశ్వనాథం అక్షరాభ్యాసం చేయించారు. అలాగే ఊడికలపాడు శ్రీరామమందిరంలో దుర్గంపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సనపల కరుణకుమార్ ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త సనపల రమణమ్మ, తదితరులు ఉన్నారు.

## పేరాడ జన్మదినం వేడుకలకు ఆహ్వానం



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఈ నెల 16 రథసప్తమి రోజు శ్రీకాకుళం పా ర్లమెంట్ నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ జన్మదిన వేడుకల్లో పాల్గొనాలని పలువురు వైసీపీ నాయకులు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ మే రకు పొందూరు వైసీపీ సీనియర్ నాయకులు సువ్వారి గాంధీని ఆహ్వాన కమిటీ తరపున ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్‌డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సీనియర్ నాయకులు పేరాడ వెంకటరావు, మండల బూత్‌కమిటీ ఇన్‌చార్జ్ సింగుపురం వినోద్, నీలంపేట సర్పంచ్ ప్రతినిధి పట్నాన శ్రీనివాస్‌లు ఉన్నారు.

## ఘనంగా చెవిటమ్మతల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండలంలోని దంత పంచాయతీ పరిధి దాసరిపేట గ్రామంలో శ్రీచెవిటమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట బుధవారం ఘనంగా నిర్వహించారు. పురోహితుల మంత్రోచ్చరణల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమలనాభపురం, మహ సా వాబ్‌పేట, సరియాపల్లి, దంత, తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. అంతకు ముందు వారంతా అమ్మవారిని దర్శించుకున్నారు. సర్పంచ్ గొండు చాందిని మురళి, గ్రామపెద్దలు, పురజనుల ఆధ్వర్యంలో కార్యక్రమాలన్నీ సజావుగా జరిగాయి. రాత్రికి సాంస్కృతిక ప్రదర్శించారు.

## సిమెంట్ బస్తాలు వితరణ

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలో శ్రీపంచదామక్షేత్రంలో నిర్మాణం జరుగుతున్న భూగర్భ శివాలయం నిర్మాణం నిమిత్తం అదే గ్రామానికి చెందిన ఉప్పాడ నర్సింహమూర్తి దంపతులు పది బస్తాల సిమెంట్ క్షేత్రానికి వితరణ గావించారని ఉప్పాడ కనకరాజు తెలిపారు. దాతలకు వారి కుటుంబ సభ్యులకు ఆ మహాశివుని కరుణా కటాక్షాలు కలగాలని ఆయన కోరారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

## ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ ప్రత్యేక కార్యక్రమం

టెక్కలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ ఎన్‌బిఎఫ్‌సీలలో ఒకటైన ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కో.లిమిటెడ్ (గతంలో ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కో.లిమిటెడ్) తమ 6వ పశు వికాస్‌డే ని నిర్వహించింది. దేశంలో ఒకే రోజు నిర్వహించిన అతి పెద్ద పశు సంరక్షణ శిబిరమిది. ఈ శిబిరాలను 14 రాష్ట్రాల్లోని 460కి పైగా ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించారు. 1 లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు. భారతదేశంలో 8 కోట్ల కంటే ఎక్కువ కుటుంబాలు నేరుగా పాడి పరిశ్రమతో సంబంధం కలిగి ఉన్నాయి. శ్రామికశక్తిలో 70%కు మహిళలు ప్రాతినిద్యం వహిస్తున్నారు. ఈ మహిళల కృషిని స్మరించుకునేందుకు 6వ పశువికాస్ దినోత్సవాన్ని పాడిపరిశ్రమలో మహిళలు నేపథ్యంతో వేడుక చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఈఎస్‌జీ ఫ్రేమ్‌వర్క్‌లోని సామాజిక కోణాన్ని ప్రతిబింబిస్తుంది.

## అసత్య ఆరోపణలు టీడీపీకి అలవాటే

### విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి




పాతపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అసత్య ఆరోపణలు టీడీపీకి అలవాటేనని నాపై ఆరోపణలు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. నారా లోకేష్ ఎమ్మెల్యేశాంతిపై చేసిన ఆరోపణలపై ఆమె తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన శంఖారావం సభలో నారా లోకేష్ అసందర్భంగా మాట్లాడుతూ మర్యాద లేకుండా ఆరోఫలను ఆమె ఖండించారు. పాతపట్నం నియోజకవర్గ ప్రజల మర్యాదలను భూస్థాపితం చేశారు నారా లోకేష్ కలెక్షన్ కోసం, అవినీతి కోసం మాట్లాడడం అసందర్భంగా ఉందని 2011 తలసరి ఆదాయం ప్రకారం జిడిపి గ్రోత్ అత్యంత తక్కువ అని 2019-2024 ఈ 56 నెలల పాలనలో ప్రజా సంక్షేమమే పరమావధిగా జనరంజక పాలన అందించిన జగన్మోహన్‌రెడ్డి పాలనలో తేడాలను చర్చించడానికి మేము సిద్ధం మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం కాదని పాతపట్నం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో మీరు వస్తే నేను చూపిస్తానని సవాల్ విసిరారు. మహిళలను గౌరవించలేని మీరు మహిళల మనోభావాలు దెబ్బ తీస్తున్న మీరు ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు. ఈ రోజు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి సంక్షేమ పథకం మహిళలకు అందుతున్నాయని మీ ప్రభుత్వ పాలనలో ఎంత మంది మహిళలు చెప్పగలరా అంటూ ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీసీ బ్యాంకు డైరెక్టర్ మిర్యాబెల్లి శ్యాంసుందరరావు, వైసీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎస్ఎంఎ డైరెక్టర్ వెంకటరమణ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, ఎఎంసి వైస్ చైర్మన్ తాతయ్య మాస్టారు, పనుకు మోహన్, చేనేత రాష్ట్ర డైరెక్టర్ మంచు చంద్రయ్య, ఎంపీపీ దొర సావిత్రమ్మ, గేదెల సూర్యం, వైసీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇంటిహక్కు కల్పించిన జగనన్న

పాతపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ఉండేందుకు సెంటు భూమి ఇంటిస్థలం కూడా లేని నిరుపేదలకు ఇంటిస్థలంతోపాటు ఓ ఇంటివారిని చేసిన జగనన్నకు ఎప్పటికి రుణపడి ఉంటామని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. బుధవారం పాతపట్నం మేజర్ పంచాయతీ ప్రహరాజపాలెం లేఅవుట్ 1లో జగనన్న కాలనీలో తెరీషా గృహప్రవేశంలో గృహిణితో కలిసి ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు. జగనన్న పాలన పేద, మధ్య తరగతి, సామాజిక వర్గాల వారికి ఒక స్వర్ణయుగంగా చెప్పుకోవచ్చని అన్నారు.

## అభివృద్ధి అంటేనే సీఎం జగన్ : ఎమ్మెల్యే శాంతి

హిరమండలం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

రాష్ట్ర రోడ్ల అభివృద్ధి, రాష్ట్ర ప్రజలు సంక్షేమం, ప్రజాశ్రేయస్సు, విద్య, వైద్యం, రైతులు శ్రేయస్సు, మహిళల శ్రేయస్సు పథకాలు ఇలా అన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. బుధవారం ఆమె హిరమండలం మండలంలోని కల్లట గ్రామంలో రూ.100.00 లక్షల రూపాయలతో స్టేట్ డెవలప్‌మెంట్ స్కీం నిధులతో చేపట్టిన నౌతల ముఖలింగం రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి ఇంకా కొనసాగాలన్నా మళ్లీ మళ్లీ వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా కొనసాగాలని పిలుపునిచ్చారు. పాతపట్నం నియోజకవర్గ ప్రజలు రెండుసార్లు వైఎస్సార్ సీపీనే గెలిపించారని ఇప్పుడు ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో నన్ను గెలిపిస్తున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, జెసిఎస్ మండల కన్వీనర్ అంధవరం వెంకట్‌సురేష్, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, రెడ్డి జగదీష్, గేదెల సూర్యం, నక్క ఆనంద్, పి.చందు, పి.నీలామోహన్, ఎన్.కన్నబాబు, ఆర్‌అండ్‌బి అధికారులు ఎస్ఈ జాన్ సుధాకర్, ఈఈ రవినాయక్, డిఈ సాగర్, జెఈఈ బి.గోపాలరావు, ఈఓపీఆర్‌డి పి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



శ్రీపంచమి సందర్భంగా ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. స్వర్ణభారతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో చైర్మన్ చాట్లతులసీదాస్‌రెడ్డి శ్రీపంచమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. మాజీ ఎఎంసీ చైర్మన్ చాట్ల సుజాత రెడ్డి, ప్రిన్సిపాల్ ఆశి గౌరీశంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. లొద్దపుట్టి సాయివిద్యా నికేతన్‌లో 15 మంది విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఇన్‌చార్జ్ హేమలత, భూపతి, సీత, చాందిని భవాని, జ్యోతి, సౌందర్య, రేవతి తదితరులు పాల్గొన్నారు. కొండపోలమ్మ కాలనీకి చెందిన ముడియా రాంబాబు తన కుమార్తె అక్షరాభ్యాసం సందర్భంగా చిన్నారులకు పలకలు, పుస్తకాలు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వాసుదేవరావు ఆధ్వర్యంలో సరస్వతి పూజ నిర్వహించారు.

## రోడ్డు పనులకు భూమిపూజ



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

టి.బరంపురం పంచాయతీ కె.శాసనాం గ్రామంలో రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. 5లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో చేపట్టనున్న సిసిరోడ్డు నిర్మాణానికి ఎంపీపీ బోర పుష్ప భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## వాలెంటైన్స్ డే కానుకగా..

# 'ఉషా పరిణయం' ఫస్ట్‌లుక్

తెలుగు సినీ రంగంలో దర్శకుడిగా తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకున్న దర్శకుల్లో కె.విజయ భాస్కర్ ఒకరు. మళ్లీ ఓ సరికొత్త ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌చిత్రానికి శ్రీకారంచుట్టారు.. ఆయన స్వీయ దర్శకత్వంలో ఉషా పరిణయం రూపొందుతోంది.. బ్యూటిఫుల్ టైటిల్‌తో ఈచిత్రాన్నినిర్మిస్తునానననరు.. క్రాఫ్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై విజయభాస్కర్ స్వీయ



దర్శకత్వంలో రూపొందుతోంది.. ఈచిత్రంలో విజయ్‌భాస్కర్ తనయుడుశ్రీకమల్ హీరోగా నటిస్తునానననరు. తాన్వీ ఆకాంక్ష హీరోయిన్.. ఈమె తెలుగమ్మాయే.. ఈచిత్రంతో హీరోయిన్‌గా పరియం కాబోతోంది.. వాలెంటైన్స్ డే సందర్భంగా ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఇప్పటి వరకు జరిగిన చిత్రీకరణతో టాకీపార్ట్ పూర్తయిందని తెలిపారు.. త్వరలోనే పాటల చిత్రీకరణ జరుగుతుందని, అందుకు విదేశాలకు వెళ్తున్నట్టు తెలిపారు. ఆర్ఆర్ ధ్రువన్ సంగీతం అందిస్తున్నారు.

# 'కాలం చెప్పిన కథలు'

ఎస్ఎం4 ఫిలిస్ పతాకంపై బేబీ షాన్వీ , శ్రీషాలిని సమర్పణలో సాగర్, వికాస్, అభిలాష్, రోహిత్, రవితేజ, హరి, శృతిశంకర్ ,విహారిక చౌదరి,. ఉమ, తదితరులు తారాగణంగా ఎంఎన్‌వి సాగర్ స్వీయ రచన, దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'కాలం చెప్పిన కథలు'. ఫ్యామిలీ, లవ్, సస్పెన్స్ జోనర్‌లో తెరకెక్కుతోంది.. ఈచిత్రం టీజర్ విడుదల వేడుక ఫిల్మ్‌ఛాంబర్‌లో ఘనంగా జరిగింది.. పీపుల్స్ మీడియా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీధర్ టీజర్‌ను విడుదల



చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. ప్రతి ఒక్కరి జీవితంలో కాలం కొనినన కథలు రాస్తుందన్నారు. సాగర్‌గారు మంచి టైటిల్ ఎన్నుకోవటం సంతోషం అనాననరు.. ఇక్కడే సగం విజయం సాధించారనితెలిపారు.. అలాగే ఒక్క కథతోకాకుండా పలు కథలను కలిపి సినిమాగా రాసుకోవటం నిజం హేట్సాఫ్ అని పేర్కొన్నారు. తన ప్రొడక్ట్ మీద ఎంతో నమ్మకం ఉంటే తప్ప ఇంతధైర్యం చేయరన్నారు. తప్పకుండా ఈసినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలోచిత్ర రచయిత , దర్శక, నిర్మాత సాగర్ తదితరులు ప్రసంగించారు.

# ఎమోషనల్ థ్రిల్‌తో 'రామం రాఘవం'

స్లేట్ పెన్సిల్ స్టోరీస్ పతాకంపై ప్రభాకర్ అరిపాక సమర్పణలో పృధ్వీ పొలవరపు నిర్మాణంలో తెరకెక్కుతున్న ద్విభాషా చిత్రం రామం రాఘవం.. నటుడు ధనరాజ్ మొదటిసారి దర్శకత్వం వహిస్తున్న ఈసినిమాలో ప్రముఖ నటుడు సముద్రఖని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ప్రేమికుల రోజు సందర్భంగా చిత్రం గ్లిమ్స్‌ను హీరో ఉస్తాద్ రామ్ పోతినేని తన ట్విట్టర్ ఖాతాలో విడుదల



చేశారు.. ఈచిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు.. ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ మీడియా గ్లిమ్‌ను రిలీజ్ చేశారు.. ధనరాజ్ నటుడిగా బిజీగా ఉన్నా, మంచికథను ప్రేక్షకులకు చెప్పాలనే ఉద్దేశనయంతో రామం రాఘవం సినిమాను తీశారాననరు.. గ్లిమ్ చాలా ఆసక్తికరంగా ఉందన్నారు. ఎమోషనల్ జర్నీతో రాబోతున్న ఈచిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు. మోక్ష, హరీష్ ఉత్తమన్,సత్య, పృధ్వీ, శ్రీనివాసరెడ్డి తదితరులు నటిస్తున్నారు.

# 'డియర్ ఉమ' టీజర్



ఓ తెలుగమ్మాయి. తెరపై హీరోయిన్‌గా కన్పించటం.. అందులోనూ నిర్మాతగా వ్యవహరించటం దానికి మంచి అన్నట్టుగా కథను అందించటం అంటే మామూలు విషయం కాదన్నారు.. ఇలా అఇపుడు మనసుని రెడ్డి తన బాహుబలి ఆకట్టుకుం టోందన్నారు. అందమైన ప్రేమ కథాచిత్రంఆ డియర్ ఉమ రాబోతోంది.. టీజర్‌తో స్పష్ట మైంది. ప్రముఖ ఈ మూవీ షూటింగ్ పూర్తయిందని మేకర్స్ తెలిపారు.. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలనే పూర్తి చేసుకుని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు.



# అందాల భామ వాలెంటైన్స్ డే పోస్ట్

లావణ్య త్రిపాఠి .. ఇటీవల మిస్ ఫర్ఫెక్ట్‌తో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మెప్పించింది.. ప్రేమికుల రోజున తన అనుచరులకు హృదయపూర్వక సందేశంతో ప్రేమ, ఆనందం పంచింది.. ఎరుపు రంగు దుస్తుల్లో అందమైన ఫొటోషూట్‌తో ఆకట్టుకుంది.. గులాబీ ఆకృతి గలరెడ్ క్రాప్ టాప్‌లో మ్యాచింగ్ స్కర్ట్‌తో జతచేసిన, లావణ్య తన ఫొటోకు క్యాప్షన్‌కూడ పెట్టింది.. 'ప్రేమ యొక్క రంగు ఎరుపు,, ఒక్క మాట కూడ మాట్లాడకుండా గొప్పగా వాలెంటైన్స్ డే శుభాకాంక్షలు.. అంటూ పోస్ట్ చేసింది. ఈపోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది.

# రక్షిత అట్లూరి, కోమలి జోడీగా 'శశివదనే'

పలాస 1978 లో అద్భుతమైన నటనతో అందరి ప్రశంసలు అందుకున్న రక్షిత అట్లూరి .ఇపుడు పూర్తి ప్రేమ కథా చిత్రంతో రాబోతున్నారు.. రక్షిత్ అట్లూరి హీరోగా కోమలి హీరోయిన్‌గా శశివదనే.. అనేసినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. రచయిత, దర్శకుడు సాయి మోహన్ ఉబ్బన చేసిన ఈచిత్రాన్ని అహితేజ బెల్లంకొండ నిర్మించారు.. ఇది ఎజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్‌విఎస్ స్టూడియోస్ ప్రై.లి సంయుక్తంగా నిర్మించాయి.. శశివదనే సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్



ఆకట్టుకుంటోంది.. టీజర్‌తో ఈచిత్రం ఎలా ఉంటుంది? మళ్లీ గోదావరి జిల్లాల అందాలను ఎలా చూపించబోతున్నారు. అనేదానిపై ఓ స్పష్టత ఇచ్చింది. ఇక ఇపుడుఈచిత్రానికి సంబంధించిన విడుదల తేదీని ప్రకటించారు. ఈమేరకు రిలీజ్ చేసిన పోస్టర్ ఆకట్టుకుంది.. ఏప్రిల్5న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. మనసులోపుట్టేప్రేమ మచ్చలేనిదైతే, ఆ ప్రేమకు మరణం కూడ మనతోనే అనే డైలాగ్ ఆ పోస్టర్‌మీద హైలెట్‌గా నిలిచింది. రంగస్థలం మహేష్, శ్రీమాన్, జబర్దస్త్ బాబీ, ప్రవీణ్‌యండమూరి ,దీపక్ ప్రిన్స్, కీలక పాత్రల్లో నటించారు.

# భూములిచ్చిన రైతుల సంఘర్షణ

వాస్తవ సంఘటనల ఆధారంగారూపొందిన చిత్ర 'రాజధాని ఫైల్స్'., శ్రీమతి హిమబిందు సమర్పణలో తెలుగువన్ ప్రొడక్షన్స్ పతాకంపై భాను దర్శకత్వంలో కంఠంనేని రవిశంకర్ ఈచిత్రాన్ని నిర్మించారు.. అఖిలన్, వీణ, వినోద్‌కుమార్,. వాణీ విశ్వనాథ్ కీలక పాత్రలు



పోషించారు.. ఈనేపథ్యంలో దర్శకుడు భాను తదితరులు మాట్లాడారు.. అమరావతి ఫైల్స్‌ను రాజధాని ఫైల్స్‌గా మార్చటానికి కారణం అని ప్రశ్నించగా, మొదట అమరావతి ఫైల్స్ పేరుతోనే తీశామన్నారు.. సెన్సార్‌కు వెళ్లినపుడు ఫిక్షనల్ చేస్తేనే సెన్సార్ కంప్లీట్ చేశామన్నారు. ఇది రాజకీయచిత్రంకాదని, ప్రజల చిత్రమని మరోసారిస్పష్టంగా చెబుతున్నానని తెలిపారు. ఇది రైతుల కథ అని, వారి జీవితాల్లోకి వచ్చి, ఇబ్బంది పెట్టిన వారి పాత్రలను మాత్రమే తీసుకున్నామని తెలిపారు. ఇబ్బంది పెట్టిన వారి పాత్రలను నేనే తీసుకుంటానని తెలిపారు.. అమరావతికి వెళ్లి బాధిత రైతులతో ఈ సినిమా చిత్రీకరణ చేశారన్నారు. నిజమైన సంఘటనల ఆధారంగా సినిమా చేసినప్పుడు సంఘటన ఎదుర్కొన్న వారే వచ్చి బాధితులే తమ పాత్రలని పోషించారన్నారు.

# 'మిస్టర్ బచ్చన్' స్పెషల్ పోస్టర్

మాస్‌మహారాజా రవితేజ , హరీశ్ శంకర్ దర్శకత్వంలోరూపొందుతున్నచిత్రం మిస్టర్ బచ్చన్'.. ఇంటెన్స్ క్యారెక్టర్‌లో రవితేజ కన్పించబోతున్నారు.. ఈచిత్రంలో భాగ్యశ్రీ బోర్సేతో అందమైన లవ్ ట్రాక్‌ఉంటుంది.. వాలెంటైన్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ, రవితేజ, భాగ్యశ్రీ ఒకరికొకరు ఆప్యాయంగా కౌగిలించుకున్ననట్టు చూపించే రొమాంటిక్ పోస్టర్‌ను విడుదలచేశారు. ఈమ్యూజికల్ మాస్ కాంబోలో రూపొందిన ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై



నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ఇటీవల యూనిట్ కారంపూడిలో షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది. ఈచిత్రానికి సంబంధించి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మిక్కీజె.మేయర్ సంగీతం అందిస్తున్నారు.

# '8 వసంతాలు' టైటిల్‌తో

మోస్ట్ సక్సెస్‌ఫుల్ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ హైబడ్జెట్‌లో స్టార్ హీరోల సినిమాలను నిర్మించటంతోపాటు ఆసక్తికరమైన వినూత్నమైన కాన్సెప్ట్‌లతో కూడిన చిత్రాలన్నీ రూపొందిస్తున్నారు.. వాలెంటైన్స్‌డే సందర్భంగా ఫణీంద్ర నర్సెట్టితో కొత్త చిత్రాన్ని అనౌన్స్‌చేశారు.. అవార్డు విన్నింగ్ బ్లాక్‌బస్టర్‌ఫిల్మ్ మధురంతీసి, మను సినిమాతో తన ఫీచర్‌ఫిల్మ్



దర్శకుడిగా అరంగేట్రం చేసిన ఫణీంద్ర 8 వసంతాలు అనే మరో ఆసక్తికరమైన చిత్రంతో రాబోతున్నారు.. ఈచిత్రం 8 స్ప్రింగ్స్ .. ఈ న్యూ ఏజ్ రొమాన్స్ డ్రామా అన్నారు. ఇది 8 సంవత్సరాలకాలంలో కాలక్రమానుసారంగా సాగే కథనం అన్నారు. ఒక అందమైన యువతి జీవితంలోని ఒడిదుడుకులు, ఆసక్తికరమైన ప్రయాణాన్ని చెప్పనుందని అన్నారు. టైటిల్, టైటిల్ పోస్టర్‌తో దర్శకఉడు తన వినూత్న కోణాన్ని చూపించారు.. నవీన్‌యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈచిత్రం టైటిల్ పోస్టర్ అసక్తిని రేకెత్తించాయి.. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



# ముద్దుగుమ్మల సరదా అల్లరి..

స్నేహం అనేది చాలా రిలీఫ్ ఇస్తుందనే విషయం తెలిసిందే..బిజీలైఫ్‌లో ఒత్తిడిని ఒకింత దూరం చేస్తుందని అంటుంటారు..ఇదిలా ఉండగా, బాలీవుడ్ ముద్దుగుమ్మలు సోషల్‌మీడియాలో ఇటీవల వారి స్నేహం పెద్దగా చర్చనీయాంశమైంది... దిశాపటానీ, మౌనీరాయ్ స్నేహానికి సంబంధించిన ఫొటోలు అభిమానుల్లో వైరల్‌గా మారాయి.. ఇద్దరూ కలిస్తే చాలు... అక్కడ బోలెడంత సందడే సందడి... జాయ్‌ఫుల్ లైఫ్‌కు అర్థంలా నిలిచింది.. స్నేహానికి అర్థం ఈ ఇద్దరు ముద్దుగుమ్మలు అనే టాక్ విన్పిస్తోంది. విదేశాల్లో ఓ అవార్డుల వేడుకకు వెళ్లి అక్కడ ఒకే వేదికపై కలుసుకున్నప్పటి నుంచి ఇద్దరి మధ్యన స్నేహం మొదలైంది.. ఆ స్నేహంలో మాధుర్యాన్ని ఈ ఇద్దరూ ఆస్వాదిస్తూ రోల్‌మోడల్‌గా నిలిచారు.. తాజాగా మౌనిరాయ్, దిశాపటానీ స్నేహానుబంధానికి ఫొటో ఒకటి ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది.. ఇద్దరూ ముసిముసి నవ్వులతో ఆనందంగా కన్పిస్తున్నారు.. ఇదిలా ఉండగా ఈ ఇద్దరూ బాలీవుడ్‌లో తమదైన ముద్ర వేశారు..అంతేకాదు కుర్రకారుమనసు దోచుకున్నారు..

# జగన్‌ని చూస్తే పిట్టల దొర గుర్తుకొస్తున్నాడు..!

## శంఖారావం సభలో నారా లోకేష్

బొబ్బిలి, ఫిబ్రవరి14 ప్రభాతవార్త

జగన్‌ని చూస్తుంటే పిట్టల దొర గుర్తుకొస్తున్నాడని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. పిట్టలదొర చెప్పిన చందంగా కథలు చెబుతున్నాడే గానీ వాస్తవంలో ఒక్కటి కూడా అమలు కావడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు కొత్తగా ఆడుదాం ఆంధ్రా అనే పేరు పెట్టి నాటకాలు ఆడుతున్నాడని ఆక్షేపించారు. ఆడుదాం ఆంధ్రా అనే పేరిట జగన్ ఆడుతున్న డ్రామాకి ప్రజలు ఇక చాల్లే అని అంటున్నారని అపహాస్యం చేశారు. బుధవారం బొబ్బిలి నియోజకవర్గంలో జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపైనా, జగన్‌పైనా విమర్శలు, ఆరోపణాస్త్రాలు సంధించారు. జగన్‌ను ఫిటింగ్, కటింగ్ మాస్టర్‌గా ఆయన అభివర్ణించారు. తనపై ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదేలా అంటూ సెటైర్ వేశారు. తప్పు చేసిన వారి పేర్లు తన రెడ్ బుక్‌లో ఉన్నాయని, ఎవర్నీ వదిలి పెట్టనని, వడ్డీతో సహా చెల్లిస్తానని ఆయన ఈ సందర్భంగా పరోక్షంగా వైసీపీ నేతలను హెచ్చరించారు. బొబ్బిలి ఇన్‌ఛార్జ్ బేబీనాయన మాట్లాడుతూ లోకేష్‌ను కలిశాక జీవితాంతం టీడీపీతో ప్రయాణం చేయాలని నిర్ణయించుకున్నానన్నారు. జగనన్న మందు ప్రభావం వల్ల రాష్ట్రంలో అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయని ఆరోపించారు. టీడీపీ–జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో క్యాన్సర్ ఆస్పత్రి మంజూరు చెయ్యాలని ఈ సందర్భంగా ఆయన లోకేష్‌ను కోరారు. అదానీ, అంబానీలకు మించిన అభిమానం, ఆదరణ తమకు బొబ్బిలి నియోజకర్గంలో లభించిందని, ఇందుకు ప్రజలకు రుణపడి ఉంటామని ఆయన పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు పేదలకు, పెత్తదార్లకు మధ్య జరిగే యుద్ధం అని జగన్ అంటున్నారని, కానీ దేశంలోనే ధనిక సీఎం జగనేనని అన్నారు.చెప్పిన అబద్ధాన్నే జగన్ పదే పదే చెబుతూ నిజమనే భ్రమలో పడేస్తున్నారని విమర్శించారు. టీడీపీ–జనసేనకు చెందిన పలువురు నాయకులు, కార్యర్తలు కూడా ఈ సభలో పాల్గొన్నారు.

# రానున్నది మళ్ళీ వైఎస్సార్ ప్రభుత్వమే : ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



రానున్నది మళ్ళీ వైఎస్సార్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని ఆకులడిపో ప్రాంగణంలో వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అక్కా చెల్లమ్మల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఎస్.కోట మండలంలో మొత్తం 1312 స్వయం సహాయ సంఘాలలో గల 14,255 మంది మహిళలకు సుమారుగా ఏడు కోట్ల 82 లక్షల 90 వేల రూపాయలు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. కరోనా వంటి మహమ్మారి వల్ల రెండు సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి అల్లకల్లోలంగా ఉన్నా కూడా ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్ కుల, మత పార్టీలకు అతీతంగా ప్రతి ఏడాది కూడా చెప్పిన సమయానికి మీ మీ ఖాతాలలో క్రమం తప్పకుండా జమ చేయడం జరుగుతూ వచ్చిందన్నారు. ఇదంతా కూడా జగనన్నకు అక్కా చెల్లమ్మలైన మీమీద ఉన్నటువంటి అమితమైన ప్రేమ వల్లనే చేస్తున్నారన్నారు. మహిళలు ఎందులోనూ తీసిపోకూడదని వారు ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే జగనన్న లక్ష్యమన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా జగనన్న పని చేస్తున్నారని మళ్ళీ జగనన్నని సీఎంగా గెలిపించుకోవడానికి మనం అందరం సిద్దంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ వేచలపు చినరామునాయుడు, స్టేట్ ఫోక్ అండ్ కల్చురల్ అధ్యఓఉడు మోపాడ కుమార్, వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, ఎస్.కోట పట్టణ అద్యఓఉడు రహమాన్, పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, నాయులు కొట్టాం శానాపతి చంద్రరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు కార్యకర్తలు, వాలంటీర్లు గృహ సారధులు, మహిళలు, తదతరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుడుబండిపై సీఎం జగన్‌కు ఫిర్యాదు ఎమ్మెల్సీ

శృంగవరపుకోట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ఎమ్మెల్యే కడుబండి ప్రవర్తనపై సీఎం జగన్‌కు ఫిర్యాదు చేశామని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. బుధవారం మండలంలోని రేళ్ళపాలెంలోని కోటమ్మతల్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మంగళవారం విజయవాడలో ముఖ్యమంత్రి జగన్‌ను కలిసి నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులు వివరించామన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఎమ్మెల్యే కడుబండి ప్రవర్తనతో నియోజకవర్గంలోని కార్యకర్తలు విసిగిపోయిన విషయం కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులు ఎమ్మెల్యే వలస నియోజకవర్గంలోని పార్టీకి జరిగిన నష్టం నియోజకవర్గంలో గల చాలా మంది ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ప్రవర్తనను పలుమార్లు పార్టీ పెద్దలదృష్టికి తీసుకెళ్ళినా సరే పరిస్థితిలో మార్పు లేదన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆభ్యర్థిత్వంతో పార్టీ గెలిచే అవకాశాలు లేని కారణం దృష్ట్యా తాము ఆయన కోసం పని చేయలేమని ముఖ్యమంత్రి జగన్‌కు స్పష్టం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎంపిపి సండి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి సుధారాజు,. స్థానిక సర్పంచ్ జె.కృష్ణమ్మ, తదతరులు పాల్గొన్నారు.

# నూతన గోడాన్‌ను ప్రారంభించిన : ఎమ్మెల్యే

రామభద్రపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో సుమారు 36 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఐదు గోదాములు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ కషాపు ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, పిఎసిఎస్ అధ్యక్షుడు కిర్ల శేఖర్, డిసిసిబి సీఈఓ జనార్ధనరావు, జెసీఎస్ కన్వీనర్ చింతల సింహచలం, డైరెక్టర్లు పువ్వల వెంకటరమణ, మండల సన్యాసిరావు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ప్రదర్శన సాల్కర్‌షిప్‌కు అర్హత సాధించిన తాటిగూడ విద్యార్థులు

గరివిడి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండలంలోని తాటిగూడ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇన్‌స్పైర్ ప్రదర్శన సాల్కర్‌షిప్ పొందేందుకు అర్హత సాధించారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలకు చెందిన దన్నాన మనోజ్ నాయుడు, రాయల మనిషా, కెల్ల గీతికలు సైన్స్ ప్రాజెక్టుకు తయారు చేసేందుకు అర్హత సాధించారు. కేంద్రం ప్రభుత్వం ముగ్గురు విద్యార్థులు ఒక్కొక్కరి ఖాతాల్లో పది వేలు రూపాయలు చొప్పున జమ చేయనుంది. ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ప్రదర్శన ప్రాజెక్టుల రూప కల్పనకు తమ పాఠశాల విద్యార్థులు అర్హత సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలమూరు సత్యశ్రీనివాస్, ఎం.శంకరరావు, తల్లిదండ్రులు కమిటీ ఛైర్మన్ వి.గౌరినాయుడు, సర్పంచ్ యడ్ల వెంకటలక్ష్మి రమణమ్మ, యడ్ల అప్పారావు తదితరులు హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు.

# తహశీల్దార్‌కి ఉద్యోగుల మెమోరాండం

గజపతినగరం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



తమ ఉద్యమ కార్యాచరణలో భాగంగా గజపతినగరం తాలూకా ఏపీ ఎన్జీవోల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.పైడన్న, మంత్రి రమణ ఆధ్వర్యంలో ఉద్యోగులు బుధవారం స్థానిక ఉప తహశీల్దార్ సత్యనారాయణ తమ మెమోరాండం అందజేశారు. ప్రభుత్వం తక్షణమే తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమం కార్యాచరణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో 42 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం

లక్కవరపుకోట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాలలో బుధవారం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో 42 మంది విద్యార్థులకు వేద పండితులు అక్కాజోష్యుల శ్రీహరిశర్మ అక్షరాభ్యాసం చేయించారు. ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.రమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలుత కరస్పాండెంట్ సంగం వెంకప్రదీప్, హారిక దంపతులచే సరస్వతీదేవి పూజ, హోమం చేయించారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ రాజు మాస్టార్, ఉపాధ్యాయులు డి.రామసత్యం, ఎం.సత్యనారాయణ, టి.శ్రీనివాసరావు, పి.వెంకటరావు, ఎ.మంజులత, కె.కల్ప, కె.కనకలక్ష్మి, కె.కనకమహలక్ష్మి, ఎస్.అశ్విని, భవాని, వి.పైడిరాజు, కె.వెంకటలక్ష్మి, జి.చాయ, జి.హేమ, జి.సంద్య, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శంఖారావం సభను విజయవంతం చేయండి

గజపతినగరం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం సభను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ కోరారు. గజపతినగరంలో టీటీపీ పార్టీ కార్యాలయంలో బుధవారం బొండపల్లి మండలంలో గల టీడీపీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భం గా శివరామకృష్ణ మాట్లాడుతూ గంట్యాడ మండలంలో గల గంట్యాడ గ్రామంలో శుక్రవారం సాయంకాలం శంఖారావంలో భాగంగా యువనేత నారా లోకేష్ బహిరంగ సభ నిర్వహించబడటం జరుగుతుందని ఈ సభకు అధిక సంఖ్యలో తెదేపా నాయకులు, కార యకర్తలు, అభిమానులు, తరలి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన ప్రభుత్వం రావడం ఖాయమని స్పష్టం చేశారు. గ్రామాలలో అభివృద్ధి శూన్యమని, నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని ఈ నేపథ్యంలో రాష్ట్ర భవిష్యత్‌కు చంద్రబాబు గ్యారంటీ ఇవ్వడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. యువతీ, యువకులు జనసైనికులు బహిరంగ సభకు తరలిరావాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ కోరారు. ఈ సమావేశంలో బొండపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షుడు పైల శ్రీనివాసరావు, సీనియర్ టీడీపీ నాయకులు దాసరి శ్రీనివాసరావు, కనకరాజు, తాళ్లపూడి అప్పలనాయుడు వై.పైడపునాయుడు, ఎస్.శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ జంక్షన్ ఆంజనేయస్వామి గుడిలో హుండీ చోరీ

లక్కవరపుకోట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎల్.కోట విశాఖ అరుకు ప్రధాన రహదారి పక్కన హాస్టల్ జంక్షన్ వద్ద మండలంలోనే అతి పెద్ద ఆంజనేయస్వామి విగ్రహం వద్ద భక్తులు కానుకలు వేసేందుకు ఏర్పాటు చేసిన హుండీని మంగళవారం రాత్రి ఎవరో గుణపాలతో తాళాలు పగుల గొట్టి చోరీ చేశారని ఆలయ కమిటీ సభ్యుడు తరిని వెంకటరమణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. హుండీలో పది వేలు వరకు నగదు ఉండవచ్చని ఫిర్యాదులో పేర్కొన్నారు. నడిరోడ్డు మీద ఉన్నా ఆలయం హుండీలో చోరీ జరగడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. చుట్టూ షాపులు ఉన్నాయి. వాటిలో విలువైన సామానులు నగదు కూడా ఉండవచ్చని ఈ దొంగనంతో షాప్‌ల యజమానులు షాప్‌ల్లో దొంగలు పడతారేమోనని భయపడుతున్నారన్నారు. పోలీసులు ఈ విషయం తెలిగ్గా తీసుకోకుండా దొంగలని పట్టుకుని శిక్షించాలని పోలీసులని కోరారు.

# శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లమ్మవారిని దర్శించుకున్న ప్రదీప్‌నాయుడు, సిరిసహస్ర దంపతులు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లమ్మవారి నూతన ఆలయ శిఖర,విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం వైభవంగా జరిగింది. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అల్లుడు బడ్డుకొండ ప్రదీప్ నాయుడు, కుమార్తె సిరి సహస్ర బుధవారం అమ్మవారిని దర్శించుకుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో సా ్వగతం పలకడంతో పాటు దంపతులతో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా ప్రదీప్ నాయుడు, సిరి సహస్ర పైడి తలమ్మ వారికి పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమలు సమర్పించారు. ఉమ ్మడి విజయనగరం జిల్లా ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని వారిరువురూ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. దర్శనం, పూజల అనంతరం దంపతులు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

# ఉద్యోగులు ప్రభుత్వంలో బాగస్వాములే : జడ్పీ ఛైర్మన్

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



ఉద్యోగులు ప్రభుత్వంలో ఒక భాగమేనని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. వారి సమస్యల పరిష్కారం పట్ల ఎల్లప్పుడూ ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలో జిల్లా పరిషత్ నిధులు సుమారు తొమ్మిది లక్షలతో ఆధునీకరించిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ భవనాన్ని ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడానికి ఉద్యోగుల సంపూర్ణ సహకారమే కారణమన్నారు. ఉద్యోగుల సహకారం లేనిదే ఏ కార్యక్రమం కూడా ముందుకు సాగదని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగులకు ఏ సమస్య వచ్చిన పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మినిస్టీరియల్ భవనాన్ని అన్ని వసతులతో తీర్చిదిద్దారని ఉద్యోగులను అభినందించారు. భవన నిర్వహణలో ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో కె.రాజకుమార్, పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, చింతాడ మురళీ, కె.బి.శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# మైనారిటీ సంక్షేమ అధికారిగా బాద్యతలు చేపట్టి శామ్యూల్‌జాన్

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



జిల్లా మైనారిటీ సంక్షేమాధికారిగా రుద్రపాటి శామ్యూల్‌జాన్ బుధవారం తమ కార్యాల యంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. పార్వ తీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో కూడా మైనారిటీ అధికారిగా వ్యవహరించారన్నారు. మన్యం జిల్లాలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా పని చేసిన ఆయన చేసుకున్న అభ్యర్థన మేరకు జిల్లా మైనారిటీ సంక్షేమాధికారిగా నియమిస్తూ ఆ శాఖాధికారి ఎ.ఎం.డి ఇంతియాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. మైనారిటీ సంక్షేమాధికారిగా బాధ్యతలు చేపట్టి శామ్యూల్‌ను ఆశాఖాధికారులు, మైనారిటీ సభ్యులు అభినందించారు.

# నవజీవన ట్రస్టు అధికారిణికి అవార్డు ప్రధానం

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



నవజీవన ట్రస్టు చేస్తున్న సేవలను కొనియాడుతూ అదే విభాగానికి చెందిన తిరుపతిలో ఉన్న బ్లయిండ్ రిలీఫ్ సెంటర్ స్థాపించి 48 సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా రాష్ట్రంలో ఉన్నటువంటి స్వచ్ఛంద సంస్థల పనితీరును పర్యవేక్షిస్తూ బాగా పని చేసిన సంస్థలకు నజీవన ట్రస్టు పౌండర్ అండ్ అధ్యక్షులు డాక్టర్ కె.శ్రీధర్ అచార్య అవార్డు ప్రదానం గావించారు. అందులో భాగంగా నవజీవన్ ట్రస్టు అధ్యక్షురాలు చిక్కాల చిన్నమ్మకు అరుదైన అవకాశం దక్కింది. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించి మెమోంటోను అందజేశారు. ఇదే విధానాన్ని కొనసాగిస్తూ సంస్థకు మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని కోరారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# నారా లోకేష్‌ను కలిసిన గురాన అయ్యలు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న శంఖారావం కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉమ్మడి విజయనగరం జిల్లాకు వచ్చిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను జనసేన నేత గురాన అయ్యలు పార్వతీపురంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నారాలోకేష్‌ను శాలువతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. అనంతరం వీరివురు ఉమ్మడి జిల్లాలో పార్టీ పనితీరు, భవిష్యత్‌లో పార్టీ నడవడిక తదితర విషయాలపై కొద్దిసేపు పిచ్చాపాటిగా మాట్లాడుకున్నారు. ఏది ఏమైనప్పటికీ తెలుగుదేశం, జనసేన కలిసి అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని నారా లోకేష్ గురాన అయ్యలకు సూచించారు. ఇందుకు తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు సిద్దంగా ఉన్నారని ఈ సందర్భంగా లోకేష్‌కు అయ్యలు తెలిపారు.

# నారా లోకేష్‌ను కలిసిన కోట్ల సుగుణాకరరావు

విజయనగరం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి



శంఖారావం కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉమ్మడి విజయనగరం జిల్లా పర్యటనకు వచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను టీడీపీ నాయకుడు కోట్ల సుగుణాకరరావు బుధవారం పార్వతీపురంలో మర్యాద పూర్వకంగా కలిశారు. దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులతో పాటు చీపురుపల్లిలో గురువారం జరుగనున్న శంఖారావం సభ ఏర్పాట్ల గురించి లోకేష్‌కు ఈ సందర్భంగా కోట్ల సుగుణాకరరావు వివరించారు.

# తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి పది లక్షల విరాళం

గరుగుబిల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



తోటపల్లి ఆలయ పునర్నిర్మాణానికి పది లక్షల విరాళం టిటిడిఎస్‌టి అకౌంట్‌లో జమ అయ్యింది. ఈ అమౌంట్ కూడా మనకు మొట్టమొదటి సారిగా 20 లక్షలు విగ్రహాలు విరాళం ఇచ్చిన విశాఖపట్నానికి చెందిన స్ఫూర్తి ప్రదాత మునగపాటి వైష్ణవి ద్వారా వచ్చిన సహాయమే వారి అక్క భర్త సుబ్బారాజు నడుతుప్ప మ్యాట్రిక్స్ కంపెనీ నుంచి విరాళం చేసినట్లు తెలిపారు. దాతలకు హృదయ పూర్వ కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాలలో తాగునీటి సౌకర్యం కల్పించాలి

గరుగుబిల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ అధ్యక్షతన గ్రామీణ తాగునీటి సౌకర్యాల సమావేశం నిర్వహించారు. ఈనాటి సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో ప్రతి ఇంటికి తాగునీరు అందించే విధంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రతి ఇంటికి కొళాయి సౌకర్యాన్ని ఏర్పాటు చేసి, ప్రతిరోజు సకాలంలో తాగునీరు అందించే విధంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఈ నిర్వహణ వెలుగు సమాఖ్య ద్వారా స్వచ్ఛంద సేవ సహాయక సంఘాల ద్వారా ప్రతి ఇంటికి నీరందించే నిర్వహణ తీసుకునే బాద్యత ఆ సంఘాలదే ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఏక లవ్య పాఠశాలలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం

మక్కువ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర తెలిపారు. బుధవారం మక్కువ మండలం అనసభద్ర వద్ద నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచే ్చసి, జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌తో కలిసి పాఠశాల భవనాలను ప్రారంభించారు. ఈ కార్యకమంలో ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని, బోధనలో ఉన్నత ప్రమాణాల కోసం ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. 12 కోట్ల రూపాయలతో నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ పలు పథకాలు ప్రవేశ పెట్టారని తెలిపారు. జిల్లా కలెక్టర నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. గత రెండు సంవత్సరాలుగా కొత్త జిల్లా ఏర్పడినప్పటి నుంచి జిల్లాలో గల 183 పాఠశాలలకు ప్రత్యేక అధికారులను నియమించి మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల ఆవరణలో కలెక్టర నిశాంత్‌కుమార్, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మామిడి శ్రీనివాసరావు వైసిపి మండల అధ్యఓఉడు రంగునాయుడు, ఎంపిపి మర్రిపారమ్మ, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.




15-2pg10exHMNWJQEBPRC.qxdo/p:15-2pg10exHMNWJQEBPRC.qxd 1/1/02 7:31 AM Page 1






# మూడో టెస్టుకు టీమిండియా రెడీ!

## కొందరిపై వేటు మరికొందరికి చోటు!

**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా మూడో టెస్టుకు సిద్ధం అవుతోంది. పది రోజుల రెస్ట్ తర్వాత గురువారం నుంచి రాజ్‌కోట్‌లో మూడో టెస్టుప్రారంభం అవుతోంది. వైజాగ్ గెలుపు పట్టునే రాజ్‌కోట్‌లోచూపించాలని భారత్ జట్టుచూస్తుంటే ఆతిథ్యజట్టును ఎలాగైనా ఓడించే లక్ష్యంతో ఇంగ్లండ్ జట్టుప్రాక్టీస్‌లో తలమునకలయింది. చివరి మూడు టెస్టులకు కోహ్లీ, అయ్యర్‌లు దూరం కాగా మూడో టెస్టునుంచి రాహుల్ తప్పుకున్నాడు. దాంతో టీమిండియా యువక్రికెటర్లతోనే బరిలోకి దిగుతోంది. రాహుల్‌స్థానంలో దేవ్‌దత్ పడిక్కల్ వచ్చాడు. రోహిత్‌శర్మ ఒక్కడికే 56 టెస్టులు అనుభవం ఉంటే శుభ్‌మన్‌గిల్ 22 టెస్టులు ఆడాడు. ఇతర బ్యాటర్లు ఎవ్వరూ పది మ్యాచ్‌లుకూడా ఆడలేదు. రాజ్‌కోట్‌పిచ్ పూర్తిగా ఫ్లాట్‌గా ఉన్న నేపథ్యంలోపరుగులు ఎక్కువ ఛాన్స్ ఉంది. మూడోరోజునుంచే టర్నింగ్ వస్తుంది. పేసర్లు రివర్స్‌స్వింగ్‌పై ఆధారపడాలి. రోహిత్, జైస్వాల్‌లు ఓపెనర్లుగా బరిలోకి వస్తుంటే గిల్‌మూడోస్థానంలో బ్యాటింగ్‌కు వస్తాడు. నాలుగోస్థానంలో రజత్‌పటీదార్, ఐదోస్థానంలో సర్ఫరాజ్‌ఖాన్‌లు అరంగేట్రంచేస్తారు. ఆరోస్థానంలో యువ వికెట్‌కీపర్ ధృవ్‌జురేల్ ఆరంగేట్రంచేస్తాడు. తొలిరెండు టెస్టుల్లో కెఎస్‌భరత్ విఫలం కావడంతో ఆతనిపై వేటు పడే ఛాన్స్ లేకపోలేదు. ఏడోస్థానంలో రవీంద్రజడేజా, ఎనిమిదోస్థానంలో అశ్విన్ ఆడతారు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్‌ను ఆడిస్తారా అక్షర్‌పటేల్‌ను కొనసాగిస్తారా అన్నదిచూడాలి. ఆకాశ్‌దీప్‌ను ఆడించాలనుకుంటే సిరాజ్ బెంచ్‌కేపరిమితం అవుతాడు. అదేజరిగితే రాజ్‌కోట్ మ్యాచ్‌లో ముగ్గురు ప్లేయర్లు అంతర్జాతీయ టెస్ట్‌క్రికెట్‌లోకి అరంగేట్రంచేయనున్నారు. భారత తుదిజట్టు అంచనాపరంగాచూస్తే రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, కెఎల్‌రాహుల్; రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, అక్షర్‌పటేల్, కెఎస్‌భరత్; ధ్రువ్‌జురెల్, రవీంద్రజడేజా, కుల్దీప్‌యాదవ్, రవిచంద్రన్ అశ్విన్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్‌దీప్‌లు ఉంటారని అంచనా.

# ఐపిఎల్ 2024లో అన్ని మ్యాచ్‌లు భారత్‌లోనే!




**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్‌లీగ్ 17వ ఎడిషన్‌కు సంబంధించి తాజా అప్‌డేట్ వెల్లడి అయింది. కొత్తసీజన్‌లో మ్యాచ్‌లన్నీ భారత్‌లోనే జరుగుతాయని సార్వత్రిక ఎన్నికల తేదీలు ఖరారు అయిన వెంటనే షెడ్యూలు విడుదలవుతుందని ఐపిఎల్‌ఛైర్మన్ అరుణ్‌సింగ్ ధుమాల్ వెల్లడించారన్న ప్రచారం తెరపైకి వచ్చింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కొత్త ఐపిఎల్‌సీజన్‌మ్యాచ్‌లన్నీ ఇతర దేశాల్లోనే నిర్వహిస్తారన్న ప్రచారం ఉన్నవేళ లీగ్‌ఛైర్మన్ హామీ ఇచ్చారన్న వార్తలు క్రికెట్ అభిమానులకు ఎంతో సంతోషం కలిగిస్తోంది. భారత్‌లో ఎన్నికలు మార్చినెలాఖరుకానీ ఏప్రిల్ తొలిభాగంలోకానీ ఉంటాయి. ఈమధ్య తేదీలను ఐపిఎల్ 2024 ప్రారంభ తేదీగా ఫ్యాన్స్ అంచనావేస్తున్నారు. దేశంలో ప్రముఖ వార్తాసంస్థక థనంమేరకు ఐపిఎల్‌మార్చి 26న ప్రారంభం అయి మే26న ముగుస్తుందని తెలుస్తోంది. ఓపక్క టెస్టుసిరీస్ జరుగుతున్నా అన్ని ఐపిఎల్‌ఫ్రాంచైజీలు ఇప్పటికే సన్నాహకాలు ప్రారంభించేసాయి. ట్రైనింగ్ క్యాంప్‌లు నిర్వహించి టెస్టుజట్టులో లేని ఆటగాళ్లతోప్రాక్టీస్ సెషన్స్ కొనసాగిస్తున్నారు. హార్దిక్ పాండానయ, ఇషాన్‌కిషన్‌లాంటి ఐపిఎల్ స్టార్లుప్రాక్టీస్ సెషన్స్‌లో నిమగ్నమయి ఉన్నారు.




# మూడో టెస్టుకు మార్పులు చేర్పులతో ఇంగ్లండ్ టీమ్!

**రాజ్‌కోట్:** మూడో టెస్టుకు టీమిండియా సిద్ధం అవుతుంటే అందుకు పోటీగా ఇంగ్లండ్ జట్టుకూడా మార్పులు చేర్పులతో సిద్ధం అవుతోంది. గడచిన రెండుటెస్టుల్లోను ఒక్కరోజు ముందు మాత్రమే జట్టునుప్రకటించిన ఇంగ్లండ్ ఈసారి కూడా అదే విధంగా వెల్లడించింది. మూడో టెస్టులో ఇంగ్లండ్‌కీలక మార్పులుచేసింది. ఇదనదరు పేసర్లు ఆండర్సన్, మార్క్‌వుడ్‌లు జట్టులోకి వచ్చారు. తొలిరెండుటెస్టుల్లో ఒక్కపేసర్‌తోనే ఇంగ్లండ్ బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. ఉప్పల్‌టెస్టులో మార్క్‌వుడ్, వైజాగ్ టెస్టులో ఆండర్సన్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఇపుడు మూడో టెస్టులో షోయబ్‌బషీర్‌స్థానంలో మార్క్‌వుడ్ వచ్చాడు. వీసా సమస్యలున్నా యువ స్పిన్నర్ రెహాన్ అహ్మద్ తనస్థానం నిలుపుకున్నాడు. ఇక టామ్ హార్ట్‌లీతోపాటు జోరూట్ స్పిన్ బౌలర్లుగా వస్తున్నారు. రాజ్‌కోట్ టెస్టుతోనే ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్‌కు వందవ టెస్టుమ్యాచ్ అవుతోంది. మూడో టెస్టులో విక్టరీ సాధించి దూసుకెళ్లాలని రెండుజట్లు భావిస్తున్నాయి. ఇంగ్లండ్ తుదిజట్టులో జాక్‌క్రాలే, బెన్‌డకెట్, ఓలీపోప్, జోరూట్, జానీ బెయిర్‌స్టో, బెన్‌స్టోక్స్, పెన్‌ఫోక్స్ రెహాన్‌అహ్మద్, టామ్ హార్ట్‌లీ, మార్క్‌వుడ్, జేమ్స్ ఆండర్సన్‌లున్నారు.

# ముగింపుదశకు చేరిన ఐఎల్‌టి20!

## ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించినమూడు జట్లు




**అబూదాబి:** నెలరోజులుగా యుఎఇ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ లీగ్ టి20 ముగింపుదశకు చేరింది. దుబాయ్‌కేపిటల్స్, అబూదాబి నైట్‌రైడర్స్‌తో జరిగినమ్యాచ్‌తో లీగ్‌దశ ముగిసింది. ఈ టోర్నీలో ఇంకా మూడు మ్యాచ్‌లు మాత్రమే మిగిలాయి. పాయింట్లపట్టికలో తొలి మూడు స్థానాల్లో ఉన్న ముంబయి ఎమిరేట్స్, గల్ఫ్‌జెయింట్స్, దుబాయ్‌కేపిటల్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. నాకౌట్ దశలో భాగంగా ముంబయి ఎమిరేట్స్, గల్ఫ్ జెయింట్స్‌తో తలపడుతున్నది. రెండుజట్లమధ్య విజేత నేరుగా ఫైనల్‌కు అర్హత సాధిస్తే ఓడిన జట్టుతో దుబాయ్‌కేపిటల్స్ జట్టు రెండో క్వాలిఫయర్‌మ్యాచ్ ఆడుతుంది. గత ఏడాదే షురూ అయినీ లీగ్‌లో గల్ఫ్‌జెయింట్స్ జట్టు ఫైనల్‌లో డిసర్ట్ వైపర్స్‌ను ఓడించి ట్రోఫీని సాధించింది. ఈసీజన్‌లో డిసర్ట్ వైఫర్స్ ప్లేఆఫ్స్‌కు క్వాలిఫై కాలేదు. ప్రస్తుతం నాలుగుజట్లుకూడా భారత వ్యాపారులవే. ముంబయి ఎమిరేట్స్ ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీదికాగా గౌతమ్ ఆదానికి చెందిన గల్ఫ్‌జెయింట్స్, ఢిల్లీకేపిటల్స్‌కు చెందిన దుబాయ్ కేపిటల్స్ జట్లు క్వాలిఫై అయ్యాయి. కొద్దిరోజులక్రితమే దక్షిణాఫ్రికా వేదికగా ఎస్‌ఎ20 ముగిస్తే మరో మూడురోజుల్లో ఐఎల్‌టి20 ముగుస్తుంది. ఆతర్వాత పాక్ వేదికగా ఫిబ్రవరి 17 నుంచి పాకిస్థాన్‌సూపర్‌లీగ్ ఆరంభించాలతి. మార్చి మాసాంతంలో ఐపిఎల్ ప్రారంభం అవుతుంది.

# వన్డేఫార్మాట్ ఆల్‌రౌండర్‌గా మహ్మాద్ నబీ నంబర్‌వన్!

## రికార్డులుప్రకటించిన ఐసిసి

**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి కొత్తగాప్రకటించిన ర్యాంకుల్లో అఫ్ఘనిస్తాన్




స్టార్ ఆటగాడు మహ్మాద్‌నబీ రికార్డు సాధించాడు. సుమారు 1739 రోజులపాటు టాప్ ర్యాంక్‌లో ఉన్న షకిబ్ ఆల్ హాసన్‌ను అధిగమించి నబీ టాప్‌లోకి వచ్చాడు. వన్డే ఫార్మాట్‌ఆల్‌రౌండర్ల జాబితాలో నబీ నంబవర్‌వన్‌కు వచ్చాడు. శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలో నబీ సెంచరీ సాధించాడు. పెద్ద వయసులో అగ్రస్థానం దక్కించుకున్న ఆటగాడిగాను రికార్డుసాధించాడు. ప్రస్తుతం నబీ 39 ఏళ్ల 43రోజుల వయసులో టాప్ ర్యాంక్‌ను సొంతంచేసుకున్నాడు. అంతకుముందు 2015లో తిలకరత్నె దిల్షాన్ 38 ఏళ్ల ఎనిమిదినెలలుపేరిట ఈరికార్డు ఉంది. గతంలో ఆఫ్ఘన్ ప్లేయర్లురషీద్ ఖాన్, ముజీబ్‌రహ్మాన్‌లుకూడా ఐసిసి ర్యాంకుల్లో అగ్రస్థానం సాధించినవారే. బౌలర్ల పరంగా కేశవ్‌మహారాజ్ 716తో ఆగ్రస్థానంలో ఉన్నాడు. భారత్‌తరపున మహ్మాద్‌షిరాజ్ 678, జస్‌ప్రీత్‌బుమ్రా 665, నాలుగైదు స్థానాల్లో ఉన్నారు. వన్డే బ్యాటర్ల విబాగంలో పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజామ్ 824 టాప్‌ర్యాంక్‌లో ఉన్నాడు. శుభ్‌మన్‌గిల్ 801, విరాట్‌కోహ్లీ 768, రోహిత్‌శర్మ 746 పాయింట్లతో వరుసగా తర్వాతస్థానాల్లో నిలిచారు. టెస్టు బ్యాటింగ్ ర్యాంకుల్లో భారత్ నుంచి విరాట్‌కోహ్లీ 760మాత్రమే టాప్ టెన్‌లో ఉన్నాడు. ప్రస్తుతం ఏడోర్యాంకులో నిలిచాడు.

బౌలింగ్ జాబితాలో జస్‌ప్రీత్ బుమ్రా 881, అగ్రస్థానంలో ఉంటేఆల్‌రౌం డర్ల పరంగా భారత స్పిన్ ద్వయం రవీం ద్రజడేజా 416, రవిచంద్రన్ అశ్విన్326 పాయిం ట్లతో తొలిరెండు ర్యాంకుల్లో ఉన్నారు.

# రంజీ ఆడితేనే ఐపిఎల్, జాతీయ జట్టులోకి..

## కొత్తనిబంధన తెస్తున్న బిసిసిఐ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ఐపిఎల్‌లో రాణించి నేరుగా జాతీయ జట్టులోకి యువ క్రికెటర్లు ఎంపికవుతూ దేశవాళీక్రికెట్‌ను పూర్తిగా విస్మరిస్తున్నారన్న వాదనలతో బిసిసిఐ ప్రక్షాళనకు ఉపక్రమించింది. ఇకనుంచి జాతీయ జట్టులోకి రావాలంటే విధిగా దేశవాళీ రంజీ క్రికెట్ ఆడాల్సిందేనన్న నిబంధనను విధించింది. టీమిండియానుంచి పలు కారణాలవల్ల సిరీస్‌లనుంచి తప్పుకుంటున్న ఆటగాళ్లు తిరిగి జాతీయ జట్టులోకి రావాలన్నా విధిగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బిసిసిఐ నిర్ణయించింది. ఐపిఎల్‌లో రాణించి జాతీయ జట్టులోచోటు సాధించిన కొందరు యువ ప్లేయర్లు దేశవాళీక్రికెట్‌ను పక్కనపెడుతున్ననేపథ్యంలో బిసిసిఐ ఈమేరకు నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్‌తో పేరుతెచ్చుకనిభారత్ జట్టులో చోటు దక్కించుకుని చెలరేగుతున్న క్రికెటర్లు కూడా ఉన్నారు. జస్‌ప్రీత్‌బుమ్రా, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ వీరంతా ఈ కోవలోకి వసానతరు. ఇటీవలికాలంలో రింకూసింగ్, దేవదత్ పడిక్కల్ వంటి ప్లేయర్లుసైతం ఐపిఎల్‌నుంచి జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. ఇకపై రంజీ టోర్నీలు ఆడితేనే ఐపిఎల్‌లోకి కూడా ఛాన్స్ ఇస్తారన్న నిబంధన కూడా అమలుకువస్తోంది. ఈ కొత్తనిబంధన అమలుకువస్తే విధిగా ఇక క్రికెటర్లు రంజీ టోర్నీలు ఆడి ఆ తర్వాత ఐపిఎల్‌కువెళ్లాల్సి ఉంటుంది. ఐపిఎల్, టీమిండియా తరపున ఆడుతూ ఖాళీ ఉన్నా దేశవాళీ




టోర్నీలు ఆడకుండా ఉన్న క్రికెటర్లపై చర్యలకు బిసిసిఐ సిద్ధం అవుతోంది. జాతీయ జట్టులోని ఆటగాళ్లు, గాయాలబారినపడినవారుమినహా ఇతర ప్లేయర్లుకనీసం ఒక సీజన్‌లో మూడు,నాలుగు మ్యాచ్‌లు ఆడాల్న రూల్ తెస్తోంది. ఈ రూల్‌పాటించకపోతే ఐపిఎల్‌లోకూడా ఆడకుండా చర్యలకు బిసిసిఐ సిద్ధం అవుతోంది.



SHOWROOMS: ANDHRA PRADESH: SRIKAKULAM: RENAULT Srikakulam Mob: +91 8448481380. VISAKHAPATNAM: RENAULT Visakhapatnam Mob: +91 8527240397.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.